తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-1-2019 గురువారం సంపుటి : 24 సంచిక : 342 పేజీలు :16 వెల : 6.50

ఛార్జీల 'విమానం మోత'!



సంక్రాంతికి ప్రత్యేక పెంపు



ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీల బాదుడు!
ప్రయాణీకులతో క్రిక్కిరిసిపోతున్న స్టేషన్లు, బస్టాండ్లు

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణీకులపై అదనపు ఛార్జీల బాదుడుకు గురవుతున్నారు. ప్రధానంగా విమాన ఛార్జీల ధరలు ఈ పండుగకు చుక్కలనంటాయి. 10 రేట్లు వీటి ఛార్జీలు పెరగడం సంచలనంగా మారింది. హైదరాబాద్-బెంగళూరు విమాన టికెట్లు రూ.70 వేలు, హైదరాబాద్-విజయవాడకు రూ.50 వేలు, హైదరాబాద్-విశాఖపట్నం 40 వేలను ప్రస్తుతం విమాణయాన సంస్థలను ప్రయాణీకుల ముక్కుపిండి వసూలు చేస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఆర్టీసీ బస్సుల్లో 50% అదనంగా ఈ పండగ ప్రత్యేక బస్సుల్లో ప్రయాణీకుల నుండి వసూలు చేస్తూన్నారు. ఇవికాకుండా ఇక ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఈ సంక్రాంతికి ఛార్జీలు వసూలు చేస్తున్నాయనే

≫2

ఓటర్ల నమోదు

25 వరకు అవకాశం

కొత్తగా ఓటరు నమోదుకు 8 లక్షల దరఖాస్తులు
ఇంకా 8 లక్షల ఓటర్ అప్లికేషన్స్ వచ్చే అవకాశం
ఫిబ్రవరి 22న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తాం
ఎన్నికల ప్రధానాధికారి రజత్



బుధవారం మీడియాతో రజత్‌కుమార్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 9: పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తలెత్తిన ఓట్ల గల్లంతు సమస్య మళ్లీ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఓట్ల నమోదు కోసం కొత్తగా 8లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి డాక్టర్ రజత్‌కుమార్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ ఏటా జనవరి 1వ తేదీతో కొత్త ఓటర్ల జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఓట్ల తొలగింపు కోసం 10వేల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. జనవరి 25 వరకు ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. తుది జాబితా ముద్రణ తర్వాత డబుల్ ఓట్లు కూడా తొలగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల జాబితా విషయంలో ఎకు ్కవ ఆరోపణలు వచ్చాయని అలాంటి పొరపాట్లు జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రజత్‌కుమార్ తెలిపారు. ఎన్నికలకు ముందు ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోవడం పౌరుల బాధ్యత అని అన్నారు. గత ఎన్నికల్లో ఓట్ల విషయంలో అనేక సమస్యలు వచ్చాయని, ఇప్పుడు ఓటర్ల నమోదు చాలా చక్కగా నడు సో ్తందని ఎన్నికల ఆయన వెల్లడించారు. డిసెంబర్ 26 నుంచి ఓటరు నమోదు ప్రారంభం అయ్యిందని, మొత్తం ఇప్పటి వరకు 8 లక్షల మంది వరకు కొత్తగా నమోదు అయ్యారని వివరించారు. కొత్తగా ఓటు

≫2



మళ్లీ చలి పంజా

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల్లో చలి మరోసారి పంజా విప్పింది. ఈనెల 8, 9 తేదీల్లో ఉష్ణోగ్రతల శాతం పడిపోయాయి. దీంతో మళ్లీ చలి గాలులు పెరిగాయి. గడచిన 24గంటల్లో ఆదిలాబాద్‌లో 8డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, హైదరాబాద్‌లో 14 డిగ్రీలు, రామగుండంలో 12 డిగ్రీలు, హన్మకొండలో 13 డిగ్రీలు, విజయవాడలో 15 డిగ్రీలు, విశాఖపట్నంలో 13 డిగ్రీలు, తిరుమలలో 9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్యయ్యింది.

≫2

మహాకూటమిలో భాగస్వామి కాలేం

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్

2లో

స్నాచింగ్‌లకు పాల్పడిన నిందితుల పట్టివేత

15లో

కొత్త కోటాకు పెద్దలు సై





బిల్లు ఆమోదంతో బుధవారం న్యూఢిల్లీలో హర్షాతిరేకాలు

అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల బిల్లుకు రాజ్యసభలోనూ ఆమోదం
సెలెక్ట్ కమిటీ, జెపిసికి డిమాండ్ చేసిన విపక్షాలు
సుదీర్ఘ చర్చల అనంతరం 124వ రాజ్యాంగ సవరణకు ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 9: అగ్రవర్ణపేదలకు పదిశాతం రిజర్వేషన్ కల్పించేందుకు నిర్దేశించిన 124వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ఆమోదించిన తర్వాత రాజ్యసభలో ఆబిల్లు ప్రవేశపెట్టిన తీరుపై ప్రతిపక్షాలు దుమారం రేపాయి. సుదీర్ఘంగా జరిగినచర్చల అనంతరం సభలో ఓటింగ్‌కు అనుమతించారు. డిప్యూటి ఛైర్మన్ హరివంశ్‌నారాయణ్ అధ్యక్షతన జరిగిన ఓటింగ్‌లో ఓటింగ్‌లో 165 మంది సభ్యులు అనుకూలంగా ఓటువేసారు. ఏడుగురు మాత్రమే తిరస్కరించారు. మొత్తం 172 మంది సభ్యులు హాజరుకాగా వారిలో మూడింట రెండొం తులకుపైనే అగ్రవర్ణపేదలబిల్లుకు ఆమోదం లభించింది. రాజ్యసభలో శీతాకాలం సమావేశాలను డిప్యూటిఛైర్మన్ వివరించి అనంతరం నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. లోక్‌సభలో ఆమోదించిన ఈ బిల్లుపై ప్రతిపక్షాలు రాజ్యసభ శీతాకాలసమావేశాలను ఒకరోజు ఎలా పొడిగించారంటూ పట్టుబట్టారు. 10%కోటా బిల్లు 3నెలల క్రితమే తీసుకువచ్చామని, ప్రతిపక్షం చెపుతున్నట్లుగా ఎన్నికల కోసం కాదని అధికారపక్షం పట్టుబట్టింది. డిఎంకె సభ్యురాలు కనిమొళి ఈ బిల్లునుసెలెక్ట్ కమిటీకి పంపించాలన్న ప్రతిపాదనను తెచ్చారు. ఆమె ప్రతిపాదనకు వామపక్ష పార్టీలు, టిడిపి, ఆర్‌జెడి, ఆప్ జెడిఎస్‌లు మద్దతుపలికాయి.

≫2

31నుంచి బడ్జెట్ పార్లమెంట్ 2లో

సహకార ఎన్నికలకు బ్రేక్

906 మంది పర్సన్ ఇన్‌చార్జిల కొనసాగింపు?

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఏసిఎస్)కు మరోసారి బ్రేక్ పడింది. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని సహకార సంఘాల ఎన్నికలు ఆలస్యం కానున్నాయి. సహకారల సంఘాల ఎన్నికలను నిలిపి వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకూ ఎటువంటి నోటిఫికేషన్‌ను ఇవ్వరాదని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయితీ పోల్స్‌తో పాటే కొంచెం అటు ఇటుగా సహకార ఎన్నికలు కూడా జరుగుతాయనుకున్నా ఇప్పట్లో నిర్వహించకూడదనే నిర్ణయానిన ప్రభుతవం వచ్చింది. అయితే పార్లమెంట్ ఎన్నికల అనంతరం సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించే అవకాశాలుకనిపిస్తున్నాయి. దీంతో జనవరి, ఫిబ్రవరి నెలల్లో జరుగుతాయనున్న సహకార సంఘాల ఎన్నికలు ఇప్పట్లో ఉండే పరిస్థితి లేకుండా పోయింది. పంచాయితీ ఎన్నికలు ముగియగానే ప్రాథమిక వ్యవసయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని ముందుగా భావించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూడా కూడా ఆ దిశగా సహకార శాఖ అధికారులకు సంకేతాలు ఇచ్చారు. ఈనేపథ్యంలో సహకార ఎన్నికలను

≫2



బుధవారం జైపూర్‌లో నిర్వహించిన కిసాన్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

31నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 9: పార్లమెంటు బడ్జెట్‌సమావేశాలు ఈనెల 31వ తేదీనుంచి ఫిబ్రవరి 13వ తేదీవరకూ జరుగుతాయని ప్రకటించారు. తాత్కాలిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్ ప్రవేశపెడతారు. ప్రస్తుత లోక్‌సభకు ఇదే చివరి బడ్జెట్ సమావేశాలు కావడం విశేషం. ఏప్రిల్‌మేనెలల్లో లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు వస్తున్నందున చివరి బడ్జెట్ సమావేశాలు బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎప్రభుత్వం నిర్వహిస్తోంది. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ బడ్జెట్‌సమావేశాలకు తేదీలను నిర్ణయించింది. ప్రస్తుత లోక్‌సభకు ఇదే చివరి బడ్జెట్ సమావేశాలు. తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రస్తుతం ప్రభుత్వం కసరత్తులు పూర్తిచేసింది. ఫిబ్రవరి చివరితేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సాంప్రదాయానికి నరేంద్రమోడీ ప్రభుత్వం పుల్‌స్టాప్‌పెట్టింది. ఫిబ్రవరి ఒకటవ తేదీనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ఆర్ధిక సంవత్సరం ప్రారంభం అంటే ఏప్రిల్ ఒకటవతేదీనుంచే నిధులు కేటాయింపునకు వీలుంటుందన్న భావనతో బడ్జెట్‌ను ఒకటవతేదీకే ప్రవేశపెట్టింది.

సహకార ఎన్నికలకు బ్రేక్

≫ జరిపేందుకు ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. అన్ని సహకార సంఘాల నుండి ఓటర్ల జాబితాలను సైతం సేకరించారు. అన్నింటిని సిద్ధం చేసుకున్న నేపథ్యంలో సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన నోటిఫికేషన్‌ను ఈనెల 17వ తేదీన విడుదల చేయాలని నిర్ణయించారు. ఇదే విషయాన్ని సహకార శాఖ కమిషనర్ ఎం వీరబ్రహ్మయ్య తెలిపారు. ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలను సిద్ధం చేశారు. సహకార సంఘాలకు ఎన్నికలు ముగియగానే ఈనెల 25వ తేదీ కల్లా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డిసిసిబి), జిల్లా మార్కెటింగ్ సొసైటీలు (డిసిఎంఎస్), తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు (టెస్కాబ్)లకు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించిన అధికారులకు అందుకు అనుగుణగా ప్రణాళికలను సైతం సిద్ధం చేశారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఆశించి భంగపడే వారిని డిసిసిబి ఛైర్మన్లుగా నియమించాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. అలాగే ఎంపీ ఎన్నికలకు క్షేత్ర స్థాయిలో సహకార సంఘాల, డిసిసిబి ఆశావహులను ఇప్పుడు బలంగా పనిచేయించుకునే అవకాశం ఉంటుందనే ఆలోచనతో తాత్కాలికంగా సహకార సంఘాల ఎన్నికలను నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 906 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు పర్సన్ ఇన్ ఛార్జీలు కొనసాగుతున్నారు. వీరి గడువు ఫిబ్రవరి నెల మొదటి వారంలో ముగియనుంది. అప్పటికీ ఎన్నికలపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోయినట్లయితే వారినే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

ఛార్జీల 'విమానం మోత'!

≫ ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. ఈనేపథ్యంలో.. సంక్రాంతి పండుగకు స్వగ్రాలకు వెళ్లే లక్షలాది ప్రయాణీల సౌకర్యార్థం టిఎస్‌ఆర్టీసీ 5200లకు పైగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. బుధవారం నుంచి సంక్రాంతి పండుగకు వెళ్లే ప్రయాణీకుల సందడి మొదలైంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు నగరం నలుమూలల నుంచి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్, జేబిఎస్ బస్‌స్టేషన్లు..సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్ల నుండి వేల సంఖ్యలో ప్రయాణీకులు బయలుదేరటంతో కిటకిటలాడుతున్నాయి. సంక్రాంతి ప్రత్యేక బస్సులతో ప్రయాణీకులకు ఛార్జీలు భరించలేనంతగా ఉన్నాయని మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా గతేడాది 2018 జనవరిలో సంక్రాంతి సందర్భంగా 5200 ప్రత్యేక బస్సులను టిఎస్‌ఆర్టీసీ నడుపుతోంది. ఈసారి ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ముందుగానే ఊహించి 5300 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించారు. ఎపిఎస్‌ఆర్టీసీ సంక్రాంతి ప్రత్యేక బసు ్సలను ఎల్‌బినగర్‌లోని చింతలకుంట నుండి నడపడానికి ఏర్పాట్లు చేస్తుంది. సంక్రాంతి పండుకు ముందు రోజులైన 12వ తేదీ రెండో శనివారం, 13వ తేదీ ఆదివారం ప్రభుత్వ ఉద్యోగులకు కలిసి రానున్నాయి. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 9వ తేదీ నుంచి సంక్రాంతి ప్రత్యేక బస్సులను నడుపాలని నిర్ణయించారు. 11, 12, 13 తేదీల్లో ప్రయాణీకుల రద్దీ విపరీతంగా ఉంటుందని భావించిన టిఎస్‌ఆర్టీసీ అధికార యంత్రాంగం ఆరోజున కనీసం వేయికి తక్కువ కాకుండా ప్రత్యేక బస్సులను నడుపాలని నిర్ణయించింది. అవసరమైతే వీలనైనన్నీ బసు ్సలను సిద్దంగా ఉంచుకోవాలని కూడా నిర్ణయించారు. ఈసారి తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ శాఖలు సమన్వయంతో బస్సులను నడపటానికి ఏర్పాట్లు చేశాయి.

మళ్లీ చలి పంజా

≫ డిసెంబర్ చివరి వారం తరువాత ఈనెలలో రెండు, మూడు రోజుల అనంతరం స్వల్పంగా తగ్గిన చలి మళ్లీ 8వ తేదీ నుండి తన పంజాను విసురుతోంది. బుధ, గురువారాల్లో భారీగా మంచు కురువడంతో చలి గాలులు పెరిగాయని వాతావరణ శాఖ తెలిపింది. మరో మూడు నాలుగు రోజుల పాటు ఇదే తరహా వాతావరణం ఉంటుందని, ఆపై నెమ్మదిగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆకాశం నిర్మలంగా ఉండటమే చలి పెరగడానికి కారణమని పేర్కొంది. ఉత్తరాది నుండి వీస్తున్న శీతల గాలులు కూడా ఇబ్బందులు పెడుతున్నాయని, మరికొన్ని రోజులపాటు వృద్ధులు, చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలిని హెచ్చరించారు.

వారం - వర్జ్యం

10-1-2019 గురువారం

శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి-పూర్వాషాఢ
శు చవితి సా. 5.22
శతతార తె. 5.55
వ. ఉ. 10.58-12.46వ
రా. మ. 1.30-3.00
యమ ఉ. 6.00-7.30

వార్తాఫలం

- **మేషం:** ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి నీయజావు. సౌఖ్యం అనుభవిస్తారు.
- **వృషభం:** ఆరోగ్యం అంతంత మాత్రం. ఏ పని కూడ చేయబుద్ధి పుట్టదు. సామాన్య ధనం.
- **మిథునం:** ఈ రోజు చేయు పనులు ఫలిస్తాయి. దూర సంచారాలు చేస్తారు. ప్రభుత్వ అధికారుల కలయిక.
- **కర్కాటకం:** ఊహించని ఖర్చులు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.
- **సింహం:** సంతాన మూలకంగా వ్యయం, అవమాన సంఘటనలు జరుగుతాయి. సామాన్య లాభం.
- **కన్య:** ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.
- **తుల:** అభిలాష పెరుగుతుంది. స్థల మార్పుల ఆలోచనలు. శాశ్వత పరిష్కారం ఉంది.
- **వృశ్చిక:** ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం.
- **ధనస్సు:** అభిలాష పెరుగుతుంది. స్థల మార్పు ఆలోచనలు పెరుగుతాయి. శాశ్వత పరిష్కారం ఉంది.
- **మకరం:** ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.
- **కుంభం:** అభిలాష పెరుగుతుంది. స్థలమార్పుల ఆలోచనలు. శాశ్వత పరిష్కారం ఉంది.
- **మీనం:** మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలం, సాహసోపేత కార్యాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి



సిద్దిపేటలో బుధవారం త్రీస్టార్ హోటల్ పనులను పరిశీలిస్తున్న హరీష్‌రావు

ఆరు నెలల్లో డీఎక్స్‌ఎన్ పరిశ్రమ ప్రారంభం

మాజీ మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టితో సమన్వయంగా పని చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వ పరంగా అందించాల్సిన మౌళిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వ అధికారులు తమ శాఖల పరిదిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను ఫోన్‌లైన్‌లో ఆదేశించారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలోని తన స్వగృహములో టీఎస్ఐఐసీ డీఎం శివ ప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సుతో కలిసి జిల్లాలో టీఎస్ఐఐసీ చేపట్టిన పనులపై సమీక్షించారు. మందపల్లి, ముండ్రాయి, రాజగోపాల్‌పేట ప్రాంతాల్లో నెలకొల్పనున్న పరిశ్రమలపై ఆయన ఆరా తీశారు. డీఎక్స్ఎన్ కంపెనీకి కేటాయించిన విస్తీర్ణం, పనుల పురోగతి, అదనపు స్థలాల కేటాయింపు వివరాలపై అడిగి తెలుసుకున్నారు. త్వరలో ప్రారంబం కానున్న డీఎక్స్ఎన్ పరిశ్రమతో 1200 మందికి పరోక్షంగా మొత్తం 2400 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని యజమాన్యాలతో ఫోన్‌లో మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. నర్మెట్టలో జపాన్ కంపెనీ సంబందించిన యాజమాన్యంతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు నెలకొల్పడం వల్ల నిరుదోయగులకు వరం కానుందన్నారు. పారిశ్రామిక వాడల్లో అసంపూర్తి పనులు త్వరగా పూర్తి చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా టీఎస్ఐసీసీఎండీ శివ ప్రసాద్‌ను ఆదేశించారు.

త్రీ స్టార్ టూరిజం హోటల్ పనులు త్వరగా పూర్తి చేయాలి

త్రీ స్టార్ టూరిజం హోటల్ పనులు త్వరగా పూర్తి చేసి నాలుగు నెలల్లో అందుబాటులోకి తేవాలని టూరిజం అధికారులను మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. సిద్దిపేట శివారులో అత్యాధునిక సదుపాయాలోత నిర్మిస్తున్న త్రీ స్టార్ టూరిజం హోటల్ భవన నిర్మాణ పనులను బుధవారం ఉదయం పరిశీలించారు.

టూరిజం శాఖ ఏఈ సుదర్శన్‌తో సమీక్షించారు. దాదాపు 2 ఎకరాల్లో నిర్మితమవుతున్న టూరిజం హోటల్‌లో 27 గెస్ట్ రూములు, ఒక సూట్‌రూమ్, 40 మందికి అనుకూలంగా వుండేలా ఏసీ, నాన్ ఏసీ రెస్టారెంట్లను పరిశీలించారు. జూన్ 3వ తేదీన జన్మదిన కానుకగా సిద్దిపేట ప్రజలకు ఉపయోగకరంగా వుండేలా ఎల్‌వీ ప్రసాద్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా నాగుల బండ సమీపంలో ఎల్‌వీ ప్రసాద్ ఐ కంటి ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు తదితరులు ఉన్నారు.

కొత్త కోటాకు పెద్దలు సై

≫ కాంగ్రెస్, తృణమూల్‌కాంగ్రెస్‌పార్టీలు ఈశాన్యభారత్‌లోని పరిస్థితిపై ప్రకటనచేయాలని పట్టుబట్టారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జాయింట్ పార్లమెంట్ కమిటీకి నివేదించాలని పట్టుబట్టాయి. కేంద్ర మంత్రి తావర్‌చంద్ గెహ్లాట్ మాట్లాడుతూ నిరుపేదలకు పదిశాతం కోటా కల్పిస్తామని ప్రతి పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోల్లోచేర్చాయని పేర్కొన్నారు. ఇపుడువ్యతిరేకిస్తున్న పార్టీలకు చెందిననాయకులు ఈ అంశాన్ని గమనించాలని, రాజ్యాంగపరంగా అమలుకు వీలులేదని చెపుతున్న పార్టీలు ఈ రిజర్వేషన్‌ను మేనిఫెస్టోల్లో ఎలాపెట్టాయని ప్రశ్నించారు. ఈ కోటాబిల్లు మూడునెలల క్రితమే వచ్చి ఉంటే ప్రతిపక్షం అప్పు డు కూడా ఎన్నికలకోసమేనని వాదించేదని ఎంపి అమర్‌సింగ్‌పేర్కొన్నారు. మూడునెలలక్రితమే తెచ్చిఉంటే అసెంబ్లీ ఎన్నికలకోసమేనని చెప్పేదని, ఇపుడు ప్రవేశపెడితే వచ్చే లోక్‌సభ ఎన్నికలకోసం అంటున్నారని అమర్‌సింగ్ విమర్శించారు. బిజెపి సభ్యుడు జివిఎల్‌నరసింహారావు మాట్లాడుతూ ప్రధాన మంత్రిమోడీ సబ్‌కాసాథ్, సబ్‌కావికాస్ అన్న హామీ ఇచ్చారని, ఈ బిల్లుతో ఆ హామీ నెరవేర్చారని అన్నారు. కేరళ కెసిఎం ఎంపి జోస్‌కె మణి మాట్లాడుతూ ఈబిల్లు ఒక ప్రత్యేకగ్రూప్‌కు చెందిన కులాలకు మాత్రమే ఉపయోగమని వెల్లడించారు. బిజెపి అన్నికులాలకు చెందిన పార్టీ అని అన్నిమతాలు, అన్ని ప్రాంతాలకు సమానప్రాతినిధ్యం వహిస్తుందని సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలే వెల్లడించారు. టిడిపికి చెందిన ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ మాట్లాడుతూ ఈబిల్లు రాజకీయ జిమ్మిక్కు అని వాదించారు. సమావేశాలచివరిరోజు ప్రవేశపెట్టడం వెనుక రాజకీయ లబ్దికోసమేనని అన్నారు. బిఎస్‌పికి చెందిన సతీష్‌మిశ్రా మాట్లాడుతూ కోటా బిల్లును పేదల బిల్లుగా మార్చాలని కోరారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు తీసుకురావాలని కేంద్రమంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్‌కోరారు. ఎన్‌సిపిచెందిన ప్రఫుల్‌పటేల్ మాట్లాడుతూ మరాఠాలకు 16శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించామని, ప్రభుత్వం ఇపుడు వారిని కూడా 10శాతం కోటాలోచేరుస్తుందాఅని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు లేకుండా ఈ రిజర్వేషన్‌వల్ల ఎవరికి లాభమని పటేల్‌ప ఏర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపి కుమారి షెల్జా మాట్లాడుతూ ఇది రిజర్వేషన్ కాదని, బిజెపి సొంత సంరక్షణ పథకమని పేర్కొన్నారు. ఈబిల్లుతో సామాజికంగా వెనుకబడిన తరగతులవారికి రిజర్వేషన్ నిలిచిపోతుందని ఆప్ సంజయ్‌సింగ్‌పేర్కొన్నారు. పిఎల్‌పూనియా మాట్లాడుతూ ప్రతిభకలిగిన విద్యార్ధులకు జనరల్‌కేటగిరీలో వచ్చే వారికోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలన్నారు. ఆర్థికకేటగిరీకింద రిజర్వేషన్లు ఏర్పాటుచేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. హడావుడిగా ఈ బిల్లును తీసుకువచ్చి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తక్కువగా అంచనావేస్తోందన్నారు. మతపరమైన మైనార్టీలకు కూడా కోటాబిల్ ఉండాలని శిరోమణి అకాలిదళ్ ఎంపి డిమాండ్‌చేసారు. రాజ్యాంగంలో ఎక్కడా ఆర్థికంగా వెనుకబడిన తరగతులను నిర్వచించలేదని టిఎంసి ఎంపి సుఖేందుశేఖర్‌రాయ్ పేర్కొన్నారు. పెద్దనోట్ల రద్దుతరహాలోనే పదిశాతం కోటా బిల్లు కూడా తప్పుల తడకగా ఉందని కాంగ్రెస్ ఎంపి కపిల్‌సిబాల్‌పేర్కొన్నారు. నిరుపేదలను సామాజికంగావెనుకబడినతరగతులనుంచి నెట్టివేస్తోందని కపిల్‌సిబాల్‌పేర్కొన్నారు. ఇపుడు దేశం మొత్త ంఉపాధికోసం ఆక్రోసిస్తోందన్నారు. సర్వేలేకుండా డేటా ఎలా సేకరించారని, ఈ బిల్లుఎలా అమలుచేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ బిల్లుకు తాము మద్దతిస్తామని, అయితే ప్రవేశపెట్టిన విధానమే లోపభూయిష్టంగా ఉందన్నారు. బిల్లుతీసుకురావడంలో జాప్యంజరిగినా మేం మాత్రమే ధైర్యంచేసి ప్రవేశపెట్టామని కేంద్ర మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌పేర్కొన్నారు. ప్రతిపక్షం ఈ బిల్లును తప్పనిసరిపద్ధతిలో మద్దతివ్వాల్సిన అవసరం ఏముందని, బిజెపి మాత్రమే చరిత్రాత్మక బిల్లును అమలుకు తెస్తుందన్న దుగ్ధతోనే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ 50శాతం రిజర్వేషన్లపరిమితిపై మాట్లాడుతున్నారని, రాజ్యాంగంలో ఈపరిమితి ఎక్కడా లేదన్నారు. కేవలం తీర్పులద్వారానే వెలుగుచూసిందన్నారు. సుప్రీంకోర్టు 50శాతం సీలింగ్ విధించిందని, ఈ పరిమితి కేవలం వెనుకబడిన తరగతులకు మాత్రమే వర్తిస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్‌పేర్కొన్నారు. పార్లమెంటుకు సవరణలుచేసే అధికారాలున్నాయని, మార్పులుచేసే అధికారం, లేదా తొలగించే అధికారం కూడా ఉందని, రాజ్యాంగానికి సవరణలు తెచ్చే అధికారంలేదని ఎందుకు భావించాలని కేంద్రమంత్రి పేర్కొన్నారు. అయితే రాజ్యాంగ మౌలిక నిబంధనలను మాత్రమే ఉల్లంఘించకూడదని ఒక్క డిఎంకె తప్ప ప్రతిపార్టీ కూడా ఈ బిల్లుకు మద్దతిస్తోందని ఆయన అన్నారు. ఆర్థికహోదా ఎంతమాత్రం రిజర్వేషన్లకు ప్రామాణికం కాకూడదని డిఎంకెసభ్యురాలు కణిమోజి పేర్కొన్నారు. శివసేన అనిల్‌దేశాయి మాట్లాడుతూ అధికార యంత్రాంగం ఎవరికి ఈ లబ్దిచేకూరుతుందన్నది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. తాము ఈ బిల్లుకు మద్దతిస్తున్నట్లు వెల్లడించారు. అయితే సదుపాయాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలుకావాలన్నారు. ఆర్థికప్రజాస్వామ్యానికి ఈ కోటా బిల్లు పునాదులువేస్తుందన్నారు.

ఆర్‌జెడికి చెందిన మనోజ్‌కుమార్‌ఝా మాట్లాడుతూ తాము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని, దళిత వ్యతిరేక, పేదల వ్యతిరేక బిల్లు అని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సిపిఎంకు చెందిన లామారమ్ కరీమ్‌మాట్లాడుతూ ఈ బిల్లు న్యాయపరమైన పరిశీలనలో నెగ్గుకురాలేదని పేర్కొన్నారు. ఈబిల్లు వచ్చే ఎన్నికలకోసమని దేశప్రజలందరికీ తెలుసన్నారు. ఈబిల్లులో స్పష్టత లేదని, ముందు ఈ బిల్లును సెలెక్ట్‌కమిటీకి నివేదించాలని, మెరుగుపరచాలని టిడిపి డిమాండ్‌చేసింది. ఎంపి వైఎస్‌చౌదరి మాట్లాడుతూ ఈ బిల్లు ఆచరణకు మంచిదేనని, అంతకుముందే ఈ బిల్లు వచ్చి ఉండాల్సిందని అన్నారు. హడావుడిగా ఈ బిల్లును తీసుకురావడంలో అర్ధంలేదన్నారు. సందిగ్ధతను తొలగించేందుకు ఈబిల్లును సెలెక్ట్‌కమిటీకి నివేదించాలనికోరారు. బిజెడికి చెందినప్రసన్న ఆచారయ మాట్లాడుతూ ఈ బిల్లును వ్యతిరేకించడంలేదని, బిల్లును ప్రవేశపెట్టడంలోప్రభుత్వ ఉద్దేశ్యాన్నే ప్రశ్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

మహాకూటమిలో భాగస్వామి కాలేం

ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, జనవరి 9: బిజుజనతాదళ్ మహాకూటమిలో భాగస్వామి కావడంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ స్పష్టంచేసారు. తన పార్టీ విదివిధానాలప్రకారం బిజెడి అటు బిజెపిపరంగానూ, ఇటు కాంగ్రెస్‌పరంగా కూడా దూరంగానే ఉంటుందని స్పష్టంచేసారు. మహాకూటమిపరంగా కూడా బిజుజనతాదళ్ ఎట్టి పరిస్థితుల్లోను భాగస్వామి కాలేదని, ఒంటరిగానే లోక్‌సభఎన్నికలకు పోటీ చేస్తుందని చెప్పారు.



ఇచ్ఛాపురంలో పైలాన్ ఆవిష్కరించిన జగన్

రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత

-ప్రజా సంకల్పయాత్ర ముగింపు సభలో జగన్

ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 9 ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రైతు సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రజాసంకల్పపాదయాత్ర ముగింపు సభ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగింది. పాదయాత్రకు గుర్తుగా లొద్దపుట్టి జాతీయ రహదారి పక్కన నిర్మించిన 88 అడుగుల విజయస్థూపాన్ని జగన్ ఆవిష్కరించారు. అనంతరం ఇచ్ఛాపురం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. నవరత్నాలాంటి 9 పథకాలతో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పాలన దిశగా శ్రీకారం చుడుతుందని అన్నారు. మొదటిగా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులకు 12 గంటలకు పగటి పూట ఉచిత విద్యుత్ అందిస్తామని, వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పారు.

ఓటర్ల నమోదు

≫ నమోదు కోసం మొత్తం 9లక్షల 15వేల అప్లికేషన్లు వచ్చాయని,ఓట్లు డిలీట్ అయినవి కూడా మళ్లీ అప్లయ్ చేయడానికి దరఖాస్తులు ఎక్కువగానే వచ్చాయన్నారు. ఒక్కరే అనేక సార్లు అప్లయ్ చేసిన వారిని డిలీట్ చేయడానికి కుదరలేదని, అందుకే వాటిని పరిశీలిస్తున్నామన్నారు. పూర్తిగా పరిశీలించకుండా తీసేస్తే ప్రజాస్వామ్యంలో సరైన పద్దతి కాదు కాబట్టి వాటిని అలాగే ఉంచామన్నారు. ఫిబ్రవరి 20న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. 2015 నుంచి ఇప్పటి వరకు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 35లక్షల ఓట్లు తొలగించబడ్డాయని, ప్రతి ఓటరు తమ ఓటు జాబితాలో ఉందో లేదో ఎప్పటికప్పుడు చెక్ చేసు కోవాలన్నారు. ఇప్పటి వరకు 25లక్షల మంది ఎన్‌రోల్ చేసుకున్నారన్నారు. 95శాతం మంది అనర్హులను తొలగించామని, 70 నుంచి 80వేల మంది అనర్హులను తొలగించామన్నారు.ఇంకా 7 నుంచి 8లక్షల ఓటర్ అప్లికేషన్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఓట్ల గల్లంతు అయిన వారి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, రెండు అడ్రెస్సులు పెట్టడం వల్ల వారిని గుర్తించలేక పోయామని చెప్పారు.మేడ్చల్ 7.4లక్షల మంది తొలగించబడ్డారని, ఓట్ల తొలగింపు అనేది ఫిబ్రవరి 22 తర్వాత జరగదన్నారు. ఫామ్ 6 ద్వారా 8లక్షల 64వేల 128 కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారని, ఫామ్ 6ఏ ద్వారా 1123 దరఖాస్తులు,ఫామ్ 7కు 10,130 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఇప్పటి వరకు టీచర్లు,పట్టభద్రులు చాలా తక్కువ మంది అప్లయి చేసుకున్నారని, పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఈనెల 31 వరకు గడువు ఉందని తెలిపారు. ఒకసారి తుది జాబితా వచ్చిందంటే చేర్చడం నా చేతిలో ఉంటుందిగానీ, తొలగించడం నా చేతిలో ఉండదన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తున్నామని పేరొ ్కన్నారు. మీడియాలో అన్ని పార్టీలను సమానంగా చూపించాలన్నారు. బిఎస్పీ థర్డ్ లార్జెస్ట్ పార్టీ అని మీడియాలో మా పార్టీ చూపించడం లేదని, వారు నా దగ్గరికి వచ్చి ఫిర్యాదు చేశారన్నారు. ఓటర్ స్లిప్‌లో గానీ ఓటరు లిస్ట్‌లో పేరు ఉంటుంది కాబట్టి ఓటు వేయవచ్చునని, ఏదైనా ఐడి ప్రూఫ్ తీసుకొని వెళ్లి ఓటు వేయొచ్చన్నారు. బోగస్,డుప్లికేట్ ఓట్ల తొలగింపు వివరాలు ఇలా ఉన్నాయి.1 జనవరి,2015 నాటికి 28,43,708 ఓట్లు1జనవరి, 2016 నాటికి 26,00,692 ఓట్లు, 1 జనవరి,2017 నాటికి 26,20,682 ఓట్లు,1జనవరి,2018 నాటికి 25,32,778 ఓట్లు,10 సెప్టెంబర్ 2018 నాటికి 26,13,677 ఓట్లు, 19 నవంబర్,2018 నాటికి 28,06,587 ఓట్లు తొలగించబడినట్లు పేర్కొన్నారు. తొలగించిన ఓటర్ల పేరుతో జాబితాలను వెబ్‌సైట్‌లో సైతం పొందుపరిచినట్లు వెల్లడించారు. తొలగించిన ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో ఓటర్లు చూసుకోవాలని ఒకవేళ పేరు తొలగించినట్లు గుర్తిస్తే ఓటరు నమోదు కోసం స్థానిక బిఎల్‌ఓను సంప్రదించాలని రజత్‌కుమార్ సూచించారు.

2019 జనవరి 1 అర్హత తేదీగా చేపట్టిన తాజా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందుకు సహకరించాలని రాజకీయ పార్టీలను కోరినట్లు తెలిపారు. తొలిదశ పంచాయతీ ఎన్నికలు జరిగే చోట్లలో 23న ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ స్థాయి అధికారులు(బిఎల్ఓ) ఓటర్ల జాబితాతో అందుబాటులో ఉండి కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుతో పాటు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారని చెప్పారు.

SINGAM KUIL RED WEDNESDAY : Draw No:187 DrawDate on:09/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 349667
2nd Prize Rs.7,000/- 12296
3rd Prize Rs.3,500/-
26618 31519 33680 37416 51528
61158 67446 69105 80003 94715
4th Prize Rs.200/-
0723 1631 1993 4032 5314 5610 6962
7014 7634 9112
5th Prize Rs.100/-
1100 2299 3276 4083 4249 5780 7123
7703 8646 8787
6th Prize Rs.50/-
0059 1048 2936 5061 6344 7667 8880
0114 1053 3058 5110 6406 7672 8937
0125 1170 3094 5159 6500 7753 9070
0190 1210 3100 5189 6522 7793 9123
0236 1243 3509 5191 6623 7946 9279
0251 1350 3599 5197 7054 7983 9455
0408 1526 3629 5524 7106 8093 9475
0442 1865 3865 5634 7172 8097 9588
0594 1916 3952 5666 7184 8256 9762
0643 2026 3960 5724 7194 8342 9894
0649 2080 4240 5798 7239 8366
0719 2169 4418 6159 7352 8380
0849 2208 4764 6201 7482 8616
0896 2273 4844 6269 7495 8640
0962 2402 4910 6287 7594 8740

KUIL SERIES
1st Prize Rs.50,000/- 296561
2nd Prize Rs.7,000/- 96204
3rd Prize Rs.3,500/-
13665 15235 25361 37929 39866
44797 48996 62265 64733 95470
4th Prize Rs.200/-
0853 1984 3395 3596 4185 4975 7895
7897 9084 9301
5th Prize Rs.100/-
0856 3288 3438 3623 5131 5370 6781
8701 8833 9391
6th Prize Rs.50/-
0070 0980 2410 3693 5502 7056 9121
0122 1094 2610 3737 5529 7082 9276
0126 1112 2718 3743 5732 7315 9481
0256 1136 2750 3756 5749 7376 9493
0264 1161 2964 3881 5826 7408 9584
0277 1306 3061 3924 5883 7535 9703
0367 1349 3071 4085 5895 7615 9722
0380 1365 3090 4168 6430 7745 9783
0453 1390 3182 4325 6481 7853 9895
0468 1540 3248 4503 6732 7874 9932
0587 1873 3378 4525 6804 8107
0674 1878 3418 4631 6840 8218
0705 1951 3508 5086 6924 8243
0724 2268 3566 5140 6972 8600
0816 2335 3692 5366 7004 8764

ROSA DEER PEARL WEDNESDAY : Draw No:187 DrawDate on:09/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 286246
2nd Prize Rs.7,000/- 33101
3rd Prize Rs.3,500/-
04764 07840 22949 29523 44738
51430 68972 96481 99230 99916
4th Prize Rs.200/-
0956 1176 2351 2573 3620 5168 7674
7692 8062 8384
5th Prize Rs.100/-
0514 1279 3149 3359 5574 6197 6317
7183 7904 9067
6th Prize Rs.50/-
0032 1463 2736 4133 5789 7042 8498
0149 1477 2801 4160 5897 7049 8604
0303 1636 2871 4291 5984 7087 8780
0464 1678 2888 4502 5996 7102 9231
0602 1739 3051 4553 6079 7199 9247
0669 1819 3064 4558 6312 7304 9294
0756 1832 3154 4720 6408 7350 9378
0957 1837 3169 4763 6452 7470 9808
1110 1903 3208 4776 6453 7619 9847
1151 1925 3383 4817 6474 7713 9904
1272 2359 3434 4982 6476 7891
1313 2425 3540 5053 6627 7936
1333 2467 3792 5182 6676 8085
1446 2507 3796 5242 6816 8121
1450 2658 4052 5311 6852 8433

DEER SERIES
1st Prize Rs.50,000/- 695526
2nd Prize Rs.7,000/- 68027
3rd Prize Rs.3,500/-
00214 02088 03891 27288 29665
31229 36033 60319 68817 80197
4th Prize Rs.200/-
0286 0469 2102 3129 5440 5938 7068
7080 8955 9309
5th Prize Rs.100/-
0199 3214 3637 4478 6169 6243 7017
7314 7873 9461
6th Prize Rs.50/-
0024 1588 2690 4003 5379 6843 8617
0234 1606 2765 4065 5383 6886 8759
0294 1688 2910 4104 5422 6918 8864
0337 1707 3011 4111 5513 6956 8973
0482 1761 3049 4206 5606 7060 8989
0552 1787 3179 4217 5783 7081 9191
0628 1877 3206 4484 5946 7336 9486
0677 1896 3333 4596 5951 7360 9585
0743 2095 3399 4831 5999 7572 9645
0895 2336 3430 4871 6148 8013 9841
0983 2423 3437 4878 6214 8056
1068 2432 3643 4906 6300 8075
1194 2629 3725 5069 6447 8539
1549 2671 3809 5077 6620 8573
1585 2687 3992 5310 6639 8597

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:187 DrawDate on:09/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 714356
2nd Prize Rs.7,000/- 68011
3rd Prize Rs.3,500/-
19560 27082 28118 29813 41698
42081 47528 70098 73552 86100
4th Prize Rs.200/-
0084 0476 0666 1693 3872 4308 5930
8321 8828 9429
5th Prize Rs.100/-
1011 2676 5271 5632 6296 7131 7652
8231 8489 9177
6th Prize Rs.50/-
0004 1841 2812 3959 5932 7188 8737
0321 1882 2882 3988 5935 7220 8830
0404 1914 2971 4041 6095 7415 8915
0441 2020 3012 4395 6266 7456 8985
0635 2160 3110 4405 6267 7550 9164
0656 2243 3236 4421 6409 7638 9283
0757 2308 3264 4541 6499 7642 9291
1008 2315 3273 4677 6635 7662 9354
1192 2344 3277 4690 6683 7982 9430
1202 2375 3352 5173 6687 8117 9498
1227 2570 3428 5303 6799 8262
1510 2585 3558 5356 6836 8362
1533 2626 3619 5462 6914 8375
1786 2759 3774 5684 6985 8650
1804 2762 3866 5711 7013 8694

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 987197
2nd Prize Rs.7,000/- 55817
3rd Prize Rs.3,500/-
09750 19943 25986 29140 35707
61772 67628 79304 94831 99995
4th Prize Rs.200/-
0375 1127 1175 3929 5449 6891 7031
7093 8272 9902
5th Prize Rs.100/-
2863 3043 3260 5416 5479 5613 6814
8046 9458 9945
6th Prize Rs.50/-
0291 1656 3086 4314 5446 7710 9327
0418 1879 3122 4357 5769 7810 9361
0425 1901 3135 4382 6014 7955 9467
0432 1948 3244 4384 6217 8125 9772
0486 1958 3356 4397 6337 8290 9798
0638 2181 3394 4419 6432 8436 9859
0682 2188 3458 4562 6465 8529 9867
0701 2234 3491 4689 6518 8614 9873
0868 2362 3653 4881 6773 8651 9927
1165 2424 3672 4882 7189 8715 9948
1171 2577 3686 4886 7299 8887
1232 2662 3729 4956 7354 9228
1352 2729 4060 4960 7384 9242
1389 2849 4143 5126 7386 9257
1415 3052 4310 5183 7541 9265

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:187 DrawDate on:09/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 683801
2nd Prize Rs.7,000/- 73415
3rd Prize Rs.3,500/-
01127 15478 28532 37899 46596
48450 85880 87500 94906 97978
4th Prize Rs.200/-
1145 2069 2519 3855 3930 6946 7122
8888 9434 9597
5th Prize Rs.100/-
1281 1413 2133 2678 4580 4649 8312
8859 9767 9875
6th Prize Rs.50/-
0031 1924 4077 5398 6988 8001 9152
0060 1942 4142 5486 7079 8059 9196
0150 2047 4179 5516 7173 8088 9281
0288 2270 4231 5592 7485 8358 9592
0378 2511 4393 5647 7489 8367 9622
0400 2631 4398 5827 7502 8460 9669
0459 2684 4434 5985 7503 8542 9696
0475 2697 4787 6225 7536 8773 9792
0651 3228 4798 6328 7539 8791 9851
0730 3230 5012 6364 7555 8795 9878
0885 3346 5307 6478 7574 8819
1193 3397 5332 6621 7755 8931
1208 3507 5337 6677 7970 9117
1560 3519 5371 6824 7973 9118
1854 3783 5389 6953 7992 9148

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 928309
2nd Prize Rs.7,000/- 90243
3rd Prize Rs.3,500/-
08087 25118 26770 50825 54364
57538 66565 67923 82949 95061
4th Prize Rs.200/-
1013 1950 2968 5320 5551 5680 6147
8818 9640 9826
5th Prize Rs.100/-
0863 1509 1568 2501 4532 5492 5899
7469 8193 8943
6th Prize Rs.50/-
0039 1369 2595 3781 6325 7650 9225
0040 1573 2816 3939 6449 7658 9282
0068 1604 2847 3946 6721 7854 9367
0158 1615 2935 4228 6771 8254 9466
0207 1734 3066 4251 6841 8335 9594
0266 1855 3069 4475 6901 8347 9626
0415 1867 3145 4650 6915 8386 9660
0419 1869 3225 5090 7016 8469 9765
0487 2174 3305 5297 7370 8648 9813
0507 2223 3306 5317 7463 8655 9842
0697 2277 3345 5520 7505 8801
0914 2313 3502 5558 7509 9016
1064 2393 3527 5893 7532 9135
1130 2559 3632 6134 7540 9154
1271 2572 3666 6139 7554 9181

SWARNALAXMI EMERALD WEDNESDAY
Draw No:187 DrawDate on:09/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 993375
2nd Prize Rs.7,000/- 56468
3rd Prize Rs.3,500/-
07874 18752 24001 35318 36539
51237 60166 63152 63771 71677
4th Prize Rs.200/-
0485 1424 4588 5359 5867
5917 6875 7938 8210 8789
5th Prize Rs.100/-
0009 0437 1709 3261 4400
4905 5253 7413 8267 8665
6th Prize Rs.50/-
0038 1085 2128 2832 3609 4406 5148 6004 6899 7318 8151 8807 9417 9679 9952
0359 1248 2250 3048 3699 4927 5334 6484 6961 7337 8235 9018 9426 9711 9972
0361 1721 2370 3255 3849 4939 5442 6489 7003 7491 8273 9108 9490 9764
0614 1728 2446 3266 4035 5043 5568 6514 7043 7564 8338 9236 9507 9807
0761 1775 2527 3289 4078 5092 5710 6607 7179 7702 8492 9246 9542 9830
0776 2003 2568 3426 4323 5121 5728 6671 7195 7774 8507 9287 9595 9880
0903 2056 2604 3511 4391 5124 5730 6712 7206 7863 8688 9381 9639 9937

అవినీతికి పాల్పడితే.. చీకట్లోకూడా పట్టుకుంటా

చౌకీదారుగా నాబాధ్యత అదే మహారాష్ట్రలో ప్రధాని మోడీ

సోలాపూర్ (మహారాష్ట్ర) జనవరి 9: చీకట్లో కూడా అవకతవకలకు పాల్పడేవారిని చౌకీదారు పట్టుకుంటాడని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రాఫెల్‌డీల్‌పై ఆరోపణలుచేస్తున్న కాంగ్రెస్ ముందు అగస్టా కుంభకోణంనుంచి స్వప్నంగా బైటికిరావాలని కోరారు. అగ్రవర్ణ పేదలకు ప్రతిపాదించిన పదిశాతం కోటా రాజ్యసభలో కూడా ఆమోదం పొందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ ప్రజాభిప్రాయం మేరకు రాజ్యసభలో కూడా ఈ బిల్లు ఆమోదం పొందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. ఇదేవిధంగా పౌరసత్వ బిల్లు ఆమోదంపై ప్రధాని మాట్లాడుతూ ముస్లిమేతరులు బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్గనిస్తాన్ నుంచి వచ్చిన వలసదారులకు ఈ బిల్లుద్వారా పౌరసత్వం కల్పించగలమని పేర్కొన్నారు. అస్సాం, ఈశాన్య రాష్ట్రాల ప్రజల హక్కులకు ఎలాంటిభంగం వాటిల్లదని తాను హామీ ఇస్తానని ఆయన పేర్కొన్నారు. అగస్టా వెస్ట్‌ల్యాండ్ వివిఐపి హెలికాప్టర్ల కొనుగోళ్ల కేసులో మధ్యవర్తి క్రిస్టియన్ మైకేల్ అరెస్టు అయ్యారని, ఫ్రెంచ్ ఉత్పత్తిదారు రాఫెల్ సంస్థ పోటీసంస్థలకు మధ్యవర్తిగా లాబీయింగ్‌చేసారన్నారు. మైకేల్ మరొక పోటీ సంస్థకోసం లాబీయింగ్ చేస్తున్నాడని, కాంగ్రెస్ ఈ లాబీయింగ్‌పై జవాబు చెప్పాలని, రాఫెల్ డీల్‌పై పెద్దఎత్తున గగ్గోలుచేస్తున్న కాంగ్రెస్ అగస్టా కేసులో మైకేల్‌గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. చౌకీదారుగా పనిచేస్తున్నవారు అవినీతినిర్మూలనకు కట్టుబడి ఉన్నారని, అవిశ్రాంతంగా తన పనిచేసుకుంటారని పేర్కొన్నారు. ఎలాంటి అవకతవకలు చేసేవారినయినా పెకలించి వేస్తాడని, చీకట్లో ఉన్నా పట్టుకుంటాడని ఆయన హెచ్చరించాడు. ప్రధానిమోడీ ఎన్‌హెచ్ 211పై నాలుగులేన్ల సోలాపూర్‌ఒస్మానాబాద్ సెక్షన్ రహదారిని ప్రారంభించారు. అలాగే భూగర్భ డ్రైనేజి వ్యవస్థ మూడు మురునీటిశుద్ధి ప్లాంట్లకు



శంకుస్థాపనచేసారు. అలాగే 30వేల ఇళ్లకు ప్రధానమంత్రి ఆవాస్‌యోజనకింద శంకుస్థాపనచేసారు. సోలాపూర్ మరాఠ్వాడా ప్రాంతంలో 972.50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డుప్రాజెక్టుతో కనెక్టివిటీపెరుగుతుందని వెల్లడించారు. అలాగే హౌసింగ్‌ప్రాజెక్టు వల్ల నిరుపేదలు, రిక్షాపుల్లర్లు, వస్త్ర, బీడీ కార్మికులకు ఉపయోగం కలుగుతుందని వెల్లడించారు. అలాగే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జైపూర్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి రాఫెల్‌పై మాట్లాడాల్సి వస్తుందని పంజాబ్ పరారయ్యారని, అంతేకాకుండా తనను రాఫెల్‌పై సమర్థించేందుకు లోక్‌సభలో చర్చకు ఒక మహిళను వదిలి వెళ్లారని విమర్శించిన సంగతి తెలిసిందే. ఒక మహిళా రక్షణమంత్రిపై కాంగ్రెస్ పార్టీ విమర్శలదాడికి దిగిందంటే మహిళలపట్ల ఎలాంటి భావనతో ఉందో వ్యక్తం అవుతున్నదని పేర్కొన్నారు. ఆగ్రాలో జరిగిన సభలో మోడీ మాట్లాడుతూ లోక్‌సభలో రక్షణ మంత్రిగా సీతారామన్ సమర్థవంతంగా విమర్శలు తిప్పికొట్టారని, రక్షణ మంత్రిగా ఒక మహిళ సమర్థవంతమైన పాత్రపోషించారని కితాబునిచ్చారు. పార్లమెంటులో రాఫెల్‌పై ఆమె ఇచ్చిన సమాధానాలతో ప్రతిపక్షాలకు మాటలారలేదని ఎద్దేవాచేసారు. వివిధ ప్రతిపక్షాలు రక్షణమంత్రినిసైతం అవమానించాయని, కేవలం ఒక మహిళనేకాకుండా రక్షణమంత్రిని దేశంలోని మొత్తం మహిళా లోకాన్ని అవమానించారని అన్నారు. కోటాబిల్లుపై ఆయన మాట్లాడుతూ లోక్‌సభలో మంగళవారం ఆమోదం లభించిందని రాజ్యసభలో కూడా ఆమోదం పొందుతుందన్నారు. అలాగే లోక్‌సభతో పాటు శాసనసభలకుసైతం ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలన్నందుకు తన వివరణ ఇచ్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకోసమే ఈ బిల్లును తెచ్చామన్న ప్రతిపక్షాల విమర్శలను ఆయన కొట్టివేసారు. ఈబిల్లును మూడునెలలక్రితమే తెచ్చామని, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ఎన్నికలకు ముందు తెచ్చామని, అప్పుడేకనుక తెచ్చింటే వారు ఎన్నికలకోసమేనని మళ్లీ విమర్శించేవారని అన్నారు. ఆ తర్వాత కర్ణాటక ఎన్నికలకుముందు తెచ్చామంటే అప్పుడు కూడా ఇదే విమర్శలు తలెత్తేవన్నారు. దేశంలో ఎన్నికలు ప్రతి ఆరునెలలకోపర్యాయం ఎక్కడో ఒకచోట జరుగుతున్నాయని, అందువల్లనే తాను లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నట్లు వెల్లడించారు.

వినియోగదారుల ఫిర్యాదుల విచారణకు జాతీయ కమిషన్ నేతృత్వంలో 28 నుంచి ఫిబ్రవరి 8 వరకు హైదరాబాద్‌లో సర్క్యూట్ బెంచ్

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి జాతీయ వినియోగదారుల కమిషన్‌లో పెండింగ్‌లో ఉన్న వినియోగదారులకు ఫిర్యాదుల అప్పీలు, రివిజన్ పిటిషన్‌లపై విచారణ జరిపేందుకు జాతీయ వినియోగదారుల వివాదాల, రెడ్రెసల్ కమిషన్(ఎన్‌సిడిఆర్‌సి) రెండు వారాలపాటు హైదరాబాద్‌లో సర్క్యూట్ బెంచ్‌ను ఏర్పాటు చేయనుంది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఆదర్శనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ కాన్ఫరెన్సు హాలులో వినియోగదారుల భద్రతా చట్టం, 1986 ప్రకారం పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ చేపట్టనుంది. ఈ సందర్భంగా కోటి రూపాయలు అంతకు పైబడిన ఫిర్యాదులను కూడా వినియోగదారులు ఈ సర్క్యూట్ బెంచ్ వద్ద నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఈ రెండు రాష్ట్రాలకు సంబంధించి కొత్తగా అప్పీల్‌గానీ, రివిజన్ పిటిషన్‌గానీ నేరుగా ఈ సమయంలో దాఖలు చేసుకోవచ్చు. వినియోగదారులు తమ ఫిర్యాదుల పరిష్కారాల కోసం ఢిల్లీ వరకు వెళ్లకుండా ఆయా రాష్ట్రాల్లోనే పరిష్కారమయ్యే విధంగా జాతీయ కమిషన్ ఆయా రాష్ట్రాల్లో సర్క్యూట్ బెంచ్‌లను ఏర్పాటు చేస్తుంది. గతంలో జాతీయ కమిషన్ కేసుల విచారణ కోసం బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, పూణే, కొచ్చిన్, అహ్మదరాబాద్, భోపాల్, నాగపూర్, చండీఘడ్, జైపూర్, లఖ్‌నవ్, కొలకత్తాలలో సర్క్యూట్ బెంచ్‌లను ఏర్పాటు చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న వినియోగదారుల కేసుల పరిష్కారానికి జాతీయ కమిషనర్ అధ్యక్షుడు ఆర్.కె.అగర్వాల్ నేతృత్వంలో కేసుల విచారణను చేపట్టనున్నారు. వినియోగదారుల కేసులకు సంబంధించి నెల రోజుల ముందు నోటీసులు అందుకున్న వారు ఈ సర్క్యూట్ బెంచ్ ముందు హాజరుకావాల్సి ఉంటుంది.

ఎపి సచివాలయంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

కోలాటం, హారిదాసులు కళాకారులతో సందడి



సచివాలయ ప్రాంగణంలో హారిదాసులతో కళకళ

వెలగపూడి సచివాలయం, జనవరి 9, ప్రభాతవార్త: సచివాలయంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం కావడంతోపాటు బుధవారం కోలాటం,హారిదాసులు,గంగిరెద్దులతో ప్రాంగణం అంతా సందడిగా మారింది.మహిళా ఉద్యోగులకు ముగ్గులపోటీలు,కబడ్డీ పోటీలు మొదలు కావడంతో ఉద్యోగులందరూ ప్రాంగణ ఆవరణలోనే ఉన్నారు.అన్ని శాఖలకు సంబంధించి మహిళలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగులతో ముగ్గులు వేశారు.న్యాయ నిర్ణేతల బృందం అన్ని ముగ్గులను ఫోటోలు తీసుకొని వారి వివరాలు నమోదు చేసోవడంతోపాటు ఉత్తమ ముగ్గను ఎంపికచేస్తారని తెలిపారు.సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యు.మురళీకృష్ణ స్వయంగా సంక్రాంతి సంబరాలను పోటీలను తిలకించారు.కార్యక్రమం మూడురోజులు పాటు జరుగుతుందని చివరిరోజు విజేతలను నిర్ణయించి బహుమతులను అందిస్తామని నిర్వహకులు తెలిపారు.

15 నుంచి ఏడుకొండల స్వామికి సుప్రభాతసేవ

తిరుమల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి ఈనెల 15వతేదీ మంగళవారం తెల్లవారుజామునుంచి యధావిధిగా సుప్రభాత సేవ మొదలుకానుంది. శ్రీమహావిష్ణువు వైకుంఠం వదలి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించినప్పటినుంచి అనాదికాలంగా తెల్లవారుజామున "కౌసల్యా సుప్రజా రామా పూర్వాసంధ్యాప్రవర్తతే"అంటూ ఆలయఅర్చకులు,సన్నిధి గొల్లలు సుప్రభాతసేవలో తిరుమలేశుని మేల్కొలుపుతారు. ఏడాదిలో నెలరోజులు ధనుర్మాసంలో మాత్రం సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై ప్రవచనాలు పఠిస్తారు. ధనుర్మాసం ఘడియలు ఈనెల 14వతేదీతో ముగియనుండటంతో 15వతేదీ నుంచి యధావిధిగా తెల్లవారుజామున శ్రీనివాసుడికి సుప్రభాతసేవ పున:ఆరంభంకానుంది. గత ఏడాది డిసెంబర్ 16వతేదీ సాయంత్రం 5.19గంటలకు ధనుర్మాసం ఘడియలు ప్రారంభంకావడంతో శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 17వతేదీ నుంచి జనవరి 14వరకు గోదాతిరుప్పావై ప్రవచనాలతో స్వామివారిని మేల్కొలుపుతున్నారు. ఈనేపథ్యంలో ఈనెల 14వతేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికానుండటంతో జనవరి 15వతేదీ మంగళవారం నుంచి తెల్లవారుజామున 3గంటలకు యధావిధిగా సుప్రభాతసేవతో శ్రీవేంకటేశ్వరుని అర్చకులు మేల్కొలపనున్నారు.

అంతామంచి జరగాలని శ్రీవారిని ప్రార్థించా: నాగార్జున

"ఓంనమోవేంకటేశాయ" చిత్రంలాంటి మరో మంచిచిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తానని సినీనటుడు నాగార్జున తెలిపారు.నూతన ఏడాదిలో ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరుని దర్శనానికి వచ్చానని, మంచి దర్శనం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీవారిని దర్శించుకుని అందరికీ అంతా మంచిజరగాలని, ఈ సంవత్సరం శుభాలు కలగాలని ప్రార్థించినట్లు నాగార్జున తెలిపారు. రాజకీయరంగప్రవేశం గురించి మీడియా కోరినా అలాంటి ఆలోచన ఏమీలేదని సమాధానం దాటవేశారు. అందరికీ మంచిజరగాలని స్వామివారి ఆశీస్సులందుకున్నట్లు చెప్పారు. సినీనటుడు అక్కినేని నాగార్జున బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్‌నుంచి మహాద్వారంమీదుగా సన్నిధిలోకి చేరుకున్నారు. శ్రీవారినిదర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకులమండపం లో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హారీంధ్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎన్టీఆర్ బయోపిక్ సంపూర్ణ చిత్రంగా లేదు: లక్ష్మీపార్వతి

తిరుమల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న మహానాయకుడు ఎన్టీరామారావు అని, చివరిక్షణాల్లో ఆయన పడిన క్షోభ,కన్నీటి బాధలను ,నిజజీవిత విశేషాలను సంపూర్ణంగా చిత్రంలో చూపించినపుడే అది "ఎన్టీఆర్ బయోఫిక్" చిత్రమవుతుందని ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి అన్నారు. ఇలా సగంవిషయాలు, ఎన్టీఆర్ సగం జీవిత విశేషాలు చూపి బయోపిక్ అని పేరుపెట్టుకోవడం కూడా మంచిది కాదని ఆమె విమర్శించారు. ఎన్టీరామారావు కుటుంబసభ్యులు తనపట్ల ఎంతో ప్రేమతో,ఆదరాభిమానంతో వున్నారని, అయితే ఆయన అల్లుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ కుటుంబసభ్యులను తనకు దూరం చేసేలా వ్యవహరించారని ఆరోపించారు. నిజంగా బాలకృష్ణ,ఆయన కుటుంబసభ్యులంలే తనకు ఎంతో అభిమానముందన్నారు. ఎన్టీఆర్ (ఆయనతండ్రి) జీవిత విశేషాలతో చిత్రం తీస్తున్నట్లు తెలిసిందని,అయితే దర్శకుడు రాంగోపాల్‌వర్మ తనకు ఎలాంటి వివరాలు చెప్పలేదని అన్నారు. కనీసం తనకు తెలిసిన విషయాలు కూడా సినిమాలో లేవని ఆమె పేర్కొన్నారు. తన బావకు భయపడి నటుడుగా బాలకృష్ణ ఎన్టీఆర్ జీవితవిశేషాలను పూర్తిగా చిత్రంలో తీసుకురాలేదని ఆమె అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజలకు ఆదర్శవంతమైన పరిపాలన ,ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని వారికి మంచిచేయాలనే తపనతో గతంలో ఎన్టీరామారావు, ఆ తరువాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన సాగించారని లక్ష్మీపార్వతి తెలిపారు. ఇప్పుడు ప్రజలకు మంచిపాలన అందడంలేదని, అవినీతితో స్వార్థంతో పాలనసాగిస్తున్నారని ఆమె టిడిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్టీఆర్ భార్యగా తనకు ఎన్నో అవమానాలు, బాధలు పెట్టారని అన్నారు. ఎన్టీఆర్ కొడుకులను అవమానపరిచారని ఆమె పేర్కొన్నారు. 23సంవత్సరాలుగా తాను ఎన్నో కష్టనష్టాలు అనుభవించానని ఇప్పుడు మా నాయకుడు జగన్ మంచిపాలన అందించేదిశగా ఆయనకు మంచిజరగాలని, వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ గెలవాలని, ముఖ్యమంత్రి అయి ప్రజలకు అవసరమైన మంచిపాలన అందించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. గురువారం జగన్ తిరుమలకు వస్తున్న సందర్భంగా ఆయనకు అంతా మంచిజరగాలని స్వామివారిని కోరానని తెలిపారు. బాలకృష్ణ తన బావకు భయపడి ఎన్టీఆర్ చివరిజీవిత క్షణాల విశేషాలతో చిత్రం తీయలేరని ఆమె అన్నారు. ప్రజలకు అన్యాయం చేసేవారు, అవినీతిపరులు,ద్రోహంచేస్తున్నవారు ఈ ప్రజావ్యవస్థనుంచే తొలగిపోవాలన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆమె శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు.

ఇండియన్ ఎంబసీ వద్ద కలకలం

సిడ్నీ: ఆస్ట్రేలియాలోని భారత ఎంబసీ వద్ద బుధవారం ఉదయం అనుమానిత వస్తువులు కనబడటంతో కలకలం చెలరేగింది. వాటిని పేలుడు పదార్థాలుగా భావిస్తున్నారు. బాంబు నిర్వీర్య దళం, ఫైర్ ఇంజన్లు, ఎమర్జెన్సీ వాహనాలు ఎంబసీ వద్దకు చేరుకున్నాయి. సిబ్బందిని కార్యాలయం నుంచి ఖాళీ చేయించారు. ఇండియాతోపాటు పాకిస్తాన్, న్యూజిలాండ్, జపాన్, దక్షిణకొరియా, జర్మనీ, గ్రీస్, స్పెయిన్, సెచెల్లెస్, స్విట్జర్లాండ్, క్రొయేషియా, ఈజిప్టు, యూకే, యూఎస్‌ఏ ఎంబసీల వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొందని ఓ స్థానిక చానల్ పేర్కొంది. అక్కడ కూడా అనుమానిత ప్యాకేజీలు బయిట పడటంతో భయాందోళనలు మొదలయ్యాయని వెల్లడించింది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని తెలిపింది.

మమత పార్టీకి మరో షాక్

పార్టీకి రాజీనామా చేసిన టిఎంసి ఎంపి

న్యూఢిల్లీ, జనవరి 9: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. టిఎంసికి చెందిన మరో ఎపి పార్టీకి రాజీనామాచేసి బిజెపిలో చేరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌పై దృష్టిపెట్టిన బిజెపి టిఎంసి ప్రాబల్యానికి అడ్డుకట్టవేయాలని వ్యూహాలు ప్రారంభించింది. పార్టీ అధ్యక్షుడు అమిత్‌షాతో సమావేశమైన అనంతరం ఖాన్ బిజెపిలోచేరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, పోలీస్‌రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం లేని రాష్ట్రంలో ప్రజలు ఓటువేయలేరని, పోలీస్‌రాజ్యం నడుస్తోందని న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. బిష్ణుపూర్ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖాన్ అంతకుముందు రాష్ట్ర అసెంబ్లీలోసైతం ఎమ్మెల్యేగా కొనసాగారు. కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఈమేరకు ఖాన్ బిజెపిలోచేరుతున్నట్లు ప్రకటించారు.

ఇద్దరు ఎంపిలపై టిఎంసి బహిష్కరణ వేటు

కోల్‌కత్తా, జనవరి 9: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై తృణమూల్‌కాంగ్రెస్ ఇద్దరు పార్లమెంటుసభ్యులను బహిష్కరించింది. బిష్ణుపూర్ ఎంపిపై కూడా క్రమశిక్షణవేటుపడింది. తృణమూల్ సెక్రటరీ జనరల్ పార్థా బెనర్జీ పార్టీ నిర్ణయాన్ని వెల్లడించారు. సౌమిత్రా ఖాన్, అనుపమ్ హజ్రాలను పార్టీనుంచి బహిష్కరించినట్లు వెల్లడించారు.

జైలులో రియాల్టర్‌ను హింసించడంపై సుప్రీం సీరియస్

న్యూఢిల్లీ, జనవరి 9: మాజీ ఎంపి ఆతిక్ అహ్మద్ డియోరియా జైలులోనే ఒక రియాల్టర్‌ను పిలిపించి బెదిరించిన సంఘటనపై సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈసంఘటనపై వారం రోజులలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఈ సంఘటన తర్వాత అహ్మద్‌ను బరేలీ జైలుకు తరలించారు. రియాల్టర్‌ను కిడ్నాప్‌చేసి డియోరియా జైలుకు తీసుకునివచ్చి దాడిచేసి కొట్టి హింసించి తన వ్యాపారాలను తన సన్నిహితుని పేరున బదిలీ చేయాలని నిర్బంధించాడన్న ఆరోపణలున్నాయి. న్యాయవాది బిజెపి నేత అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిల్ విచారణచేసిన కోర్టు ఆదేశాలుజారీ చేసింది. ఇలాంటి రాజకీయ నాయకులను జీవిత కాలం చట్టసభలకు పోటీచేయకుండా నిషేధించాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఈకేసుల విచారణకు స్పెషల్‌కోర్టులు ఏర్పాటుచేయాలని, నేరపూరిత రాజకీయాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రాష్ట్రపాలనా యంత్రాంగం ఇటీవలే డియోరియా జైలులో సోదాలునిర్వహించింది. రియల్‌ఎస్టేట్ డీలర్ మోహిత్ జైస్వాల్ గతనెల 28వ తేదీ చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ఈ దాడిచేసింది. తనను లక్నోలో కిడ్నాప్‌చేసి జైలుకు తీసుకునివచ్చారని, జైలులోనే ఉన్న డాన్ తనను ఆతని అనుయాయులతో కొట్టి హింసించారని తనకున్న ఐదు సంస్థలను అహ్మద్ సన్నిహితునిపేర బదిలీచేయాలని ఒత్తిడితెచ్చారన్నారు.

విమానాశ్రయంలో కూతురు లగేజీని లాక్కెళ్లినట్లుగా ఈడ్చుకెళ్లిన తండ్రి

వాషింగ్టన్: వాషింగ్టన్ డూల్స్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓతండ్రి తన కూతురును సామానును (లగేజీ) పట్టుకొని లాక్కెళ్లినట్లుగా తీసుకెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కూతురును అలా లాక్కొని వెళ్తుంటే వీడియో తీశారు. దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కుమార్తె టోపీ ఉండే స్వెటర్ లేదా జాకెట్ వంటి దుస్తులు ధరించింది. ఆ టోపీని పట్టుకొని విమానాశ్రయంలో నుంచి ఆమెను లాక్కొని వెళ్తున్నాడు. తండ్రి కూతురును లాక్కెళ్తుండగా మరో కూతురు వారి వెనుక నడుస్తోంది. ఆ పాప గులాబి రంగు జాకెట్ ధరించి ఉంది. ఈసంఘటన కొత్త ఏడాది రోజున జరిగింది. వీడియో తాజాగా వెలుగు చూసింది. దీంతో ఇది వైరల్‌గా మారింది. తండ్రి తనను లాక్కెళ్తున్నా ఆ చిన్నారి అరవడం కానీ, భయపడటం కానీ చేయలేదు. చేతిలో లగేజీ మరో సోదరి వారిని అనుసరించింది. కాగా ఈ వీడియో వైరల్ కావడంతో తండ్రి స్పందించాడని తెలుస్తోంది. కుమార్తె తన వెనక నడవడం ఇబ్బందిగా అనిపించిందని అందుకే అలా లాక్కొని వెళ్లానని వివరణ ఇచ్చాడు.

సౌదీలో రహస్య విడాకులు ఇక చెల్లవు

రియాద్: మహిళల హక్కులను పరిరక్షించాలని సౌదీ ప్రభుత్వం నిర్ణయించుకుంది. సౌదీలో ప్రస్తుతం రహస్య విడాకుల విధానం కొనసాగుతుంది. భర్త విడాకులు ఇచ్చింది కూడా భార్యకు తెలిసేది కాదు. ఇలాంటి విధానంతో మహిళల హక్కులకు భంగం వాటిల్లుతుంది. మహిళలు న్యాయస్థానాలను ఆశ్రయించినప్పటికీ కూడా సరైన న్యాయం జరగడం లేదు. విడాకుల సమాచారం అందకపోవడంతో అనేక మంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో ఈ విధానాన్ని రద్దు చేయాలని సౌదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. విడాకులు ఇవ్వాలని భావిస్తున్న భర్త కచ్చితంగా భార్యకు నోటీస్ పంపాల్సిందేనని సౌదీ ప్రభుత్వం స్పష్టం చేసింది. విడాకులు ఎందుకు ఇవ్వాలనుకుంటున్నారో కూడా నోటీసులో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించింది. కాగా, మహిళల హక్కుల పరిరక్షణ కోసం సౌదీ యువరాజు మొహ్మద్ బిన్ సల్మాన్ పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నాడు. ముస్లిం మహిళలు స్టేడియంకు వెళ్లి ఫుట్‌బాల్ మ్యాచ్‌లను తిలకించవచ్చునని, పురుషులతో సమానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చునని అన్నారు. బహుళ జాతీయ కంపెనీల్లోనూ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. అంతేగాకుండా, పురుషులతో సమానంగా ముస్లిం మహిళలు కూడా డ్రైవింగ్ చేయవచ్చునని ప్రకటించారు. సౌదీ యువరాజు నిర్ణయాల పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా, రహస్య విడాకుల విధానాన్ని వ్యతిరేకించిన సల్మాన్ అందరి దృష్టిని ఆకర్షించారు.

రైతు బలమేంటో ప్రధాని మోడీకి చూపించారు

రాజస్థాన్ రైతు ర్యాలీలో రాహుల్ గాంధీ



జైపూర్, జనవరి 9: నిరాశా, నిస్పృహల్లో ఉన్న రైతులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఇటీవలి ఎన్నికల్లో తమ బలమేంటో చూపించారని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. చౌకీదారు అని చెపుకుంటున్న మోడీ లోక్‌సభలో ఒక నిమిషంపాటు కూడా కూర్చోలేకుండా ఉన్నారని, రాఫెల్ అంశంపై జరిగే చర్చపట్ల ఒక్కనిమిషం కూడా కూర్చోలేకుండా ఉన్నారని ఎద్దేవాచేసారు. రైతాంగం వ్యవసాయరంగం సంక్షోభంతో తీవ్ర నష్టాలకు లోనయ్యారని ప్రభుత్వపరంగా చేయూత అందకపోవడంతో ప్రధాని మోడీకి ఇటీవలి ఎన్నికల్లో తన బలాన్ని చూపించారని అన్నారు. హిందీభాషా రాష్ట్రాల్లో అంటే రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో బిజెపి అధికారం కోల్పోయిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో రైతుర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తూ అధికారం చేపట్టిన పదిరోజులకే రైతురుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చామని, కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన ప్రతిరాష్ట్రంలో ఇదే అమలుచేస్తామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైతం రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని అన్నారు. పదేపదే తాను చౌకీదారునని చెప్పుకుంటున్న ప్రధానిమోడీ లోక్‌సభలో రాఫెల్ చర్చ జరుగుతుంటే ఒక్కనిమిషం కూడా కూర్చోలేకుండా ఉన్నారని అన్నారు. రాఫెల్‌డీల్‌పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ దర్యాప్తును డిమాండ్‌చేసామని రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పలేకపోయారని లోక్‌సభలో జరిగిన చర్చలో ఏ ఒక్కటీ చెప్పలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ రాజస్థాన్,మధ్యప్రదేశ్,ఛత్తీస్‌ఘర్‌లలో గత డిసెంబరులో జరిగిన ఎన్నికల్లో బిజెపిని ఓడించి అధికార పగ్గాలుచేపట్టిన సంగతి తెలిసిందే.

రథసప్తమికి తిరుమలలో నిరంతరాయంగా భక్తులకు సేవలు

తిరుమల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలలో ఫిబ్రవరి 12వతేదీ మంగళవారం నిర్వహించనున్న ఒకరోజు బ్రహ్మోత్సవం, సూర్యజయంతి(రథసప్తమి) పర్వదినాన భక్తులకు నిరంతరాయంగా విశేష సేవలందించేందుకు సిద్ధంకావాలని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు అధికారులకుసూచించారు. తిరుమలలోని అన్నమయ్యభవన్‌లో సీనియర్ అధికారులతో జెఇవో శ్రీనివాసరాజు సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఇవో మాట్లాడుతూ రథసప్తమిని ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తారని, ఆ రోజు వాహనసేవలు వీక్షించేందుకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు వివిధ విభాగాలు మరింత కృషిచేయాలని అన్నారు. నెలరోజులముందునుంచే రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేపట్టుకోవాలన్నారు. ఆరోజు మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు ఉదయం నుంచి సాయంత్రం వరకు సేవలందించేందుకు గ్యాలరీల వారీగా శ్రీవారి సేవకులకు విధుల కేటాయించాలని టిటిడి పిఆర్‌వో డాక్టర్ రవిని ఆదేశించారు. ఈ పర్వదినానికి విధులు కేటాయించే ఉద్యోగుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీవారి సేవకుల సాయంతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు తగిన ఏర్పాట్లు, వైద్యసేవలందించేందుకు తగినంతమంది వైద్యసిబ్బందిని అందుబాటులో వుంచుకోవాలని సిఎంవో డాక్టర్ నాగేశ్వరరావుకు జెఇవో శ్రీనివాసరాజు సూచించారు.

22న వృద్ధులు, దివ్యాంగులు, 23న చంటిపిల్లలకు శ్రీవారి ప్రత్యేక దర్శనం

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రశాంతంగా..సాఫీగా దర్శనం చేసుకునేందుకు వృద్ధులు,దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు టిటిడి ప్రత్యేక సదుపాయం కల్పించిన విషయంవిదితమే. ఈనెలలో 22వతేదీ మంగళవారం వృద్ధులు,దివ్యాంగులుభక్తులకు, 23న ఐదేళ్ళలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు టిటిడి ప్రత్యేక దర్శనం కల్పిస్తోంది. మొత్తం 4వేలమందికి ఈ అవకాశం కల్పిస్తోంది. ఉదయం 10గంటలకు స్లాట్‌కు వెయ్యిమందికి, మధ్యాహ్నం 2గంటలస్లాట్‌కు 2వేలటోకెన్లు, సాయంత్రం 3గంటల స్లాట్‌కు వెయ్యిమందికి టోకెన్లుజారీచేస్తారు. ఆదార్‌కార్డుతో ఈ దర్శనం ఉచితంగా కల్పిస్తోంది. సాధారణరోజుల్లో ఏడాదిలోపు చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనం కల్పిస్తే ఈప్రత్యేకరోజుల్లో ఐదేళ్లలోపు చంటిపిల్లలు తల్లిదండ్రులు 23వ తేదీన సుపథం మార్గం ద్వారా స్వామివారిని దర్శించుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవచ్చు. ఇప్పటికే ప్రతిరోజూ 1400మందికి వృద్ధులు,దివ్యాంగులకు ఉదయం, మధ్యాహ్నం వేళలలో, ఐదేళ్లలోపు వయస్సున్న చంటిబిడ్డల తల్లిదండ్రులకు సుపథం మార్గంలో దర్శనం కల్పిస్తున్న విషయం విదితమే.

19నుంచి శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం

21న తిరుమలకు భజనబృందాలు

తిరుమల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 19 నుంచి 21 వరకు శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం నిర్వహించనున్నట్లు దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేకాధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య బుధవారం తెలిపారు. మెట్లోత్సవ సంబరాలు తిరనుపతిలోని రైల్వేస్టేషన్ వెనుక వైపువున్న టిటిడి మూడోసత్రం ప్రాంగణంలో జరగనున్నాయి. మూడు రోజులపాటు ఉదయం 5గంటలనుంచి 7గంటలవరకు భజన మండళ్లలో సుప్రభాతం, ధ్యానం,సామూహిక కార్యక్రమాలు చేపడతారు. ఉదయం 8.30 గంటలనుంచి 12గంటలవరకు ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక ప్రాంతాలకుచెందిన భజనమండళ్ళు సంకీర్తనలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3గంటలనుంచి సాయంత్రం 6గంటలవరకు ధార్మిక సందేశాలు,హారిదాసులు మానవాళికి ఉపదేశించిన ఉపదేశాలు తెలియజేస్తారు.సాయంత్రం 6గంటలనుంచి 8గంటల వరకు సంగీతవిభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయి. జనవరి 19న శనివారం సాయంత్రం 4గంటలకు శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయం నుంచి మూడవసత్రం ప్రాంగణం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. 20వతేదీ సాయంత్రం 6గంటలనుంచి రాత్రి 8గంటలవరకు అధికార ప్రముఖులు సందేశాలు ఇవ్వనున్నారు. 21వతేదీ సోమవారం ఉదయం 4.30గంటలకు అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లపూజ నిర్వహిస్తారు. అనంతరం వేలసంఖ్యలో వచ్చేభజనమండలి సభ్యులతో సాంప్రదాయ భజనలుచేస్తూ సప్తగిరీశుని చేరుకుంటారు. ఇలా సప్తగిరులను అధిరోహించి సప్తగిరీశుని దర్శిస్తే వారికి సకల అరిష్టములు తొలగి సర్వాభీష్టాలు కలుగుతాయి.

మరోమారు తెరపైకి ఇంద్ర సహానీ

అగ్రవర్ణాల రిజర్వేషన్ బిల్లుపై కోర్టుకు వెళ్లే ఆలోచన

ఈ బిల్లును కోర్టు కొట్టివేస్తుందని ఆశాభావం



న్యూఢిల్లీ: ఎన్నికలకు ముందు మోడీ సర్కారు తీసుకొచ్చిన అగ్రకులాల పేదలకు రిజర్వేషన్లు అంశంపై దేశమంతా ఒకేచర్చ జరుగుతుంది. ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి పదిశాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న మోడీ సర్కార్ నిర్ణయంపై అనుకూల, ప్రతికూల వ్యాఖ్యలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో ఈ నిర్ణయాన్ని కోర్టులకు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయా...? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. ఇంతకీ కోర్టులో ఎవరు పిటిషన్ దాఖలు చేస్తున్నారు. అగ్రకులాల పేదలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో అన్ని విపక్ష పార్టీలుమద్ధతు పలికాయి. మరి ఈ బిల్లును ఎవరు వ్యతిరేకిస్తున్నారంటే ఇంద్ర సహానీ....ఒకప్పుడు బాగా వినిపించిన పేరు. పేరుగాంచిన సుప్రీంకోర్టు న్యాయవాది. 1992లో నాడు పివి నర్సింహారావు ప్రభుత్వంలో ఈమె పేరు బాగా వినిపించింది. నాడు పివి నరసింహారావు ప్రభుత్వంలో 10 శాతం రిజర్వేషన్ పెంచాలని నిర్ణయం తీసుకున్న సమయంలో ఇంద్ర సహానీ పిటిషన్ వేశారు. దీంతో సుప్రీం కోర్టు రిజర్వేషన్ల శాతంపై సీలింగ్ విధిస్తూ తీర్పు చెప్పింది. రిజర్వేషన్లు 50శాతానికి మించరాదని ఆదేశాలు జారీ చేసింది. నాడు ఈఘనత ఇంద్రసహానీకి దక్కిందని చెబుతారు. ఇప్పుడు అదే చరిత్ర రిపీట్ అయ్యే అవకాశం కనిపిస్తున్న నేపథ్యంలో ఇంద్రసహానీ దీనిపై స్పందించారు. రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఉద్యోగావకాశాల్లో, విద్యావకాశాల్లో అర్హులైన అభ్యర్థులు నష్టపోతారని ఆమె వాదిస్తున్నారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లును కోర్టులు సవాల్ చేస్తాం. ఈ రాజ్యాంగ బిల్లుపైస కోర్టులో పిటిషన్ వేయడంపై ఆలోచన చేస్తున్నారు. ఈ బిల్లు అమలైతే 50శాతంగా ఉన్న రిజర్వేషన్ సీలింగ్‌ను 60శాతానికి పెంచినట్లు అవుతుంది. దీనివల్ల జనరల్ కేటగిరీలోని అభ్యర్థులు అర్హులైన అభ్యర్థులకు నష్టం జరుగుతంది. కాబట్టి ఈ రాజ్యాంగ బిల్లును సుప్రీం కోర్టు కొట్టివేసిందని ఇంద్ర సహానీ అన్నారు. ఇక నాటి పరిస్థితులను ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. నాడు పివి నర్సింహారావు ప్రభుత్వ ఉద్యోగాల్లో అగ్రకులాల పేదలకు రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయం తీసుకున్న సమయంలో చాలా మంది నిరసనలు వ్యక్తం చేశారని...అప్పుడే పిటిషన్ వేయాలని తాను భావించి పిటిషన్ వేసినట్లు నాటి పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. ఈ పిటిషన్ చాలా బెంచ్‌ల ముందుకు విచారణకు వెళ్లిందని చివరగా జస్టిస్ వెంకటాచలయ్య నేతృత్వంలోని ధర్మాసనం రిజర్వేషన్లపై 50శాతానికి సీలింగ్ విధిస్తూ తీర్పు చెప్పిందని గుర్తుచేశారు. నాడు రిజర్వేషన్లకు సంబంధించి దేశంలో నెలకొన్న పరిస్థితిపై మీడియా విపరీతమైన కవరేజీ ఇచ్చిందని వెల్లడించిన సహానీ...పిటిషన్‌ను ముందుగా ద్విసభ్య ధర్మాసనం ముందుకు రాగా...ఆ తర్వాత త్రిసభ్య ధర్మాసనం ముందుకు అనంతరం ఐదుగురు సభ్యుల ధర్మాసనం ముందుకు వచ్చిందని.....చివరగా ఏడుగురు సభ్యుల ధర్మాసనం తొమ్మిది సభ్యుల ధర్మాసనం ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. ఇక తొమ్మిది సభ్యుల ధర్మాసనం మండల్ కమిషన్ నివేదికను ఆమోదించింది. బిసిలకు 27శాతం, ఎస్‌సి, ఎస్‌టి ఇతర వెనుకబడిన వర్గాల వారికి కలిపి రిజర్వేషన్లు 50శాతం సీలింగ్ దాటకూడదని తీర్పు వెల్లడించినట్లు సహానీ చెప్పారు. అంతేకాదు నరసింహారావు ప్రభుత్వం తీసుకొచ్చిన 10శాతం రిజర్వేషన్ల నోటిఫికేషన్‌ను కొట్టివేసింది. 1992 సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పులో ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించింది. రాజ్యాంగంలోని 16(4) అధికరణ వెనుబడిన వర్గాల వారిని కులం ఆధారంగానే గుర్తిస్తారని ఆర్థిక పరిస్థితుల పరంగా కాదని సుప్రీంకోర్టు గుర్తించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16లను సవరణ చేసేందుకు మోడీ సర్కార్ అడుగులు వేస్తోందని దీన్ని కోర్టు కొట్టివేసిందని ఇంద్రసహానీ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

వార్త

గ్రంథాలయాలు ప్రపంచానికి కిటికీలు. గ్రంథాలయాల్లేని ఊళ్లు అజ్ఞానాంధకార కూపాలు.

- చిలకమర్తి

విషసంస్కృతి విస్తరిస్తే విలయమే!

చదువుకోకముందు పెసలు అనేవారు, చదివిన తర్వాత పిసలు అన్నారట వెనుకటికి ఎవరో. చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. ఏది చెడో, ఏది మంచో గ్రహించే విచక్షణతోపాటు ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతో పాటు వారూ కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు రాచబిడ్డలమని, రాచరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో కూడా సమగ్రమైన మార్పులు వచ్చాయి. అత్యంత ప్రభావంతులైన యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో మరోవాదనకు తావులేదు. కానీ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగకతప్పదు. గత సోమవారం రాత్రి డిసెంబరు 31న పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత చేసిన అల్లరి అంతా ఇంతాకాదు. కొన్ని నగరాల్లో ఆడ,మగ తేడా లేకుండాపోయింది. నూతన సంవత్సరం ఆరంభం పేరుతో అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి వెర్రిగంతులు వేయడం, కొన్ని క్లబ్‌లలో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టలు, వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతికి పరాకాష్ట. నగరాల్లో ఎక్కడ చూసినా వందల మంది యువతీయువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపీ న్యూయిర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. ఈ ఆనందకేళిలో అదుపు తప్పి ఎంత మంది గాయపడ్డారో స్పష్టంగా సమాచారం లేదు. కానీ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన యువతీయువకులను గమ్యం చేర్చడానికి పోలీసులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఈసారి యువతులు కూడా వందలసంఖ్యలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడటం ఆవేదన కలిగిస్తున్నది. సంవత్సరం ఆరంభంలోనేకాదు వారం రోజులు దాటిపోయినా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పట్టుబడిన యువతీయువకులను పోలీసులు కౌన్సిలింగ్ చేసి కోర్టు ముందు హాజరుపరిస్తే ఏకంగా కోర్టు మూడు రోజుల నుంచి పదిహేను రోజుల వరకు జైలుశిక్ష విధించింది. బహుశా ఇంతపెద్దఎత్తు యువతీయువకులకు జైలుశిక్ష విధించడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇదంతా పాశ్చాత్యసంస్కృతే. ఈ ప్రభావం క్రమేణా నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. గ్రామీణ జీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే కూచిపూడి, భరతనాట్యం, జానపదకళలు, పాశ్చాత్యనాగరికత వెల్లువ, ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. అనేక మతాలు, అంతరాల దొంతరలపై నిర్మితమైన మన కళాసంస్కృతిని కాపాడుకోలేమోననిపిస్తున్నది. గతంలో జాతరలు, తిరునాళ్ల జరిగినా ఆయా ప్రాంతాలకు ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపదకళలు, పురాణాలకు చెందిన హరికథలు, బుర్రకథలు, ఉగ్గకథలు, నాటకాలు, పగటివేషాలను ఎంతో ఆహ్లాదకరంగా ప్రదర్శించేవారు. పండుగ దినాల్లో కూడా ఇలాంటి కళలతోపాటు కోలాటం, భజనలు చేస్తూ గడిపేవారు. ప్రతికళారూపం మన సంస్కృతికి అద్దంపట్టడమేకాక ప్రజలకు ధర్మాధర్మా వివేచనను, ఆలోచలనల్లో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేది. మనం వేసే ప్రతి అడుగులోనూ మన సంస్కృతి, నాగరికతలు విశిష్టాత పరిమలాలు గుబాలించేవి. ప్రతిమాటలో సభ్యత, సంస్కారం తొణికిసలాడుతుండేవి. ఇప్పుడు వాటి స్థానంలో రికార్డు, డిస్కో డాన్సులు ప్రత్యక్షమయ్యాయి. వేలాది ప్రజల ముందు అంగాంగ ప్రదర్శన చేస్తున్నారు. గ్రామాలు సైతం సెక్స్‌సీమలుగా మారిపోతున్నాయి. ఏ సందర్భమైనా పండుగ, పబ్బాలకైనా చావులాంటి విషాదసందర్భాల్లో సైతం మద్యం వాడకాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మొన్న ఆంగ్ల నూతన సంవత్సరం రోజున మద్యం ఏరులైపారింది. గుండబా, అక్రమ సారా గురించి చెప్పాల్సిన పనిలేదు. వీటికితోడు మాదకద్రవ్యాల వ్యాపారం, వినియోగం విపరీతంగా పెరిగిపోతున్నది. గంజాయిసాగును అడ్డుకోలేకపోతున్నారు. మరొకపక్క నేరాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. పోలీసులు ఎంత ప్రయత్నం చేసినా నేరం జరిగిన తర్వాత దోషులను పట్టుకోగలుగుతున్నారు. శిక్షలు వేయించగలుగుతున్నారే తప్ప ముందుగా నిరోధించలేకపోతున్నారు. ఇంకొక పక్క లైంగిక నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒక కారణమని పోలీసులు అంగీకరిస్తున్నారు. గతంలో ఈ సంస్కృతి మగవారికే పరిమితమై ఉండేది. అవి క్రమేణాయువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మధ్యతరగతికి చెందిన యువతీయువకులు ఈ క్లబ్‌ల్లో ప్రవేశించడానికి ఆరాటపడుతున్నారు. ఇది ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అందుకోసం యువత నానా అగచాట్లుపడుతున్నారు. విలాసవంతమైన జీవన నేపథ్యంలో ఖర్చుపెరిగి వాటిని అందుకోవడానికి పెడతోవపడుతున్నారు. ఇంజినీరింగ్, పోస్టుగ్రాడ్యూయేషన్ చదివిన విద్యార్థులు కూడా గతంలో దొంగతనం కేసుల్లో ముఖ్యంగా చేయిన్‌స్నాచింగ్‌లో పట్టుబడటం ఇందుకు ఉదహరించవచ్చు. ఈ విషసంస్కృతిని నియంత్రించేందుకు పాలకులు నడుంకట్టాలి. ఆ బాధ్యత అంతా ప్రభుత్వంపై వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, మేధావులు ఇందులో భాగస్వాములు కావాలి.


ఆంధ్రపై కేంద్రానికి చిన్నచూపు!

భారతీయ జనతాపార్టీలో వాజ్‌పేయి, అద్వానీ వంటి అగ్రనేతలకు దక్కని విధంగా 2014 సాధారణ ఎన్నికల్లో మోడీకి ప్రజలు అనూహ్యంగా సంపూర్ణమైన మెజారిటీని ఇచ్చారు. కానీ తనకు లభించిన ప్రజాదరణను మోడీ వ్యక్తిగతంగా వినియోగించడం వల్ల ఆయన ప్రతిష్టను మసకబారుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు గురించి శ్వేతపత్రం విడుదల చేయగా, తాజాగా లోక్‌సత్తా నేత జయప్రకాశ్ నారాయణ కమిటీ కేంద్రం 75 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని తేల్చిచెప్పింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద విభజన అనంతం రూ. 24,350 కోట్లు ఇవ్వాల్సి ఉంది. కాని కేంద్రప్రభుత్వం మూడేళ్లకు రూ. 1050 కోట్లు మాత్రమే ఇచ్చింది.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్ట్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుల మధ్య వైరం శృతిమించుతోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన నిధులు తిరిగి వెనక్కి తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనకు 10 మందికి బదులుగా నలుగురు మాత్రమే వెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వం నిబంధనలు విధించడం అందుకు ఉదాహరణ. నిధుల కేటాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒక రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాన్ని ఆశ్రయించడమేకాకుండా, ముఖ్యమంత్రి విదేశీ పర్యటనపై నిబంధనలు విధించడం కూడా ఇదే ప్రథమం. భారతీయ జనతాపార్టీలో వాజ్‌పేయి, అద్వానీ వంటి అగ్రనేతలకు దక్కని విధంగా 2014 సాధారణ ఎన్నికల్లో మోడీకి ప్రజలు అనూహ్యంగా సంపూర్ణమైన మెజారిటీని ఇచ్చారు. కానీ తనకు లభించిన ప్రజాదరణను మోడీ వ్యక్తిగతంగా వినియోగించడం వల్ల ఆయన ప్రతిష్టను మసకబారుస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు గురించి శ్వేతపత్రం విడుదల చేయగా, తాజాగా లోక్‌సత్తా నేత జయప్రకాశ్ నారాయణ కమిటీ కేంద్రం 75 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని తేల్చిచెప్పింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద విభజన అనంతరం రాయలసీమలోని నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలోని మూడు వెనుకబడిన ఇజల్లాలకు అయిదేళ్లపాటు బుందేల్‌ఖండ్ తరహాలో రూ. 24,350 కోట్లు ఇవ్వాల్సి ఉంది. కాని కేంద్ర ప్రభుత్వం మూడేళ్లకు రూ. 1050 కోట్లు మాత్రమే ఇచ్చింది. నాలుగో ఏడాదికి కేంద్రం రూ. 350 కోట్లు ఇచ్చింది. అయితే ఇచ్చినట్టే ఇచ్చి మరల ఆ నిధులను వెనక్కి తీసేసుకున్నారు. ఆ విధంగా నిధులు వెనక్కి తీసుకోవడానికి కారణం ఏమిటో వివరించవలసిందిగా హైకోర్టు కేంద్రప్రభుత్వానికి తెలియచేసింది. నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత వెనుకబడిన జిల్లాల నిధులను ప్రతి సంవత్సరం విడుదల చేయాల్సి ఉంది. కానీ కేవలం ఒక ఏడాది అంటే 2016-17 సంవత్సరానికి మాత్రమే విడుదల చేసింది. 2017-18, 2018-19 సంవత్సరాలకు నిధులు ఇవ్వలేదు. బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఆ ప్రాంతంలో అక్కడి జనాభాను బట్టి తల ఒక్కింటికి రూ. 4115 వ్యయం చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాలకు మాత్రం అతితక్కువగా ఒక్కొక్కరికి రూ. 428 చొప్పున మాత్రమే కేటాయించారు. అతి తక్కువగా కేటాయించిన ఆ నిధులు కూడా సక్రమంగా విడుదల చేయకుండా ఇబ్బంది పెట్టడాన్ని బట్టి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ పట్ల చూపిస్తున్న వివక్షతను తెలియచేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వంపై దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించడమే కాకుండా నీతి ఆయోగ్ సంస్థకు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖకు నోటీసులు జారీ చేయడం పరోక్షంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత వైఖరిని ప్రశ్నిస్తున్నట్లుగా ఉంది. అదేవిధంగా విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో నూతన రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాల్సి ఉంది.






రాజధానిగా ఎంపిక చేసిన అమరావతి ప్రాంతంలో రూ.50వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన 33వేల ఎకరాల భూమిని ఆ ప్రాంత ప్రజల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. రాజధాని నిర్మాణానికి రూ. 1.09 లక్షల కోట్లు అవసరమని తాత్కాలిక అంచనాలు వేసింది. విభజన చట్టంలోని 94(3) సెక్షన్ కింద మొదటి దశలో శాసనసభ, హైకోర్టు, రాజ్‌భవన్, మంత్రుల కోసం నివాస క్వార్టర్లు, సచివాలయం వంటి నిర్మాణాలు, మౌలిక సదుపాయాల కోసం రూ. 39,937 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరుతూ కేంద్రానికి సమర్పించింది. అయితే కేంద్రం రూ. 1500 కోట్లే ఇచ్చింది. రాజధాని నిర్మాణానికి సంబంధించి మిగిలిన నిధులు ఇస్తుందో ఇవ్వదో కూడా అర్థంకాని స్థితి ఉంది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నుంచి హైదరాబాద్‌కు ర్యాపిడ్ రైల్ కనెక్టివిటీ కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. కాని అందుకు సంబంధించిన ఎటువంటి ప్రయత్నాలు జరగడం లేదు. అంతేకాకుండా రాష్ట్ర విభజన నాటికి నవ్యాంధ్రకు ఏర్పడిన ద్రవ్యలోటును భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. దాని ప్రకారం రూ. 16,078 కోట్లు రావాలి. కానీ రూ. 3,979.5 కోట్లే ఇచ్చారు. ఆర్థికలోటు లెక్కించడంలో కేంద్రం అసంబద్ధంగా వ్యవహరిస్తోంది. 2014-15 సంవత్సరానికి ఆర్థికలోటు లెక్కించేందుకు కేంద్రమే నిర్ణయించిన పింఛను మొత్తం 10 నెలలకు రూ. 946.9 కోట్లు కాగా, కేంద్రం రూ. 93.34 కోట్లుగా లెక్కగట్టింది. ఇక ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరులో కూడా కేంద్రం వివక్ష చూపిస్తోంది. విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని 2013 నాటి చట్టం ప్రకారం భూసేకరణ చేశారు. భూసేకరణకు సంబంధించి, సహాయ పునరావాస కార్యక్రమాలతోపాటు పెరిగిన అంచనాలకు అనుగుణంగా రూ. 57,940.86 కోట్లవిడుదల చేయవలసిందిగా అంచనాలను కేంద్రానికి సమర్పించాం. ఆ అంచనాలను ఇప్పటివరకు ఆమోదించలేదు. అంతేకాకుండా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ. 3,342.4 కోట్లను ఇంకా రీయింబర్స్‌చేయలేదు. ఇటువంటి అనేక అంశాలను వివరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల శ్వేతపత్రం కూడా విడుదల చేశారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విషయానికి వస్తే ప్రతి ఏడాది దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొనడానికి జనవరి 20వ తేదీన వెళ్లనున్నారు. ఏడు రోజులపాటు కొనసాగే ఈ పర్యటనలో ముఖ్యమంత్రితోపాటుగా 15 అధికారులు, అనధికారులు వెళ్లడానికి రంగం సిద్ధం చేసుకొన్నారు. ఇందుకు అయ్యే నిధులు రాష్ట్ర ప్రభుత్వమే భర్తిస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం విదేశాంగశాఖ అనుమతి మంజూరు చేయాల్సి ఉంది. ఏ ముఖ్యమంత్రి విదేశీ పర్యటన చేపట్టినా సాధారణంగా జరిగే ప్రక్రియ ఇది. రాష్ట్ర ప్రభుత్వం పైన తెలిపిన విధంగా విదేశాంగశాఖకు ప్రతిపాదనలు పంపగా విదేశాంగ శాఖ ముఖ్యమంత్రి పర్యటన కలాన్ని ఏడురోజుల నుంచి నాలుగురోజులకు, పర్యటించే వ్యక్తుల సంఖ్యను 15 నుంచి 5గురుకి మాత్రమే అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి అధికార పర్యటనపై ఈ విధంగా ఆంక్షలు విధించడం ఇదే ప్రథమంగా ఉంది. సాధారణంగా జరిగే అంశంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విషయంలో పట్టిపట్టి వ్యవహరిస్తోందని అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వాల విషయంలో ఫెడరల్ స్ఫూర్తితో వ్యవహరించాల్సిన ప్రధాన మంత్రి వ్యక్తిగత అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి వివక్షత ప్రదర్శించడం మంచి పరిణామం కాదని చెప్పవచ్చు. ●

కాలం ఎవరికోసమూ ఆగదు



శ్రీశ్రీ రవిశంకర్

జీవితంలోని అత్యద్భుతమైన రహస్యాలలో కాలం ఒకటి. కాలం చెప్పినన్ని కథలు మనకు మరెవ్వరూ చెప్పలేరు. ఇన్ని కథలు చెప్పికూడా అది కేవలం సాక్షిగా ఉండిపోతుంది. కాలం అందరిపట్లా సమాన వేగంతో కదిలిపోతూ ఉంటుందనేది సత్యం. అయినా ఒక్కొక్కరి మానసిక స్థితిని బట్టి, కాలం కొందరికి వేగంగా కదిలినట్లుగా, మరికొందరికి దీర్ఘంగా సాగుతున్నట్లుగా అనిపిస్తుంది. కాలమంటే రెండు సంఘటనల మధ్యదూరం. ఒకస్థాయిలో చూస్తే ప్రతీ క్షణం ప్రతీదీ మారిపోతూనే ఉంది. మరొక స్థాయి నుండి చూసినప్పుడు నిజానికి ఏదీ మారటం లేదు. బుజుమార్గంలో చూసేవారు ఈ రెండింటిలో ఏదో ఒకటే సరైనదని అంటారు. కాని ఈ రెండూ కూడా నిజాలే అనేది కాదనలేని సత్యం. కాలం, మనసు, సంఘటనల మధ్య ప్రగాఢమైన సంబంధం ఉంది. మనసుపై సంఘటనలు ముద్రించబడినట్లే కాలం కూడా తనదైన ముద్రను వేస్తుంది. మనసును కాలం నుండి, సంఘటనల నుండి విడదీయటమే స్వేచ్ఛ. మీ చుట్టూ జరిగే వాటన్నింటినీ పట్టించుకోకుండా మీరు ఉండలేకపోవచ్చు. అదే సమయంలో ఆ సంఘటనలు మిమ్మల్ని ఆక్రమించేసి కబళించటం మీరు భరించలేరు కదా! సాధారణంగా ఎప్పుడో జరిగిపోయిన సంఘటనలు, చేసిన తప్పులు మనసును ఆక్రమించి మీకు బాధ కలిగిస్తూ ఉంటాయి. సంఘటనలను సరైన దృక్పథంతో సమయానుకూలంగా పరిశీలించి చూసినప్పుడు అవి మీ మనసును స్వేచ్ఛగా విడిచిపెడతాయి. అదే సమయంలో మీకు విలువైన పాఠాలను నేర్పుతాయి. గత సంవత్సరంలో జరిగిన సంఘటనలను ఒకసారి పరిశీలించి చూసుకుని, వాటి నుండి నేర్చుకుని, భవిష్యత్తులోకి ఉత్సాహభరితంగా సాగటానికి కొత్త సంవత్సరం ఆరంభం నుంచి సమయం మొదలవుతుంది. కొత్త సంవత్సరం ఆరంభం అనగానే లేటెస్ట్ ఫ్యాషన్‌లు, కొత్తపోకడలు ఏవో రాబోతున్నాయని వార్తలు షికార్లు చేస్తాయి. ఫ్యాషన్లు ప్రతీ ఏడూ పాతబడిపోతూ, మారుతూనే ఉంటాయి. కానీ జ్ఞానం ఎప్పటికీ పాతబడినది. నిజాయితీ, లోతైన అవగాహన, సున్నితత్వం వంటి గునాలు ఎప్పుడూ కొత్తగానే ఉంటాయి. నిరంతరం కదిలిపోతున్న కాలంలో కదలకుండా ఉన్నదానిని చూడగలగటమే జ్ఞానం. నిరంతరం మారిపోతూ ఉన్న సంఘటనల వెక స్థిరంగా కదలకుండా ఉన్న దానిని చూడగలగటమే జ్ఞానం. మతిలేకుండా వచ్చిపడుతున్న జ్ఞాపకాలన్నింటినీ ఆవరించి ఉన్న ఆకాశాన్ని, ఏ మనసూ లేని ప్రదేశాన్ని చూడగలగటమే జ్ఞానం. ఈ ఎరుక కలిగినప్పుడు నీ చుట్టూ జరుగుతూ నీవు చూస్తున్న వాటన్నిటికీ ఏదో ఒక ఆధారం ఉన్నదని తెలుస్తుంది. అది లేనప్పుడు చుట్టూ జరిగే సంఘటనలు ఒకదానికొకటి సంబంధం లేకుండా జరుగుతున్నట్లు కనిపిస్తాయి. సంఘటనల నుండి కాలాన్ని విడదీయలేం. కానీ మనసును ఆ రెండింటి నుండి విడదీయవచ్చు. అలా చేయడానికి ధ్యానం అనేది మార్గం. జీవితంలో జరిగే సంఘటనలు, పనులలో కలిసిపోవటంలో ఒక విధమైన ఆనందం ఉన్నది. అలాగే తన అంతరంగంలో, ఆత్మలో విశ్రాంతి పొందటంలో మరొక విధమైన ఆనందం ఉన్నది. ఈ రెండు లేనిదే జీవితం సంపూర్ణం కాదు. రెండింటినీ ఆనందించాలంటే మనం కేంద్రంలో స్థిరంగా ఉండగలగాలి. ఆధ్యాత్మికత అంటే విసుగుపుట్టించేదని ఎవరన్నారు? జీవితంలో కలిగే వ్యతిరేకతల మధ్య, ఖడ్గపు అంచుపై నిలిచి చేసే నాట్యమే ఆధ్యాత్మికత. ఆ సన్నని అంచును కనుక మీరు అర్థం చేసుకోగలిగితే మీరు అవునన్నా, కాదన్నా అది సరైన సమాధానమే అని తెలుసుకోగలిగితే, మీలో ఒక కొత్త కోణం ఉదయిస్తుంది. మీ ముందు అనంతమైన అవకాశాలు ఆవిష్కృతమవుతాయి. కోట్ల సంవత్సరాలు వచ్చిపోయాయి. లెక్కలేనన్ని సంఘటనలు, లెక్కపెట్టలేనంత మంది మానవులు వచ్చి,వెళ్లిపోయారు. ఈ రోజు మీరు వచ్చారు. ఏదో ఒకరోజు వెళ్లిపోతారు. ఒకసారి మేలుకోండి! గాఢంగా నిద్రపోతున్నవారు పండుగ జరుపుకోలేరు. కాలం ఎవరికోసమూ ఆగదని అంటారు. కాని, అనంతత్వంలో మేలుకొన్నవానికి, కాలం కదలకుండా స్థిరమై నిలిచిపోతుంది. ●



> పసిడి ఆభరణాల రంగవృద్ధి గత రెండేళ్లుగా నిలిచిపోయింది. ఇందుకు పెద్దనోట్ల రద్దు, వస్తుసేవల పన్ను జిఎస్‌టి కారణం.

అనంత్ పద్మనాభన్
జిజేసీ చైర్మన్



> శాంతి కోసం చేస్తున్న అభ్యర్థనలకు భారత్ స్పందించడం లేదు. అణ్వాయుధ దేశాల మధ్య జరిగే ఎలాంటి యుద్ధమైనా ఇరు పక్షాలకు ఆత్మహత్యా సదృశమే అవుతుంది.

ఇమ్రాన్‌ఖాన్
పాకిస్థాన్ ప్రధానమంత్రి

ప్రజావాక్కు

వీసాపై ఆంక్షలు సడలించాలి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా విధానాలలో అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా భారతీయ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ నిబంధనలు దేశంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం ఏటా వెళ్లే అయిదు లక్షల విద్యార్థులపై ప్రభావం పడుతోంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నిర్దిష్టవ్యక్తి వీసా గడువు ముగిసిందని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన నాటి నుండే చట్టవిరుద్ధంగా అతడు దేశంలో ఉంటున్న రోజులను లెక్కిస్తారు. అమెరికాలో నిషేధ కాలాన్ని మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు కూడా పెంచారు. ఇందువలన విదేశీ ముఖ్యంగా భారతీయ విద్యార్థుల చేరికలు తగ్గిపోతున్నాయి. యూనివర్శిటీలలో ఫీజులు, వీసా ఛార్జీల పెంపు కారణంగా మధ్యతరగతి విద్యార్థులపై తీవ్ర ఆర్థిక భారం పడ్తోంది. భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వంపై వీసా ఆంక్షలు సడలించేలా ఒత్తిడి తీసుకురావాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

నకిలీ మందులను అరికట్టాలి

ఆరోగ్యరంగంలో నెలకొన్న అవ్యవస్థకు తాజానిదర్శనం రెండు తెలుగు రాష్ట్రాలలో రోగులకు ఇస్తున్న మందులలో 15 శాతం నకిలీమందులేనన్న జాతీయ ఔషధ సర్వే నివేదిక. నకిలీ మందులవినియోగంలో రెండు తెలుగురాష్ట్రాలు మొదటి పది స్థానాలలో ఉండటం దిగ్భ్రాంతికరం. నాసిరకం, నకిలీ ఔషధ ఉత్పత్తి కేంద్రాలలో అత్యధికంగా ఢిల్లీ,హరియానా,ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్,గుజరాత్ రాష్ట్రాలలో ఉన్నాయని దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 20 శాతం నకిలీ మందులను పంపిణీ చేయడంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయన్న నివేదికపట్ల కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంకావాలి. 2020 సంవత్సరంనాటికి నకిలీ మందుల మార్కెట్‌విలువ వెయ్యికోట్ల డాలర్లకు చేరుతుంద న్న సదరునివేదిక నేపథ్యంలో తక్షణం చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

కటాఫ్ మార్కులలో రిజర్వేషన్లు

మహిళలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకురావడానికి ఇప్పటికేకొన్ని అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నప్పటికీ విద్యారంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవాలి. 'గేట్' కటాఫ్ మార్కులలో మహిళలకు రిజర్వేషన్లు లేకపోవడం వలన అనేక మంది కొద్దితేడాతోనే అనర్హులుగా పరిగణించబడుతున్నారు. ఫలితంగా వీరిలో నిరుత్సాహం, నిరాసక్తత పెరిగి కిందిస్థాయిలోనే ఉండిపోతున్నారు.

-మర్రం వెంకటదుర్గాప్రసాద్, గుంటూరుజిల్లా

రైళ్ల కొరత

దక్షిణమధ్యరైల్వే తెలంగాణ ప్రాంతం నుండి బయలుదేరే నూతన రైళ్ల గురించి ప్రకటన చేసింది. ఈ రైల్వేలోని భాగమైన కోస్తాంధ్ర ప్రాంతంలో రైల్వే ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. రాత్రులలో నడిచే రైళ్ల కోసం ప్రయాణికులు నిరీక్షించాల్సి వస్తోంది. వీరి సంఖ్య వందలలో ఉంటోంది. అందువలన ఆ ప్రాంతం నుండి కూడా ముఖ్యంగా విజయవాడ నుండి లింగంపల్లి(వయా గుంటూరు, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ ప్రతిరోజూ రాత్రి 9.30లకు బయల్దేరేటట్లు ఒకరైలును ఏర్పాటు చేయాలి. అలాగే రాజమండ్రి నుండి సికింద్రాబాద్,వికారాబాద్ నుండి గుంటూరు వరకు నడిచే12748 పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను విజయవాడ వరకు పొడిగించాలి.

-డి.యస్.మూర్తి, విజయవాడ

ఆపదమొక్కుగా రిజర్వేషన్లు

అగ్రవర్ణ పేదలకు విద్యా,ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా కేంద్రం నిర్ణయం తీసుకోవడం విశేషం. ప్రధాని మోడీకి ఇష్టమైన యుద్ధవ్యూహం మెరుపుదాడి. అది నోట్ల రద్దు కానివ్వండి, రిజర్వేషన్లు కానివ్వండి. అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసేలా నిర్ణయం తీసుకుంటారాయన. లోక్‌సభ సమావేశాల చివరిలో, రాజ్యసభ సమావేశాల్ని కొంతపొడిగించి మరీ ఈబిసి రిజర్వేషన్ బిల్లుని చట్టంగా మార్చాలని తలపోస్తున్నారు. పార్లమెంటు ప్రభుత్వపు నిర్ణయాన్ని, రాజ్యాంగ సవరణపై ఎలా స్పందిస్తుందో చూడాలి. రాజ్యాంగంలో రిజర్వేషన్ హక్కు సామాజిక వివక్ష, అణచివేత నేపథ్యం ప్రాతిపదికన ఇవ్వబడింది. కానీ పేదరికం ప్రాతిపదికన కాదు. కానీ పేదరికం ప్రాతిపదికన కాదు. వెనుకబడిన వర్గాలకు కూడా ఆ వెసులుబాటు సామాజిక, విద్యాపరమైన వెనుకబాటు ముఖ్య ప్రాతిపదికన తప్పితే ఆర్థికపరమైన ప్రాతిపదికన లభించలేదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

మరుగునపడుతున్న 108,104 సేవలు

ప్రాణాప్రాయస్థితిలో ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంత వైద్యశాలలకు తరలించడానికి, మెరుగైన వైద్యం అందించడానికి 108, 104 సేవలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి. 104 గతంలో సంచార వైద్యశాలలు పల్లెల్లో ప్రజల అనారోగ్య సమస్యలకు,వృద్ధులు,గర్భిణీలు,చంటి పిల్లల మందులకు పట్టణాలకు పరుగులు తీసే ఇబ్బంది లేకుండా ఈ సేవలు ఉపయోగించుకునేవారు. ఇటీవలకాలంలో ఈ సేవలు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నాయి. కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం.

-ఎ.జె.ఎస్ దీప్తి, హైదరాబాద్

పంచాయతీల్లో ప్రలోభాలకు లొంగవద్దు



సురేష్‌కాలేరు

తెలంగాణాలో గ్రామపంచాయతీల ఎన్నికలకు రంగం పూర్తిగా సిద్ధమైంది. ముందస్తుగా అందివచ్చిన విజయంతో పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు విజయం సాధించాలనే పట్టుదలతో ముందుకెళ్తుంది టిఆర్‌ఎస్‌ప్రభుత్వం. వీలైనంతవరకు ఏకగ్రీవంగా సర్పంచ్‌లను గెలిపించుకోవాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది. అసెంబ్లీ ఫలితాలతో డీలాపడిపోయిన ప్రతిపక్షాలు ఎంతవరకు పోటీలో ఉంటాయనేది కొద్దిరోజుల్లో తెలిసిపోయింది. ఇదిలా ఉండగా అసెంబ్లీ ఎన్నికల ఖర్చును తనదన్నే రీతిలో గ్రామపంచాయతీల ఎన్నికలకు కూడా లక్షలు, కోట్లు వ్యయం చేసే పరిస్థితులు రావడంబాధాకరం. హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న గ్రామపంచాయతీల్లో భూముల ధరలు పెరిగిపోవడం లేఅవుట్లకు గ్రామపంచాయతీలు కీలకం కావడంతో సర్పంచ్ పదవులకు డిమాండ్ పెరిగింది. ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని, దాదాపు 20-25 కోట్లు ఖర్చు చేయగలిగే స్తోమత ఉంటే తప్ప అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి కోట్ల రూపాయలు ఆస్తులు ఉంటే తప్ప సర్పంచ్‌కు పోటీ చేయలేని స్థితి వచ్చిందంటే ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అటువంటి అభ్యర్థులకే అన్ని పార్టీలు సీట్లు కేటాయించారని అర్థమవుతుంది. గతంలో ఎన్నికలు అంటే పార్టీలు పోటాపోటీగా ప్రచారం చేసుకోవడం, సమావేశాలు, ఉపన్యాసాలు కరపత్రాలు పోస్టర్ల ద్వారా తమ ప్రచారాన్ని నిర్వహించుకునేవారు. పోలింగ్ ఏజెంట్లుగా కూర్చునే వారి ఆ రోజు టిఫిన్, మధ్యాహ్నభోజనం సమకూర్చడం వంటివి చేసేవారు. రానురాను పరిస్థితులు మారాయి. ఓటర్లకు నేరుగా డబ్బులు, మద్యం పంపిణీ చేసే పరిస్థితులు వచ్చాయి. డబ్బులు ఖర్చు చేసే స్తోమత ఉన్న వారికే టిక్కెట్లు అన్నట్లుగా ధనవంతులను వెతికిమరీ ఎన్నికల్లో నిలబెట్టడం విదేశాల్లో డబ్బులు బాగా సంపాదించి ఎన్నికల్లో ఖర్చు పెట్టగలిగే ఎన్.ఆర్.ఐలకు టిక్కెట్లు ఇచ్చే పరిస్థితులు రావడం దారుణం. అన్ని పార్టీలు కూడా ఈ విధానాలను అనుసరిస్తూ వచ్చాయి. ఎన్నికల్లో డబ్బు ఖర్చు పెట్టే విషయంలో ఈ రోజు ఏ పార్టీకి మినహాయింపులేదు. బిజెపి, కమ్యూనిస్ట్ పార్టీలతో సహా అన్ని పార్టీలు ఈ పద్ధతులను అవలంబిస్తున్నాయి. ఈ రోజు దేశంలోనే అత్యంత ధనికవంతమైన పార్టీలుగా వెలుగొందుతున్న బిజెపి, కాంగ్రెస్‌లతోపాటు జాతీయ పార్టీలు అన్ని కూడా వాటి విరాళాల వివరాలు ప్రజాబాహుళ్యం ముందుంచడం లేదు. ఇటీవల మన రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అత్యంత ఖరీదైన ఎన్నికలుగా చెప్పబడ్డాయి. అన్ని పార్టీలు విచ్చలవిడిగా డబ్బులు కుమ్మరించినట్లు వార్తలు గణాంకాలు చెప్పాయి. ఇటీవల 119 స్థానాలు ఉన్న తెలంగాణా అసెంబ్లీకి జరిగిన ఎన్నికల ఖర్చు అత్యంత ఖరీదైనదిగా దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలచాయనే విమర్శలు వస్తున్నాయి. ఖర్చు ఎంతైనా వెనకాడకుండా, ప్రత్యర్థులకన్నా ముందంజలో ఉండాలనే ఓటుకు నోటు ఇచ్చేవిధంగా ఒక పార్టీ ముందుకెళ్తుంటే ఆ పార్టీని తట్టుకునే విధంగా అంతేస్థాయిలో ఖర్చుపెట్టే తలంపుతో ఇంకొక పార్టీ ఆలోచనలు చేయడం దారుణం. డబ్బు+మద్యం= రాజకీయాధికారం అనే విధంగా రాజకీయాలు మారిపోతున్నాయి. ఒకప్పుడు రాజకీయ నాయకులకు ఎన్నికల్లో వ్యాపారవర్గాలు సహాయపడేవి. ఇప్పుడు వ్యాపారవర్గాలే ప్రత్యక్షంగా ఎన్నికల్లో పాల్గొంటూ రాజకీయాల్ని వ్యాపారమయం చేస్తున్నాయి. సామాన్య ప్రజానీకాన్ని సకల జనులను కులాల, మతాలు వర్గాలుగా విడగొట్టి వివిధ ప్రలోభాలకు గురిచేస్తే గెలుపే లక్ష్యంగా డబ్బులు మద్యం పంపిణీ విచ్చలవిడిగా జరుగుతున్నా చూసీచూడనట్లు పరిస్థితులు నెలకొనడం బాధాకరం. మహిళా సంఘాలకు కులసంఘాలకు సంఘానికి ఇంత మొత్తం అన్నట్లుగా బహిరంగంగా డబ్బుల పంపకం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినా ఎవరూ నోరు మెదపడం లేదు. సాంకేతిక అభివృద్ధి చెంది సామాజిక మాధ్యమాలు సామాన్యునికి చెరువ అయిన నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి కూడా కోట్ల రూపాయలు వెచ్చించడం, గందరగోళ పరిస్థితులు సృష్టించడం బాధాకరమైన విషయం. ఎన్నికల్లో జరుగుతున్న ఖర్చు పార్టీలు వెదజల్లుతున్న నోట్లు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. డబ్బులు ఖర్చుపెట్టినవారు దానికి పదింతలు ఎక్కువగానే సంపాదించాలనే ఆలోచనతో ఉంటారనే విషయం తెలియందికాదు. ఇటువంటి విషయాల పట్ల మేధావులు, సామాజిక ఉద్యమకారులు నోరువిప్పాలి. ప్రజాస్వామ్యంలో మంచి వ్యక్తులను ఎన్నుకునే విధానం మన రాజ్యాంగం మనకు ఇచ్చింది. డా॥అంబేద్కర్ ఎన్నోఏళ్ల పోరాట ఫలితం సామాన్యులకు ఓటుహక్కు. అందరూ అక్షరాస్యులై మంచి వ్యక్తులను ఎన్నుకోవాలనే ఆలోచనలు రావాలి. గ్రామాభివృద్ధికి అవసరమైన వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామప్రజలపై ఉంది. ఎన్నికల్లో సంస్కరణల కోసం విద్యావంతులు మేధావులు, అభ్యుదయవాదులు సామాజిక ఉద్యమకారులు ఐక్యంగా కృషి చేయాలి. ఎన్నికల కోసం అక్రమంగా డబ్బులు ఖర్చుపెట్టడాన్ని నిలదీయాలి. అరికట్టే విధంగా గ్రామస్థాయి నుండి కృషి జరగాలి. అందరిని కలుపుకొని జరుగుతున్న అవకతవకలను ప్రజలకు తెలియచేస్తూ మార్పుకు ప్రయత్నించాలి. రాజకీయ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. అక్షరాస్యత శాతం ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నా ఇంకా ఓట్లు అమ్ముకునే దుస్థితి నెలకొనడం బాధాకరం. ఏ ఎన్నికల్లో కూడా మహిళా సంఘాలు, యువజన సంఘాలు కులసంఘాలు డబ్బులు తీసుకోకుండా మంచి ప్రజాప్రతినిధిని ఎన్నుకునేలా ప్రతినపూనాలి. ఈ విషమ సంస్కృతికి ప్రజా చైతన్యమే అడ్డుకట్ట వేయాలి. ●

(రచయిత: రాష్ట్రసహాధ్యక్షులు)

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

26వ పాశురం



మాలే! మణివణ్ణా! మార్గళినీరాడువాన్,
మేలైయార్ శెయ్‌వన్‌కళ్ వేండువన
కేట్టియేల్, జ్ఞాలత్తైయెల్లామ్ నడుంగ ముఱల్వన
పాలన్నవణ్ణత్తు ఉన్‌పాఞ్చశన్నియమే,
పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడై యనవే,
శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే
కోళవిళక్కే కొడియే వితానమే
ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్॥

ఇరవై ఆరవ పాట

మార్గశిరమాసమున, మా పెద్దలిచ్చిన

తిరుప్పావై

ఆజ్ఞమేరకు నోము నోచవచ్చితిమి
ఇంద్రనీలము కన్న ఇంపైన వాడ,
నీలమేఘశ్యామ! నామాట వినుమ
పాలవర్ణము వంటి పాంచజన్యమునిమ్ము
వేలువేలుగ నీచేతి శంఖమిమ్మ
దీపశెమ్మెల నిమ్మ దివిటీల నిమ్మ
తాళ తప్పెటనిమ్మ ఛాత్రమిమ్మ
మంగళారతులిచ్చువారినిమ్మ
వేలుకట్టయునిమ్మ గొప్ప ధ్వజమునిమ్మ
నిన్ను ఆశించి వచ్చితిమి ఆదుకోఓయి,
వటపత్రశాయి మమ్మేలుకోఓయి.

భావం: ఆశ్రితులను కాపాడువాడా. మణిని పోలిన శరీర కాంతి గలవాడా, మంచి స్వభావము కలవాడా. మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగ పాంచజన్యమును పోలిన అనేక శంఖములు, పెద్దదైన 'పఱ'యను వాద్యము మంగళగానము చేయు భాగవతులు, మంగళదీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తున్నారు.

ఫలం: పరమపదం లభిస్తుంది. ❒

నిండైన లోగిళ్లలో తీయని వేడుక





ధాన్యరాశులతో కళకళలాడే లోగిళ్లను తెచ్చిన సంక్రాంతికి తీయని వేడుకతో స్వాగతం పలుకుదాం. కొత్తబియ్యంతో పొంగలేకాదు అరచేయంత అరిశెలు చేద్దాం. మినుముల రాశుల్లోంచి సున్నుండలు సృష్టిద్దాం. రోకలిపోట్లతో బియ్యాన్ని దంచి సకినాలు చుట్టేద్దాం. ఘుమఘుమలాడే పిండివంటలతో పండుగ శోభను పెంచుదాం.

మరి నాలుగు రోజుల్లో సంక్రాంతి పండుగ రానున్నది. భోగిరోజున పులగం తప్పనిసరిగా దేవుడికి నైవేద్యం పెట్టి అందరూ తింటారు. సంక్రాంతి రోజున పిండివంటలు చేస్తారు. కనుమనాడు మినుముతో చేసిన గారెలు తింటారు. అంతేకాదు అన్ని రకాల కూరగాయలతో కలగాయ కూర అని చేయడం సాంప్రదాయం.

అరిసెలు: కావలసిన పదార్థాలు: బియ్యం - కిలో, నువ్వులు- రెండు టేబుల్ స్పూన్లు, బెల్లం (తురిమినది) - ముప్పావు కిలో
నూనె-వేయించడానికి సరిపడినంత

తయారుచేసే విధానం: బియ్యం ముందురోజే నీటిలో వేసి నానబెట్టుకోవాలి. మర్నాడు నీటిని వంచి కాసేపు తడి పొడిగా ఆరేదాక పల్చటి చీరమీద నీడలోనే ఆరబెట్టుకుని దీనిని పిండిచేసి జల్లెడ పట్టించాలి. కప్పు నీళ్లలో తురిమిన బెల్లం వేసి పాకం పట్టాలి. పాకం పైన చెత్త వంటిదేదైనా తేలితే తీసివేయాలి. ముదురుపాకం వచ్చేవరకూ సన్నని సెగమీద కాగబెట్టాలి. బియ్యం పిండిని పాకంలో పోసి బాగా కలపాలి. స్టవ్ నుంచి మంట తీసేసి చల్లారిన తర్వాత చిన్నచిన్న ముద్దలుగా చేసి అరటి ఆకులమీద లేదా ప్లాస్టిక్ కాగితం మీద, కొద్దిగా నువ్వులు కలపాలి. రొట్టెల వలె ఒత్తుకుని బాణలిలో నూనెపోసి దోరగా వేయించాలి. బయటకు తీసాక గరిటతో ఒత్తితే నూనె పూర్తిగా పోతుంది. ఇలా చేసి చల్లారిన తర్వాత భద్ర పరచుకోవాలి. ఇవి సుమారు పదిరోజులు నిల్వ ఉంటాయి.



సున్నుండలు: కావలసిన పదార్థాలు: మినపప్పు-కిలో, పంచదార- కేజిన్నర
నెయ్యి-అరకేజి

తయారుచేసే విధానం: మినపప్పును ఒక గిన్నెలో వేసి బ్రౌన్ కలర్‌లోకి వచ్చేవరకూ సన్నని మంట మీద వేయించుకోవాలి. వేగాక వాటిని పళ్లెంలో పోసి కొద్దిగా వేడి తగ్గ నివ్వాలి. మరీ చల్లబడకుండానే మెత్తగా పిండి పట్టించుకోవాలి. పిండి మిల్లు దగ్గర జాగ్రత్తగా ఆడించుకోవాలి. దీనికి ముందు బియ్యంపిండి ఆడితే ఫరవా లేదు గాని మరే ఏ పిండి ఆడినా వాటి రుచి మారిపోతుంది. అందుకని పిండి పట్టించేప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలి. పంచదారను కూడా మెత్తగా ఇంట్లోనే మిక్సీ పట్టుకోవాలి. పిండి తెచ్చాక ఒక పళ్లెంలో వేసి అందులో పంచదార పొడిని కూడా వేసి బాగా కలపాలి. నెయ్యి సన్నని సెగమీద బాగా మరిగించి వేడివేడి నెయ్యి పోసి తిప్పాలి. కొద్దిగా నీటిని తడిచేసుకుంటూ పిండి చల్లారక ముందే వేడిమీద ఉండలు చుట్టుకోవాలి. చల్లారిన తరువాత డబ్బాలో పెట్టుకోవాలి. తీపి తినేవారిని బట్టి పంచదార ఎక్కువ తక్కువ వేసుకోవచ్చు. నెయ్యి సరిపడినంతే వేయాలి. ఎక్కువగా వేస్తే గట్టిగా తయారవుతాయి.

జంతికలు: కావలసిన పదార్థాలు: మైదా-4గ్లాసులు, బియ్యంపిండి-ఒక గ్లాసు, ఉప్పు-తగినంత, నువ్వులు-4స్పూన్లు, వాము-కొద్దిగా వెన్న లేక నెయ్యి -రెండు స్పూనులు, నూనె వేయించటానికి సరిపడినంత

తయారుచేసే విధానం: మైదాపిండిని, బియ్యంపిండిని ఒక శుభ్రమైన బట్టలో మూటకట్టి ఆ మూటను ఒక గిన్నెలో ఉంచి కుక్కర్‌లో పెట్టి ఉడికించాలి. ఐదు నిమి షాల తరువాత తీసి, ఆ పిండిని నలిపి బాగా జల్లించాలి. జల్లించిన పిండిలో నువ్వుపప్పు, వాము, తగినంత ఉప్పు వెన్న లేక నెయ్యి వేసి బాగా కలిపి, తగినంత నీరు కూడా పోసి లావు జంతికల మాదిరి నూనెలో వత్తుకోవాలి. ఇవి గుల్లగా చాలా రుచిగా ఉంటాయి.

కారం బిళ్లలు

కావలసిన పదార్థాలు : మైదా-ఒక గ్లాసు, శనగపిండి-ఒక గ్లాసు, నెయ్యి లేక నూనె-తగినంత, అల్లం -చిన్నముక్క, వెల్లుల్లి -2 లేక 3రేకలు
ఉప్పు, కారం-తగినంత, తెల్లనువ్వులు-ఒక టీ స్పూను

తయారుచేసే విధానం

ఒక గిన్నెలో మైదాపిండి, శనగపిండి కలిపి పోసి అందులో అల్లం వెల్లుల్లి ముద్ద కారం ఉప్పు, నువ్వులు వేసి రెండు స్పూన్లు వేసిన నూనె పోసి బాగా కలిపి, తగినన్ని నీటితో కలిపి, ఉండలు చేసి ప్లాస్టిక్ పేపరు మీద బిళ్లలు గా వత్తి, వేగిన నూనెలో ఎర్రగా వేయించుకుంటే చాలా బాగుంటాయి. ❒



నియమబద్ధ యోగాతోనే ఫలితం

యోగాభ్యాసం మొదలుపెట్టే ముందు ముఖ్యంగా పాటించాల్సిన నియమాలు కొన్ని ఉన్నాయి.

◆ యోగసాధన చేసే ముందు మలమూత్ర విసర్జన తప్పనిసరి.

◆ యోగసాధనకు 20నుంచి 30 నిముషాల ముందు మంచినీరు తాగటం అలవాటు చేసు కోవాలి.

◆ స్త్రీలు బహిష్టు సమయంలో యోగాభ్యాసం చేయకూడదు.

◆ ముఖ్యంగా ప్రశాంతమైన మనసుతో చేయాలి. మనసులో ఒత్తిడులు- కోపం, భయం, అయిష్టత, మొదలైనవి ఉన్నపుడు యోగసాధన చేయకూడదు.

◆ యోగా చేయడానికి ముందు కాఫీ, టీల లాంటివి తీసుకోకూడదు.

◆ శరీరాన్ని పట్టి ఉండే బిగుతైన దుస్తులు ధరించకూడదు. సాధ్యమైనంత వరకు వదులుగా ఉండేలా కాటన్ దుస్తులు వేసుకోవాలి.

◆ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు అనుభవజ్ఞులైన యోగ శిక్షకుల సమక్షంలో యోగా భ్యాసం చేయటం మంచిది.

సాధన ఇలా...

◆ శబ్దకాలుష్యం, వాయుకాలుష్యంలేని ప్రదే శాన్ని ఎంపిక చేసుకోవాలి.

◆ గాలి, వెలుతురు ఉండే విశాలమైన గదిలో గాని, ఆరుబయట గాని మేడపైన గాని యోగా భ్యాసం చేయాలి.

◆ ఉదయం, సాయంత్ర సమయాల్లో రెండు సార్లు యోగసాధన చేయాలి.

◆ బ్రహ్మ ముహూర్త సమయంలో ధ్యానం చేయటం చాలామంచిది.

◆ యోగా చేసేవారు చలికాలంలో గోరువెచ్చని నీటిని తాగాలి.

◆ యోగసాధనకు భోజనానికి మధ్య ఐదునుంచి ఆరుగంటల వరకు కాలవ్యవధి ఉండాలి. అంటే భోంచేసిన ఐదు లేదా ఆరుగంటలలోపు యోగా చేయకూడదు.

◆ అనుభవజ్ఞులైన శిక్షకుల సమక్షంలో యోగా భ్యాసం నేర్చుకున్న తరువాతే స్వయం సాధన చేయటం చాలా మంచిది.

◆ నేలమీద యోగసాధన చేయకూడదు. మెత్తని బెడ్‌షీట్ గాని కార్పెట్‌గాని వేసుకోవాలి.

◆ యోగసాధన సమయంలో మధ్యలో నీళ్లు తాగకూడదు. యోగసాధనకు 20నిముషాల ముందుగాని లేదా పూర్తయిన 20 నిముషాలకు తరువాత గాని తాగాలి.


◆ యోగాసనాలు క్రమపద్ధతిలో వేయాలి. ముందుగా సూక్ష్మవ్యాయామంతో ప్రారంభించి ఆసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామం తదుపరి ధ్యానంతో ముగించాలి.

◆ జ్వరంతో ఉన్నపుడుగాని, అధిక బి.పి ఉన్నపుడుగాని ఆసనాలు అసలు వేయకూడదు.

◆ ఏవైనా శారీరక రుగ్మతల కారణంగా కింద కూర్చోలేని వారు ఏదైనా బల్లపై కూర్చుని యోగసాధన చేయాలి. ❒



గొడవ కంటే చర్చలు మేలు



ఓ మహాతల్లి నా భర్తను నాకు కాకుండా చేస్తున్నది. మందు పెట్టిందో లేక మాయ చేసిందో తెలియదు. నా భర్త నన్నూ, ఎదిగి వచ్చిన నా పిల్లల్ని పట్టించుకోకుండా ఆమె వెంట పడుతున్నాడు. ఆమే నా శ్వాస, ఆమే నా ధ్యాస, ఆమె లేకుంటే జీవితమంతా నిరాశ అని కవితా ధోరణిలో మాట్లాడుతున్నారు. ఆమెను మర్చిపొమ్మని ఒత్తిడి చేస్తే దేవదాసుల తాగి వచ్చి ఓ మూలన పడుకుంటున్నారు. ఒక్కోసారి నిద్రలో లేచి తాను శ్రీకృష్ణుని లాంటి వాడినని, చాలామంది గోపికలు తన కోసం తపిస్తున్నారని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. అతనితో వేగలేక నేను నా పిల్లలు సతమతమవుతున్నాం. విడాకులు ఇస్తే కుటుంబం పరువు పోతుంది, ఆత్మహత్య చేసుకుంటే పిల్లలు అనాధలవుతారని చావలేక బ్రతు కుతున్నాను. నా వయస్సు 42 ఏళ్ళు. మా వారికి 47 సంవత్సరాలు. ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాం. మాకు ఇద్దరు పిల్లలు. పాప బి.టెక్, బాబు ఇంటర్ చదువుతున్నారు. మా వారు డిగ్రీ చదివేరోజుల్లో ఓ అమ్మాయిని ప్రేమించారట. ఇద్దరి కులాలు వేరు కావడంతో పెద్దలు వారి పెళ్ళికి సమ్మతించలేదని తెలిసింది. దీంతో ఆమె చొరవ తీసుకుని మరొక వ్యక్తిని పెళ్ళి చేసుకున్నది. మా వారు కూడా సాంప్రదాయ పద్ధతిలో నన్ను వివాహమాడారు. ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో ఏ లోటు లేకుండా జీవితం సాగిస్తున్నాం. పిల్లలను పేరున్న విద్యాసంస్థల్లో చదివిస్తున్నాం. మంచి ఇల్లు కట్టుకుని, కారు కొనుక్కుని దర్జాగా బతుకుతున్నాం. మా వారు చేస్తున్న ఉద్యోగంలో లంచాలు, మామూళ్ళు దండిగా వస్తుంటాయి. అప్పుడప్పుడు పార్టీలకు వెళ్లడం, తాగి ఇంటికి రావడం చేస్తుంటారు. లంచగొండి బతుకు, తాగుడు జీవితం మంచిది కాదంటే వినేవారు కాదు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి, అవకాశం ఉన్నప్పుడే డబ్బు సంపాదించాలని వారిస్తుంటారు. తాను ఒక్కడిని లంచం తీసుకోనంత మాత్రానా దేశం బాగుపడిపోదని అంటారు. ఆయనతో వాదించలేక సర్ధుకుని బతకడం ప్రారంభించాను. రెండేళ్ళ క్రితం అతని ప్రియురాలు ప్రభుత్వ ఆసుపత్రిలో తారసపడింది. కిడ్నీలు పాడవ్వడంతో తప్పని సరిగా కిడ్నీలు మార్చాల్సి వచ్చింది. ఆమె భర్త అంత స ంపాదపరుడు, సమర్ధుడు కాకపోవడంతో ఆమె తన కష్టాలు చెప్పి కన్నీరు పెట్టుకుంది. దాంతో మా వారు కరిగిపోయి ఆమె ఖర్చంతా భరించి చికిత్స చేయించారు. విషయం తెలిసి నిలదీస్తే మానవత్వంతో సహాయం చేశానని అన్నారు. పోనీలే అని సర్దుకున్నాను. తరువాత తరచు ఆమె ఇంటికి పోవడం, ఆమెతో సమయం గడపడం ప్రారంభించారు. ఆమె భర్త కూడా వ్యసనపరుడు కావడంతో మా వారికి లొంగిపోయాడు. దీంతో నా భర్త, ఆమె దాదాపు సహజీవనం చేస్తున్నారు. ఇది తప్పని ఖండిస్తే ఒప్పుకోవడం లేదు. తన జీవితం తన ఇష్టం అంటున్నారు. అక్రమ సంబంధం తప్పు కాదని, సుప్రీంకోర్టు చెప్పిందని తన చర్యలను సమర్ధించుకుంటున్నారు. తన వ్యవహారం నచ్చకపోతే విడాకులు ఇచ్చేయమంటున్నారు. తనకు ఆమె కాక నలుగురైదుగురితో సంబంధాలు ఉన్నాయని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. కాగా, పాత ప్రియురాలు మా వారికి మందు పెట్టి వశం చేసుకున్నదని నా స్నేహితులు అంటున్నారు. తమిళనాడులోని ఓ ఊరిలో మందు తీయించేవారున్నారని తెలిసింది. అక్కడికి వెళదాం అంటే మా వారు సమ్మతించడం లేదు. ఈ పరిస్థితులలో ఆయనను మార్చి మామూలు మనిషిని చేయడానికి తగిన మార్గాలు చెప్పండి.

- కిన్నెర, కాకినాడ.

అమ్మా, మీరన్నట్టు మగవారిని మచ్చిక చేసుకుని వెంట తిప్పుకునేందుకు తోడ్పడే మందులు ఏవీలేవు. మన సమాజంలో పూర్వపు రోజుల నుంచే ఇలాంటి నమ్మకం వేళ్ళూనుకుని ఉంది. ఆడవారు కొందరు ఆహార పదార్థాలు, లేదా తినుబండారాలలో మందు కలిపి తినిపిస్తారని నమ్ముతుంటారు. అలా పెట్టిన మందు సంవత్సరాల తరబడి కడుపులోనే ఉంటుందని, దానిని వాంతి ద్వారా కక్కిస్తామని నాటు వైద్యులు నమ్మిస్తుంటారు.

నిజానికి ఏ పదార్థం కడుపులో నిలువ వుండదు. తిన్న ప్రతీది జీర్ణం అవుతుంది. జీర్ణం కాని చిన్నచిన్న రాళ్ళ లాంటివి మరుసటి రోజు మలవిసర్జనతో పాటు బయటికి వచ్చేస్తాయి. అలాంటిది వశీకరణ మందు కడుపులో అలాగే ఉండిపోతుంది అనడాన్ని నమ్మగలమా? అయితే, హస్త లాగవం, కొన్ని సాంకేతిక పద్ధతులు ఉపయోగించి కడుపులోని మందును వెలికి తీసినట్టు నాటువైద్యులు మనల్ని భ్రమింపజేస్తుంటారు. కాబట్టి మందులో పెట్టారన్న వాదనను పూర్తిగా విస్మరించండి. ఇకపోతే మీ వారిలో శృంగార కోర్కెలు ఎక్కువగా ఉన్నాయని భావించాలి. హార్మోన్లు, పరిసరాలు, పరిస్థితులు ఇందుకు ప్రేరకాలుగా ఉంటాయి. అలాగే మానసిక సాన్నిహిత్యం, ఆకట్టుకునే తత్వం మగవారిని కట్టిపడేసే అవకాశాలు ఉన్నాయి. కోర్కెలతో రగిలిపోయే మగవారిని సులభంగా లొంగదీసుకోవచ్చు. అయితే.. విలువలు, సాంప్రదాయాలు, ధర్మాలను పాటించేవారు కోర్కెలను నియంత్రించుకుంటారు. మీ వారికి తాగుడు వ్యసనం ఉంది. పైగా అక్రమ సంపాదన ఎక్కువ. ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం, ఎదిగిన పిల్లలు ఇంట్లో ఉండటం వల్ల మీ ఇద్దరి మధ్య కొంత వరకు ఎడబాటు ఉండే అవకాశాలు ఉన్నాయి. దీనివల్ల ఆయనలో అసంతృప్తి ఉంటుంది. పాత ప్రియురాలు కనిపించగానే ఆయనలో కోర్కెలకు రెక్కలు వచ్చి ఉంటాయి. ఆమె భర్త వ్యసనపరుడు, అసమర్ధుడు కావడం వల్ల ఆమె మనసు గతి తప్పి ఉంటుంది. ఇద్దరు పరస్పరం ఆకర్షణకు గురై ఉంటారు. మీ వారి అవసరం ఆమె, ఆమె అవసరం మీ వారు తీరుస్తున్నారు. ఆమె భర్త కూడా తన అవసరాల కోసం మీ వారికి లొంగిపోయి ఉంటారు. కాబట్టి మీ వారితో వాదించడం మాని సన్నిహితంగా ప్రవర్తించడం ప్రారంభించండి. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఆమెను మరిపించేలా ఆకట్టుకునే ప్రయత్నం చేయండి. సున్నితంగా మాట్లాడి కుటుంబ లక్ష్యాలు, పిల్లల భవిష్యత్తు, పరువు, ప్రతిష్టలు అర్థం చేసుకునేలా ప్రయత్నించండి. గొడవలు, వాదనల కంటే చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యను పరిష్కరించుకోండి. అవసరమైతే కౌన్సిలింగ్ చేయించడం మంచిది. అలాగే వ్యసనాలు మాన్పించేందుకు 'డీ-అడిక్షన్' చికిత్స చేయించడానికి ప్రయత్నించండి. మీ వారిలో తప్పకుండా మార్పు వస్తుంది. ❒



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు



ముత్యాల ముగ్గులు




శాంతి నర్వా
సరూర్‌నగర్
హైదరాబాద్

21 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు



రాధ దోసవాడ,
బడంగ్‌పేట్
హైదరాబాద్

16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



చాపాకు ఇందుసాయి
చాంపియన్ స్కూలు
సూళ్లూరుపేట
నెల్లూరు జిల్లా

10 చుక్కలు
2 వరుసలు, సరిచుక్క

ఇలా ఉంటే ఒత్తిడే...

విసుగు, కోపం, అలసట ఒకదానితో ఒకటి సంబంధం ఉన్నవి. ఇవి తాము కొలువై ఉన్న మనుషుల్నే కాదు, చుట్టుపక్కల ఉన్నవారిమీద కూడా తమ ప్రతాపాన్ని చూపుతాయి. ఇవన్నీ మనలో ఉన్న మానసిక ఒత్తిడికి చిహ్నాలు. ఇంకా ఒత్తిడి పేరుకుపోయిందని మనల్ని హెచ్చరించే సూచనలు ఇవి-


◆ నిద్ర ఎక్కువగా ఉంటుంది. ఎప్పుడూ నిద్రపోవాలనిపిస్తుంది. లేదా బాగా నిద్రలేమి ఉంటుంది. నిద్ర అసలు పట్టదు.

◆ బాగా చిన్నచిన్న విషయాలకే కంటనీరు పెట్టుకుంటారు. ఇతరులకు చాలా స్వల్ప విషయాల్లా కనిపించేవి వీరికి చాలా బాధాకరాలుగా కనిపిస్తుం టాయి. పెద్దలయితే పిల్లల మీదో, తల్లిదండ్రులమీదో అనవసరంగా కేకలు వేస్తుంటారు. విసుగు, కోపం వ్యక్తం చేస్తుంటారు.

◆ ముందు కోపంతో ఆవేశంతో ఇతరులను నిందిస్తారు. తరువాత అలా చేసినందుకు బాగా పశ్చాత్తాపపడుతుంటారు.

◆ ఇటువంటి సూచనలు కనిపిస్తుంటే నిర్లక్ష్యం చేయటం తగదు. ఇవి మానసిక అనారోగ్యానికి దారితీసే ప్రమాదం ఉంది.

కొంతమందికి పని చేస్తున్న ప్రదేశాల్లో మాత్రమే ఒత్తిడి పీడిస్తుంది. దీనిని వెల్లడించే సూచనలు-



◆ పొద్దున్నే పనిలోకి దిగాలంటే వీరికి చచ్చేంత దిగులుగా, భయంగా ఉంటుంది. పని పట్ల విముఖత వ్యక్తం చేస్తారు.

◆ వృత్తిపరమైన పనులు చేస్తున్నపుడు చాలా విసుగ్గా ఉంటారు. చేస్తున్న వృత్తిలో తక్కువ శక్తి సామర్థ్యాలు మాత్రమే చూపగలుగుతారు. ❒



బాబాయి కాకుంటే చేసేవాడిని కాదు


బాలయ్య ప్రధానపాత్రలో ఎన్టీఆర్ బయోపిక్ కథానా యకుడు బుధవారం విడుదలైన సంగతి విదితమే.. ఆ మధ్య ప్రమోషన్లలో కళ్యాణ్‌రామ్ ఆసక్తికర మైన విషయాలు వెల్లడించారు.. బాబాయి సినిమాతో 30 ఏళ్ల క్రితం తెలుగుసినిమాకు పరిచయం అయ్యాను. మళ్లీ ఇన్నాళకు బాబాబు సినిమా



లో నటించాను.. బాబాబు నిర్మాణంలో నటించటం చాలా సంతోషంగా ఉంది.. బాబాయి నిర్మాణంలో కాకుండా మరెవ్వరి నిర్మాణంలో అయినా ఈ పాత్రను చేయకపోయేవాడిని.. నాన్నగారు 20 ఏళ్ల వయసులో ఎలా ఉండేవారో నాకు తెలియదు.. బాబాబు నాన్నగారు ఎలా ఉండేవారో చెప్పే వారు.. ఆయన చెప్పినట్టుగా నేను ఈచిత్రంలో ఆపాత్ర చేశాను..అని పేర్కొన్నారు..

రెబల్‌స్టార్ ప్రయోగాల బాట

ప్రయోగాలు చేయటంలో టాప్ హీరోలు ముందు వరుసలో ఉంటున్నారు. బాలీవుడ్‌లో ఖాన్‌లు, బిగ్‌బి చేసిన ప్రయోగాలు విదితమే.. టాలీవుడ్‌లో కూడ అగ్ర హీరోలు ఎన్నో ప్రయోగాత్మక పాత్రల్లో మెప్పించారు.. సుదీర్ఘమైన ఇన్నింగ్స్ కొనసాగించ గలిగారు.. జయాపజయాలు ఎలా ఉన్నా ప్రయోగాల బాటలో వెళ్లేందుకు హీరోలు ఇష్టపడతారనే విషయం తెలుస్తోంది. తాజాగా ప్రభాస్ కూడ అదే బాటలో తనని తాను ఎలివేట్ చేసుకోవాలని భావిస్తున్నారని తెలుస్తోంది. బాహుబలి సిరీస్‌తో మ్యాకోమ్యాన్‌గా ఆయన తనని తాను ఆవిష్కరించుకున్న తీరు విదితమే.. అమరేంద్ర బాహుబలిగా వీరోచిత పోరాటాలతో ప్రభాస్ అదరగొట్టారు.. రూ.2వేల కోట్లు వసూలు చేసిన సినిమాలో హీరోగా అయ్యారు.. ఆ తర్వాత ఇపుడు అలాంటి జోనర్‌కు సంబంధం లేకుండా కొన్ని కొత్త



కథలను ఎంచుకుని చకచకా షూటింగ్‌లు చేస్తున్నారు.. ప్రభాస్ తాజా చిత్రం సాహో భారీయాక్షన్ ఎంటర్‌టైనర్.. అతని పాత్రలో బోలెడంత సర్‌ప్రైజ్ ఉంటుంది ఆ చిత్ర బృందం చెబుతోంది.. ఓ స్పై తరహా పోలీస్ (స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్)గా కన్పిస్తారని చెబుతున్నారు.. ఆ తర్వాత రాధాకృష్ణ దర్శకత ్వంలో తెరకెక్కుతున్న జాన్ (వర్కింగ్ టైటిల్) పూరి_గా విభిన్నంగా ఉంటుందని ఇందులో ఆయన లవర్‌బోయ్ కాలేజ్ బోయ్‌గా కన్పించను న్నారని తెలుస్తోంది. యూరప్ నేపథ్యంలో ప్రేమకథా చిత్రమని , ఖరీదైన కార్ల వ్యాపారిగా , ప్రేమికుడిగా వైవిధ్యమైన పాత్రలో కన్పించబోతున్నారని టాక్.. కాగా ప్రభాస్ నటించిన సాహో ఆగస్టుమాసంలో, జాన్ చిత్రాన్ని ఏడాది చివరలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

వారసురాలు అరంగేట్రం



ఇండస్ట్రీల్లో వారసత్వం అనేది చాలా కామన్ అయిపోయింది.. వారసులు ఎంట్రీ ఇవ్వటం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో వస్తోంది.. బాలీవుడ్‌లో మాత్రం కేవలం హీరోలు మాత్రమే కాకుండా హీరోయిన్ల వారసులుగా ఎంట్రీ ఇస్తున్నారు.. బాలీవుడ్‌లో ఇప్పటి వరకు హీరోయిన్లుగా వారసులు ఎంతో మంది ఎంట్రీ ఇచ్చారు.. అయితే హీరోయిన్లుగా ఎంట్రీ ఇచ్చిన వారసులు ఎక్కువశాతం సక్సెస్ కాలేదనే చెప్పాలి.. బాలీవుడ్‌లో ముగ్గురు వారసులు జాన్వీకపూర్, సారా ఆలీఖాన్, అనన్య.. ఈ ముగ్గురిలో ఇప్పటికే జాన్వీ ధడక్‌తో ప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. సారా ఇప్పటికే రెండు సినిమాలను విడుదల చేసింది.. చుంకీ పాండే కూతరు అనన్య కూడ హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న స్టూడెంట్ ఆఫ్‌ది ఇయర్ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న చిత్రంలో అనన్య హీరోయిన్‌గా నటిసో_ంది.. అందంతోపాటు అభినయంతో కూడ ఈ అమ్మడు ఆకట్టుకుం టుందనే నమ్మకాని యూనిట్ వ్యక్తం చేస్తోంది.. తప్పకుండా అనన్య తొలిచిత్రంతోనే సక్సెస్ సాధిం చుకుని స్టార్‌డమ్‌ను దక్కించు కుంటుందని యూనిట్ భావిస్తోంది.

గోవిందుడు కోసం...

ఛలో, గీత గోవిందం వంటిసినిమాలతో తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న రష్మిక మందన్న.. దేవదాస్‌లో కూడ నటించింది.. ప్రస్తుతం 'డియర్ కామ్రేడ్' లాంటి క్రేజీ ప్రాజెక్ట్ లైన్‌లో ఉంది.. గీత గోవిందం లో హీరో హీోయిన్లుగా నటించిన విజయ్, రష్మి జంట మరోసారి రిపీట్ కావటంతో ప్రేక్షకుల్లో కూడ ఈసినిమాపై ఆసక్తి నెలకొంది..ఈ సినిమాలో విజయ్ దేవరకొండ స్టూడెంట్‌గా కన్పిస్తుండగా, రష్మిక క్రికెటర్ పాత్రలో నటిస్తోంది.. ఈ పాత్ర రియాలిటీకి దగ్గరగా ఉండేలా పోషించేందుకు క్రికెట్ ట్రైనింగ్ కూడ తీసుకుని ప్రాక్టీస్ సెషన్స్‌కు హాజరైందట.. అంతటితో ఆగకుండా తన లాంగ్ హెయిర్‌ను కట్ చేసుకుని షార్ట్ హెయిర్‌తో కన్పించేందుకు రెడీ అయ్యిందని తెలిసింది..




న్యూమూవీ టాక్: 'సంక్రాంతి అల్లుళ్లు' ట్యాగ్‌తో కామెడీ ప్రధానంగా అనిల్ రావిపూడి మల్టీస్టారర్ ఎఫ్2 ఈనెల 12న విడుదల కోసం ముస్తాబవుతోంది..

అభిమానుల ఫీల్



ఇప్పటిదాకా 233 సినిమాలకు సంగీతం అందించిన ఎఆర్ రెహమాన్ 135 అవార్డులను అందకున్నారు.. ఎన్నో జాతీయ అవా4ర్డులు , ఫిల్మ్‌ఫేర్‌లు లెక్కలేనన్ని సన్మానాలు,కచేరీలు, ఇలా ఆయన జీవితం ఆద్యంతం సంచలనాల మయంగా మారింది.. సంగీతం అనే సాధనతో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్నారాయన.. ఇదిలా ఉంటే ఆయన అభిమానుల్లో ఒకింత అసంతృప్తి ఉందట..ఆయన అత్యంత వేగంగా అత్యున్నత స్థాయికి ఎదగటంలో ఇటు తమిళ్, తెలుగు సినిమాలకు దూరమైపోయారంటూ తెగ ఫీలైపోతున్నారని పరిశీలకులు అంటున్నారు.

ఏప్రిల్18న కాంచన 3



ముని, కాంచన , కాంచన2 తో హారర్ కామెడీ చిత్రాల్లో సౌత్‌ఇండియాలోనే హ్యూజ్ సక్సెస్‌నుసాధించిన రాఘవ లారెన్స్ హీరోగా , దర్శకుడిగా ముని ఫ్రాంచాయిస్‌నుంచి వస్తున్న హారర్ కామెడీ చిత్రం కాంచన 3,.. రాఘవ లారెన్స్ అందించిన హారర్ చిత్రాలన్నీ బ్లాక్‌బస్టర్ చిత్రాలుగా బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సంగతి తెలిసిందే.. ఈ కాంచన3 చిత్రం మాత్రం లారెన్స్‌కు స్పెషల్ చిత్రంగా తెరకెక్కింది.. తమిళ, తెలుగు, భాషల్లో ఈచిత్రం షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది.. కాంచన3 కోసం లారెన్స్ ఓ మోషన్ పోస్టర్‌నువిడుదల చేశారు.. రుద్రాక్షలు ధరించి, తెల్లని పంచెకట్టుకుని, వైట్ హెయిర్‌స్టైల్‌తో దర్జాగా కూర్చుని ఉన్న హీరో పోస్టర్‌ను తెలుగులో మొట్టమొదటిసారిగా డాల్బి అల్మాస్ సౌండ్‌తో విడుదల చేశారు.. ఈ,చిత్రాన్ని తెలుగులో లైట్ హౌస్ మూవీ మేకర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై బి.మధు సమర్పణలో రాఘవేంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రాఘవ నిర్మాణంలో తెరకెక్కుతోంది.. ఏప్రిల్18న విడుదల కానున్న ఈచిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా బి.మధు మాట్లాడుతూ, రాఘవ లారెన్స్ స్వయంగా అందించిన హారర్ చిత్రాలు అన్నీ సూపర్ హిట్లే నని, అందులోముని సీక్వెల్స్ మరీ స్పెషల్ అన్నారు. కాంచన్ పేరుతో స్టార్టయిన తర్వాత ఇపుడు కాంచన 3 గా ప్రేక్షకుల ముందుకు ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల

మెగా అల్లుడు హీరోయిన్



మెగాస్టార్ చిన్నల్లుడు, నటుడు కళ్యాణ్‌దేవ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. గత ఏడాది విజేత సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు.. కాస్త గ్యాప్ తీసుకుని కళ్యాణ్ ఇపుడు పులి వాసు దర్శకత్వంలో తన రెండో సినిమాలో నటించేందుకు రెడీ అవుతున్నాడు.. ఈసినిమా రిజ్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతుందని సమాచారం.. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉంది.. ఈసినిమాలో బాలీవుడ్ బ్యూటీ రియా చక్రవర్తిని హీరోయిన్‌గా ఫైనలైజ్ చేశారని తెలిసింది..

హిందీలో హాఫ్‌గర్ల్ ఫ్రెండ్.. బ్యాంక్ చోర్.. జలేజి వంటి సినిమాల్లో నటించింది.. కాగా ఈ భామ తెలుగులో తూనీగా తూనీగా.. అనే సినిమా చేసింది.. ఇపుడు కళ్యాణ్‌దేవ్ సినిమాతో మెగా కాంపౌండ్‌లోకి ఎంట్రీ కానుండటం ఆమెకు మంచి బ్రేక్ దొరకటం ఖాయం అని అంటున్నారు.

ప్రణవం



చరిత అండ్ గౌతమ్ ప్రొడక్షన్స్ పతాకంపై 'ఈరోజుల్లో ' శ్రీమంగం, శశాంక్, అవంతిక హరినల్వా, గాయత్రి అయ్యర్ ప్రధానపాత్రల్లో కుమార్ జి. దర్శకత్వంలో తనుఎస్ నిర్మిస్తున్న చిత్రం ప్రణవం.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈసందర్భంగా దర్శకుడు కుమార్ జి మీడియాతో మాట్లాడారు.. షూటింగ్ పూర్తయిందని పోస్ట్‌ప్రొడక్షన్ జరుగుతోందన్నారు. చండీఘర్‌కు చెందిన మోడల్ అవంతిక హారి నలా ్వ హీరోయిన్‌గా నటిస్తోందన్నారు. గాయత్రి అయ్యర్ మరో ముఖ్యభూమికలో నటిస్తోందన్నారు.. భరతనాట్యం నేపథ్యంలో లవ్, సస్పెన్స్,తో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు.. మ్యూజిక్ ప్రధాన ఆకర్షణగా ఉంటుందన్నారు.. త్వరలో ఆడియో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.. ఫ్రెష్ కాన్సెప్ట్‌తో యంగ్‌టీమ్ అంతా కలిసి చేస్తున్న చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు.

భోజన ప్రియురాలు

అక్కినేని నాగచైతన్య సరసన సవ్యసాచి చిత్రంలో నటించింది నిధి అగర్వాల్.. తొలిసినిమాతోనే డ్యాన్సింగ్ డాళ్‌గా పేరుతెచ్చుకుంది.. ఈ బెంగళూరు బ్యూటీ ఆరంభమే నాగచైతన , అఖిల్ ఇద్దరితోనూ అవకాశాలు అందుకుంది.. అఖిల్ సరసన నటించిన మిస్టర్ మజ్ను ఈనెలలోనే విడుదల కాబోతోంది.. టాలీవుడ్‌లో నటిస్తూనే బాలీవుడ్‌లో ఆఫర్లు అందుకుంటోంది.. ఇక్కా అనే హిందీ చిత్రంలో నటించే అవకాశం అందుకుంది.. తాజాగా నిధి అగర్వాల్ ఫుడ్డింగ్ హ్యాబిట్‌కు సంబంధించిన వీడియో ఒకటి లైవ్‌లోకి వచ్చింది..నిధి స్వయంగా దీన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేసింది..





నాడి

వార్త, ఖమ్మం, గురువారం జనవరి 10 2019



పాదాల పగుళ్లకు

శీతాకాలం కాలి పగుళ్ల సమస్య వేధిస్తుంటుంది. ఈ సమస్య కారణంగా చూడడానికి పాదాలు ఎబ్బెట్టుగా కనిపిస్తాయి. స్త్రీలకు అందమైన పాదాలు ఒక పెద్ద అసెట్ అని తెలిసిందే కదా? చాలా మంది రకరకరకాల చిట్కాలు పాటిస్తుంటారు. కొందరు వైద్యుల సలహాతో వివిధ రకాల మందులు వాడినా ఆశించిన ఫలితం లేక విసుగు చెందిన వారూ ఉంటారు. తగినంత తేమ లేకపోవడం, ఎక్కువగా తడిలో పాదాలు నానుతుండడం, మురికికి ఎక్కువగా ఎక్స్‌పోజ్ కావడం కాలి పగుళ్ల సమస్యకు ప్రధాన కారణాలు. అధిక శాతం మందికి పాద సంరక్షణపై పెద్దగా శ్రద్ధ ఉండదు. పగుళ్ల సమస్యను నిర్లక్ష్యం చేస్తే పాదాలు ఎర్రబారి, వాచి నొప్పికి దారి తీస్తుంది. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ కూడా దారి తీయవచ్చు. కొవ్వొత్తి వెలుగునివ్వడమే కాదు పాదాలకు ఒక రూపునిస్తుంది. మైనం ఆవనూనెతో కలిపి రాత్రిపూట పగుళ్లపై రాయాలి. గ్లిజరిన్, రోజ్ వాటర్‌తో కలిపి ప్రతిరోజు రాత్రి నిద్రించడానికి ముందు రాయాలి. నువ్వుల నూనె కూడా ఈ సమస్య నివారణకు పనిచేస్తుంది. పడుకునే ముందు పాదాలకు మర్దన చేయాలి. అరటి పండు గుజ్జు కూడా పదాల పగుళ్లకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. పగుళ్ల తొందరగా మానిపోయేలా చేస్తుంది. పసుపు, తులసి, కర్పూరం సమాన మొత్తాల్లో తీసుకుని వీటికి అలోవెరా జెల్ కలిపి రాస్తే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెపుతున్నారు.



మలబద్ధకానికి విరుగుడు



మలబద్ధకం పైకి చెప్పుకోవడానిక సిగ్గుపడతారు కానీ మనదేశంలో ప్రతి మందిలో ఇద్దరు ఈ సమస్యతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఈ బద్ధకాన్ని ఎలా వదిలించుకోవాలంటే ఆరు రకాల పండ్లను తరచుగా తింటే రోగం వదిలిపోతుంది.

అంజీర్ (అత్తిపండు) చాలా చిన్నగా ఉంటాయి కానీ వీటిలో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరును క్రమబద్ధీకరించి మలబద్ధకం లేకుండా చేస్తుంది. గ్లాసు పాలలో రెండు మూడు ఎండు అంజీరాలను వేసి మరిగించాలి. పడుకునేముందు తాగితే ఉదయం విరేచనం సాఫీగా అవుతుంది. తరచూ తాజా అంజీరాలను తింటూ ఉంటే సమస్య పూర్తిగా మాయమవుతుంది.

అరటిపండు: బాలా పండిన అరటిపండులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. అది పెద్ద పేగులోని నీటిని గ్రహిస్తుంది. మృదువుగా చేస్తుంది. దాంతో విరేచనం సాఫీగా అవుతుంది.

పియర్ : ఈ పండ్లలో ఇరవై రెండు శాతం పీచు పదార్థమే ఉంటుంది.

ఈ పండులో ఉండే ఫ్రక్టోజ్, సార్బిటాల్ మలబద్ధకాన్ని నివారిస్తాయి. ఫ్రక్టోజ్ నేరుగా పెద్ద పేగులోకి చేరి ఓస్మోసిస్ ద్వారా నీటిని సంగ్రహించి పేగుల్లో కదలికలకు దోహదపడుతుంది. సార్బిలాట్ పెద్ద పేగులోకి నీరు విడుదలయ్యేలా చేస్తుంది. అందువల్ల మలబద్ధకం పోతుంది.

కివి: మలబద్ధకాన్ని పోగొట్టడానికి ఇది అద్భుతమైన దీనిలో బోలెడంత పీచు పదార్థం ఉంటుంది. వీటిని పచ్చిగానే తినాలి. అంతేకాదు ఇందులో ఉండే ఆక్టినిడైన్ అనే ఎంజైమ్ పేగుల కదలికను మెరుగు పరుస్తుంది.

రోజుకు కనీసం రెండు కివీ పండ్లు తింటే ఆ కదలిక మరింత వేగవంతమై మలబద్ధకం తగ్గుతుంది.



యాపిల్: మీడియం సైజు యాపిల్‌లో 4.4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అందుకే యాపిల్‌ను రోజూ తినమని చెబుతారు. దీనిలో ఉండే పెక్టిన్ అనే పీచు పదార్థం పేగుల్లోని బ్యాక్టీరియాను పులియబెడుతుంది.

దాంతో చిన్న గొలుసుల్లాంటి ఫ్యాటీయాసిడ్స్ ఏర్పడి మోషన్ ఈజీగా అవుతుంది. అయితే యాపిల్‌ని తొక్కతో పాటే తినడం మంచిది. లేదంటే తొక్కతో సహా జ్యూస్ చేసుకుని తాగాలి.

ఆరెంజ్: ఈ పండులో నారింజెనిన్ అనే ఫ్లేవనాయిడ్ ఉంటుంది. ఇది విరేచనకారిలా పనిచేస్తుంది. మలబద్ధకానికి ఫుల్‌స్టాప్ పెట్టేస్తుంది. దీనిలో నీటిశాతం ఎక్కువ. ఇది తేలికగా విసర్జన కావడానికి దోహదపడుతుంది.

అలాగే తొనల మధ్య ఉండే తెల్లని నారలాంటి పదార్థంలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి నారింజను జ్యూస్ చేసుకుని తాగకుండా తొనలను తినాలి.

కరివేపాకుతో తేనీరు

శాస్త్రవేత్తలు కరివేపాకు గురించి పలు పరిశోధనలు, అధ్యయనాలు చేసి మధుమేహాన్ని అదుపు చేసే గుణం ఈ ఆకుకు ఉందని



తేల్చారు. కరివేపాకులు ఉండే ఒక పదార్థం మధుమేహుల్లో స్టార్చ్ గ్లూకోజ్ బ్రేక్‌డౌన్‌ను నెమ్మదించేలా చేస్తుందని శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు కాబట్టి కరివేపాకును విరివిగా వాడాలని సూచిస్తున్నారు. అయితే కూరల్లో అందరం కరివేపాకు వాడుతూనే ఉంటాం. కానీ కరివేపాకునే నేరుగా వాడి తేనీరు తయారుచేసుకుంటే ఆ ఆకుల్లోని పోషకాలు మొత్తంగా అందుతాయి. గ్లాసుడు నీళ్లను మరిగించి, కరివేపాకు ఆకులు వేయి కొన్ని గంటలపాటు కదల్చకుండా ఉంచి తర్వాత ఆ నీటిని వడగట్టి నిమ్మరసం, తేనె కలుపుకుని తాగాలి.



రచనలు పంపండి:

వైద్యం, ఆరోగ్యం, వివిధ చికిత్సా విధానాలు, యోగా, నిత్యజీవితంలో పనికివచ్చే చిట్కాలు, సంబంధిత రచనలు 'నాడి' శీర్షికకు పంపండి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

కిడ్నీ సమస్య లేకుండా..

కొందరికి సరిగా నిద్ర పట్టదు. నీరసంగా ఉంటుంది. చర్మం ఎండిపోయి, దురదగా ఉండటం వంటివి బాధిస్తాయి. ఇవి కిడ్నా సంబంధిత వ్యాధులకు సూచికలు కావచ్చు. ఇవేకాదు మనం సాధారణమైనవిగా భావించే చాలా లక్షణాలు మనలో కిడ్నీల పనితీరు దెబ్బతిన్న తొలిదశలో ఏర్పడతాయి. వీటిని ముందుగానే గుర్తిస్తే కిడ్నీ వ్యాధులను తొలిదశలోనే నియంత్రించవచ్చు. అయితే ఈ లక్షణాలకు ఇతర కారణాలూ ఉండేందుకు అవకాశముంది. అందువల్ల కేవలం ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన కిడ్నీ సమస్యలు ఉన్నట్లుగా భావించవద్దు. అయితే ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. తగిన వైద్య పరీక్షలు చేయించుకుని సమస్య ఏమిటో నిర్ధారించుకోవడం అవసరం. మన శరీరంలో కిడ్నీలు సరిగా పనిచేయకపోతే సరిగా నిద్రపట్టని పరిస్థితి ఉంటుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే రక్తంలో చేరే వ్యర్థాలు, విషపూరిత రసాయనాలు శరీరం నుండి బయటికి విసర్జించబడవు. దీనివల్ల రక్_ంలో విషపూరిత పదార్థాల శాతం పెరిగిపోయి శరీరంలోని అవయవాల పనితీరుపై ప్రభావం పడుతుంది. ఇది నిద్ర పట్టని పరిస్థితికి దారి తీస్తుంది. ఈ సమస్య ఉన్నవారికి సాధారణంగా ఈ సమస్య ఉన్నవారికి నిద్రలో ఉన్నప్పుడు శ్వాస ఆడని పరిస్థితి వస్తుంటుంది. గురక సమస్య ఉన్నవారికి కూడా కిడ్నీ సమస్యలు ఉండే అవకాశం ఎక్కువ. అలాంటివారు వీలైనంత త్వరగా వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. ఆరోగ్యవంతమైన కిడ్నీలు మన శరీరం విటమిన్ డిని సంగ్రహించుకునేలా మార్చుతాయి. దాని వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. దీంతోపాటు ఎరిత్రోపొయెటిన్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్ శరీరంలో ఎముకలు బలంగా ఉండటానికి, ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి కావడానికి తోడ్పడుతుంది. కిడ్నీ సమస్యలు ఉన్న వారిలో ఇపిఒ హార్మోన్ సరిగా ఉత్పత్తి కాదు.

దానివల్ల శరీరంలో ఎర్ర రకత కణాల ఉత్పత్తి తగ్గిపోయి.. కండరాలు, మెదడు బలహీనం అవుతాయి. ఈ వ్యాధితో బాధపడేవారికి రక్తహీనత సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా కిడ్నీల పనితీరు 50 శాతంకన్నా తగ్గినప్పుడు ఈ సమస ్య మొదలవుతుంది. తగినంత విశ్రాంతి, నిద్ర ఉన్నా కూడా తరచూ అలసి పోయినట్లు ఉండటం, నీరసంగా ఉండటం వంటివి జరిగితే కిడ్నీలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిది. కిడ్నీలు శరీరంలో మలినాలను, వ్యర్ధ రసాయనాలను తొలగిస్తాయని తెలిసిందే. అదే సమయంలో శరీరానికి అత్యవసరమైన లవణాలు తగిన స్థాయిలో ఉండేలా చూస్తాయి. అలాకాకుండా కిడ్నీలు సరిగా పనిచేయకపోతే.. మలినాలు, వ్యర్థాలు శరీరంలో పేరుకుపోవడం తగినంతగా లవణాల స్థాయి కొనసాగికపోవడంతో చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఆ వ్యర్థాలను విసర్జించేందుకు చర్మం ప్రయత్నిస్తుంది. ఈ సమయంలో మలినాలు వ్యర్థాల ప్రభావానికి లోనై చర్మం ఎండిపోవడం, దురదగా ఉండటం వంటి లక్షణాలు వస్తాయి. ఎప్పుడూ చర్మం ఎండిపోయినట్లుగా ఉంటుండటం, దురదగా ఉంటుండటం వంటివి కనిపిస్తే కిడ్నీ సమస్యలేమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిది.

కిడ్నీల్లో తగిన విధంగా శుద్ధికాని రక్తం ఊపిరితిత్తులకు చేరుతుంది. ఊపిరితిత్తుల్లో రక్తంలోని కార్బన్ డయాక్సైడ్ గాలిలోకి, గాలిలోని ఆక్సిజన్ రక్తంలోకి చేరే ప్రక్రియ సమయంలోనే రక్తంలో ఉన్న మలినాలు, విషపూరిత పదార్థాలు వాయురూపంలోకి మారి గాలిలో కలుస్తాయి. ఇలా మలినాలు, విషపూరిత రసాయనాలు కలిసిన గాలి ఊపిరితిత్తుల్లోంచి బయటి వచ్చినప్పుడు మన శ్వాసలో దుర్వాసన వస్తుంది. నోటి రుచి దెబ్బతినటం, శ్వాసలో దుర్వాసన కారణంగా సరిగా ఆకలి తగ్గిపోవడం, సరిగా ఆహారం తీసుకోకపోవడం జరిగి బరువు తగ్గిపోతారు. కిడ్నీలు సరిగా పనిచేయకపోతే రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య కూడా తగ్గుతుంది. దీనివల్ల రక్తానికి ఆక్సిజన్ సరఫరా చేసే సామర్థ్యం తగ్గిపోయి మరింత ఆక్సిజన్ కోసం శ్వాస వేగంగా తీసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. శరీరంలో మలినాలు అదనపు రసాయనాలు పేరుకుపోయినప్పుడు శరీరంలో చాలా చోట్ల వాపు లక్షణాలు కనిపిస్తుంటాయి. కిడ్నీల సమస్య కారణంగా నడుము నొప్పి వచ్చినప్పుడు దానితోపాటు తీవ్ర అస్వస్థత, వాంతులు, శరీర ఉష్ణోగ్రత పెరగడం, విపరీతంగా మూత్రం రావడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. కిడ్నీలు సరిగా పనిచేయడం లేదనేదానికి ముందస్తు సూచిక కళ్లు ఉబ్బడం. శరీరంలోంచి మనకు అవసరమైన ప్రొటీన్లు మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతాయి. దీనివల్ల శరీరంలో ప్రొటీన్ల లోపం తలెత్తుతుంది. దానివల్ల కళ్ల చుట్టూ ఉబ్బు ఏర్పడుతుంది. మన శరీరంలో రక్తప్రసరణ వ్యవస్థకు కిడ్నీలకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది.

కిడ్నీలలో ఉండే నెఫ్రాన్లు రక్తంలోని మలినాలను, వ్యర్ధ పదార్థాలను, అధికంగా ఉన్న ద్రవాలను వడగడతాయి. ఇందుకుకోసం అతి సన్నని రక్తనాళాలు నెఫ్రాన్ల ద్వారా అనుసంధానమై ఉంటాయి. అయితే అధిక రక్తపోటు కారణంగా శరీరంలో అతి సన్నని రక్తనాళాలు దెబ్బతింటుంటాయి. ఇలా అధిక రక్తపోటు కారణంగా కిడ్నీల్లోని నెఫ్రాన్లకు రక్తాన్ని సరఫరా చేసే నాళాలు దెబ్బతిన్నప్పుడు నెఫ్రాన్లకు ఆక్సిజన్, పోషకాలు అందక దెబ్బతింటాయి.

ఈ కారణం వల్లే అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారిలో కిడ్నీలు ఫెయిలయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మూత్రంలో రక్తం కనిపించడం కూడా కిడ్నీలు దెబ్బతినడానికి సూచన.



ఆరోగ్యవంతమైప కిడ్నీలు రక్తంలోని మలినాలను, వ్యర్ధ రసాయనాలను జల్లెడపట్టి తొలగిస్తాయి. కానీ కిడ్నీలు దెబ్బతింటే, మలినాలు, వ్యర్థాలను జల్లెడ పట్టడంతోపాటు రక్తం కూడా మూత్రంలోకి లీకవుతుంది.

మూత్రం నురగగా వస్తుండడం అంటే కిడ్నీలు దెబ్బతిని మూత్రంలో ప్రొటీన్లు వెళ్లిపోతూన్నయని అర్థం. అందువల్ల వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరం.

వీటి మధ్య తేడాలు తెలుసా?



న్యూఢిల్లీ, జనవరి 9: ఇది బడ్జెట్ సీజన్. గతేడాది డిసెంబరులోనే బడ్జెట్ కోసం కసరత్తు ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. జనవరి 31, ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు తయారవుతోంది. త్వరలో ఎన్నికలు ఉండటంతో కేంద్ర ఆర్థిక మంత్రి రూపొందించే బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం ఈ సారి ఎలాంటి వరాలు కురిపిస్తుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అరుణ్‌జైట్లీ ఈ సారి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్ట బోతున్నారు. అసలు మధ్యంతర బడ్జెట్ అంటే ఏంటి? మధ్యంతర బడ్జెట్, ఫుల్ బడ్జెట్, ఓట్ ఆన్ అకౌంట్ మధ్య తేడాలేంటీ తెలుసుకోండి. ఎన్నికల సంవత్సరంలో ఏ ప్రభుత్వమైనా పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టదు. దానికి బదులు ఆర్థిక మంత్రి పార్లమెంట్ ఉభయసభల్లో మధ్యంతర బడెజట్ ప్రవేశపెడతారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సారి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. మధ్యంతర బడ్జెట్ కూడా ఫుల్ బడ్జెట్ మాదిరిగానే ఉంటుంది. ప్రస్తుతం వ్యయాలు కూడా ఎలా ఉన్నాయో వివరిస్తూనే రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఆదాయ, ఖర్చులు ఎలా ఉండబోతున్నాయో మధ్యంతర బడ్జెట్‌లో వివరిస్తారు. అయితే ఫుల్ బడ్జెట్‌లో ఉన్నట్లుగా మధ్యంతర బడ్జెట్‌లో భారీ ప్రకటనలు ఏవీ ఉండవు. అయితే ఇప్పుడున్న ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కాబట్టి ఓటర్లను ఆకర్షించే వరాలు ఉంటాయి. ఫుల్ బడ్జెట్ అంటే పూర్తి బడ్జెట్. ఒక ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరంలో తమ ఆదాయం, వ్యయాలు, కేటాయింపుల వివరాలను పార్లమెంట్‌లో సమర్పించేదే పూర్తి బడ్జెట్. కొత్త పన్నులు, మినహాయింపులు, ప్రాజెక్టులు, రాష్ట్రాలకు నిధులు అన్నీ ఈ బడ్జెట్‌లో ఉంటాయి. భారత ప్రభుత్వం వద్ద కన్సాలిడేటెడ్ ఫండ్ ఉంటుంది. దీన్నే భారత ఏకీకృత నిధి అని కూడా అంటారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆదాయ వివరాలన్నీ ఉంటాయి. తీసుకునన రుణాలు, ఇచ్చిన రుణాల వివరాలు కూడా ఉంటాయి. ఆకస్మిక నిధి, పబ్లిక్ అకౌంట్‌లో లేని ఖర్చులన్నీ ఏకీకృత నిధిలో ఉంటాయి. చట్ట ప్రకారమే కేటాయింపులన్నీ జరుగుతాయి. అయితే కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులు పొందేందుకు పార్లమెంట్‌లో ఓటింగ్ నిర్వహిస్తారు. అంటే ఎన్నికల వరకు ప్రభుత్వ కార్యకలాపాలు, శాఖల నిర్వహణ, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ పంపిణీ సాఫీగా సాగేందుకు ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెడతారు. ఇది తాత్కాలిక బడ్జెట్ మాత్రమే. అందుకే ఇందులో కొత్త ప్రాజెక్టులు, భారీ కేటాయింపులు ఉండవు. ఆ తర్వాత వచ్చే ప్రభుత్వం పూర్తి బడ్జెట్ ప్రవేశపెడుతుంది.

ఫుల్ బడ్జెట్, మధ్యంతర బడ్జెట్, ఓట్ ఆన్ అకౌంట్..

భారత్ వృద్ధిరేటు 7.3శాతం

ప్రపంచ బ్యాంకు అంచనా

న్యూఢిల్లీ, జనవరి 9: వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం 2019-20 ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగనుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తోంది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 7.5శాతం ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు అంచనా. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 7.3శాతం ఉండొచ్చని అంచనా. 2017-18లో వృద్ధిరేటు 6.7శాతం మాత్రమే ఉంది. అంటే 2017-18 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు పెరుగుతోంది. అంతేకాకుండా, రాబోయే ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు ఇంకా పెరుగుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా. గతేడాది అక్టోబర్‌లో అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ వృద్ధిరేటు 7.4శాతం అని అంచనా వేసింది. దక్షిణాసియా దేశాల్లో ఎన్నికల సమయం కావడంతో కొంత రాజకీయ అనిశ్చితి ఉండొచ్చని ప్రపంచ బ్యాంకు అభిప్రాయపడింది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన గ్లోబల్ ఎకనమిక్ ప్రాస్పెక్ట్స్‌లో ప్రపంచ వృద్ధిరేటు 2.9శాతంగా నమోదైంది. గతేడాది 3 శాతం ఉండేది. అంతేకాకుండా, రాబోయే రెండేళ్లలో ప్రపంచ వృద్ధిరేటు 2.8శాతానికి తగ్గవచ్చని



ప్రపంచబ్యాంకు అంచనా వేస్తోంది. ఈ నిరాశావాదానికి ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య వివాదాలు, ఉత్పత్తి తగ్గుముఖం పట్టడమే కారణమన్నది ప్రపంచ బ్యాంకు అభిప్రాయం.

ప్రపంచంలో అత్యంత విలువైన స్మార్ట్‌వాచ్!

న్యూఢిల్లీ, జనవరి 9: స్మార్ట్ ప్రపంచం అభిరుచులకు తగినట్లే స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ గడియాల కంపెనీ ట్యాగ్ హ్యుయర్ స్మార్ట్‌వాచ్ రంగంలో సరికొత్త చరిత్రను సృష్టించింది. బిలియనీర్ల డిమాండ్‌కు తగ్గట్లు సరికొత్త స్మార్ట్ గడియారాన్ని మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. అయితే ఈ స్మార్ట్ గడియారానికి 23.35కేరెట్లకు సమానమైన 589వజ్రాలను అతికించారు. పూర్తిగా పాలిష్ చేసిన 18 కేరెట్ల తెల్ల బంగారాన్ని ఇందులో వాడారు. ఇలా తయారీచేసినదే ట్యాగ్ హ్యుయర్ కనెక్టడ్ మాడ్యులర్ 45 ఫుల్ డైమాండ్ గడియారం. జెనీవా మార్కెట్లో ప్రవేశపెట్టిన ఈ గడియారం విలువ 1,97,000డాలర్లు అంటే దాదాపు రూ.1.4కోట్లు. ప్రపంచంలోనే ఆండ్రాయిడ్‌తో పనిచేసే అత్యంత విలువైన గడియారం ఇదే. అమోల్డ్ టచ్ స్క్రీన్, వైఫై, బ్లూటూత్,



జిపిఎస్, ఇ-మెయిల్, గూగుల్ అసిస్టెంట్, ఆండ్రాయిడ్ ప్లే వంటివి దీని ప్రత్యేకతలు. వాటర్ రెసిస్టెన్సీ కూడా దీని సొంతం.

ఆర్ సిస్టమ్స్ అప్, ఎన్ఎండిసి డౌన్

ముంబై, జనవరి 9: జనవరి 15న జరగనున్న బోర్డు సమావేశంలో సొంత ఈక్విటీ షేర్ల కొనుగోలు ప్రతిపాదనపై బోర్డు సమావేశం



జరగనున్నట్లు ఆర్ సిస్టమ్స్ ఇంటర్నేషనల్ తాజాగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 13శాతంపైగా ర్యాలీతీసి రూ.54వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.57వద్ద 52వారాల గరిష్టానికి చేరింది. ఎన్ఎండిసి కొనుగోలు ప్రతిపాదనలో భాగంగా షేరుకి రూ.98ధర మించకుండా 3.23 శాతం వాటాను తిరిగి కొనుగోలు చేయనున్నట్లు ఎన్ఎండిసి తెలియచేసింది. దీనిలో భాగంగా 10.24కోట్లకుపైగా షేర్లను బైబ్యాక్ చేయనున్నట్లు తెలియచేసింది. ఇందుకు రూ.1000కోట్ల వరకూ ఖర్చు చేయనున్నట్లు వివరించింది. ఈ నేపథ్యంలో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 3.3శాతం పతనమై రూ.92వద్ద ట్రేడవుతోంది.

ఐఫోన్ల తయారీని కుదించనున్న ఆపిల్

ముంబై, జనవరి 9: గత త్రైమాసికంలో ఆశించినంత పనితీరు కనబరచకపోవడంతో ఆపిల్ ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. మొదటి త్రైమాసికం కొత్త ఐఫోన్ల ఉత్పత్తిని 10శాతం కుదించనున్నట్లు కంపెనీ తెలిపింది. గతంలో చెప్పినదాని కంటే తక్కువగా కొత్త ఐఫోన్లను తయారుచేయాలంటూ తమ సప్లయర్స్‌ను కోరింది. ఇలా ఆపిల్ తన తయారీని తగ్గించుకోవడం ఇది కొత్తేమీ కాదు. ఇదివరకు కూడా ఒకసారి తగ్గించింది. గతంలో చెప్పిన 89-93బిలియన్ డాలర్ల కంటే తక్కువగా 84 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని మాత్రమే కంపెనీ ఆశిస్తున్నట్లు జనవరి 2న ఇన్వెస్టర్లకు ఒక లేఖ ద్వారా ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ తెలిపారు. ఆపిల్ లాభాలు కూడా తగ్గడానికి చైనాలో ఐఫోన్ అమ్మకాలు తగ్గిపోవడం, అక్కడ ఆర్థిక పరిస్థితి నీరసంగా ఉండటం లాంటి కారణాలున్నాయన్నది ఆ కంపెనీ వాదన. మార్కెట్ మరిన్ని కంపెనీలు ఐఫోన్ లాంటి ఫీచర్లతో తక్కువ ధరకే ఫోన్లు తయారు చేస్తున్నాయి. మిగతా ఫోన్లకు, ఐఫోన్లకు పెద్దగా వ్యత్యాసాలు లేకపోవడం, మిగతా బ్రాండ్ల ఫోన్లు ఐఫోన్ కన్నా తక్కువ రేట్లకే దొరకడం కూడా ఆపిల్ అమ్మకాలు తగ్గడానికి కారణమయ్యాయి. విక్రయాలు తగ్గినందుకే తయారీని కూడా తగ్గించవలసి వస్తుందని కంపెనీ వెల్లడించింది. నిజానికి జనవరి-మార్చి త్రైమాసికంలో 4.3కోట్ల యూనిట్స్ తయారుచేయాల్సి ఉంది. కానీ ఉత్పత్తిని 4కోట్లకు కుదించారు. జనవరి-మార్చి



త్రైమాసికానికి ఉత్పత్తిని తగ్గించాలని కోరడం ఈ సంవత్సరం యాపిల్‌కు మరింత కష్టపరిస్థితులకు కారణం కావచ్చు. ఐఫోన్ ఎక్స్ఎస్ మ్యాక్స్, ఎక్స్ఎస్, ఎక్స్ఆర్ లాంటి కొత్త మోడల్స్ తయారీ తగ్గనుంది.

బులియన్ ధరలు

	9 న	క్రితం
ఢిల్లీ	ముగింపు	ముగింపు
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (10 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.00		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

వాణిజ్య చర్చల జోరు, చివర్లో మార్కెట్ల ర్యాలీ

ముంబై, జనవరి 9: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల బాటలోనే నడిచాయి. అయితే అమెరికా, చైనా ఆసక్తి చూపిన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండవ రోజు పుంజుకున్నాయి. అయితే మధ్యాహ్న ట్రేడింగ్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు నష్టాలను చవిచూశాయి. తిరిగి చివర్లో కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో లాభాల దారిలోనే నడిచాయి. మరోవైపు యూరోపియన్ స్టాక్ మార్కెట్లు కూడా ఉత్సాహంగా నడిచాయి. ఈ నేపథ్యంలో మొదట లాభాల డబుల్‌సెంచరీ చేసిన సెన్సెక్స్ మధ్యాహ్నంకల్లా నష్టాల్లోకి ప్రవేశించి చివర్లో తిరిగి జోరందుకుంది. ఫలితంగా 36,250-35863పాయింట్ల మధ్య ఊగిసలాడింది. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 232 పాయింట్లు పెరిగి 36,213వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 10870నుంచి 10749మధ్య ఊగిసలాడిన నిఫ్టీ కూడా చివరికి 53 పాయింట్లు పెరిగి 10,855వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇలో ఎఫ్ఎంసిజి ప్రైవేట్ బ్యాంకులు, రియల్టీ, ఆటో 1నుంచి 0.5శాతం మధ్య పెరగ్గా, మెటల్స్, 1.2శాతం నీరసించాయి. నిఫ్టీ దిగ్గజాలలో యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, టాటామోటార్స్, యూపిఎల్, హెచ్‌డిఎఫ్‌సి, ఐబి హౌసింగ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎయిర్‌టెల్, డాక్టర్ రెడ్డీస్ 3నుంచి 1 శాతం మధ్య పుంజుకున్నాయి. అయితే గెయిల్ ఇండియా, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఎస్ బ్యాంకు, అల్ట్రాటెక్, టాటా స్టీల్, ఇన్‌ఫ్రాటెల్, హీరోమోటోకార్ప్, ఐఒసి, ఒఎన్‌జిసి 4నుంచి 1.5శాతం మధ్య నీరసించాయి.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
యాక్సిస్‌బ్యాంకు	670.00	2.93
ఐటిసి	289.55	1.86
భారతీఎయిర్‌టెల్	334.85	1.70
అశోక్‌లేలాండ్	94.60	1.67
టాటామోటార్స్	183.00	1.69
ఇన్ఫోసిస్	676.65	0.99
డాక్టర్‌రెడ్డీస్	2598.25	1.08
బాటాఇండియా	1146.90	1.37
విప్రో	330.00	1.37
హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు	2116.85	0.66
టెక్‌మహీంద్రా	694.60	0.69

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

గెయిల్‌ఇండియా	341.35	-3.74
జిందాల్‌స్టీల్	151.95	-3.68
ఎన్ఎండిసి	91.25	-3.90
ఎస్‌బ్యాంకు	185.95	-3.33
వక్రాంగీ	36.10	-2.96
ఏసిసి	1458.20	-1.50
భెల్	70.20	-1.61
పిజి జ్యుయెల్లరీ	81.20	-1.87
అపోలోటైర్స్	223.80	-2.19
ఒఎన్‌జిసి	145.05	-1.32
అదానీపవర్	50.85	-1.36

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	87
డ్రెస్డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	158
స్కిన్‌లెస్	(Skinless)	180

జెట్ నుంచి నరేష్‌గోయల్ తప్పుకోనున్నారా..?

న్యూఢిల్లీ, జనవరి 9: ఆర్థిక వ్యవస్థ మందగించడం, నిర్వాహణ ఖర్చులు పెరగడం, నష్టాలు వంటి ఇబ్బందులతో అతలాకుతలం అవుతున్న నరేష్ గోయల్‌కు చెందిన జెట్‌ఎయిర్‌వేస్ తన నిధుల సమీకరణ యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా ఈ కంపెనీకి అప్పులు ఇచ్చిన బ్యాంకుల కన్సార్టియం హెడ్ ఎస్‌బిఐ దాదాపు 900మిలియన్ డాలర్ల పరిష్కార రుణ ప్రతిపాదనను తెచ్చింది. అయితే, ఇది సాధ్యం కావాలంటే, జెట్‌ఎయిర్‌వేస్ ఫౌండర్, చైర్మన్ అయిన నరేష్ గోయల్ తన వాటాలను 26 శాతానికి కుదించుకోవాల్సి ఉంటుంది. జెట్‌ఎయిర్‌వేస్‌లోని వాటాదారులందరూ నరేష్ గోయల్ బోర్డు నుంచి తప్పుకోవడమే మేలని సూచించడం ఇక్కడ విశేషం. జెట్‌ఎయిర్‌వేస్‌కు ప్రస్తుతం 450 మిలియన్ డాలర్ల రుణభారం ఉంది. గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఛార్జీలు పెరిగిపోవడం, ఉద్యోగులకు జీతభత్యాలను కూడా చెల్లించలేని పరిస్థితి రావడంతో రుణ పునర్వ్యవస్థీకరణకు జెట్ కంపెనీ బోర్డు ఎస్‌బిఐ ముందు తన ప్రతిపాదనలను ఉంచింది. జనవరి 8న బ్యాంకుల కన్సార్టియమ్‌తో జరిగిన సమావేశంలో బ్యాంకు ప్రతినిధులతో పాటు జెట్ ఎయిర్‌వేస్ చైర్మన్ నరేష్ గోయల్, కంపెనీలో 24శాతం వాటాను కలిగిఉన్న ఎతిహాడ్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధి కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో 900మిలియన్ డాలర్ల రుణ పునర్వ్యవస్థీకరణకు ఎస్‌బిఐ ప్రతిపాదించిన ప్లాన్‌కు బోర్డు సభ్యులు, వాటాదారులు ఆసక్తి చూపినట్లు సమాచారం. అయితే ఇది అమల్లోకి రావాలంటే, చైర్మన్ గోయల్ బోర్డు నుంచి తప్పుకోవాల్సి ఉంటుందని, నాన్ ఎగ్జిక్యూటివ్ హోదాలో జెట్‌ఎయిర్‌వేస్‌కు సేవలందించవచ్చన్న అత్యధిక వాటాదారులు అభిప్రాయపడినట్లు తెలిసింది. జెట్‌ఎయిర్‌వేస్‌లో ప్రస్తుతం నరేష్ గోయల్ 51శాతం వాటాను కలిగి ఉన్నారు. ఎస్‌బిఐ ప్రతిపాదనకు ఒకే చెప్పాలంటే, గోయల్ తనకున్న వాటాలను కుదించుకోవాల్సి ఉంటుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ఒకవేళ ఎస్‌బిఐ ప్రతిపాదనకు బోర్డు సమ్మతిస్తే, నరేష్ గోయల్ తన వాటాలను దాదాపు సగానికిపైగా కోల్పోనున్నారు. అదేసమయంలో జెట్‌ఎయిర్‌వేస్‌లో ఎస్‌బిఐ 20శాతం వాటాలను అమ్ముతున్నట్లు తెలిసింది. బోర్డు నుంచి గోయల్ వైదొలగితే, ఆ స్థానంలో అతని కుటుంబం నుంచి మరో వ్యక్తి డైరెక్టర్‌గా రావచ్చని మీడియా వర్గాలు ప్రసారం చేస్తున్నాయి. ఇప్పటికే ఎతిహాడ్ సంస్థతో నరేష్ గోయల్ చర్చలు జరుపుతున్నారని, దాదాపు 450మిలియన్ డాలర్ల నిధులను మిగతా దేశీయ వాటాదారుల నుంచి సమీకరించుకోవాల్సి వస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఈ జనవరి 1 నాటికి జెట్‌ఎయిర్‌వేస్ బ్యాంకులకు తిరిగి చెల్లించాల్సిన రుణ చెల్లింపులను చేయలేకపోయింది. ఎతిహాడ్ సంస్థ నిర్వాహణ వ్యయాలు, రుణ చెల్లింపుల కోసం 150 మిలియన్ డాలర్లను అందించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. రానున్న రెండేళ్లలో ఆపరేటింగ్ ధర రూ.2,000కోట్లను తగ్గించుకునేందుకు జెట్ ఇప్పటికే చర్యలను చేపట్టింది. విమానాల్లో ప్రయాణికులకు అందించే ఉచిత భోజనంను నిలిపివేయడం, లాభాలు లేని రూట్లలో విమానాలను ఆపివేయడం వంటి చర్యలను తీసుకుంది. అంతేకాకుండా రుణ చెల్లింపుల కోసం మరో రూ.3500 కోట్ల నిధుల సమీకరణకు కూడా ప్రయత్నిస్తోంది. తన విదేశీ వాటాదారులకు ఈ విషయాన్ని ఇప్పటికే తెలియచేసింది. ఇందులో భాగంగానే జెట్ ప్రివిలేజ్ పేరిట కొత్త వాటాలను కూడా అమ్మకానికి పెట్టింది.

రానున్న రెండేళ్లలో ఆపరేటింగ్ ధర రూ.2,000కోట్లను తగ్గించుకునేందుకు జెట్ ఇప్పటికే చర్యలను చేపట్టింది



క్రిధాన్ ఇన్‌ఫ్రా, ఇన్ఫోసిస్ పైపైకి

న్యూఢిల్లీ, జనవరి 9: సింగపూర్‌లోని అనుబంధ కంపెనీ అయిన స్వీహాంగ్ ఆ దేశ పబ్లిక్ యుటిలిటీస్ బోర్డు నుంచి 32.5మిలియన్ సింగపూర్ డాలర్ల కాంట్రాక్టును పొందినట్లు క్రిధాన్ ఇన్‌ఫ్రా పేర్కొంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 6.3శాతం పెరిగి రూ.48వద్ద ట్రేడవుతోంది. అదే విధంగా ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ వాటా దారులకు ప్రత్యేక డివిడెండ్‌ను చెల్లించడంతో పాటు, సొంత ఈక్విటీ షేర్ల కొనుగోలును కూడా చేపట్టనున్నట్లు ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ తాజాగా ఎక్ఛేంజీలకు తెలియచేసింది.



దీంతో ఈ షేరు ఎన్ఎస్ఇలో 2.6శాతం పెరిగి రూ.688వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం 11న జరగనున్న బోర్డు సమావేశంలో మూడవ త్రైమాసిక ఫలితాలతో పాటు బైబ్యాక్, డివిడెండ్ అంశాలపై ఇన్ఫోసిస్ బోర్డు నిర్ణయాలు ప్రకటించనుంది. రెండేళ్లలోనే తిరిగి బైబ్యాక్‌ను చేపట్టనున్న ఇన్ఫోసిస్ ఇందుకు రూ.11,000కోట్లకుపైగా ఖరుచ్చేచే అవకాశమున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. కనీసం 16 కోట్ల షేర్లను బైబ్యాక్ చేయవచ్చని అంచనా.

స్టెరిలైట్ కర్మాగారం తెరిచేందుకు అనుమతి



చెన్నై, జనవరి 9: నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ డిసెంబర్ 15వ తేదీన స్టే కోసం ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేయడానికి నిరాకరిస్తూ తుత్తుకూడీలో ఉన్న స్టెరిలైట్ కాపర్ స్మెల్టర్‌ను తిరిగి ప్రారంభించ డానికి వేదాంత కంపెనీకి అనుమతినిస్తూ సూప్రీం కోర్టు మంగళవారం నాడు ఉత్తర్వులను జారీ చేసింది. ఈ అంశంపై జెస్టిస్ ఆర్ఫే నారీమన్ ఆధ్వరంలోని బెంచ్ ఈ కేసుకు సంబంధించి పలు అంశాలపై వాదోపవాదాలు విన్నది. తమిళనాడు హైకోర్టు మధురై బెంచ్ ఇచ్చిన స్టేనూ తరువాత పొల్యుషన్ కంట్రోల్ బోర్డు అప్పీల్ కూడా కోర్టు పరిశీలించింది. మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ కోర్టు ఉత్తర్వులను స్టేకు అంగీకరిస్తూ తీర్పు చెప్పింది. మూడు వారాల్లోగా స్టెరిలైట్ కర్మాగారాన్ని తెరుస్తామని ఆ కంపెనీ సిఇఒ పి.రామ్‌నాథ్ తెలియ జేశారు. ఈ ఉత్తర్వు ఆధారంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు స్టెరిలైట్ మళ్లీ దరఖాస్తులు పంపిస్తుంది. గత మేలో 13 మంది కార్మికుల మృతికి కారణమైన ఘటన తదనంతరం ఆ కర్మాగారాన్ని మూసి వేయాల్సిందిగా మే 28వ తేదీన తమిళనాడు ప్రభుత్వ ఉత్వర్వులు జారీచేసింది. అయితే డిసెంబర్ 15వ తేదీన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తమిళనాడు ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేస్తు కార్మా గారాన్ని పని చేయించ వలసిందిగా ఉత్తర్వులు జారీచేసింది. అపుడు కంట్రోల్ బోర్టుకు కంపెనీ యాజమాన్యం ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు అనుమతి నియాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకుంది. ఆ దరఖాస్తును తిరస్కరించారు. దాంతో యాజమాన్యం సుప్రీంకోర్టులో అప్పీలుచేసింది. ఈఉత్తర్వువల్ల తమిళనాడు ప్రభుత్వం కొంచెం ఇబ్బందిలో పడింది. వెంటనే మంత్రి వర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి పరిస్థితి సమీక్షించింది. కోర్టు తుది తీర్పు చేతికొచ్చిన తరువాత పరిశీలించి భవిష్యత్తులో ఏమీ చేయాలి అని నిర్ణయిస్తామని ముఖ్యమంత్రి పళనిస్వామి ప్రకటించారు.

ఇండస్ఇండ్ బ్యాంకు ఫలితాలు విడుదల

ముంబై, జనవరి 9: ముంబైకి చెందిన ప్రైవేట్ బ్యాంకు అయిన ఇండస్ ఇండ్ బ్యాంకు ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక పనితీరును వెల్లడించింది. బ్యాంకు నెట్ ప్రాఫిట్ గత ఏడాదితో పోలిస్తే, 5.23 శాతం పెరిగి రూ.985కోట్లుగా నమోదు చేసింది. నెట్ ఇంట్రెస్ట్ ఆదాయం కూడా 21 శాతం పెరిగి రూ.2,228కోట్లుగా ఉంది. కాగా ఇండస్ ఇండ్ బ్యాంకు ఐఎల్అండ్ఎఫ్ఎస్‌లో తన పెట్టుబడులను కొనసాగించింది. వీటిని స్టాండర్డ్‌గా అభివర్ణించింది. ప్రస్తుతం ఐఎల్అండ్ఎఫ్ఎస్‌లో ఇండస్ ఇండ్ బ్యాంకు పెట్టుబడులు రూ.600కోట్లుగా ఉన్నట్లు బ్యాంకు వెల్లడించింది. అసెట్స్ క్వాలిటీ విషయంలో బా ్యంకు కొంత తడబడిందని, మొండిబకాయిలు, నిరర్ధక ఆస్తులు రేషియా గత సంవత్సరం కంటే, పెరిగాయని బ్యాంకు తెలిపింది. గత సంవత్సరం మొండి బకాయిల రేషియో 1.09 శాతం ఉండగా, ఈ మూడవ త్రైమాసికంలో అది 1.13 శాతంగా ఉంది. నెట్ వడ్డీ ఆదాయం 21శాతం పెరిగి రూ.2,288.1కోట్లుగా ఉంది. క్రెడిట్ గ్రోత్ ఈ డిసెంబరు నాటికి 35శాతంగా ఉంది. అలాగే నెట్ వడ్డీ మార్జిన్ ఈ మూడవ త్రైమాసికంలో



3.83 శాతంగా నమోదుచేసింది. డిపాజిట్ల గ్రోత్ కూడా గత సంవత్సరం కంటే 20శాతం వృద్ధి నమోదు చేసింది. ఐఎల్అండ్ఎఫ్ఎస్ ఉన్న వాటా రూ600కోట్లను కూడా కలుపుకుంటే, వార్షిక ప్రాతిపదికన వృద్ధిశాతం 157 శాతంగా ఉందని ఇండస్ బ్యాంకు పేర్కొంది. నెట్ క్రెడిట్ విలువ 17 బేసిస్ పాయింట్లు పెరిగాయి. గ్రాస్ ఎన్‌పిఎ 10శాతం వృద్ధితో రూ.1,968.15 కోట్లుగా ఉంది. ఈ త్రైమాసికానికి నెట్ ఎన్‌పిఎ రూ.1,029.27కోట్లుగా ఉంది. నిర్వాహణ లాభాలు ఈ త్రైమాసికంలో 27శాతం పెరిగాయని బా ్యంకు ఎండి, సిఇఒ రోమేష్ సోబ్టీ పేర్కొన్నారు. పలు సెక్టార్లకు కేటాయింపులు జరపడంతో లాభదాయకతమై ఒత్తిళ్లను ఎదుర్కొన్నట్లు ఇండస్ బ్యాంఉ తెలిపింది. కాగా ఇండస్ బ్యాంకు మూడవ త్రైమాసిక ఫలితాల వెల్లడి తర్వాత బ్యాంకు షేర్లు ఒక్కసారిగా క్షీణించి, మళ్లీ పెరిగాయి. ఫలితాల వెల్లడి సమయంలో 0.49శాతం క్షీణించిన షేరు ఫలితాల వెల్లడి తర్వాత 0.94శాతం పెరిగి రూ.1594.20 వద్ద ట్రేడవుతోంది.

మరో రెండు ఫైజర్ ఫ్యాక్టరీలు మూత

ముంబై, జనవరి 9: ఫైజర్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులు కొందరికి ఈ సంవత్సరంలో ఉద్వాసన తప్పదని తెలుస్తుంది. ముఖ్యంగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో వున్న కర్మాగారంలో పనిచేస్తున్న వారకి చెన్నై సమీపంలోని ఇరుగట్టు కొట్టై ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్వాసన తప్పదని తెలుస్తుంది. ఈ రెండు కర్మాగారాల్లో మొత్తం 1700ల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ రెండు కర్మాగారాల్లో ఒక అంతర్జాతీయ ఒప్పందం ద్వారా ఫైజర్ కంపెనీ స్వాధీనం చేసుకోవలసి వచ్చింది. సుమారు మూడు సంవత్సరాల క్రిందట థానేలో ఉన్న ఫైజర్ కార్మగారాన్ని మూసివేశారు. ఇప్పుడు ఈ రెండు కర్మాగారాలని కూడా మూసి వేయాలని నిర్ణయం గైకోన్నారు. ఈ మూడు కర్మాగారాలు ఫైజర్ కంపెనీకి తీవ్ర నష్టాలను మిగిల్చాయి. 2019లో ఈ రెండు కర్మాగారాలు వీలైనంత తొందరగా మూసి వేయాలని యాజమాన్యం భావిస్తుంది. ఔరంగాబాద్ యూనిట్లలోని సిబ్బందికి యాజమాన్యం ఈ విషయాన్ని తెలియజేసింది. అయితే నష్టపరిహారంపై ఇంక ఏ నిర్ణయం గైకోనలేదు. కార్మిక సంఘాల తోటి చర్చించిన తరువాత తుది నిర్ణయం గైకోంటారు. ఫైజర్ కంపెనీ ఆర్చిడ్ ఫార్మాషూటికల్ కంపెనీకి కొన్ని ఉత్పత్తులను సరఫరా చేస్తుంది. ఈ రెండు కర్మాగారాలలోని ఉత్పత్తి అయ్యే వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఇది కాకుండా ఫైజర్ కంపెనికి గోవాలోను, విశాఖపట్నంలోనూ కర్మాగారాలు వున్నాయి.

రూ.84 కోట్ల బోనస్ అందుకున్న టిమ్‌కుక్


వాషింగన్, జనవరి 9: ఆపిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ టిమ్‌కుక్ 2018లో అందుకున్న జీతం ఎంతో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అయితే 15.7 మిలియన్ డాలర్లు, అంటే దేశీయ కరెన్సీతో పోలిస్తే దాదాపు రూ.110కోట్ల పైమాటే. కాగా, ఇందులో రూ.84కోట్లు బోనస్ రూపంలోనే పొందారట. ఈ మేరకు సెక్యూరిటీస అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్ సందర్భంగా ఆపిల్ ఈ వివరాలను పేర్కొంది. గతేడాది టిమ్ అందుకున్న జీతంలో మూడు మిలియన్ డాలర్లు మూల వేతనం కాగా, 12 మిలియన్ డాలర్ల బోనస్, 6.80,000డాలర్లు ఇతర పరిహారాల కింద చెల్లించినట్లు ఆపిల్ తెలిపింది. గతేడాది ఆపిల్ ఉత్పత్తుల అమ్మకాలు భారీగా పుంజుకున్నందువల్లే బోనస్ కూడా ఎక్కువగా ఇచ్చినట్లు తెలిపింది. 2018లో 265.6 బిలియన్ డాలర్ల మేర విక్రయాలు జరిపాం. కార్యకలాపాల ద్వారా కంపెనీల 70.9బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది 16శాతం పెరిగింది. అందుకే మా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల జీతనం, బోనస్‌లను పెంచాం అని ఆపిల్ ఫైలింగ్స్‌లో పేర్కొంది. 2011లో టిమ్‌కుక్ ఆపిల్ సిఇఒగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఇంత అధికవేతనం తీసుకోవడం ఇదే మొదటిసారి. 2016లో టిమ్‌కుక్



వేతనం 8.7మిలియన్ డాలర్లు కాగా, గతేడాది 12.8మిలియన్ డాలర్ల వేతనం అందుకున్నారు.

బలపడుతున్న విమానయాన సంస్థ

మద్రాస్, జనవరి 9: అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ దాదాపు అన్ని ఇండియాను తమ ప్రధానమైన కేంద్రాలలో ఒకటిగా చేసుకుని కార్యకలాపాలు కోనసాగిస్తున్నాయి. ఏ దేశానికి చెందిన ఏయిర్ లైన్స్ అయినా ముందు భారత దేశంలోని ఢిల్లీ, ముంబై, కోలకతా, మద్రాస్ వంటి పెద్ద నగరాలతో పాటు హైదరాబాద్ వంటి నగరాలు కూడా ఇవాళ్ల సర్వీసులు నడుపుతున్నాయి.



వీటిలో కొన్ని సంస్థలు చిరకాలంగా ఇండియాకు విమానాలు నడుపుతున్నాయి. బ్రిటీష్ ఏయిర్ వేస్, సింగపూర్ ఎయిర్ వేస్ వంటి సంస్థలు మూడు, నాలుగు దశాబ్ధాల కాలం నుంచి ఇండియాకు విమానాలు నడుపుతున్నాయి. అందువల్ల అయా సంస్థల పెర్లు భారతీయులకు చిరపరిచితమే. బ్రిటీష్ ఎయిర్ వేస్ చెన్నై, లండన్ రూట్లో గత 30ఏళ్ల నుంచి విమానం నడుపుతున్నది. మొదట వారానికి ఒక విమానం నడిపినా క్రమంగా రెండు, మూడు కూడా నడుపుతున్నది. ఇప్పుడు బ్రిటీష్ ఎయిర్‌వేస్ చెన్నైకు ఐదు విమానాలు నడపడమే కాకుండా దేశంలోని మరో నాలుగు నగరాలకు విమానాలు నడుపుతుంది. ఇక శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ గత 25సంవత్సరాల నుంచి ఢిల్లీ నుంచి విమానాలను శ్రీలంకకు నడిపిస్తుంది. ఇదికాకుండా ముంబాయ్, తిరుచ్చి, కొచ్చి, హైదరాబాద్ నుంచి కూడా శ్రీలంకకు విమానాలు నడిపిస్తున్నది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ గత 50ఏళ్ల నుంచి చైన్నైకు విమానాలు నడుపుతుంది. ముంబై, సింగపూర్ రూట్లోనూ చిరకాలం నుంచి విమానాలు నడుస్తున్నాయి. సింగపూర్ ఎయిర్‌లైన్స్ అనుబంధ సంస్థ సిల్క్ ఏయిర్ లైన్స్ విమానాలు నడిపిస్తుంది. విమానాలు కొత్త రూట్లు ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో మార్పులు జరిగాయి. ఎన్నొ కొత్త రకం విమానాలు కూడా వచ్చాయి. ఎన్ని కొత్త విమానాలు వచ్చినా ఏ 320, ఏ321 ఎయిర్ బస్సులు మాత్రం మారలేదు. కొన్ని విమాన సంస్థల కంటే భారతదేశంలో రూట్లు పురాతనమైనవి. మలేషియన్, సింగపూర్ ఎయిర్ లైన్స్ బోయింగ్ 707 విమానాన్ని 1972 నుంచి నడిపిస్తున్నది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ అయితే ఇండియాలోని 20గమ్య స్థానాలకు విమానాలు నడుపుతుంది. విమాన ప్రయాణికులు మన స్థత్వం, వయస్సు వంటి వాటిలో ఎన్నో మార్పులు వచ్చాయి. నేడు ఆబాలగోపాలం విమానాల ప్రయాణాల పట్ల సుముఖంగా వున్నారు. కొందరు కార్పొరేట్ ట్రావెలర్స్ అయితే, కొంత మంది మామూలు ప్రయాణికులు. కోంత మంది టూరిస్టులు అయితే, మరికోంత మంది పర్యాటకులు. బ్రిటీష్ ఎయిర్ వేస్ చాలా పాత సంస్థ. ఇక లుఫ్తాన్సా సంస్థ 55 సంవత్సరాల నుంచి ఇండియాకు విమానాలు నడుపుతుంది. ఎయిర్ ఫ్రాన్స్ 50 సంవత్సరాలనుంచి విమానాలు నడుపుతుంది. ఓమన్ ఎయిర్ లైన్స్ 25 సంవత్సరాల నుంచి ఇండియాకు విమానాలు నడుపుతుంది. ఒకప్పుడు పెద్ద భారంగా వుండే విమాన చార్జీలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. సామాన్యులు సైతం విమాన ప్రయాణాలు చేస్తున్నారు. ఎన్ని కొత్త రూట్లు వచ్చినా, ఎన్ని విమానాయాన సంస్థలు పుట్టుకోచ్చినా, చాలా వరకు లాభాలే వస్తున్నాయి. పోటీ ఉన్నా నిలదొక్కుకొని కొత్త విమానాలు నడిపిస్తున్నాయి. దీనికి తోడు కాలం కలిసి వస్తుందని ప్రజలు కూడా విమానాలలో రాకపోకలు కొనసాగిస్తున్నారు.

ప్రింట్ మీడియా జోరు

ముంబై, జనవరి 9: బుధవారం ప్రారంభంలోనే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో నడుస్తున్నాయి. దీంతో ప్రింట్ మీడియా కౌంటర్ వైపు ఇన్వెస్టర్లు దృష్టిసారించారు. ఇందుకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రటకనల రేట్లను 25శాతం మేర పెంచడమే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రింట్ మీడియాకు విడుదల చేసే ప్రకటన ధరలను 25శాతం మేర పెంచేందుకు బూరో ఆఫ్ ఔట్‌రీచ్ కమ్యూనికేషన్స్ నిర్ణయించినట్లు సమాచారం వెలువడింది. ప్రింట్ ప్రకటనల రేట్లను పెంచడం ద్వారా దేశవ్యాప్తంగా పలు చిన్న తరహా, మధ్య తరగతి న్యూస్ పేపర్ సంస్థలు లబ్ధి పొందనున్నట్లుకేంద్ర సమాచార, ప్రసార శాఖ పేర్కొంది. ముఖ్యంగా ప్రాంతీయ



భాషల దినపత్రికలకు మేలు చేకూరనున్నట్లు తెలియచేసింది. ఇంతకు ముందు 2013లో ప్రకటన ధరలను ప్రభుత్వం 19శాతం మేర పెంచింది. దీంతో ఒక్కసారిగా ప్రింట్ మీడియా షేర్లు జోరుమీదున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో హెచ్‌టి మీడియా 16శాతం పెరిగి రూ.45.5వద్ద ట్రేడవుతోంది. ఈ దారిలోనే జాగరణ్ ప్రకాశన్ 6 శాతం పెరిగి రూ.122కు చేరింది. ఇంట్రాడేలో రూ.125 వరకూ పెరిగింది. ఇక డిబి కార్ప్ కూడా 6శాతం పెరిగి రూ.179వద్ద ట్రేడవుతోంది. మొదట ఒకదశలో రూ.183వరకూ పెరిగింది.

ఫండ్స్ పెట్టుబడుల్లో జాగ్రత్తలు


ముంబై, జనవరి 9: కొంత మంది షేర్లు అమ్మడం కొనడం చేసేవాళ్లు మార్పులు చేసుకుంటుంటారు. మరికొందరు వాటిని అలానే పెట్టుకుని కూర్చుంటారు. రెండు పద్ధతుల్లో ఏది మంచి దనేది ఎవ్వరూ చెప్పలేరు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మ్రారం కనీసం మధ్యకాల అవధిలో షేర్లు కొనుగోలు చేసేవాళ్ల కానీ, పెట్టుబడి పెట్టేవాళ్లుకానీ, పరిస్థితులకు అనుగుణంగా వారి దగ్గర ఉన్న కంపెనీల రంగాలను పునర్వ్యవస్థీకరణ చేసుకుంటుండాలి అని ఎక్కువ మంది ఆర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్, నిఫ్టీలను ఐటి, ఫార్మా, ఎఫ్ఎంసిబి రంగ షేర్లు కొంతకాలంగా శాసిస్తున్నాయి. ఈ రంగ షేర్లు మూడేళ్ల క్రితం 27 నుంచి 38శాతం వరకూ పతనమయ్యాయి. అయితే ఎఫ్ఎంసిజి సూచి ఇంకా తమ ప్రభావం చూపుతూనే ఉండగా, ఐటి, ఫార్మా షేర్లు మాత్రం రేసులో వెనక్కి తగ్గాయి. ఇన్ఫోసిస్, టిసిఎస్ వెయిటేజీ కూడా నిఫ్టీలో తగ్గింది. మోతీలాల్ ఓస్వాల్ నివేదిక ప్రకారం ఫార్మా సూచి ఎనిమిదేళ్ల స్థాయిలో పతనమై ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఈ రంగంలో ఒక్క సన్‌ఫార్మా షేరు మాత్రమే నిఫ్టీలో మంచి ప్రతిభ కొనసాగిస్తూ, వెయిటేజీ నిలుపుకుంటోంది. ఈ దశలోనే నష్టాలను తట్టుకునే ఓ షాక్ అబ్జార్బర్ రంగం కావాలని ఇన్వెస్టర్లు అనలిస్టులు వెతుకుతున్న దవలో కొన్ని షేర్లు ఆశాకిరణంగా కన్పిస్తున్నాయని అంటున్నారు. లాభాలను లెక్కపెట్టినప్పుడు పెద్దగా హెచ్‌తగ్గులు లేకుండా, ఒక సరళరేఖా పద్ధతిలో ఒడిదుడుకులు లేకుండా కొన్ని షేర్లు పనితీరు కనబరుస్తున్నాయి. అంటే ఢిఫెన్స్ స్టాక్స్ అంటే ఒకప్పుడు అనుకున్న కంపెనీలు కాదు, ఈ నిర్వచనం ఎప్పటికప్పుడు మారుతుందని కూడా ఐసిఐసిఐ సెక్యూరిటీస్ సంస్థ తెలిపింది. ఒకదశలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్ ఈ పని చేయగా, తర్వాత కొన్ని ఎన్‌బిఎఫ్‌సి స్టాక్స్ ఆ పనిచేశాయి. అందుకే డిఫెన్సిక్ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం కూడా మ్యూచువల్ ఫండ్స్ ఎక్కువ చేశాయి. అలా యుటిఐ డివిడెండ్ ఈల్డ్ ఫండ్ తన పోర్ట్‌ఫోలియోలో 24.9శాతం నుంచి 43.5 శాతానికి పెట్టుబడి పెంచగా, ఐసిఐసిఐ



ప్రుడెన్షియల్ ఫోకస్డ్ ఈక్విటీ ఫండ్ గత ఏడాది కాలంలోతన పెట్టుబడులను 21.7శాతం నుంచి 39.7శాతానికి పెంచింది. టెంపుల్టన్ ఇండియా ఈక్విటీ ఇన్‌కమ్‌ఫండ్ విషయానికి వస్తే 2017 మే నెలలో తన ఇన్వెస్ట్‌మెంట్లలో 10శాతం ఉన్న ఈ కేటాయింపుని 23.6శాతానికి పెంచింది. ఎస్‌బిఐ మాగ్నమ్ గ్లోబల్ ఫండ్ 22.4 శాతం నుంచి 34.6శాతానికి తన ఇన్వెస్ట్‌మెంట్‌ని ఇలా డిఫెన్సివ్ మెకానిజంతో పెంచుకుంది.

దిలీప్ బిల్డ్, టాటాస్టీల్ పతనం

న్యూఢిల్లీ, జనవరి 9: సంస్థ దీర్ఘకాలిక బ్యాంకు చెల్లింపులపై రేటింగ్ దిగ్గజం క్రిసిల్, రేటింగ్‌లో కోతపెట్టినట్లు తెలపడంతో మౌలిక సదుపాయాల సంస్థ దిలీప్ బిల్డ్‌కాన్ షేరు అమ్మకాలతో డీలాపడింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో దాదాపు 5 శాతం క్షీణించి రూ.391వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.408వద్ద గరిష్టాన్ని, రూ.389వద్ద కనిష్టానికి చేరింది. గతంతో ఇచ్చిన రేటింగ్ ఎప్లస్ స్టేబుల్ రేటింగ్‌ను తాజాగా క్రిసిల్ ఎ స్టేబుల్‌కు సవరించినట్లు దిలీప్ బిల్డ్ తెలియచేసింది.



టాటా స్టీల్ కూడా ఈ ఆర్థిక సంత్సరం మూడవ త్రైమాసికంలో ప్రాతిపదికన విక్రయాలు 9శాతం క్షీణించినట్లు టాటా స్టీల్ తెలియచేసింది. స్టీల్ విక్రయాలు 2.97 మిలియన్ టన్నులకు పరిమితమైనట్లు తెలియచేసింది. దీంతో ఈ కౌంటర్లో అమ్మకాలు జోరందుకోవడంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 3శాతం క్షీణించి రూ.478వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.497వద్ద గరిష్టానికి, రూ.477వద్ద కనిష్టానికి చేరింది. ఇది 52వారాల కనిష్టం కావడం విశేషం.

తగ్గుతున్న సౌరవిద్యుత్ టారిఫ్‌లు



న్యూఢిల్లీ, జనవరి 9: సౌరశక్తి వినియోగంలో భారత దేశం ఇంకా వెనకబడే వుంది. ఇటీవల కాలంలో సౌరశక్తిని ఉపయోగించి విద్యుత్ ఉత్పత్తి చేయడం జోరందుకున్నా, పెద్ద ఎత్తున కంపెనీలు ఈ రంగంలోకి ప్రవేశించడం లేదు. ఈ రంగాన్ని బాదిస్తున్న ఏకైక సమస్య టారిఫ్‌లు తగ్గిపోవడం. నాలుగైదేళ్ల క్రిందట యూనిట్ టారిఫ్ 10 రూపాయలు ఉన్నది. ఇపుడు అది 3 రూపాయలకు తగ్గిపోయినది. ఈ దశలో చిన్న చిన్న కంపెనీలు ఏమాత్రం నిలదొక్కుకోలేదు. కేవలం పెద్ద కంపెనీలు మాత్రమే విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. లెక్కలు సరిగ్గా వేసుకొకపోతే టారిఫ్ పెరిగిపోయి నష్టాల పాలుకాకతప్పదు. అదే విధంగా భూసేకరణ, విడిబాగాల వ్యయం, ప్రాజెక్ట్ వ్యయాలు బాగా పెరిగిపోవడం వంటి సమస్యలతో చిన్న చిన్న కంపెనీలు మూతపడుతున్నాయి. గత ఐదు సంవత్సరాలలో సౌరవిద్యుత్ టారిఫ్‌ను 64శాతం తగ్గాయి. గత సంవత్సరమైతే థర్మల్ విద్యుత్ కంటే కూడా సౌరవిద్యుతే తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అయింది. అంటే పోటాపోటీగా తక్కువ ధరకే విద్యుత్ సరఫరా చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సౌరశక్తి విద్యుత్ విషయంలో 2022 నాటికి 175 జిడబ్ల్యూ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోని అదే సమయంలో 100 జిడబ్ల్యూలు సౌరవిద్యుత్ ద్వారా ఉత్పత్తి చేయాలని భావించింది. ఈ రంగంలో అర్థిక ఇబ్బందులు తట్టుకోని మిగిలిన కంపెనీలు 20 మాత్రమే వుండటం విశేషం. మొదట్లో చిన్న చిన్న కంపెనీలు సైతం ఉత్సాహంగా ముందుకు వచ్చి నష్టాలపాలై తోక ముడిచాయి. పోటీ నిలదొక్కుకుని ఉత్పత్తి వరకు వెళ్లిన కంపెనీలు వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. తమిళనాడులో ఆదానీ గ్రీన్ ఎనర్జీ ప్రపంచంలోనే అతి పెద్ద సౌరవిద్యుత్ ఉత్పత్తి కంపెనీ. ఈ కంపెనీ తన ప్రాజెక్టు కోసం 2 బిలియన్ డాలర్లను వెచ్చించింది. ఎంతో ఆర్థిక సామర్థ్యం కలిగిన ఈ కంపెనీ రానున్న రెండు, మూడు ఎళ్లలో 5 డబ్ల్యూ కెపాసిటీ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. రెన్యూ అనే కంపెనీ కూడా ఈ రంగంలో చెప్పుకొదగిన అభివృద్ధిని సాధించింది. రెన్యూ పవర్ కంపెనీ గోల్డ్‌మెన్ సాచెస్ అబూదబీ ఇన్వేస్ట్‌మెంట్ ఆథారిటీ సహయ సహకారాలతో నడుస్తుంది. మరో కంపెనీ హీరో ఫ్యూచర్ ఎనర్జిస్, ఇదీ కాకుండా టాటాపవర్, ఆస్ట్రో విండ్ వంటి కంపెనీలు ఈ రంగంలో ఉన్నాయి. ఇక సోలార్ టారిఫ్‌లో 2016లో 4.34కాగా, 2017లో 2.4 రూపాయలకు తగ్గింది. గత సంవత్సరం కూడా ఇదే రేటు కొనసాగింది. మున్ముందు ఏ రేటు నిలుస్తుందో, తగ్గుతుందో, పెరుగుతుందో వేచిచూడాలి.

వలసల కట్టడికి మెక్సికో వాల్ పరిష్కారం: ట్రంప్



వాషింగ్టన్, జనవరి 9: అమెరికా, మెక్సికోల మధ్య సరిహద్దు గోడ నిర్మాణానికి అవసరమైన 5.7 బిలియన్ల డాలర్లను కేటాయించినందుకు ట్రంప్ సమర్థించుకున్నారు. సరిహద్దు గోడ నిర్మాణానికి ఇంత డబ్బు ఎందుకని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని, ఇలా నిర్మించకపోతే భవిష్యత్తులో అక్రమ వలసదారులవల్ల అమెరికా పౌరులు రక్తాన్ని చిందించాల్సి వస్తుందన్నారు. ఎట్టి పరిస్థితులోను గోడ నిర్మించి తీరతానని పట్టుబట్టిన ట్రంప్ ఇటీవల కాస్త వెనక్కి తగ్గారు. గోడకు బదులుగా స్టీల్‌తో దృఢమైన కంచె వేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని ట్రంప్ స్వయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. వైట్‌హౌస్‌లో ఇటీవల ట్రంప్ దాదాపు 9 నిమిషాలు మాట్లాడారు. మెక్సికోతో సరిహద్దుల్లో గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తేనే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదిస్తానని ట్రంప్ పట్టుబట్టడం..అందుకు డెమొక్రటిక్ నేతలు అంగీకరించకపోవడంతో అక్కడ పాక్షిక షట్‌డౌన్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో డెమొక్రటిక్ నేతలు కూడా పట్టుదలతో ఉండడంతో షట్‌డౌన్ ముగించేందుకు ట్రంప్ కాస్త తన పట్టు వీడారు. దీని వల్ల దాదాపు 800,000 ఫెడరల్ ఉద్యోగులు తమనెలవారి జీతాలను అందుకోలేకపోయారు. అయితే ట్రంప్ మాత్రం గోడ నిర్మాణం జాతీయ అత్యవసర అంశంగా పేర్కొంటూ, ఇతరులతో ఎలాంటి చర్చలు జరపకుండానే, వారి అనుమతి లేకుండానే స్టీల్‌తో కంచెను వేసేందుకు అనుమతించారు. ఈ అంశానికి ముగింపు పలకాలని ట్రంప్ భావిస్తున్నారు. జాతీయపరంగా తమకు రక్షణ అవసరమని, దీనికోసం ఎవరైనా అనుమతి ఇవ్వాల్సిందేనని పరోక్షంగా ట్రంప్ డెమొక్రటిక్‌వారిని హెచ్చరించారు. అక్రమ వలసదారులను అరికట్టేందుకు ప్రత్యేకించి మెక్సికో సరిహద్దు నుంచి వలసదారులను అదుపు చేయాలంటే ఇంతకంటే మరోమార్గం లేదని ట్రంప్ వాదన. తమ దేశ పౌరులను కాపాడాలనేది తన సంకల్పమని, ఆరోగ్యకరమైన వాతావరణంలో తమ పౌరులు జీవించేందుకు తనవంతు కృషి చేస్తానని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దేశసంక్షేమాన్ని కాంక్షించే ఏ పార్టీలైని తన ప్రతిపాదనను అంగీకరించాలని, అక్రమ వలసదారులతో అమెరికాలోని పౌరులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, పిల్లలు ఒకచోట, తల్లిదండ్రులు మరొకచోట విఫలమైన జీవితాలతో నలిగిపోతున్నారని, వీటన్నిటిని అదుపు చేయాలంటే వలసదారులను అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని ట్రంప్ పేర్కొనారు. లేకపోతే సరిహద్దు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతింటాయన్నారు. ట్రంప్ జాతుల మధ్య విభేదాలను పెంచుతున్నారని, దేశాల మధ్య శత్రుత్వాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే ఆయన సరిహద్దు గోడ వివాదాన్ని రేపుతున్నారని డెమొక్రటిక్ నాయకుడు నాన్సీ పిలోసి పేర్కొన్నారు. ట్రంప్ విధానాల వల్ల వలసదారులలోని యువత కుటుంబాలు ప్రమాదకరస్థితిలో ఉన్నాయన్నారు. అయితే డెమొక్రటిక్ పార్టీ ఈ బిల్లుపై సంతకం చేస్తే తప్ప ఈ అంశం ముందుకు వెళ్లదని, ఈ పార్టీ సభ్యులు అంగీకారం తప్పనిసరి ఆయన నాన్సీ పిలోసి అన్నారు. ట్రంప్ తన ఎన్నికల ప్రచారంలో తాను అధికారంలోకి వస్తే, వలసదారులను అదుపు చేసి, నిరుద్యోగులకు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని పదేపదే చెప్పడం వల్లే అతని గెలుపు సాధ్యమైందని రాజకీయ నాయకుల వాదన. ఇప్పుడు ట్రంప్ తాను ప్రచారం చేసినట్లే, వలసదారులకు పలు ఆంక్షల్ని విధిస్తున్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తూ, హెచ్-1బి విసాలపై పలు నిబంధనలను విధిస్తున్నారు. దీంతో భారతీయులు కూడా తమ ఉద్యోగాలను కోల్పోయే పరిస్థితి ఎదురైంది. నిపుణులు, ప్రతిభావంతులనే అమెరికాలో ఉంచాలని ట్రంప్ అంటున్నారు. ట్రంప్ తన విధానాల వల్ల ప్రపంచదేశాలతో తన స్నేహసంబంధాలను పెంచుకునేందుకు బదులుగా శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటున్నట్లు అవుతున్నది. తాజాగా ట్రంప్ మెక్సికో సరిహద్దు గోడ వల్ల ఇప్పటికే ఆదేశం మండిపోతున్నది.

ఆలోక్‌వర్మ బాధ్యతల స్వీకారం



న్యూఢిల్లీ, జనవరి 9: మూడు నెలలు సెలవులపై వెళ్లిన కేంద్ర దర్యాప్తు సంస్థ డైరెక్టర్ ఆలోక్‌వర్మ తిరిగి పదవీ బాధ్యతలను చేపట్టారు. బుధవారం రోజు ఆఫీస్ జాయిన్ అయ్యారు. 2018 అక్టోబరు 23న కేంద్ర ప్రభుత్వం బలవంతంగా ఆలోక్‌వర్మను సెలవులపై పంపింది. ఆలోక్‌వర్మ నియామకంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి), కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. ఆలోక్‌వర్మ తిరిగి పదవి బాధ్యతలు స్వీకరణ చిసప్పటికీ ఆయన ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకూడదని, ఈవారంలో జరగనున్న చట్టబద్ధమైన కమిటీ ఈ అంశంపై నిర్ణయం తీసుకోనున్నదని కోర్టు వెల్లడించింది. ఈ సమావేశంలో ప్రధానమంత్రి, సిజెఐ, ప్రతిపక్షనాయకుడు పాల్గొన్నారు. 1997 తీర్పుప్రకారం డైరెక్టర్ నియామకాన్ని సుప్రీంకోర్టు కమిటీకి అప్పగించింది. సిబిసి సూపరిండెంట్స్ ఈ నియామకానికి సంబంధించి బాధ్యత నిర్వహిస్తారు. డైరెక్టర్‌గా నియమితులైన వారికి రెండు సంవత్సరాల పదవీకాలం ఉంటుంది. ఆలోక్‌వర్మ పదవి కాలం జనవరి 31న ముగుస్తుంది. అక్టోబరు నెలలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం డిప్యూటీ ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ ఆస్థాన అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడంతో ఆయనను కూడా పంపించారు. ఆ బాధ్యతలు నిర్వహించేందుకు ప్రభుత్వం జాయింట్ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావును నియమించింది. నాగేశ్వరరావు నియామకాన్ని కూడా సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. వివరి ఆదేశాలు వచ్చేంతవరకు నాగేశ్వరరావు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకూడదని ఆలోక్‌వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

లోయలో పడిన అయ్యప్ప భక్తుల వాహనం

తిరువనంతపురం,జనవరి 9: తమిళనాడులో జరి గిన అయ్యప్ప స్వామి భక్తుల రోడ్డు ప్రమాదం మరువక ముందే మరో ఘటన జరిగింది. అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులతో వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈ ఘటన కేరళలలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం సంభవించిన ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరి కొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. వైఎస్సార్ కడప జిల్లా చిన్నమండెం మండలంకు చెందిన అయ్యప్ప భక్తుల శబరిమల వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుడు కృష్ణ, క్షతగాత్రులు గోపాలు, కృష్ణయ్య, వెంకటమ్మలుగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడ్డవారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వాన్ని కూలిస్తే రూ.100 కోట్లు ఇస్తామన్నారు



భోపాల్, జనవరి 9: కమల్‌నాథ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బీజెపి వంద కోట్ల రూపాయలు ఆఫర్ చేసిందంటూ మధ్యప్రదేశ్ మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. మంగళవారం మీడి యాతో మాట్లాడుతూ బీజెపి ఎమ్మెల్యే నారాయణ్ త్రిపాఠి సబల్‌ఘర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన కాంగ్రెస్ నేత బాజీనాథ్ కుశ్వాహను కలిశారు. అనంతరం ఆయనను ఓ దాబాకు తీసుకువెళ్లారు. అక్కడే బీజెపి మాజీ మంత్రులు నరోత్తమ్ మిశ్రా, విశ్వాస్ సారంగ్ బాజీనాథ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కూల్చేందుకు సహా యం చేస్తే 100 కోట్ల రూపాయలు ఇస్తామంటూ ఆయనకు ఆశ జూపారు. అలాగే వారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి పదవి కూడా కట్టబెడతామని ఆయనకు చెప్పారు. కానీ బాజీనాథ్ వీటిని తిరస్కరించారు. శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఓటమిని జీర్ణించు కోలేకపోతున్నారు. అందుకే బీజెపి మళ్లీ అధికారంలోకి రావడం కోసం ఇలా దిగ జారు డు చర్యలకు పాల్పడుతోంది. అని డిగ్గీ రాజా వ్యాఖ్యానించారు. కాగా దిగ్విజయ్ ఆరో పణలను బీజెపి నేతలు ఖండించారు. అబద్ధాలు ప్రచారం చేయడం దిగ్విజయ్‌కు అల వాటేనని, ఆయనో 'గాసిప్ మాంగర్' అని విమర్శించారు. ఈ విషయానికి సం బం ధించి ఆయన దగ్గర ఆధారాలు ఉంటే తప్పకుండా విచారణ జరిపించాలని, అధికారంలో ఉన్నది వాళ్ల పార్టీయే కాబట్టి మీటింగ్ జరిగిందని చెబుతున్న దాబాకు వెళ్లి సీసీటీవీ ఫుటేజీలు తెచ్చి వీటిని నిరూపించాలని సవాల్ విసిరారు. తమకు ప్రభుత్వాన్ని కూల్చా ల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 114 సీట్లు సాధించి సాధారణ ఆధిక్యానికి రెండు స్థానాల దూరంలో ఆగిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఎస్పీ, ఎస్పీల మద్దతుతో కమల్‌నాథ్ ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో 15 సంవత్సరాల సుదీర్ఘ బీజెపి పాలనకు తెరపడింది.

మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ట్రాన్స్‌జెండర్

న్యూఢిల్లీ, జనవరి 9: మహిళా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ట్రాన్స్ జెండర్ అప్సరారెడ్డిని కాంగ్రెస్ నియమించింది. లోక్‌సభ ఎంపీ, ఎఐఎంసి



ప్రధానాధికారి సుష్మితదేవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మహిళా కాంగ్రెస్ (ఎఐఎమ్‌సి)నేషనల్ జనరల్ సెక్రటరీగా అప్సరారెడ్డిని నియమించారు. అప్సరారెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా చిన్నపిల్లలపై అత్యాచారాలకు సంబంధించిన కేసులను పరిష్కరిస్తుంది. 133ఏళ్ల చరిత్ర కాంగ్రెస్‌పార్టీ జాతీయస్థాయిలో ఆఫీస్ బేరర్‌గా ఒక ట్రాన్స్‌జెండర్‌ను నియమించడం ఇదే మొదటిసారి. ప్రధాన కార్యదర్శిగా పదవీబాధ్యతలు చేపట్టిన రెడ్డి మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు సహాయాన్ని అందిస్తానని, మహిళలకు అన్యాయం వారి జరగకుండా వారి హక్కుల కోసం పోరాడుతానని ఆమె అన్నారు.

రోనిల్ సింగ్ హీరో: ట్రంప్

వాషింగ్టన్, జనవరి 9: కాలిఫోర్నియా సరిహద్దుల్లో డిసెంబరు 26న అక్రమంగా ప్రవేశించిన వలసదారుడిని అడ్డుకునే ప్రయత్నంలో కొత్తగా పోలీ సు పదవి చేపట్టిన 33 సంవత్సరాల రోనిల్ రాన్ సింగ్ పోలీసు మృతి చెందాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రోనిల్ సింగ్ గురించి మాటా ్లడుతూ అసలైన భారతీయ పోలీసు అని, నేషనల్ హీరో అని అన్నారు. డిసెంబరు 25న క్రిస్టమస్ పండుగ తరువాత రోజే ఇలా జరగడం అమెరికన్ల హృదయాలను కలిచివేసింది. అమెరికా హీరో జీవితాన్ని నాశనం చేసినవారు ఎవరైనా ఈ దేశంలో ఉండేందుకు వీలులేదని ట్రంప్ పేర్కొన్నాడు. కాలిఫోర్నియా పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారు. మెక్సికోకు చెందిన గుస్టోవో ప్రెజ్ అరేయిగా అనే 33 సంవత్సరాల వలసదారుడు అక్రమంగా అమెరికా సరిహద్దులోకి ప్రవేశిస్తుంటే రోనిల్ సింగ్ అడ్డుకోవడంతో గుస్టోవో పోలీసును హత్యచేశాడు.

ఎఫ్‌ఎంలో ఆలిండియా రేడియో వార్తలు!



ఢిల్లీ, జనవరి 9: ఎఫ్‌ఎం రేడియో ఛానళ్లంటే పాటలు, మాటలు, ప్రకటనలే కాదు.. ఇకపై వార్తలూ వినొచ్చు. ఆలిండియా రేడియో (ఏఐఆర్) వార్తల బులిటన్లను ప్రైవేటు ఎఫ్‌ఎం రేడియో ఛానళ్ళలో ప్రసారం చేసేందుకు అనుమతించనున్నారు. కొన్ని షరతులు, నిబంధనలకు లోబడి వార్తలు ఆంగ్లం, హిందీ భాషల్లో నిర్దిష్ట షెడ్యూలుకు అనునుగుణంగా ప్రసారం కానున్నాయి. ఆలలిండియా రేడియో వార్తల్ని ప్రైవేటు ఎఫ్‌ఎం ప్రసార సంస్థలతో పంచుకునే కార్యక్రమాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం పెంచాలనేదే ప్రభుత్వ ప్రాధాన్యమని, ఆదాయ సంపాదనకు ద్వితీయ ప్రాధాన్యమ, అందుకని వార్తా సేవలను ఉచితంగానే అందిస్తున్నామని తెలిపారు. ఇది పౌరులకు సాధికారతను కల్పిస్తుందని, ప్రజాస్వామ్యానికి ఇంతకన్నా ఏం కావాలని వ్యాఖ్యానించారు. ఇది చరిత్రాత్మక ఘట్టమని ప్రసార భారతి ఛైర్మన్ ఎ. సూర్యప్రకాశ్ తన సందేశంలో పేర్కొన్నారు. తమ వేదికల ద్వారా వార్తలు ప్రసారం చేయాలనే సుదీర్ఘకాలంగా ఉన్న డిమాండ్‌ను ఆమోదించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు భారత రేడియో ఆపరేటర్ల సంఘం అధ్యక్షురాలు అనురాధ ప్రసాద్ పేర్కొన్నారు. వార్తల బులెటన్లను ప్రసారం చేయాలని భావించే ప్రైవేటు ఎఫ్‌ఎం ఛానళ్ల ముందుగా ఆలిండియా రేడియో వార్తల సేవా విభాగంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఐఆర్ వార్తల్ని ఎలాంటి మార్పుచేర్పు లేకుండా సంపూర్తిగా ప్రసారం చేయాల్సి ఉంటుంది.

వార్తలకు సంబంధించిన క్రెడిట్‌ను మాత్రం ఏఐఆర్‌కే ఇవ్వాలి. ఈ సేవల్ని ట్రయల్స్ రూపంలో ఈ ఏడాది మే31 దాకా అందజేస్తారు.

మోడీ, అమిత్‌షాల నుంచే ఆ మంత్రికి ప్రమాదం!



పనాజీ (గోవా), జనవరి 9: రఫేల్ ఒప్పందానికి సంబంధించిన ఆడియో టేపుల వ్యవహారం ద్వారా గోవా ఆరోగ్యశాఖ మంత్రి విశ్వజిత్ ప్రతాప్ రాణె ఇటీవల వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అయితే విశ్వజిత్‌కు, ఆయన కుటుంబానికి ప్రధాని మోడీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా నుంచి ప్రమాద ం పొంచి ఉందని ఏఐసీసీ కార్యదర్శి చల్లాకుమార్ మంగళవారం వ్యాఖ్యానించారు. 2017లో విశ్వజిత్ కాంగ్రెస్ పార్టీని వీడి భాజపాలో చేరడానికి ముందు రోజు తనకు ఈ విషయం స్వయంగా చెప్పినట్లు వెల్లడించారు. పనాజీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్య క్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన విలుకరులతో మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. "నాకూ, నా కుటుంబానికి వారి నుంచి ప్రమాదం పొంచి ఉంది. అందుకే నేను వారితో (భాజపా) ఉంటున్నాను" అని విశ్వజిత్ చాలా సార్లు తనతో చెప్పాడని చెల్లాకుమార్ వెల్లడించారు. విశ్వజిత్ గురించి తాను అబద్ధాలు చెప్పట్లేదని, అవసరమైతే ఈ వ్యవహారంలో నిజనిర్ధారణ పరీక్షలు చేసుకోవచ్చని సవాలు విసిరారు. తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి కాగ్రెస్‌ను వీడి భాజపాలోకి వెళ్తున్నట్లు ఆయన చెప్పారని అన్నారు. అయితే, తనపై చెల్లాకుమార్ చేసిన వ్యాఖ్యలను మంత్రి విశ్వజిత్ ప్రతాప్ రాణె కొట్టిపారేశారు. భాజపాలో చేరేందుకు తననెవరూ భయపెట్టలేదని స్పష్టం చేశారు. ఇలాంటి మాటలు మాట్లాడటం కాంగ్రెస్ నైజమని విమర్శించారు. నిరాశ, నిస్పృహలతోనే చల్లాకుమార్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రాఫేల్ ఒప్పందానికి సంబంధిచిన పత్రాలు గోవా ముఖ్య మంత్రి మనోహర్ పారికర్ బెడ్‌రూంలో ఉన్నాయని మంత్రి విశ్వజిత్ అన్న ఆడియో టేపులు కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. పార్లమెంటులో ఈ వ్యవహారంపై అధికార, విపక్షాలు మాటల యుద్ధానికి దిగాయి. అయితే ఈ ఆడియో టేపు నిజ మైనది కాదని, దీన్ని కల్పితంగా సృష్టించారని విశ్వజిత్ అన్నారు. దీనిపై పారికర్‌ను ఓ జాతీయ వార్త సంస్థ వివరణ కోరగా స్పందించే ందుకు ఆయన నిరాకరించిన సంగతి తెలిసిందే.

పాక్ రహస్య గూఢచారి అరెస్టు

న్యూఢిల్లీ, జనవరి 9: పాకిస్థాన్‌కు చెందిన రహస్య గూఢాచారిగా భావిస్తున్న నిర్మల్ రాయ్ అనే వ్యక్తిని భారత సైన్యం అదుపులోకి తీసుకుంది. వాస్తవాధీన రేఖ సమీపంలో గల అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఓ గ్రామంలో మిలిటరీ ఇంటలిజెన్స్ అధికారులు అతడిని అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి మొబైల్ ఫోన్, ఇతరత్రా గాడ్జెట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అసోం నివాసి అయిన నిర్మల్ రాయ్ దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఓ ఐఎస్‌ఐ అధికారితో అతడు తరచుగా మాట్లాడినట్లుగా ఆధారాలున్నట్లు తెలుస్తోంది. ఆర్మీకి సంబంధించిన పలు రహస్య పత్రాలు, ఆర్మీ ఉపయోగించే బ్రిడ్జి వివరాలు, ఆర్మీ ప్రొఫైల్స్, ఆయుధ ప్రొఫైల్స్, కిబితు(అసోం) లోని భారత ఫిరంగిదళం గురించిన సున్నితమైన సమాచారాన్ని దుబాయ్‌లో నివసించే పాకిస్థాన్ సీక్రెట్ ఏజెంట్‌తో పాటుగా ఓ ఇండోనేషియన్ మహిళకు కూడా చేరవేసినట్లు సమాచారం. కాగా ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

రక్షణ సహకారంపై మోడీ, ట్రంప్ మంతనాలు!

ఢిల్లీ, విషింగ్టన్, జనవరి 9: ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఉగ్రవాదంపై పోరాటం, రక్షణ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత మెరుగు పర్చుకోవడంపై చర్చించుకున్నారు. ఇరువురు నేతలు తొలుత పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

చైనాలో భారత రాయబారిగా విక్రమ్!

బీజింగ్, జనవరి 9: విక్రమ్ మిస్రీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1989వ బ్యాచ్ 'ఇండియన్ ఫారిన్ సర్వీసు(ఐఎఫ్ఎస్)' అధికారి. గతంలో ఐరోపా, ఆఫ్రికా, ఆసియా, ఉత్తర అమెరికాల్లోని దౌత్య కార్యాలయాల్లో మిస్రీ పని చేశారు. చైనాలో రాయబారిగా పని చేసిన గౌతం బంబావాలె గత ఏడాది నవంబర్‌లో పదవీ విరమణ పొందారు.

రెండో రోజూ కొనసాగిన భారత్ బంద్



న్యూఢిల్లీ, జనవరి 9: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన భారత్ బంద్ రెండో రోజు కొనసాగుతోంది. కార్మిక సంఘాల నాయకులు చేపట్టిన బంద్ బెంగాల్‌లో కొంత హింసాత్మకంగా మారింది. బెంగాల్ రోడు ్డపైకి వచ్చిన వాహనాలపై ఆందోళన కారులు రాళ్లు రువ్వడంతో వాహనాల అద్దాలు ధ్వం సం అయ్యాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. రోడ్డుపై బైఠా యించి నిరసన తెలుపుతున్న సీపీఎం నేత సుజన్ చౌదరీని పోలీసులు అరెస్ట్ చేయడంతో అక్కడ కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. దేశ వ్యాప్తంగా వామ పక్షాలు, కార్మిక సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. మహారాష్ట్ర వ్యాప్తంగా 32 వేల మంది కార్మికులు బంద్‌ను పాటి స్తున్నారు. కార్మికుల హక్కులకై వారు డిమాండ్ చేస్తున్నారు. కేరళలో కూడా రెండో రోజు బంద్ కొనసాగుతోంది. తిరువనంతపురంలో రైలు పట్టాలపై కార్మికులు బైఠాయించడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లోనూ కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లమీదకు వచ్చి నిరసనలు తెలుపు తున్నారు. కేంద్ర ప్రభుత్వం ముందు కార్మిక సంఘాలు 12 డిమండ్‌లను ఉంచిన విషయం తెలిసిందే. రెండు రోజుల బంద్‌కు పది ట్రేడ్ యూనియన్లు మద్దతు ప్రకటించాయి.

తప్పుడు ప్రచారాలు చేస్తున్న సోషల్ మీడియా: రావత్



న్యూఢిల్లీ, జనవరి9: ఉగ్రవాదంపై సోషల్ మీడియా అబద్ధపు ప్రచారం చేస్తు న్నదని సైన్యాధ్యక్షుడు బిపిన్ రావత్ అన్నారు. ఆర్మీచీఫ్ బిపిన్ రావత్ రైసినా డైలాగ్ 2019 కార్యక్రమంలో మాట్లా డుతూ ఉగ్రవాదుల కార్యకలాపాలను సోషల్ మీడియా ద్వారా యువత తెలుసు కోగ లుగు తుందని, అయితే ముందుగా

మీడియా, సోషల్ మీడియా లు ఉగ్రవాదచర్యలపై జాతికి తప్పుడు సమాచారమందించ డాన్ని నియంత్రించుకోవాలని ఆయన అన్నారు. ఉగ్రవాద సంస్థలకు నిధులు పెంచే విష యాన్ని తెలిపేందుకు సోషల్ మీడియా ఒక సాధనంగా ఉందని ఆయ న అన్నారు. సోషల మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారాలను ప్రసారం కాకుండా ప్రతి దేశం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అవాస ్తవాలను నిరోధించే హక్కు ప్రతి జాతికి ఉందన్నారు. మీడియా చేసే అబ ద్ధపు ప్రచారాలను నిలిపివేయాలని అంతర్జాతీయ వర్గాలు పోరా డేందుకు ముందుకు రావాలన్నారు. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదం ఒక విభిన్న మార్గంగా తయారైందని, ఈ పోరాటం మతం గురించి యువతకు తప్పుడు సమాచార మందిస్తున్నద న్నారు. దాంతో చదువుకున్న యువకులు కూడా ఉగ్రవాదంలోకి లాగబడు తున్నారన్నారని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా ప్రసారాలతో సైనికులు మనోవేదనలకు గురికావద్దన్నారు. సైని కుల మంచి ఆహారం పెట్టడం లేదని 2017లో బిఎస్‌ఎఫ్ జవాన్ చేసిన వీడియో వైరల్ అయిందన్నారు. సోషల్ మీడియాలో చేసే ఫిర్యాదుల వల్ల దేశసరిహద్దు కాపలాలో ఉన్న సైనికులపై క్రమశిక్షణా చర్యలు తీసు కోవాల్సి వస్తుం దన్నారు. ఉగ్రవాదం దేశ శ్రేయస్సుకు ఆటంకంగా మారిందని పాకిస్తాన్‌ను సూచిస్తూ అన్నారు. ఉగ్రవాదం దేశ విధానాలను రూపొం దించే స్థాయికి ఎదిగిందని అందుకే తాలిబన్లు పాకిస్తాన్‌ను వెనకుండి నడిపిస్తున్నాయన్నారు. ఎటువంటి నిబంధనలు లేకుండా

భారతీయులందరికీ కొత్త రిజర్వేషన్!

న్యూఢిల్లీ, జనవరి 9: ఇప్పుడు ఏ ఒక్కరి నోట విన్నా అగ్ర వర్ణాల రిజర్వేషన్ల గురించే. కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల వారి ఓటు బ్యాంకు అపారంగా ఉంటుంది అన్న ఆలోచన తో వారికి 10శాతం రిజర్వేషన్లను కల్పించిన విషయం తెలిసిందే. అగ్రవర్ణాల్లో పేదలకి విద్య, ఉద్యోగ రంగల్లో రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత ్వం ఇవ్వాలని భావిస్తోన్న 10% కోటా పరిధిలోనికి దాదాపు భారతీయులందరూ వస్తారన్న ఓ పరిశీలనలో తేలింది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే భారతీయు లంతా తాజాగా ప్రకటించిన 10% రిజర్వేషన్ కోటానో, లేదా ఇతర రిజర్వేషన్ల కోటా కిందో లబ్ధిపొందుతారని అంచనా వేశారు. ఐటీ శాఖ, లేదా నేషనల్ సాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం 95% మంది భాదతీయ కుటుంబాలు కొత్తగా ప్రభుత్వం ఇచ్చిన 8లక్షల ఆదాయ పరిమితిలోని వారే కావడం గమనార్హం. వార్షికాదాయం 8లక్షలు ఎందరి కుంది? వార్షికాదాయం 8లక్షల రూపాయలుంటే నెలసరి ఆదాయం 66వేల పైన ఉండాలి. నేషనల్ శాంపిల్ సర్వే 2011-2012 తాజా లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసేవారి నెలసరి అత్యధిక ఆదాయం 2,625. పట్టణ ప్రాంతాల్లో అయితే నెలసరి ఆదాయం 6,015 లోపు వాళ్లే ఉన్నారు. 8లక్షల రూపాయల ఆదాయం పైబడిన వారు కేవలం 5శాతం మాత్రమే ఉన్నారు. అలాగే 2016-17 గణాంకాల ప్రకారం 2.3 కోట్ల మంది మాత్రమే తమకు 4లక్షల రూపా యలకన్నా అధికంగా వార్షిఅదాయం ఉన్నట్లు ప్రకటించారు. ఇలా ప్రతి ఇంట ిలో ఇద్దరు వ్యక్తు లకు చెరి నాలుగు లక్షల లెక్కన ఆదాయం ఉన్నవారు ఉన్నారను కుంటే, ఎనిమిది లక్షల వార్షికాదాయం దాటిన కుటుంబాలు దేశంలో కోటి మాత్రమే ఉన్నట్లు అవు తుంది. ఇది దాదాపు దేశంలోని 4శాతానికి సమానం. తాజాగా ప్రభుత్వం ప్రక టించిన లెక్కల ప్రకారమే ఏడాదికి తలసరి ఆదాయం 1.25 లక్షలు అంటే ఐదుగురు సభ్యులున్న కుటుంబానికి 6.25 లక్షల రూపాయలు. అంటే ఎని మిది లక్షల వార్షికాదాయం అనేది జాతీయ సగటుకన్నా ఎక్కువని స్పష్టమౌతుంది. ఐదెకరాల పరిమితిలోని వారు ఎందరు? ఇక భూ పరిమితి కూడా చాలా ఉదారంగా ఉన్నట్లు భావిస్తున్నారు. దేశంలోని 86.2శాతం మది 2హెక్టార్ల లోపు భూమి ఉన్న వారే. అంటే ఐదెకరాల్లోపు వారేనని 2015-16 గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీన్ని బట్టి కూడా అత్యధికమంది ఈ కోటా పరిధిలోకి వస్తారని స్పష్టం అవుతోంది. అలాగే 1000 చదరపు అడుగుల కంటే తక్కువ వైశాల్యం కలిగిన సొంత ఇల్లు ఉన్నవారు. ఎందరంటే నేషనల్ సాంపిల్ సర్వే 2012 ప్రకారం అత్యధికంగా 20 శాతం మంది భారతీయులకు మాత్రమే కేవలం 45.99 చదరపు మీటర్ల స్థలంలో ఇళ్లున్నాయి. అంటే వీరంతా 500 చదరపు అడుగుల లోపునే ఇళ్ళుకట్టుకున్నారు. ఇది ప్రభుత్వం విధించిన పరిమితిలో సగం మాత్రమే. దీన్ని బట్టి కనీసం 80శాతం నుంచి 90 శాతం మంది 1000 చదరపు అడుగుల స్థలంలో ఇల్లు లేనివారే ఉంటారు. వీరంతా 10శాతం కోటాకి అర్హులవుతారు. దీన్ని బట్టి ఇప్ప టికే రిజర్వేషన్లు పొందు తున్న దళితులు, ఆదివాసీలు, బీసీలు మినహా మిగిలిన వారంతా ఈ 10శాతం రిజర్వేషన్ల కోటా పరిదిలోనికి వస్తారు.

అధికారిక లెక్కల ప్రకారం దేశంలో మొత్తం ఎస్సీ, ఎస్టీ లు 23 శాతం మంది ఉన్నారు. ఓబీసీలు 40- 50 శాతం ఉన్నారు. మిగిలిన 27- 37 శాతం మంది మాత్రమే ప్రస్తుతం ఏ కోటాలోనూ రిజర్వేషన్లు పొందని వారు న్నారు. కొత్తగా పెట్టిన పదిశాతం కోటా వీరికి దక్కుతుంది. వివిధ రాష్ట్రాల్లో రిజర్వే షన్లు: హరియాణాలో 2016 లో జాట్లు సహా ఆరు సామాజిక వర్గాల వారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల బిల్లుని బీజెపి ప్రభుత్వం ఆమోదించింది. హైకోర్టు కోటా అమ లుని నిలిపేసింది. గుజరాత్‌లో అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కోసం 10శాతం రిజర్వేషన్లున్నాయి. దీంతో హైకోర్టు ఆర్డినెన్స్‌ని కొట్టివేసింది. మహా రాష్ట్రం లో 2018 నవంబర్‌లో మరాఠాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో 16 శాతం రిజర్వేషన్లు కల్పించింది. దీంతో మహారాష్ట్రలో రిజర్వేషన్లు 68శాతానికి పెరిగాయి.





Career
విద్య-ఉపాధి-వికాసం

విమానయాన రంగంలో ఉద్యోగాలు



యువతలో ఎక్కువగా క్రేజ్ ఉన్న రంగాల్లో విమానరంగం కూడా ఒకటి.దీనిలో చేరినతరువాత ఉండే జీతభత్యాలు సదుపాయాలు కూడా బాగానే ఉండటం వల్ల ఎక్కువగా ఈ రంగం వైపు మొగ్గుచూపుతున్నారని చెప్పవచ్చు. మంచి జీతభత్యాలతో పాటు గౌరవం కూడా లభిస్తుంది.

చిన్నప్పుడు విమానాన్ని ఆశ్చర్యంగా కన్నార్పకుండా చూస్తూ పెరిగినవాళ్లమే. అప్పట్లో విమానాశ్రయానికి వెళ్లడం ఒక విశేషం తొలిసారి విమానంలో ప్రయాణించడం ఎప్పటికి మధుర జ్ఞాపకమే. అదే విమానం నడిపే అవకాశమే వస్తే.. ఎంతో సంతోషమే కదా. మరి ఫైలట్ శిక్షణ ఎంతో ఖర్చుతో కూడింది. కదా అని ఆలోచిస్తున్నారా? మరేం పర్వాలేదు. ఆసక్తి ఉత్సాహం మీ సొంతమైతే పైసా చెల్లింకుండా ఫైలట్ శిక్షణ పొందవచ్చు. వెంటనే ఉద్యోగంలోనూ చేరిపోవచ్చు. మామూలు విమానాలే కాదు యుద్ధ విమానాలతో ఆకాశంలో విన్యాసాలూ చేయొచ్చు. ఈ అవకాశాన్ని ఎయిర్‌ఫోర్స్ కల్పిస్తోంది. విమానాలు, హెలికాప్టర్లు నడపడానికి ఫైలట్లు వాటి నిర్వహణ, మరమ్మతులకు టెక్నికల్, గ్రౌండ్ డ్యూటీ సిబ్బంది. ఎయిర్‌మెన్లు.. ఎన్నో ఉద్యోగాలున్నాయి.

గగనతనంలో.

ఆఫీసర్ హోదాతో ఫ్లయింగ్ గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) విభాగాల్లో విధులు ఉంటాయి. ఫ్లయింగ్ బ్రాంచీలో ఎంపికైనవారు ఫైలట్‌గా సేవలు అందిస్తారు. ఇందులో ఫైటర్లు, ట్రాన్స్‌పోర్టర్లు హెలికాప్టర్లను నడిపేవాళ్లు హెలికాప్టర్ పెలెట్లు, గ్రైండ్ డ్యూటీ టెక్నికల్ ద్వారా మెకినికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. గ్రౌండ్ డ్యూటీ నాన్ టెక్నికల్ ఆడ్మినిస్ట్రేషన్, ఆకౌంట్స్, లాజిస్టిక్స్, ఎడ్యుకేషన్ మెటీరియాలజీ విభాగాలుంటాయి.

ఫ్లయింగ్ బ్రాంచ్: ఫ్లయింగ్ బ్రాంచ్ (ఫైలట్) ఉద్యోగాలను యూపిఎస్సి నిర్వహించే ఎన్‌డిఎ, సిడిఎస్‌ఇలతోపాటు ఎఫ్ క్యాట్- ఎస్‌ఎస్సీ స్పెషల్ ఎంట్రీ (మెన్ అండ ఉమెన్), ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (మెన్ ద్వారా దక్కించుకోవచ్చు.

ఎన్డిఎ:

మాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తిచేసిన వారు ఆఖరి సంవత్సరం కోర్సు చదువుతున్నవాళ్లు దరఖాస్తు చేసుకోవచ్చు. వయసు16/2 -19/2 ఏళ్లలోపు ఉండాలి. ఎత్తు 162.5 సెంటిమీటరు, ఉండాలి. ఏడాదికి రెండుసార్లు జనవరి, ఆగస్టులో ప్రకటన వెలువడుతుంది. ఎంపికైనవాళ్లు నేషనల్ డిఫెన్స్ ఆకాడెమీ (ఎన్డిఎ) పుణేలో శిక్షణతోపాటు బిటెక్ విత్య ఆభ్యసిస్తారు. విజయవంతంగా కోర్సు పూర్తిచేసుకున్నవారికి జెఎన్‌యు, న్యూఢిల్లీ ఇంజినీరింగ్ డిగ్రీలను ప్రదానం చేస్తుంది. శిక్షణ ఆనంతరం ఫ్లయింగ్ ఆఫీసర్ హోదా పొందుతారు.



సిడిఎస్ఇ:

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్స్ ఎగ్జామినేషన్ (సిడిఎస్ఇ) పేరుతో యూపిఎస్సీ ఏడాదికి రెండుసార్లు జూన్, అక్టోబరుల్లో ప్రకటన వెలువర్తిస్తుంది. ఎయిర్ ఫోర్స్ ఫ్లయింగ్ బ్రాంచ్ ఉద్యోగాలకు ఇంటర్‌లో మాథ్స్ ఫిజిక్స్ చదువు కున్న గ్రాడ్యుయేట్లు అర్హులు. వయసు 20-24 ఏళ్లలోపు ఉండాలి.

ఎఎఫ్ క్యాట్:

ఎయిర్‌ఫోర్స్ కామన్ ఆడ్మిషన్ టెస్టు(ఎఎఫ్‌క్యాట్) ద్వారా ఫ్టయింగ్ బ్రాంచ్ ఆవకాశాలు పొంతం చేసుకోవచ్చు. ఇందులో రెండు విభాగాల్లో ఫైలట్ కావచ్చు. అవి ఎస్సెసీస్ ఎంట్రీ ఎన్సిసి స్పెషల్ ఎంట్రీ. ఈ పరీక్షకు సంబంధించి ప్రకటనలు ఏడాదికి రెండుసార్లు వెలువడతాయి.

ఎస్సెసీస్ ఎంట్రీ:

షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్సీ) విధానంలో నియామకాలు చేపడతారు. మహిళలూ ఈ విభాగానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఏదైనా డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు ఉండాలి. దీంతోపాలు ఇంటర్లో మీథ్స్ ఫిజిక్స సబ్జెక్టుల్లోనూ 60 శాతం మార్కులు తప్పనిసరి. ఎన్సిఈస స్పెషల్ ఎంట్రీ: ఎన్సీసీ సర్టాఫికెట్ ఉన్నవారికి ప్రత్యేకంగా ఎన్సీ స్పెషల్ ఎంట్రీ ద్వారా ఫ్లయింగ్ బ్రాంచ్‌లో అవకాశం కల్పిస్తున్నారు. పురుషులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులు. కనీసం 60 శాతం మార్కులతో ఏదైని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఇంటర్‌లో మాథ్స్, ఫిజిక్స్ చదివుండాలి.

ఎయిర్‌మెన్

ఇందులో గ్రూప్ ఎక్స్, గ్రూప్ వై అనే రెండు ట్రేడ్లు ఉంటాయి. వీటిలో గ్రూప్ వైలో మ్యుజీషియన్, మెడికల్ అస్టిస్టెంట్, ఇతర ట్రేడ్లు ఉంటాయి. గ్రూప్ ఎక్సలో ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్, ఇతర ట్రేడ్లు ఉన్నాయి. పరీక్షలో ప్రతిభ ఫిజికల్, మెడికల్ టెస్టుల ద్వారా నియామకాలు చేపడతారు.

గ్రూప్ వై మ్యుజీషియన్:

ఈ గ్రేడ ఉద్యోగాలకు పదోతరగతి విద్యార్హతతో పోటీ పడవచ్చు. అయితే ఏదైనా సంగీత/ వాద్యపరికరంలో ప్రావీణ్యం ఉండాలి.

మెడికల్ అసిస్టెంట్:

10+2/ ఇంటర్లఓ బయోలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టులతో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు ఈ పోస్టులకు అర్హులు. ఇంగ్లీష్‌లో విడిగా 50 శాతం మార్కులు ఉండాలి. మయసు 17-21

ఇతర



ట్రేడు:


50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులు విటికి అర్హులు. ఆంగంలో 50 శాతం మార్కులు తప్పనిసరి. వయసు 17-21 లోపు ఉండలి.

టెక్నికల్: ఈ విభాగాంలో పోస్టులకు మాథ్స్, ఫిజిక్స్ ఇంగ్లిష్ సబ్జెక్టులతోఇంటర్‌లో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత తప్పనిసరి. అలాగే విడిగా ఆంగ్లంలో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. లేదా 50 శాతం మార్కులతో నిర్దేశిత ట్రేడులల్లో మూడుళ్ల డిప్లొమా ఉత్తీర్ణులూ దరఖాస్తు చేసుకోవచు. వీరు ఇంగ్లిష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులతో డిప్లొమా/ఇంటర్/ పదోతరగతిలో ఉత్తీర్నత సాధించాలి.

ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్:

బిఎడ్‌తోపాటు డిగ్రీ/ పిజి అర్హతలతో ఈ పోస్టులకు పోటీ పడవచ్చు. ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా బిఎ లేదా ఫిజిక్స్ /సైకాలజీ/ కెమిస్ట్రీ/ మాథ్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ స్టాటిస్టిక్స్ విటిలో ఏదైనా ఒక సబ్జెక్టుతో బిఎస్సీ లేదా బిసిఎ చదివినవారు దరఖాస్తు చేస్కుఓవచ్చు. సంబం ధిత కోర్సులో 20-25 ఏళ్లలోపు ఉండాలి. ఎంఎ- ఇంగ్లీష్/ సైకిలజి లేదా ఎమ్మెస్సీ- మాథ్స్ /ఫిజిక్స్/ స్టాటిస్టిక్/ కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి లేదా ఎంసిఎ విటిలో ఏదైనా కోర్సులో 50 శాతం మార్కులతో ఉత్తీ ర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.50 శాతం మార్కులతొ బిఎడ్ తప్పనిసరి మయసు 20 -28 ఏళ్లలోపు ఉండాలి.

గ్రూప్-2సిలబస్‌వివరాలు



ఎపిపిఎస్సి గ్రూప్-2 సర్వీసెస్‌కు సంబంధించి స్క్రీనింగ్ టెస్ట్, మెయిన్ ఎగ్జామినేషన్ విధానంలో పేపర్లు, మార్కుల విషయంలో ఎలాంటి మార్పు లేకపోయినప్పటికీ సిలబస్ విషయంలో మార్పులు చోటుచేసుకున్నాయి.

స్క్రీనింగ్ టెస్ట్: ఇంతకుముందు స్క్రీనింగ్ టెస్ట్‌లో కరెంట్ అఫైర్స్,కాన్‌స్టిట్యూషన్, ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా అనే మూడు విభాలకు 150 మార్కులకు ఉండేది. కొత్తసిలబస్ ప్రకారం సెక్షన్-ఎ ను జనరల్ స్టడీస్‌అండ్ మెంటల్ ఎబిలిటీ, సెక్షన్-బి సోషల్ అండ్ కల్చరల్ హిస్టరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, భారత రాజ్యాంగం, సెక్షన్-సిని ప్లానింగ్ అండ్ ఎకానమీగా నిర్దిష్టంగా పేర్కొన్నారు. వీటిలో కరెంట్ అఫైర్స్, ప్లానింగ్ అండ్ ఎకానమీలో ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్యంగా అంశాలను నిర్దేశించారు.

గ్రూప్-2 మెయిన్స్:

గ్రూప్-2మెయిన్ ఎగ్జామినేషన్ గతంలో మాదిరిగానే మూడు పేపర్లుగా ఒక్కోపేపర్‌కు 150 మార్కుల చొప్పున 450 మార్కులకు నిర్వహించనున్నారు. అయితే వీటిలోనూ సిలబస్ పరంగా మార్పులు చేశారు. పేపర్-1లో జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీపై పరీక్ష ఉంటుంది.

పేపర్ -2 ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతిక చరిత్ర, భారతరాజ్యాంగం అంశాలు పొందుపరిచారు.

పేపర్-3 ప్లానింగ్ అండ్ ఎకానమీలో, భారత, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి ప్రణాళికలు, కోర్ ఎకానమీ సంబంధింత అంశాలను చేర్చారు. ఆంధ్రప్రదేశ్ ఎకానమీ సంబంధించి బడ్జెట్ వనరులు -పరిమితులు, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని షరతులు,ప్రాజెక్ట్ ఆఫ్ ఎక్ స్టటర్నల్ అసిస్టెన్స్ వంటి అంశాలను ప్రత్యేకంగా కొత్తగా చేర్చారు.

పరిశీలన: కొత్త సిలబస్ ప్రకారమే పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు ఇప్పటి నుంచే తమ ప్రిపరేషన శైలి పరంగా వ్యూహాత్మకంగా సన్నద్ధమవ్వాలి. సిలబస్ మొత్తం అవగాహన చేసుకుని పాత సిలబస్ ప్రకారం ఇప్పటి వరకు చదివిన అంశాలు, కొత్త సిలబస్‌లో వాటికి కల్పిస్తున్న వెయిటేజీని గమనించాలి. దీనికి అనుగుణంగా కొత్తసిలబస్‌లో ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిన అంశాలను గుర్తించి వాటి కోసం ప్రత్యేక సమయం కేటాయించాలి. గ్రూప్-1, గ్రూప్ -2 సిలబస్‌లలో 80% అంశాలు ఒకే విధంగా ఉన్నాయి. అభ్యర్థులు గ్రూప్-1 ఓరియంటేషన్‌తో వివరణాత్మక ప్రిపరేషతో ఉంటే గ్రూప్-2 సిలబస్ పై కూడా పట్టుసాధించినట్లవుతుంది.

ఆయా అంశాలను చదివేటప్పుడు వాటిని సమకాలీన అంశాలతోనూ సమన్వయం చేసుకుంటూ వివరణాత్మక విధానంలో ప్రిపరేషన్ సాగిస్తే కోర్ సబ్జెక్ట్ నైపుణ్యంతోపాటు సమకాలీన పరిస్థితుల్లో అన్వయించే నైపుణ్యం లభిస్తుంది.

పరీక్షా విధానం:		
మొదటిదశ: స్రీనింగ్ టెస్ట్		
పేపర్	**అంశం**	**మార్కులు**
ఎ.జనరల్ స్టడీస్‌అండ్‌మెంటల్‌ఎబిలిటీ బి. ఆంధ్రప్రదేశ్ సామాజిక, సాంస్కృతికచరిత్ర, భారతరాజ్యాంగం సి. ఆర్థిక వ్యవస్థప్రణాళకలు		150
రెండోదశ: మెయిన్స్		
పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్‌మెంటల్ ఎబిలిటీ	సెక్షన్-1:ఆంధ్రప్రదేశ్‌లోని సామాజిక, సాంస్కృతికచరిత్ర	150
పేపర్-2	సెక్షన్-2భారతరాజ్యాంగం	150
పేపర్-3	ప్రణాళికలు ఆర్థిక వ్యవస్థ	150
మొత్తం మెయిన్స్ మార్కులు		450


ప్రాధాన్యతలను నిర్ణయించే పద్ధతులు



కాలాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ప్రాధాన్యతను నిర్ణయించవలసిన అవసరం ఉంటుంది. ప్రతిఒక్కరు తాము చేయవలసిన పనులను ప్రాధాన్యతలను బట్టి వర్గీకరించాలి. సామాన్యంగా పనులను నాలుగు విభాగాలుగా వర్గీకరించవచ్చు. అవి అత్యవసరంగా చేయవల సిన పనులు, తప్పక చేయవలసిన పనులు విధి నిర్వహణకు అవసరమయిన పనులు, వీలును బట్టి చేసే పనులు అత్యవసరంగా చేయవలసిన పనులను తప్పక చేయవలసిన పనులను కలిపి అత్యధిక ప్రాధాన్యతగల పనులుగా గుర్తించాలి. మనం ఒకరోజులో 10 పనులు చేయవలసి ఉంటే అందులో రంఎడు మాత్రమే అత్యధిక ప్రాధాన్యతగలవి ఉంటాయి. గణాంకశాస్త్రం మనం చేసేపనులలో 20%అత్యధిక విలువ నిస్తాయని తెలుపుతోంది. అందువల్ల అత్యధిక ప్రాధాన్యత గల రెండు పనులు మనకు దాదాపు 80%ప్రయోజనాన్ని కలుగజేస్తాయి. అందువల్ల ఆ రెండు పనులకు దాదాపు 80%కాలాన్ని వినియోగించవలసి ఉంటుంది. ఆ రెండు పనుల నిర్వహణలో ఎంత మెలకువగా వ్యవహరిస్తే అంత లాభం చేకూరుతుంది. అన్ని పనులను అత్యధిక ప్రాధాన్యత గల పనులుగా వర్గీకరించ కూడదు. చేయవలసిన పనుల పట్టికను తయారు చేసుకొని ఆపనుల నిర్వహణ ద్వారా లభించే ప్రయోజనాన్ని స్థూలంగా అంచనా వేయాలి. ఇట్టి కృషిలో భాగంగా తమ విధులను ప్రాధాన్యతను బట్టి వర్గీకరించు కోవాలి. ప్రతి ఒక్కరు తమ లక్ష్యాలను సాధించటానికి చేపట్టవలసిన విధులను గూర్చి దీర్ఘంగా ఆలోచించి ప్రాధాన్యతను నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు లక్ష్యాలను సాధించటానికి 10 పనులు చేయవలసి ఉంటే వాటిలో రెండు పనుల ద్వారా 80% ప్రయోజ నాన్ని పొందవచ్చు. ఒకసంస్థలో 100 మంది ఉద్యోగస్తులు పనిచేస్తుంటే 20 మంది ఆ సంస్థ కు 80% ప్రయోజనాన్ని చేకూర్చుతారు. అట్లాగే ఒక వస్తువును 100 దుకాణాల్లో పెట్టి అమ్మితే 20 దుకాణాల్లో 80% వస్తువులు అమ్ముడైపోతాయి. ఇదే నిష్పత్తిలో వ్యక్తిగత కార్యక్రమాలు కూడా ఉంటాయి. అందువల్ల ప్రాధాన్యత నిర్ణయించవలసి వచ్చినప్పుడు చేయవలసిన పట్టికను శ్రద్ధతో తయారు చేయాలి. ఆ పట్టికలోని అంశాలను విలువ కట్టాలి. అప్పుడు అత్యధిక ప్రాధాన్యత గల 20% పనులు 80%విలువనిస్తాయి. కాబట్టికాలాన్ని వాటి నిర్వహణకు తగిన విధంగా నిర్ణయించాలి. చేయ వలసిన అన్ని పనులకు కాలాన్ని సమానంగా కేటాయించితే ప్రాధాన్యతగల పనులను అశ్రద్ధ చేసినట్లవుతుంది. ప్రాముఖ్యత లేని పనులకు ఎక్కువ సమయాన్ని ఇస్తాం. అందువల్ల చేయవలసిన పనులను నిర్ణయించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి.

నేషనల్ లా యూనివర్సిటీ- అడ్మిషన్లు

న్యాయశాస్త్రం చాలా ఏళ్ల నుంచి ఉన్నది. కాలంలో మార్పులకు అనుగుణంగా చట్టాలు నియమాలు, నిబంధనలు మార్పులు జరుగుతూ వచ్చాయి. సమాజంలో బలవంతులు బలహీనులను దోచుకోకుండా కాపాడే వ్యవస్థ న్యాయవ్యవస్థ. అలాంటి న్యాయ వ్యవస్థను కెరీర్‌గా ఎంచుకున్న అభ్యర్థు లకు కార్పొరేట కంపెనీలు సైతం భారీవేతనాలతో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి. లా కోర్సులు పేరుపొంది న ఢిల్లీ నేషనల్ లా యూనివర్సిటీ లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలచేసింది. ఇందులో కోర్సులవివరాలు. బిఎల్‌ఎల్‌బి (ఆనర్స్)-80, దీనికాల పరిమితి ఐదేండ్లుంటుంది. ఎల్‌ఎల్‌ఎంలో-80,ఏడాది.పిహెచ్‌డి-08.పిజిడిప్లొమాలు:- అర్బన్ ఎన్విరాన్‌మెంటల్‌లాఅండ్ మేనేజ్‌మెంట్,



టూరిజం అండ్ ఎన్విరాన్ మెంటల్‌లా, సర్టిఫికెట్ అండ్ డిప్లొమా ప్రోగ్రాం ఇన్ కాంపిటీషన్ అండ్ పాలసీఎంపిక: దేశవ్యాప్తంగా నిర్వహించే ఆల్ ఇండియా లా ఎంట్రెన్స్ టెస్ట్(ఎఐఎల్ఇటి) ద్వారా **అర్హత:** బిఎ ఎల్‌ఎల్‌బి (ఆనర్స) పరీక్షకు ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో కనీసం 50%మార్కులతో ఉత్తీర్ణత. పిహెచ్‌డి ప్రోగ్రాంకు ఎల్‌ఎల్‌ఎంలో కనీసం 55% మార్కులతో ఉత్తీర్ణత. **పరీక్షవిధానం:** ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి గంటన్నర. ప్రశ్నాపత్రం ఆంగ్లంలో ఉంటుంది. ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షలో మొత్తం 150 ప్రశ్నలు. 150 మార్కులు. మైనస్ మార్కుల విధానం ఉంది. ఒక తప్పు జవాబుకు 1/4మార్కు కట్ చేస్తారు. ఇంగ్లీష్, జికె, లీగల్ ఆప్టిట్యూడ్,లాజికల్ రీజనింగ్, ఎలిమెంటరీ మాథ్స్‌పై ప్రశ్నలు అడుగుతారు. పరీక్షా కేంద్రం హైదరాబాద్‌లో ఉంది. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఏప్రిల్8, **పరీక్షతేదీ:** మే5 **సమయం:** మధ్యాహ్నం3 నుంచి 4.30 వరకు. **వెబ్‌సైట్:** https://nludelhi.ac.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.co

హాబీలను అభివృద్ధి చేసుకోండి

ప్రతి మనిషిలో అంతో ఇంతో ప్రత్యేకత వుంటుంది. ఆ ప్రత్యేక అలవాట్ల రూపంలో రావచ్చు. విద్య రూపంలో రావచ్చు.ఆఖరికి లేక ఆమెకున్న హాబీ రూపాలలో రావచ్చు. ఇవాళరేపు విద్యార్థునలో పోటీ తీవ్రమైన పోతోంది. మహా అయితే ఎమ్‌సెట్,యం.సి.ఎ,సిఎ వాళ్ళకు తప్ప వేరే వారికి ఉద్యోగావకాశాలు అంతంతమాత్రమే. ఒకవేళ ఉన్నా అవి లక్షలమందికి ఉద్యోగావకాశాలు ఇవ్వలేవు. ఈ నేపథ్యంలో మీరు ఊరికే ఉండకుండా ఏదో ఒక హాబీని (మీకు హాబీ వుంటే) అభివృద్ధి చేసుకుంటే అది జీవితంలో మీకు పరమపద సోపానాన్ని అందచవచ్చు. వకుళ బాగా పాడుతుంది. ఆమె పాటకి కాలేజి ఆడిటోరియంలో చప్పట్లు మారుమ్రోగుతాయి.అలాంటి వకుళ డిగ్రీ కాగానే పెళ్ళి చేసుకుంది. దాంతో ఆమె కమ్మని గొంతు తెరమరుగున పడిపోయింది. కొన్నాళ్ళకు ఆమె భర్త పోయాడు. ఇద్దరు పిల్లలు బ్రతుకు తెరువు కోసం ప్రైవేట్ ఉద్యోగం కోసం బయలుదేరింది. ఎన్నోచోట్ల తిరిగి వేసారిపోయింది. అప్పుడు గుర్తొచ్చింది ఆమెకు తనలో అణగారిపోయిన గాయని వుందని వెంటనే ఆఖరి ప్రయత్నంగా ఓ టివి ఛానల్ వారిని కలుసుకుంది. ఆమె గొంతులోని మార్దవానికి ముగ్ధులై వారు ఆమెకు ఇప్పుడుప్రముఖ గాయిని. వకుళలా మీలో వున్న కళని వెలికి తీసి అభివృద్ధి చేసుకొండి. అది పాట కానీయండీ,డాన్స్ కానీయండి, పెయింటింగ్ కానీయండి. కేవలం కళ ఉండటం గొప్పకాదు. ఆ కళని క్యాష్ చేసుకునే తెలివితేటలు ఉండాలి.

అమరావతి, పోలవరంపై కేంద్ర ఆరోపణలు నిరాధారమేనా?

- అధిగమించిన అడ్డంకులు
- ప్రపంచ రికార్డు సృష్టించిన పోలవరం నిర్మాణం
- పెరిగిన సందర్శకుల తాకిడి

అమరావతి, జనవరి 9, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : కేంద్రం,రాష్ట్రప్రభుత్వాల మధ్య నెలకొన్న రాజకీయ విభేధాలు,వ్యక్తిగత ప్రతిష్ట ఏపి ప్రజలపై ప్రభావం చూపిన తరుణంలో అమరావతి,పోలవరం ప్రాజెక్టుల నిర్మాణాలే జరగడం లేదని కేంద్రం చేస్తున్న ఆరోపణలు తుస్సుమన్నాయనేది తేలింది.సాక్షాత్ ప్రధాని మోదీ,హోంమం త్రి రాజ్‌నాథ్‌లు పోలవరంపై ఆరోపణలు,రాజధాని నిర్మాణంలో అమరావతిలో ఒక ఇటుక కూడా పెట్టకుండా నిధులకోసం ఏపి ప్రభుత్వం ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.అయితే ఏపి ప్రభుత్వం ఆరెండు ప్రాజెక్టుల నిర్మాణాలు శరవేగంతో చేపట్టి ఏపి ప్రజలకు కళ్ళారా పనులను చూపడంతో కేంద్ర ఆరోపణలు నిరాధారమేనని ఏపి ప్రజలు నిర్థారణకు వచ్చారు.కేంద్రం అరకొర నిధులిచ్చి ,ఏపిపై బురద చల్లే ప్రయత్నాన్ని ఏపి తిప్పికొట్టిందని చెప్పవచ్చును.కేంద్ర ఆరోపణలు అధిగమించి ఏపి ప్రభుత్వమే ఆర్థికవనరులను సమకూర్చుకొనింది.రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.1,09,023కోట్లు అంచనాలతో పనులను ప్రారంభించి ప్రస్తుతం రూ.39,875 కోట్లు కేటాయించారు.అయితే కేంద్రం కేవలం రూ.2,500కోట్లు కేటాయించి ఆ నిధుల్లో రూ.1000కోట్లు గుంటూరు,విజయవాడ డ్రైయిన్లకు కేటాయించగా కేవలం రూ.1500కోట్లతో అమరావతి నిర్మాణం జరగాలంటే కేంద్రం ఆరోపిస్తున్నట్లు ఆ రూ.1500కోట్లు ఇటుకలకే సరిపడదనేది జగమెరిగిన సత్యం.అలాగే 1375ఎకరాల్లో ప్రభుత్వ భవనాల పనులు చివరిదశలో ఉన్నాయి.అయితే కేంద్రహోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అమరావతి నిర్మాణంలో ఒక ఇటుక కూడా పేర్చలేదంటున్నారు. ప్రపంచంలోనే ఎత్తైన సచివాలయాన్ని 41ఎకరాల్లో ఐదు టవర్లతో నిర్మాణం మొదలుపెట్టి ర్యాఫ్ట్ ఫౌండేషన్‌తో శంకుస్థాపన చేసి శరవేగంతో



నిర్మాణపనులు చేపట్టారు.అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయానికోస్తే కొన్ని దశాబ్దాల కాలం నుంచి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నోచుకోవడం లేదు.రాష్ట్ర విభజన చట్టం మేరకు రాష్ట్ర విభజనలో అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుహోదా ప్రకటించింది.బిజెపి పాలనలోనికి వచ్చిన అనంతరం బిజెపితో టిడిపి పొత్తు కొనసాగింపుతో ప్రాజెక్టుపై ఏపి ప్రజలతోపాటు తెలుగుదేశం ప్రభుత్వం కోటి ఆశలు పెట్టుకొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు ఏపికి జీవనాడిగా ప్రకటిస్తూ తన మానసపుత్రిక కలలను కన్నారు.ఆ కలల సాకారం కోసం బాబు తపన అంతా ఇంతా కాదు.2014నుంచి ఈప్రాజెక్టు నిర్మాణం కోసం ////////////22222//////////// రూ.10,227.92కోట్లు అంచనాతో ప్రారంభమై నేటికి రూ.15,363.79కోట్లు ఖర్చుచేశారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యేఖర్చు మొత్తం కేంద్రమే భరించాలి.అయితే కేంద్రం ఇంతవరకు రూ.6,727.26కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. బాబు పట్టుబట్టి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వమే తన సొంత నిధులు ఖర్చుచేసి సకాలంలో నిర్మాణం పూర్తి 2019 ఖరీఫ్ సీజన్‌లో పంటలకు నీళ్ళు ఇచ్చే దిశగా చర్యలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిన నిధులు కేంద్రాన్ని కోరుతుంటే కేంద్రం కుంటిసాకులతో యూసీలపై రాద్ధాంతం చేస్తూ కేంద్రంనుంచి తనిఖీ బృందాలను పంపుతూ కాలయాపన చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణం సకాలంలో పూర్తిచేస్తే కేంద్రానికి పేరురాదని రాష్ట్ర ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమం చేపట్టిందని ఆరోపణలున్నాయి.ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దాదాపు 65శాతం పనులను పూర్తిచేశారు.ఈ ప్రాజెక్టుపై కూడా కేంద్రం బురదచల్లే కార్యక్రమంలో ఉండగా స్పిల్‌చానల్లో రికార్డుస్థాయి కాంక్రీటు పనులను సోమవారం ఉదయం పూర్తిచేసి ప్రపంచ రికార్డులు బద్దలుకొట్టి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సృష్టించడంతో కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు మింగుడుపడడం లేదు.మొత్తంమీద వరల్డ్ రికార్డుతో ప్రజల్లో బాబు కష్టానికి పేరు ప్రఖ్యాతలు గడించాయి.ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇప్పటికే కేంద్రసంస్థ సీబీఐపీ ఆవార్డు లభించింది. రాష్ట్రంలో నీటి నిర్వహణపై అవార్డులు లభించాయి.బాబు హాయాంలో రాష్ట్రవ్యాప్తంగా 62ప్రాధాన్యత గల ప్రాజెక్టు నిర్మాణాలను పూర్తి చేయనున్నారు.ముఖ్యంగా పట్టిసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును గడువులోపే పూర్తిచేసి గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి రాయలసీమకు నీరు ఇచ్చారు.మొత్తంమీద నూతన రాష్ట్రంలో ఆర్థికకష్టాలు బాబు ప్రభుత్వాన్ని వెంటాడిన స్వదేశీ,విదేశాల్లోని బ్యాంకులను ఆశ్రయించి అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీఠవేసి లక్ష్యాన్ని చేరుకునే విధంగా బాబు తీసుకొన్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి.పోలవరం,అమరావతి నిర్మాణాలు ప్రజలకు కళ్ళారా కన్పిస్తుండడంతో కేంద్రం,ప్రతిపక్షాలు ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితులు మచ్చుకైన కన్పించకపోవడంతో బాబుకు శ్రీరామరక్షగా నిలిచాయని చెప్పవచ్చును.తెలుగుదేశం పార్టీ శ్రేణులలో కొంత ఉత్సాహం నింపింది.

మారని ప్రవాస బతుకులు

జగిత్యాల జనవరి 9, ప్రభాతవార్త: సంవత్సరాలు గడిచిన గల్ఫ్‌లో ప్రవాస బారతీయుల బతుకులు మారకపోవడంతో పాటు, ఇప్పటికి గల్ఫ్‌లో కార్మికుల మోసపోతున్న ప్రభత్వాలు మాత్రం ప్రవాస భారతీయులపై చిన్న చూపు చూస్తుంది.గత కొని న్న సంవత్సరాలుగా జనవరి 9 తేది జరుగుతున్న ఈ ప్రవాసి భారత్ దివాస్ దినోత్సవంగా కేంద్ర ప్రభుత ్వ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నారు. ఇప్పటికి గల్ఫ్ కార్మికుడు లోపల ఏడుస్తూ బయటకి చిరునవ్వు నవ్వుతూ జరుపుకోవడమే తప్ప గల్ఫ్ నందు దుర్బలమైన జీవితాలు అనుభవిస్తున్నారు. వలస కార్మికులు మరియు ఎన్నారైల కోసం సమగ్ర విధి విధానలతో కూడుకున్న ప్రత్యేక చట్టం తేవాలి. దేశ, రాష్ట్రాలలో సామాజిక, ఆర్థిక పరిస్థితి అతి దారుణంగా దెబ్బతిని, ప్రజల బతుకు చిధ్రం కాగా, తదనంతర పరిణామాల వల్ల గ్రామీణ ప్రాంతాల యువకులు బతుకు దెరువు కోసం, ఉపాది కోసం గల్ఫ్ దేశాలకు వలస పోవాల్సి వస్తుంది.

అగత్యం ఏర్పడ్డ విషయం తెలిసిందే. ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం. దాదాపు 10 నుంచి 12 లక్షల మంది గల్ఫ్‌కో ఆపరేషన్ కౌన్సిల్ (జీసిసి) దేశాలకు వలస పోతున్నారని స్పష్టమవుతోంది. వీరిలో మహిళలు కూడా ఉండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వలస పోతున్న కార్మికుల ద్వారా ప్రతి నెల దాదాపు 1500 కోట్ల విదేశీమారకం వస్తోంది. వలస కార్మికుల ద్వారా ఇంత భారీ మొత్తంలో ఒక రాష్ట్రానికి ఆదాయం వస్తోంటే తిరిగి ఆ కార్మికుల కుటుంబాలకు తక్ గల్ఫ్ దేశాలలో 27500 కార్మికులు నాలుగు ఎండ్లలో చనిపోయినారు. దురదృష్టవశాత్తు ఏ ప్రభుత్వం ఏ ఒక్క కార్మికుడి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా రాలేదు. మానిఫెస్టోలో పొందుపర్చిన గల్ఫ్ కార్మికులకోసం 500 కోట్లరూపాయల నిధి, అలాగే చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా, అనారోగ్యంతో తిరిగొచ్చిన కార్మికులకు తగిన పునరావాసం, మరియు ఉపాధి, వలస కార్మికులకు తగిన సామాజిక భద్రత, సరికొత్త ఎన్నారై పాలసీ వెంటనే అమలు చేయాలి. బధలను మరిచపోవడం చాలా దారుణమైన విషయం.

రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభత్వ పతకాల్లో అవకాశం కల్పించాలి గంగుల మురళీధర్‌రెడ్డి, ప్రవాస బారతీయుడు గల్ఫ్‌లో ఉన్నవారి భర్తలు లేదా తండ్రులు లేదా పిల్లలు గల్ఫ్‌లో పనిచేస్తున్నరన్న కారణంతో వారి కుటుంబాలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సరుకులు సైతం ఇవడంలేదు. రేషన్ కార్డులను, రైతు బంధు ఇవ్వాలి. ఎంతో మంది భవిష్యత్తును ఉజ్వలంగా మారే చ ఒక మహత్తర సమగ్రపాలసీ తీసుకురావాలి.

ఎన్నారై మరియు గల్ఫ్ కార్మికుల వెల్ఫేర్ కోసం ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీ ద్వారా చేసి, దానికోసం బడ్జెట్ రూపొందించాలి. గల్ఫ్‌కు పోతున్న కార్మికులకు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం లేదా బ్యాంకురుణాలు మంజూరు చేయించాలి. అదేవిధంగా తిరిగి వస్తున్న వారికి ఉద్యోగ ఉపాధి, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి. కార్మికలను గల్ఫ్ దేశాలకు పంపించే సమయంలో దళారులు, బ్రోకర్లు, అక్రమాలకు పాల్పడకుండా నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర ్యంలో కఠినమైన ప్రత్యేక చట్టాలు తేవాలి. వలస వెళ్ళిన కార్మికులకు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రమాదభీమా, ఆరోగ్యభీమా కాల్పించాలి. గల్ఫ్ భాషా సంస్కృతిలపై అవగాహన కల్పించి ముఖ్యంగా అరబిక్ మరియు అంగ్ల భాషల్లో ప్రావీణ్య సంపాదించే విధంగా చర్యలు తీసుకోవాలి, గల్ఫ్ వెళ్లే ప్రతి కార్మికుల వివరాలు నమోదు చేసి వారి బాగోగులు నిరంతరం పరిశీలించాలి. గల్ఫ్ బాదితులని ఆదుకోవాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్లు



కళ్యాణదుర్గం, జనవరి 9 ప్రభాతవార్త
ప్రజలే దేవుళ్లని-సమాజమే దేవాలయమని, ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామని, పేదరిక నిర్మూలనే ధ్యేయమని, అందరికీ నివేశన స్థలాలు మంజూరు చేసి, ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించడమే తమ లక్ష్యమని వేదికపై ఉపన్యాసాలు ఇచ్చే అధికారపార్టీ పాలకులు పేదలకు నాలుగున్నర సంవత్సరాల పాలన ముగుస్తున్నా, మరికొన్ని మాసాల్లో ఎన్నికలు ముంచుకొస్తుంటే ఇళ్లపట్టాలు కూడా మంజూరు చేయక పోవడంతో పదిరోజుల క్రితం ముస్లిం శ్మశాన వాటికి సమీపంలోని కొండగుట్టల్లో పట్టణంలోని వందలాది మంది నిరుపేదలు తాతా ్కలికంగా గుడ్డపీసులతో కొట్టాలు వేసుకుని తమకు పట్టాలు మంజూరు చేయాలని అంధోళన చేస్తున్న వైనం కళ్యాణదుర్గం కమున్సిపాలిటీలో చోటు చేసుకుంది. అందరికీ ఇళ్లు ఇస్తున్నామని, స్థలం ఉన్నవారు వెంటనే ఇల్లు నిర్మించుకోవచ్చని ప్రభుత్వం ప్రచారం చేస్తుంటే గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు ఉన్న ఇల్లును పీకేసి కొత్త ఇంటిని నిర్మించుకునేందుకు తాపత్రయపడాల్సిన దుస్థితి. ఇల్లు, స్థలం లేని నిరుపేదల ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో తెగించి కొండలను అక్రమిస్తున్నారు. అక్కడ పాములొచ్చినా, అడవి జంతువులు వస్తాయన్న భయం ఉన్నా నివాసాల కోసం తాపత్రయపడుతున్నారు.రోడ్లు, వీధిదీపాలు,మంచినీటి సౌకర ్యంలాంటివి ఏమీ లేకున్నా ముళ్లకంపల మధ్యనే అవస్థలు పడేందుకు సిద్దం అవుతున్నారు.శ్మశానాలను కూడా లెక్కచేయకుండా గూడు కోసం పడుతున్న పేదల ఇంటి అగచాట్లకు ఈ పరిస్థితి అద్దం పడుతోంది. ఇదిలా ఉంటే కళ్యాణదుర్గం పట్టణం చుట్టూ రింగురోడ్డు వేయటంతో ఊరి చివరన భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయి. అక్రమార్కులు ఊరి చుట్టూ సుమారు 40-50 లేఅవుట్లు వేసి, ఒక సెంటు భూమి రూ.4లక్షల నుండి రూ.10లక్షల వరకూ ఎలాంటి ప్రభుత్వ, మున్సిపాలిటీ అనుమతులు తీసుకోకుండానే భూదందా సాగిస్తున్నారు. వాస్తవానికి నిబంధనల మేరకు ఏ లే అవుట్ వేసినా నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌గా రెవెన్యూ అధికారులతో మార్పిడి చేసుకుని టౌన్ ప్లానింగ్ అనుమతి తీసుకుని ప్రతి లే అవుట్‌లోనూ ప్రజా ప్రయోజనాల కోసం పదిశాతం భూమిని మున్సిపాలిటీకి రిజిస్టర్ చేయించాల్సి ఉంటుంది. అయితే ఇలాంటి నిభంధనలు ఏవీ పాటించకుండా మున్సిపాలిటీకి కనీసం ఒక సెంటు భూమి కూడా ఇవ్వఉండా ఇష్టారాజ్యంగా అనుమతలు లేని లే-అవుట్లలో అక్రమంగా భూ దందా విక్రయాలు బహిరంగంగానే సాగిస్తున్నారు. మున్సిపాలిటీలో కమీషనర్‌గాని, టౌన్ ప్లానింగ్ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినా వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ చైర్మన్ చర్యలు తీసుకోవాలని వత్తిడి తెచ్చినా, పాలక వర్గ సమావేశాల్లో తీర్మానాలు చేసినా అవేవీ అచరణకు నోచుకోవడం లేదన్న విమర్శలు సాగుతున్నాయి. అధికారపార్టీ నాయకులు కూడా భూదందా అక్రమార్కులకు అండదండగా ఉన్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ లే-అవుట్ల భూ దందా ఇలా ఉంటే స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ వెనుకభాగంలో కరణాలు రెవెన్యూశాఖలో పనిచేసిన ల్యాండ్‌లార్డ్స్ సర్వే నెంబర్ : 359లో రెండున్న ఎకరాల భూమిని సుమారు మూడు దశాబ్దాల క్రితమే ల్యాండ్ సీలింగ్‌లో ప్రభుత్వానికి అప్పగించారు. ప్రభుత్వానికి చెందాల్సిన భూమిని అడిగేవారు లేరని, రికార్డులు తయారు చేసే కరణాలుగా అన్నీ తమ వద్దనే ఉన్నాయని గుట్టు చప్పుడు కాకుండా అప్పట్లో కొందరు రెవెన్యూ అధికారులను ప్రలోభపెట్టి రికార్డులు తారుమారు చేసినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ భూమిని పేదలకు పట్టాలుగా ఇచ్చేందుకు స్థానిక మున్సిపాలిటీలో పాలకవర్గం తీర్మానం కూడా చేసింది.అయితే మాత్రమేమి, నేడు కోట్లకు

ఒకే సీటులో తిష్ట: అక్రమాల పుట్ట

శ్రీ కాళహస్తీ జనవరి 9, ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏళ్ళ తరబడి సిబ్బంది ఒకే సీటులో ఉండటంతో రక రకాల మోసాలు, అవకతవకలకు పాల్పడుతున్నారు. ఎవరికి ఎక్కడ ప్రమోషన్ వచ్చినా సీట్లు మాత్రం మారవు. ఇదే నేడు అవినితి అవకతవకలకు పెద్ద పీట వేసిందని చెప్పవచ్చు. అంతేకాక ఇక్కడి ఆలయంలోని సిబ్బందిని బదిలి చేస్తే ఇతర దేవాలయాలకు వెళ్ళరు.అక్కడ చేరరు. పని చేయరు. ఇదో జాగిరులా మారింది. అధికారులు కూడా బాధ్యతలు చేపట్టిన తరువాత సిబ్బందిన బదిలిలీలకు పూను కోరు. కారణం రాజకీయ వత్తిడులు. ఇక ఇక్కడి ఆలయం ప్రత్యేకత మరోకటి. ఇక్కడ పని చేసే ఉద్యోగుల బాధ్యతల నిర్వహణ ఎలా ఉంటుందంటే అవుట్ సోర్సింగ్, తాత్కాలిక ఉ ద్యోగులు పరిపాలన చేస్తుంటారు. రెగ్యూలర్ ఉద్యోగులు 'టచ్‌మీ నాట్'లా ఉంటారు. కారణం ఇక్కడకు వచ్చే ఇఒలు అసలు ఉద్యోగుల కన్నా కొసరు ఉద్యోగులకే పెద్ద పీట వేస్తారు.ఈ వాతావరణం మారే వరకు ప్రయోజనం లేదనే అభిప్రాయం ఉంది.)రెగ్యూలర్ ఉద్యోగులకు బాధ్యతలెప్పుడు?శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిపాలన తీరే ప్రత్యేకంగా ఉంటుంది. రెగ్యూలర్ ఉద్యోగులు చొక్కా నలగకుండా విధులునిర్వహిస్తుంటారు. తాత్కాలిక ఉద్యోగులు, పొరుగుసేవకులే ఇక్కడ రాజ్యమేలుతుంటారు. ఏ సీటులో చూసినా తాత్కాలిక ఉద్యోగులు ఏళ్ళ తరబడి కూర్చొని చక్రం తిప్పుతుం టారు.కానీ ఎందుకో ఇక్కడ పని చేసే ఇఒలు 'బదిలీలంటే భయప డతారు.'కారణం ఇక్కడి ఉద్యోగుల బదిలీలకు సంబం ధించిన ఫైల్‌ను తాకితే రాజకీయ వత్తిడులతో ఇబ్బందు ఎదుర్కొ వాల్సి వస్తుంది. గతంలో ఇక్కడ పని చేసిన ఒఎతే రామచంద్రారెడ్డి, రామిరె డ్డి,డి. భ్రమరా ంబలు ఎందుకో పరిపాలనలో దిట్టలని పేరు సంపాదించుకున్నా అంతర్గత బదిలీల్లో ఏ కొందరికి సంబం ధించే నిర్ణయం తీసుకు న్నారు తప్ప ఎవరు ఏ సీటులో పని చేస్తున్నారు. వారిని ఎందుకు బదిలి చేయరాదనే దిశగా చర్యలు తీసుకోలేదు. కొందరు రెగ్యూలర్ ఉద్యోగులు ఏళ్ళ తరబడి జనానికి సంబంధించిన సీటులో లేకుండా ఉన్నారు. ఆ సీట్లలో తాత్కాలిక పొరుగు ఉద్యోగులు పని చేస్తున్నారు. మరి వారిని ఎందురు ఇఒలు మార్చరో ఆ ముక్కంటీశునికే ఎరుక. ఇప్పటికీ రెగ్యూలర్ ఉద్యోగులు బాధ్యతలేని సీట్లులో పని చేస్తున్నారు.కానీ ఎందుకో వారిని గురించి పట్టించుకోరు. రెగ్యూలర్ ఉద్యోగులు కూడా కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు 'వసూళ్ళు' చేసి సంతృస్తి పరచలేమంటూ ఎక్కడో ఒక చోట ఉద్యోగమంటూ కాలం గడుపుతున్నారు. సమర్థులైన ఉద్యోగులు మరుగునపడి ఉండగా పొరుగు సేవకులు రాజ్యమేలుతున్నారు.

అవకతవకలకు దీర్ఘకాలిక సీట్లే కారణం:
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉద్యోగులకు పదోన్నతులు వచ్చినా సీటు మారదు. బదిలీలుండవు. ఒక్కొక్కరు ఒక్కొక్క సీట్లులో ఏళ్ళ తరబడి బైఠాయించారు. కానీ వారికి బదిలీలు వంట పట్టవు. ప్రస్తుతం వివాదాలకు కీలకంగా మారిన ఎఇఒ మూడు నెలల క్రితం వరకు సూపరింటెండెంట్‌గా బాధ్యతలు వహించిన సీటులోనే ఎఇఒగా ప్రమోషన్ వచ్చినా అక్కడే ఉన్నారు. ఇలా ఉండటం వల్ల అవకతవకలకు అవకాశంకల్గుతుంది. ఇక కీలకమైన స్టోర్స్ పర్యవేక్షణ కూడా ఒకరే చూటడం వల్ల అక్కడ కాంట్రక్టర్లతో చేతులు కలిపే ప్రమాదం లేకపోలేదు. సూపరింటెండెంట్‌లకు బదిలీలు ఉండవు. ఎవరు ఎక్కడుంటే అక్కడే అన్నట్లు మారింది. ఇక పిఆర్‌ఓ వ్యవస్థ మరో కుంభకోణం. ఇక్కడ కూడా బదిలీలు ఎంతో అవసరం. దేవాలయంలోని రాహుకేతుదోష నివారణ పూజా మండపాల వద్ద కోరుకుంటారు. ఇక్కడ రెగ్యూలర్ ఉద్యోగులు ఉద్యోగం చేయరు.కేవలం పొరుగుసేవకులే. ఇక్కడ వసూళ్ళు ఘనంగా ఉంటాయి. ఆలయంలో కూడా ఓ ప్రధానార్చకులు వసూళ్ళకు పునాదిగా మారి అందరికి పంచుతున్నట్లు పట్టణంలో గుప్పు మంటుంది. ఇలా ఎవరికి వారు రోజు వారి ఆదాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. కారణం ఒకే సీటులో ఏళ్ళ తరబడి తిష్టవేయటంతో పరిస్థితి చేజారుతుంది. ఇక్కడ అవకతవకలకు పాల్పడినా పోలీసు కేసులున్నా పట్టించుకునే దిక్కులేదు. ఇప్పటికైనా ఇఒ స్పందించి కీలకమైన శాఖల్లో సీట్లలో రెగ్యూలర్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగిస్తే కొంత వరకు పరిపాలన కుదుట పడుతుంది. అధికారి స్వతంత్రంగా పని చేయాలంటే పరిపాలనలో రాజకీయ జోక్యం ఉండరాదు. ఎవరైనా ఒక్కరిని సీటు మార్చితే ఇక రచ్చ రచ్చే. ఈ విధానాలు మారనంత కాలం దేవాదాయశాఖ పరిపాలన కుదుటపడదన్నది వాస్తవం.


పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త:రాష్ట్రంలో మార్కెట్ ధరలు తగ్గుతున్నందున రైతుల నుండి కనీస మద్దతు ధరలకు పత్తిని కొనాలని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారథి ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులు, మార్కెట్‌యార్డుల్లో పత్తి కొనుగోళ్లను వేగవంతం చేయాలని సిసిఐ అధికారులకు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో నుండి ఆయన మంగళవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లపై ప్రతీ రోజూ సమీక్షించుకుని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సిసిఐ కొనుగోళ్లలో రైతులకు చెల్లింపుల విషయంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాల నందు రైతులకు చెల్లింపుల విషయంలో పది రోజులకు పైగా తీవ్ర జాప్యం అవుతోందని, ఇది ఎంత మాత్రం సమర్థనీయం కాదన్నారు. దీంతో అ కేంద్రంలోని పత్తి కొనుగోలు అధికారిని మార్చాల్సిందిగా ఆదేశించారు. రాష్ట్రంలోని ఏ కొనుగోలు కేంద్రంలోనైనా పత్తి సేకరించిన 72 గంటల్లో రైతులకు వాటి తాలూకా సొమ్మును చెల్లించాలని తేల్చిచెప్పారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లోనూ వారానికి ఆరు రోజులు పత్తిని కొనుగోలు చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లోనూ మార్కెటింగ్ శాఖ సాఫ్ట్‌వేర్ ద్వారానే పత్తి కొనుగోలు



జరుగుతున్నప్పటికీ, మార్కెటింగ్, సిసిఐ అధికారులు డిజిటల్ సంతకం చేయడానికి మాత్రమే పరిమితం కావడం సరికాదన్నారు. ఇక నుండి అన్ని కొనుగోలు కేంద్రాల నందు సిసిఐకు రైతుల కొనుగోలు వివరాలను ఆన్‌లైన్ ద్వారానే పంపి తద్వారా చెల్లింపులు చేపట్టాలని ఆదేశించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో ఈనెల 9వ తేదీ నుండి కందుల కొనుగోళ్లను ప్రారంభించాలని చెప్పారు. దీనికి సంబంధించి పత్రికా ప్రకటన జారీ చేయాలని మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించారు. రైతులు కందులు అమ్మేందుకు కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చే సమయంలో పట్టాదార్ పాస్‌పుస్తకాలు, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతి, వ్యవసాయ శాఖ అధికారి వద్ద ధృవీకరించుకుని తెచ్చే విధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన కందులను గోదాముల వద్ద దించుకుని రశీదు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి అమ్మకం మొత్తాన్ని వెంటనే చెల్లించాలని తెలిపారు. కందుల కొనుగోళ్లలో గతంలో జరిగిన పొరపాట్లు మరల జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. రైతుల పేరుతో ఇతరులు కందులు అమ్మకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మరోపక్క రాష్ట్రంలో ఈ సర్వీసెస్ విధానం ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, ఆడ్తీదారు లైసెన్స్, ఆన్‌లైన్ పర్మిట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు ఆయన వివరించారు. గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్లు, కొనుగోలు కేంద్రాలకు ఆన్‌లైన్ లైసెన్స్‌లను మార్చి 31 నుండి జారీ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మార్కెట్ కమిటీలు, వాటి ఆదాయం కోసం జారీ చేసే ఈ రశీదు విధానాన్ని 22 కమిటీలు సాధించాయన్నారు. రాష్ట్రంలోని మిగిలిన మార్కెట్ కమిటీలు ఫిబ్రవరి నాటికి ఈ రశీదు విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సర్వీసెస్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని లేకుంటే సంబంధిత కార్యదర్శులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా 2018-19 నాటికి సిసిఐ ఇప్పటి వరకూ 731 కోట్ల రూపాయల విలువైన 1,34,805 టన్నుల పత్తిని 54,512 మంది రైతుల నుండి కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేసినట్లు మార్కెటింగ్ డైరక్టర్ జి లక్ష్మీబాయి తెలిపారు. ఇప్పటి వరకూ రైతులకు 567 కోట్ల రూపాయలను చెల్లించినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రంలో 146 కందుల కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటి వరకూ 19 కేంద్రాల ద్వారా 17,017 టన్నుల కందులను కొనుగోలు చేసినట్లు మార్క్‌ఫెడ్ ఎండి వి భాస్కరాచారి వెల్లడించారు. వీటి విఉల 96.65 కోట్ల రూపాయలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్, సిసిఐ, మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలకు స్ప్రింక్లర్లు ,19 లక్షలు స్వాహా



ఒబులవారిపల్లె,జనవరి 9 ప్రభాతవార్త: చినిగిపోయిన పాత పట్ట పిచ్చిమొక్కలు అనుకుంటే పప్పులో కాలు వేసినట్లే 19 లక్షలు మింగిన పట్ట పిచ్చిమొక్కలను కప్పుకొని ప్రజలను మెప్పిస్తున్న 19 లక్షలు మింగిన అధికారుల వైనమిది. మంగంపేట బెరైటీస్ గనుల్లో తవ్వేకొద్ది అవినీతిలు బయట పడుతున్నాయి. గత రెండేళ్ల క్రితం పచ్చిగడ్డి పెంచేందుకు కేర్‌మ్యాట్ పేరుతో రూ.19 లక్షలు పట్ట కింద దాచిన వైనం గడ్డి మొలవకపోవడంతో పట్టతాలా ఎండిపోయి చిరిగిపోయి అవినీతి బయట పడింది. దీన్ని దాచేందుకు ప్రజలను మబ్బుపెట్టేందుకు ఏపీఎండీసీ సంస్థ పాపిష్ఠి అధికారులు పిచ్చిమొక్కలకు నీరు పట్టి దానికోసంగా స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసి ఈ ప్రాంతం ప్రజలను నమ్మించి మోసం చేసి కార్పొరేషన్ నిధులను దాదాపు 19 లక్షలు కేర్ మ్యాట్ పేరుతో మింగేయడాలు చూసి ప్రజలు అబ్బో అని ఆశ్చర్యానికి గురికాక తప్పలేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇతరశాఖలు ఉపయోగించుకొన్నాయో లేదో కాని ప్రతిశాఖ పథకాలను ఏపీఎండిసి యాజమాన్యం వెలుగులోకి తెచ్చి నిలువునా నిధులు మింగడంలో తిమింగలాలు కూడా వీరికి సాటి రాదని మంగంపేట వాసులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. 2006లో ఎంఒఎఫ్ అండ్ సిసి పథకాన్ని అటవీశాఖ ప్రవేశపెట్టింది. అయితే ప్రభుత్వం అటవీశాఖ ప్రాంతాల్లో వాతావరణ మార్పు కోసం అటవీశాఖ అధికారులు చేయాల్సిన పనులను ఏపీఎండిసి యాజమాన్యం చేసేందుకు కంకణం కట్టుకొంది. దీనికిగాను 2017 మేలో మంగంపేట ప్రాంతంలో ప్రజాబిప్రాయ సేకరణ కోసం సంస్థ యాజమాన్యం గ్రామస్తులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సమయంలో ఇక్కడ పచ్చదనాన్ని చూపేందుకు వైఎస్‌ఆర్ డంప్‌పైన దుమ్ము లేయకుండా డంప్ దిగజారకుండా ఉండడమేగాకుండా ఈ వాతావరణ మార్పు పేరుతో కేర్‌మ్యాట్ వేసి అందులో నుంచి అందమైన గడ్డి వస్తుందన్న ఆలోచనలతో కార్పొరేషన్‌కు సంబంధించిన దాదాపు రూ.19 లక్షల నిధులను మట్టిపై పరిచి దానిపై పట్ట కప్పడం చేశారు. అయితే రెండేళ్లు కావస్తున్నా ఇంతవరకు గ్రాసం వెలికి వచ్చిన దాఖలాలు లేవు. పూర్తిస్థాయిలో గడ్డి మొలవకపోవడం కాకుండా ప్రజలను మెప్పించేందుకు మట్టి కుప్పకు కప్పిన పట్ట కూడా తెదులు పట్టిపోయే పరిస్థితి వచ్చింది. అందులో గ్రాసం బదులు పిచ్చిమొక్కలు అయితే అడవిలా మొలకెత్తాయి. ఇప్పటికి కూడా పిచ్చిమొక్కలను తొలగిస్తే తెదులు పట్టిన పట్ట ఎక్కడ ప్రజలకు కనపడి రూ.19 లక్షల అవినీతి బయట పడుతుందోనని అక్కడ ఏదో ఉన్నట్లు అది ప్రజలకు ఉపయోగపడినట్లు దాని వల్ల వాతావరణంలో మార్పు వచ్చినట్లు ప్రజలను నమ్మించి పిచ్చిమొక్కలకు నీళ్లు పడుతున్న వైనం చూస్తుంటే మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టు ప్రాంతంలో చేపట్టే అవినీతి పనులు రోజుకొకటి చొప్పున తవ్వకాల్లో ముగ్గురాయి బయట పడినట్లు లక్షల్లో, కోట్లల్లో అవినీతి బయట పడుతున్నాయని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధితశాఖ అధికారులను వివరణ కోరగా అక్కడ గడ్డి మొలవలేదని దానికి ప్రత్యామ్నాయం చూస్తున్నామని సమాధానం ఇస్తున్నారు.

తల్లి లేని లోటును తీర్చిన కౌసల్యమ్మ

కుటుంబ వ్యవస్థ ఉన్నతమైనది: ఉప రాష్ట్రపతి

వెంకటాచలం, జనవరి 9, ప్రభాతవార్త: చిన్నతనంలోనే తల్లి ప్రేమను కోల్పోయిన నాకు ఎలాంటి లోటు లేకుండా తల్లివల్లే హక్కున చేర్చుకుని పెంచి పోషించారని ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలిపారు. వెంకటాచలం మండలంలోని కసుమూరు పంచాయతీ శ్రీరామపురం గ్రామంలో బుధవారం అల్లూరు కౌసల్యమ్మ దిశదిన కార్యక్రమంలో వెంకయ్యనాయుడు హాజరైయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో కుటుంబ వ్యవస్థకు మంచి ప్రాముఖ్యం ఉందని, కుటుంబ వ్యవస్థలో ఉన్న మధుర్యాం వేల కట్టలేనిదన్నారు. తాను ప్రపంచ దేశాన్ని లోతుగా పరిశిలించనని, అతి కొద్ది మంది మాత్రమే కౌసల్యమ్మలంటి వారు ఉంటారన్నారు. అదర్శమైన మాతృమూర్తి కుటుంబ పెద్ద ఎలా ఉండాలో అమె ఆదర్శమన్నారు. ఎమర్జెన్సీ రోజుల్లో తాను జైలులో ఉంటే తన కుటుంబాన్ని ఎలాంటి లోటు లేకుండా బాగాచూసుకున్నారన్నారు. తన ఎదుగుదల అభివృద్ధి అన్నిస్థాయిల్లో ఆమె పాత్ర ఉందన్నారు. ఆమెపంచిన ప్రేమమరిచిపోలేనంటూ వెంకయ్యనాయుడు ఉద్విగ్నభరితంగా చెప్పారు. తన జీవిత చరిత్ర రాస్తే అందులో కౌసల్యమ్మ పేరు ఉంటుందని ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. 2019 ఎన్నికల తరువాత రాజకీయాలకు శాశ్వతంగా స్వస్తిచెప్పి స్వర్ణభారత్ ట్రస్ట్‌ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో ఉన్నని అనుకుని తప్పని పరిస్థితిలో తానను ఉప రాష్ట్రపతి అయ్యానన్నారు. ఆ పదవి తాను కోరుకోలేదని స్పష్టంచేశారు. సంతాప సభలో ఉపరాష్ట్రపతి సతీమణీ ఉషమ్మ, కుమారుడు హర్షవర్ధన్, కోడళ్లు రాధామ్మ, కుమార్తె దీపా వెంకట్, అల్లుడు వెంకట్ తదితరులు కౌసల్యమ్మకు నివాళ్లుర్పించారు.



బుధవారం శ్రీరామపురం గ్రామస్తులతో మాట్లాడుతున్న ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

కౌసల్యమ్మకు పలువురు నివాళులు

అల్లూరు కౌసల్యమ్మకు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, పలువరు రాజకీయా ప్రముఖులు నివాళులు అర్పించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జానార్ధన్, టిటిడి మాజీ ఛైర్మన్ కనుమూరి బాపిరాజు, విశాఖపట్నం ఎంపి హరిబాబు, భాజపా నాయకులు కిషాన్‌రెడ్డి, కిషోర్ రత్నం విద్యా సంస్థల అధినేత కృష్ణ కిషోర్, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మమ్మనాయుడు, బొల్లినేని కృష్ణయ్య, యార్లగడ్డ లక్ష్మిప్రసాద్, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, జిల్లా ఎస్పీ ఐశ్వర్య రస్తోగి తదితరులు నివాళ్లుర్పించారు.

మోడీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

- ఢిల్లీలో చంద్రబాబుకు అందరూ సహకరిసున్నారు
- పోలీసులకు అందరూ సమానమే... లా అండ్ ఆర్డర్ ముఖ్యం
- సిఎం సమస్యను చక్కబెడతారు: మంత్రి చినరాజప్ప



మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి చినరాజప్ప

కర్నూలు టౌన్, జనవరి 9, ప్రభాతవార్త: కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారని హోంమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. బుధవారం కర్నూలు నగరశివారులోన్ని ఆధునిక హంగులతో ఏర్పాటు చేసిన తాలుక పోలీసు స్టేషన్ కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి కెఇ క్రిష్ణమూర్తి, హోంమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పాలనను సమాన్య ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, రాష్ట్రానికి ఇచ్చిన హామిలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. లోటు బడ్జెటులో రాష్ట్రాని చంద్రబాబు చక్కగా పరిపాలిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ పర్యటన చేస్తున్న సమయంలో బిజెపి వ్యతిరేక పార్టీలు అన్ని సానుకూలంగా స్పందించి చంద్రబాబుతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రిని చేస్తారని జోష్యం చెప్పారు.

మంత్రి అఖిలప్రియ నేర్చుకోవలసింది చాలా ఉంది: హోంమంత్రి చిన్న రాజప్ప

కొత్తగా మంత్రి అయిన భూమా అఖిల ప్రియ నేర్చుకోవాల్సింది చాలా ఉందని హోంమంత్రి, డిప్యూటి సిఎం నిమ్మకాయల చిన్నరాజప్ప అన్నారు. బుధవారం కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ ప్రారంభించిన సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాదానంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు అందరు సమానులే అని, లా అండ్ ఆర్డర్ కాపాడటానికి వారి అనుచారుల ఇళ్లలో తనిఖీలు చేశారన్నారు. పోలీస్ అధికారులు ఎవరికి అనుకూలంగా, పక్షపతంగా వ్యవహరించరన్నారు. ఏదైన సమస్యలు వచ్చినప్పుడు పెద్దలతో మాట్లాడాలి తప్ప ఇలా చేయటం ఎమిటని ప్రశ్నించారు. అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సమస్యను చక్కబెడతారని పేర్కొన్నారు. పోలీసు స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కర్నూలు ఎంపి బుట్టా రేణుక, కోడుమూరు ఎంఎల్‌ఏ మణిగాంధీ, కర్నూలు ఎంఎల్‌ఏ ఎస్‌వి మోహన్ రెడ్డి, ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్, డిజిపి ఆర్‌పి ఠాకుర్, కర్నూలు రేంజ్ డిఐజి డి నాగేంద్ర కుమార్, కలెక్టరు సత్యనారాయణ, ఎస్‌పి కె ఫక్కీరప్ప, అడిషనల్ ఎస్‌పి మాధవరెడ్డి, కర్నూలు డిఎస్‌పి శ్రీనివాసులు, ట్రాఫిక్ డిఎస్‌పి సుధాకర్‌రెడ్డి, సిఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయ విద్యావ్యవస్థను సమూలంగా మార్చాలి

- ఐఐటి ఢిల్లీ సంచాలకుడు ఆచార్య రామ్‌గోపాల్‌రావు
- విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి: గవర్నర్ నరసింహన్

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త: మనిషి ఆశయమే ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తుందని, శాస్త్రీయ ఆవిష్కరణలతో సమాజాన్ని ప్రభావితం చేసే దిశగా యువత ముందడుగువేయాలని ఐఐటి ఢిల్లీ సంచాలకులు ఆచార్య వి.రామ్‌గోపాల్‌రావు అన్నారు. బుధవారం ఉదయం ఎయు కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించిన 85, 86 సంయుక్త స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ నుంచి వర్సిటీ తరపున గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించారు. అనంతరం స్నాతకోత్సవ ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆచార్య రామ్‌గోపాల్‌వర్మ ప్రసంగిస్తూ మానవ జీవనాన్ని మరింతమెరుగు పర్చే దిశగా శాస్త్రీయ ఆవిష్కరణలు ఉండాలన్నారు. స్నాతకోత్సవ పట్టాలను స్వీకరించిన తర్వాత చేపట్టేబోయే పనిలో, వృత్తిలో అభిరుచితో పూర్తిస్థాయిలో పని చేస్తూ ఉత్తమ ఫలితాలను ఇవ్వాలన్నారు. తన జీవితంలో సాధించిన విజయాలన్నీ విద్యతోనే సాకారం అయ్యాయన్నారు. తన జీవితం ఐఐటి ముంబాయిలో ఎం.టెక్ చేరిన నాటినుంచి మారిపోయిందన్నారు. అత్యుత్తమ ఆచార్యులు, మార్గదర్శకులు అంతకంటే ప్రధానంగా తనకు సవాళ్లు విసిరిన సమాజం దీనికి కారణమన్నారు. ఐఐటీలో చేరిన నాటి నుంచి తన జీవితం ఇక వెనక్కి తిరిగి చూడలేదన్నాు. తాను మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఇంటర్ వరకు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసించారన్నారు. తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లా గ్రామీణప్రాంతం కొల్లాపూర్‌లో జన్మించానన్నారు. విద్యతోనే మంచి ఉద్యోగం, మెరుగైన జీవితాన్ని తాను పొందానన్నారు. భారతీయ విద్యావ్యవస్థను మార్పులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. చదవడం, నుంచి నేర్చుకునే దిశగా సాగాలన్నారు. ఉద్యోగాలుకోసం ఎదురుచూసేస్థాయినుంచి స్థాయికి ఎదగలన్నారు. దీనికి జ్ఞానంతోపాటు సమ్మిళిత అభివృద్ధి సాధించడం కీలకమన్నారు. ప్రపంచీకరణను అందిపుచ్చుకొని విదేశీ విశ్వవిద్యాలయాలతో కలిసి పని చేయాలన్నారు. భారతదేశంలో నేడు ఎక్కడ నుంచయినా, ఎప్పుడైనా జ్ఞానాన్ని అందిపుచ్చుకునే అవకాశాలు అభిస్తామయన్నారు. మానవ వనరుల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ఎన్‌పిటిఎల్, మూక్స్ కార్యక్రమాలు ఈ కోవకు చెందుతాయన్నారు. భారతీయ విశ్వవిద్యాలయాలు బోధన పరిశోధనలో ఆశించిదగిన స్థాయిలో ప్రగతి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ వర్శిటీ ఛాన్సలర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్ ప్రసంగిస్తూ ఉన్నత విద్యను ప్రైవేటకరణ చేయడం వల్ల సమాజానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. విద్యరంగాన్ని, ఆరోగ్యరంగాన్ని ప్రభుత్వ రంగంలోనే ఉండాలని సూచించారు. సమాజంలో వృద్ధి చెందుతున్న టెక్నాలజీ సమాజంలో మేలు కంటే కీడే ఎక్కవగా జరగుతుందన్నారు. టెక్నాలజీ వచ్చిన తర్వాత మానవ విలువలు మృగ్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వం నశించిన తర్వాత ఆదేశం ప్రగతి ఎంత సాధించినా శూన్యం అన్నారు. భారతదేశ పురాణ ఇతిహాలు, వేదాలు మనకు నీతిని నేర్పాయని పేర్కొన్నారు. పూర్వకాలంలో విద్యలేని రోజుల్లో ప్రకృతి ధర్మాన్ని పాటిస్తూ విలువలతో కూడిన జీవితాన్ని ఆనందంగా గడిపారని గుర్తుచేశారు. నేటికాలంలో మనుషులు తీవ్ర ఒత్తిళ్లకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడం సిగ్గు చేటన్నారు. విద్యాసంస్థలు విద్యను అందించడంతోపాటు మరెన్నో బాధ్యతలను సమాజంలో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల, శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి జీవితంలో ఉన్నతస్థానంలో ఉండాలనే ఆశయంతో ఉండాలన్నారు. ఆ దిశగా పట్టుదలతో నిర్విరామ కృషిచేసి జీవిత లక్ష్యాన్ని సాధించాలన్నారు. భావి భారత పౌరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక రకాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. స్నాతకోత్సవ సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిశోధనలో ప్రగతిమార్గంలో పయనిస్తోందన్నారు. స్నాతకోత్సవంలో నివేదికలో భాగంగా వర్సిటీ సాధించిన ప్రగతిని వివరించారు. వర్సిటీలో ఆచార్యులు, పరిశోధకులు 821 పరిశోధనపత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారన్నారు. అనంతరం ముఖ్యఅతిథి, గవర్నర్ చేతులమీదుగా స్నాతకోత్సవంలో 546మంది డాక్టరేట్‌లు, ఆరు ఎంపిఎల్ డిగ్రీలు అందుకున్నారు. 573 మంది మెడల్స్, ప్రైజ్ మనీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాదరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఎయుపూర్వ వైస్‌ఛాన్సలర్స్ ఆచార్య బీలా సత్యన్నారాయణ, ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు, ఏయూ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



ఎయు స్నాతకోత్సవంలో ప్రసంగిస్తున్న ముఖ్యఅతిథి ఆచార్య రామ్‌గోపాల్‌రావు, చిత్రంలో గవర్నర్ నరసింహన్, వైస్‌ఛాన్సలర్ ఆచార్య నాగేశ్వరరావు తదితరులు

యువతి హత్య కేసులో జీవితఖైదు

విశాఖ లీగల్, జనవరి 9, ప్రభాతవార్త; సంచలనం సృష్టించిన విశాఖలోని పండా వీధికి చెందిన భవానీ హత్య కేసులో నిందితుడికి రెండు యావజ్జీవ జైలు శిక్షలు విధిస్తూ నంగరంలోని ఎస్‌సి, ఎస్‌టి నేరాల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఒ.వెంకటనాగేశ్వరావు బుధవారం తీర్పునిచ్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలాది శ్రీనివాస్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు బొంతలపు సతీష్ (23) విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలోని పండా వీధి నివాసి, డిగ్రీ వరకూ చదువుకున్నాడు. అదే ప్రాంతానికి బి.భావానీ(19)కి మాయ మాటలతో దగ్గరయ్యాడు. ప్రేమ పేరుతో నాటకమాడాడు. ఇద్దరూ పెళ్లికి కూడా సిద్ధమయ్యారు. విషయాన్ని కుటుంబ పెద్దలకుకూడా చెప్పారు. అయితే నిందితుడు సతీష్‌మాత్రం భవానీని అనుమానించేవాడు. బయటకు ప్రేమ నటించి, లోపల ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో వంచించి పథకం ప్రకారం హత్యకు ప్రాణాళిక సిద్ధం చేశాడు. 2017 జూలై 8న మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో తన ఇంటికి రావాలని సతీష్ భవానీని పిలిచాడు. సతీష్ మేకవన్నె పులి మాటలు నమ్మిన భవానీ అతని ఇంటికి వెళ్లింది. ఇద్దరిమధ్య స్వల్పఘర్షణ జరిగింది. ఇదే అదనుగా సతీష్ పక్కనే ఉన్న గాజుపెంకుని భవానీ గొంతులో బలంగా గుచ్చాడు. తీవ్రరక్తస్రావంతో ఉన్న భవానీ తలపై ఇనుప రాడ్డుతో కొట్టాడు. గాయాలు బలంగా తగలడంతో ఆమె రక్తపు మడుగుమధ్య కొట్టుమిట్టామిడుతూ ఆర్తనాదాలుచేస్తూ మృతిచెందింది. దీనిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ జరిపి అభియోగపత్రాన్ని దాఖలుచేశారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి హత్య చేసినందుకు యావజ్జీవ శిక్ష విధించారు. దళిత యువతి హత్యా నేరానికి ఎస్‌సి, ఎస్‌టి చట్టం సెక్షన్ 3(2), (5) ప్రకారం జీవితఖైదు విధించారు. రెండు నేరాలూ ఏకకాలంలో అమలుజరగాలని ఈ తీర్పులో పేర్కొన్నారు.

మా కూతురు ఆత్మకు శాంతి కలిగించింది

ప్రేమ పేరుతో వందించాడు. ఇంటరు చదువుకుంటోంది. పెళ్లి పేరుతో చేరతీసుకుని దారుణంగా హత్య చేశాడు. మాకు న్యాయం, మా కూతురు ఆత్మకు శాంతికలిగిందంటూ భవానీ తల్లిదండ్రులు బి.థల్లీరావు, వెంకటలక్ష్మి కన్నీటిపర్యంతమయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగులకు సెలవుల పండుగ

రెండు స్పెషల్ సిఎల్స్ మంజూరు

వెలగపూడి సచివాలయం, జనవరి 9, ప్రభాతవార్త: ఈసారి సంక్రాంతి పండుగ ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు సెలవుల పండుగ్గా మారింది. ఈనెల 12 నుంచి 20 వరకు వరుస సెలవులు వచ్చాయి. సాధారణంగా సంక్రాంతికి వచ్చే సెలవుకు అదనంగా ప్రభుత్వం రెండు రోజులపాటు అదనపు సిఎల్స్ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో ఈనెల 12నుంచి 20వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవుల పండుగే. ఏపి జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులంతా బిజీగా ఉన్నారు. ఆదివారంసైతం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో వారికి సంక్రాంతి పండుగ రోజు అదనంగా ఒక రోజు సెలవు ఇస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించారు. ఇక తాజాగా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు ప్రత్యేక సీఎల్స్ మంజూరు చేస్తూ నిర్ణయించింది. ఎపి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఉద్యోగులు సెలవుల ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వరుసగా వారం రోజులపాటు సెలవులు రావడంతో విద్యా సంస్థలకు సెలవులు కావడంతో కుటుంబంతో గడిపేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏకంగా వారం రోజులపాటు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు రావడం దాదాపు ఇదే ప్రథమమని ఉద్యోగ సంఘం నేతలు చెబుతున్నారు. దీంతో ఈ సంక్రాంతి ఉద్యోగులకు సెలవుల పండుగ్గా మారుతోంది.

గిరిజన వర్సిటీకి మెంటార్‌గా ఎయు నియామకం

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం విజయనగరం జిల్లాలో నెలకొల్పనున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి మెంటార్‌గా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నియిమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సమాచారాన్ని ఏయూకి పంపింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావుకు సమాచారం అందించారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ కేంద్ర గిరిజన వర్సిటీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని, మెంటర్ విశ్వవిద్యాలయాన్ని గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఎం.హెచ్‌ఆర్‌డి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం ఏయూను మెంటార్ వర్సిటీని నియిమించింది. తాత్కాలిక క్యాంపస్‌ను విజయనగరంలో ఏర్పాటు చేయాలని, దీనికి అవసరమైన సహకారం అందించాలని ఏయూను కోరింది. దీనికి ఏయూ అధికారులు స్వాగతించారు. నూతన కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని, తోడ్పాటును అందించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలైన ఐఐఎం విశాఖ, ఐఐసిఇలు ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాంపస్‌లోనే కొనసాగుతున్నాయి. వీటి ఏర్పాటుకు సైతం ఏయూ గతంలో సహకారాన్ని అందించింది.

రైల్వేస్టేషన్‌లో పసిడి స్మగ్లర్ల అరెస్టు

- పక్కా సమాచారంతో డిఆర్ఐ దాడి
- రూ. కోటికిపైగా విలుగల బంగారం స్వాధీనం
- బనియన్ల వ్యాపారం ముసుగులో రవాణా

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త: నిన్న మొన్నటి వరకూ షిప్‌లు, విమానాల్లో బంగారం స్మగ్లింగ్ చేసిన అగంతకులు పంథా మార్చారు. రైళ్ళలో వివిధ వ్యాపారాల ముసుగులో బంగారాన్ని భారీఎత్తున స్మగ్లింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రహించిన డిఆర్ఐ గడచిన కొన్ని నెలలుగా విశాఖ రైల్వే స్టేషన్‌పై దృష్టి సారించింది. ఈనెల 4న గౌహతి, సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో భారీస్థాయిలో బంగారం స్మగ్లింగ్ అవుతుందన్న సమాచారాన్ని డిఆర్ఐ అందుకుంది. అధికారులు సిబ్బంది రైల్వేస్టేషన్‌లోని అన్ని ఫ్లాట్ ఫారాలపైన కాపు కాశారు. ఎక్స్‌ప్రెస్ రైలు ఫ్లాట్ ఫారంపైకి వచ్చిన వెంటనే నాలుగు బృందాలుగా విడిపోయిన అధికారులు ఒక్కసారిగా బోగీల్లోకి ప్రవేశించారు. ముందస్తుగా బనియన్ల వ్యాపారస్తుల వద్ద బంగారం ఉందని తెలియడంతో వారిని చుట్టుముట్టారు. వ్యాపారుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న డిఆర్ఐ అధికారులు సరుకును ఫ్లాట్ ఫారమ్‌పైకి దింపి తనిఖీలు నిర్వహించారు. బనియన్ మూటల మధ్యలో 3.314 కేజీల బంగారాన్ని గుర్తించారు. దాని విలువ సుమారు కోటి 8 లక్షల రూపాయలు వరకూ ఉంటుందని డిఆర్ఐ అధికారులు స్పష్టం చేశారు. బంగారాని న్ స్మగ్లర్లు భద్రపరిచిన బనియన్ల ప్యాకెట్లను కూడా ప్రత్యేక రీతిలో తయారు చేయడాన్ని వారు గుర్తించారు. ఈ బంగారాన్ని మయన్మార్ తరలించేందుకు తీసుకు వెళ్తున్నట్టు అధికారుల విచారణలో వెల్లడైంది. నిందితుల వద్ద సరుకుకు సంబంధించిన ఎటువంటి బిల్లులు లేవని వారు స్పష్టం చేశారు. కస్టమ్స్ యాక్టు 1962 ప్రకారం కేసు నమోదు చేసినట్టు డిఆర్ఐ అధికారులు పేర్కొన్నారు.

తెలుగుదేశంలోకి కొణతాల

- 18న ముహూర్తం
- జిల్లాలో మారుతున్న సమీకరణాలు
- చేరికపై వ్యతిరేకత లేదంటున్న పార్టీవర్గాలు

విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త: సీనియర్ నేత, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ రాజకీయ ప్రస్థానం అనిశ్చితకు బ్రేక్ పడనుంది. ఈనెల 18న ఆయన రాజకీయ పునఃప్రవేశానికి రంగం సిద్ధమైంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నారంటూ జోరుగా ఊహాగానాలు వెల్లువెత్తాయి. అయితే ఆయన ఇంతవరకూ ఏ పార్టీలోనూ చేరకుండా స్థిరంగా ఉన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముహూర్తం ముంచుకు వస్తోంది. జిల్లాలో రాజకీయ ం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల వేటలో తలమునకలయ్యాయి. ఇప్పటికైనా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని కొణతాల అనునాయులు, అభిమానులు ఆయనపై వత్తిడి తీసుకువస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయా జీవితం ప్రారంభించిన ఆయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి అనుంగ శిష్యుడు. ఆయన మరణానంతరం కొణతాల వైఎస్ జగన్ స్థాపించిన వైఎస్‌ఆర్‌సీపీ పార్టీలో కొంతకాలం ఉన్నారు. జగన్ వ్యవహార శైలిని నచ్చని కొణతాల పార్టీని వీడారు. ఆ తరువాత ఆయన అధికార తెలుగుదేశం పార్టీలో చేరతారని, జనసేన తీర్థం పుచ్చుకుంటారంటూ జోరుగా ప్రచారం జరిగింది. కాని ఇప్పటివరకూ ఆయన ఏ పార్టీలో చేరతార్నది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఒక దశలో వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, వైయస్ సతీమణి, వైఎస్‌ఆర్‌సీపీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మలు కొణతాలను పార్టీలోకి ఆహ్వానించారు. దీన్ని సునితంగా తిరష్కరించిన కొణతాల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉద్యమానికి తెర తీశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోని వెనుకబాటు తనంపై పోరాడుతూ అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో పలు పర్యాయాలు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆ సమయంలో ఆయన్ను తెలుగుదేశం పార్టీలోకి రమ్మంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొణతాల కోరారు. అప్పటినుంచి సందిగ్ధంలో ఉన్న కొణతాల సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా ప్రత్యక్ష రాజకీల్లోకి రావాలని ఆయన అనునాయులు వత్తిడి పెంచారు. ఈమేరకు 18న టీడీపీ తీర్థం పుచ్చుకోవడానికి ఆయన నిర్ణయించుకున్నట్టు తెలిసింది. కొణతాల రామకృష్ణ టీడీపీలో చేరిన పక్షంలో జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు మారే అవకాశం ఉంది. ఇప్పటివరకూ అనకాపల్లి ఎంపిగా కొనసాగుతున్న అవంతి శ్రీనివాస్ ఈ పర్యాయం అసెంబ్లీ స్థానానికి పోటీ చేయాలన్నది ఆయన అభిలాష. ఇందులో భాగంగానే ఆయన ఇప్పటికే రెండు స్థానాలపై దృష్టి పెట్టి ఆమేరకు అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారు. దీంతో అనకాపల్లి ఎంపిగా ఎవరిని నిలపాలన్న దానిపై అధిష్టానం తర్జనబర్జన పడుతోంది. కొణతాలను పార్టీలోకి తీసుకుని ఆయన్ను ఎంపిగా బరిలో దింపాలన్న యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలుస్తోంది. కొణతాల చేరిక వ్యవహారంలో మంత్రి అయ్యన్న కీలక భూమిక పోషిస్తున్నట్టు సమాచారం. జిల్లా కేంద్రమైన అనకాపల్లి అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి దిగాలంటూ కొణతాలపై ఆయన అనునాయులు వత్తిడి తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. గత ఏడాది మార్చినెలలో టీడీపీలో చేరతారని ప్రచారం జరిగినప్పటికీ ఆఖరి క్షణంలో కొణతాల యూటర్న్ తీసుకున్నారు. అప్పటికీ ఎన్నికల దూరంగా ఉండడంతో ఆయన వర్గం సమ్మతించింది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేందుకు సమయం ఆసన్నమవడంతో ఈ పర్యాయం గతంలోలా కాకుండా కొణతాల సరైన నిర్ణయం తీసుకుంటారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉండగా కొణతాల రాజకీయ పునఃప్రవేశం అత్యంత భారీగా ఉండాలన్న ధ్యేయంతో జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో భారీ సభ ఏర్పాటు చేసి కొణతాల మార్కును చూపించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. గతంలో కొణతాల చేరికపై కొంతమంది నేతలు వ్యతిరేకించినప్పటికీ తాను తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా కొణతాల చేరికతో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.



జన్మభూమి దరఖాస్తుల సత్వరపరిష్కారం

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి సుజయ్

విజయనగరం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: జన్మభూమి- మావూరు కార్యక్రమంపట్ల ప్రజలలో విశ్వాసం పెరిగే విధంగా ఫిర్యాదులపై ప్రత్యేక కృషి సారించి పరిష్కారం చేయడం జరుగుతుందని రాష్ట్ర భూగర్భగనులశాఖ మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణరంగరావు అన్నారు. మండలంలో కేంద్రంలో నిర్వహించిన జన్మభూమిమావూరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల వద్దకు వెళ్ళి వారి సమస్యలని అడిగి తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందంజలో ఉందని తెలిపారు. జన్మభూమి సభలో వచ్చిన రేషన్ కార్డులు విభజించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి పింఛణ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, పాఠశాల ప్రహారీ గోడలు నిర్మించడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్లు నిర్మించి బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా ప్రకటించడం జరిగిందన్నారు. గ్రామంలో వచ్చే ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేసేందుకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలని దీనిపై సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపడతారన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరిస్తున్నామని, శతశాతం పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పూర్తిగా తాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా అందిస్తామని, కాని పూర్తిస్థాయిలో తాగునీటి సమ్య లేకుండా ఇంటింటికి కొళాయి మంజూరు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. సి.సి రోడ్లు, కాలువలకు నిధులు మంజూరు చేసి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు మంత్రివర్యులకు వినతులు సమర్పించారు. రామభద్రపురం మండలానికి చెందిన పాత్రికేయులు ఇళ్ల స్థలాల మంజూరు చేయాల్సిందిగా వినతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ ప్రత్యేక అధికారి, నెట్ క్యాప్ సంస్థ వైస్ ఛైర్మన్ కమలాకరరావు, తహాశీల్దార్ రత్నకుమార్, ఎంపిడిఒ మురళికృష్ణ, పంచాయతీ డిఇ శ్రీనివాస్, ఎంపిపి చిత వసుందర, స్త్రీ,శిశు సంక్షేమ, గృహనిర్మాణ, వైద్యఆరోగ్య, రెవెన్యూశాఖాధికారులు, సిబ్బంది ప్రజలు హాజరయ్యారు.

దేశ వ్యాప్త సమ్మె విజయవంతం

- సుప్రీం తీర్పు ప్రధానికి చెంపపెట్టు
- సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలపై దేశ వ్యాప్తంగా చేసిన రెండు రోజుల సమ్మె విజయవంతం అయ్యిందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సమ్మె బ్రంహ్మాండంగా జరిగిందని చెప్పారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ సమ్మెలో దేశ వ్యాప్తంగా 20 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారన్నారు. ఇందులో 12 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. ఈ సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారని వివరించారు. పరిశ్రమలు, రవాణా, టెలికం, ఫైనాన్స్, ఆర్టీసీ, విద్యుత్, బ్యాంకింగ్ తదితర రంగాలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారన్నారు. బొంబాయి నగరంలో సమ్మెతో స్థంభించిపోయిందని వెల్లడించారు. మరోపక్క ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక బిల్లును ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ట్రేడ్ యూనియన్స్ రిజిస్ట్రేషన్ బిల్లును తీసుకురావడం పట్ల తాము తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అనుకూలంగా ఉన్న వారితో సిబిఐ: నారాయణ

ప్రధాని మోదీ నేరుగా సీబీఐలో ప్రవేశించి తనకు అనుకూలంగా ఉన్న వారిని తీసుకొచ్చి పెట్టుకున్నారన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ వ్యాఖ్యానించారు. వీడియోను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీబీఐలో తనకు అనుకూలంగా ఉన్న అవినీతి అధికారిని తీసుకొచ్చారని తెలిపారు. అలోక్‌వర్మ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కేంద్రానికి గుణపాఠం లాంటిదన్నారు. ప్రధాని మోదీ తీరుతో సీబీఐపై సీబీఐయే దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీబీఐలో ఏర్పడిన సంక్షోభంతో ఆసంస్థ అప్రదిష్టపాలైందని వెల్లడించారు. దీనికి కారణమైన మోదీ దేశప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

జగిత్యాల జిల్లాలో భారీ చోరి

- రెండు సెల్‌పాయింట్లలో 33 లక్షల విలువైన సెల్‌ఫోన్ల అపహారణ



విచారిస్తున్న ఎస్పీ సింధుశర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జగిత్యాల: జగిత్యాల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి రెండు సెల్ పాయింట్లలో భారీ చోరి జరిగింది. జగిత్యాల జిల్లా ఎస్పీ సింధుశర్మ కథనం ప్రకారం జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్‌లో ఉన్న భవాని సెల్ పాయింట్‌లోకి షెటర్లు ఇనుప రాడ్లతో లేపి సుమారు 23,50,620 రూ.ల విలువగల సెల్ ఫోన్‌లను అపహరించి, అనంతరం లాట్ మొబైల్ షాప్ లో 10,37,104 రూ.ల విలువగల సెల్ ఫోన్‌లను దొంగిలించినట్లు తెలిపారు. చోరీ జరిగిన సంఘటన స్థలంలో ఆధారాలను క్లూస్టీమ్ సిబ్బంది సేకరించారని తెలిపారు. దొంగలు బొలెరో వాహనంలో వచ్చినట్లు గుర్తించామని గాలింపు చర్యలు చేపట్టామని త్వరలో నిందితున్ని పట్టుకుంటామని పేర్కొన్నారు. ఎస్పీ వెంట జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్, డిఎస్పీ, సిఐలు ఉన్నారు.

5,525 మంది రైతులకు బీమా పరిహారం

- వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బీమా పథకం కింద 5,525 మంది మృతి చెందిన రైతుల కుటుంబాలకు పరిహారం ఇచ్చినట్లు వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి పార్థసారధి వెల్లడించారు. రైతు బీమా అమలుపై బుధవారం సచివాలయంలో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5,821 మంది రైతులు మృతి చెందినట్లు బీమా క్లైములు నమోదయ్యిందన్నారు. మృతి చెందిన రైతుల కుటుంబాల్లోని నామినీగా ఉన్న వారికి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున మొత్తం 276.25 కోట్ల రూపాయలను బీమా పరిహారం కింద చెల్లించినట్లు వివరించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న 296 మంది మృతి చెందిన రైతులకు సంబంధించిన క్లైములను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ క్లైములకు సంబంధించి జీవిత బీమా సంస్థ అధికారులు అడిగిన పత్రాలను వెంటనే సమర్పించాలని చెప్పారు. ఇందుకు వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా నోడల అధికారులతో సమన్వయం చేసుకుని జీవిత బీమా సంస్థ వెనుక్కి పంపించిన క్లైములను కేసు టు కేస్ చొప్పున పరిశీలించి అవసరమైన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. నామినీ విషయమై బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న వాటికి సంబంధించి ఒక సమావేశాన్ని నిర్వహించాలన్నారు. కాగా 2019-20 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల్లో రైతు బీమాకు అవసరమైన నిధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన వాటికి సమాచారాన్ని రైతు బీమా పోర్టల్‌పో పొందుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు విజయ్‌కుమార్, ఎల్ఐసి రీజనల్ మేనేజర్ చందర్‌తో పాటు, వివిధ శాఖల అధికారులు, ఎల్ఐసి అధికారులు పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాలకు 33%రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం!

- రాజ్యసభ సభ్యులు డా.బండా ప్రకాశ్

న్యూఢిల్లీ, జనవరి 9 ప్రభాతవార్త : వెనుకబడిన తరగతులకు వారికి 33% రిజర్వేషన్ ఇవ్వాలని కేంద్రాన్ని టిఆర్ఎస్ ఎంపీ డా. బండా ప్రకాశ్ కోరారు. బిసిల కోసం ఇంతవరకు మంత్రిత్వశాఖను ఏర్పారటు చేయలేదన్నారు. బుధవారం రాజ్యసభలో ఈబిసి బిల్లుపై ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల తీర్మానాలను ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ ప్తి చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం తెలంగాణే అని ఆయన గుర్తు చేశారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈబిసి స్కాలర్‌షిప్‌లను ఇస్తున్నామని తెలిపారు. ఈబిసి విద్యార్థులక 20 లక్షల ఫెల్లోషిప్ కూడా ఇస్తున్నామన్నారు. గురుకుల పాఠశాలలో ఈబిసి విద్యార్థులకు కోటా కల్పిస్తున్నామన్నారు. తెలంగాణలో నామినేటెడ్ పోస్టులకు కూడా రిజర్వేషన్ అమలు చేస్తున్నామన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ల కోసం కోటా పాటిస్తున్నామన్నారు. జనాభాకు తగ్గట్లుగా ఇతర వర్గాలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసి పంపినా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈబిసి బిల్లులో కొన్ని సవరణలు కోరుతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ పెండింగ్ బిల్లులను అప్రూవ్ చేయాలని ఆయన రాజ్యసభ వేదికగా కేంద్రాన్ని కోరారు. మహిళల బిల్లుపై తీర్మానం చేసి పంపామని, మరి కేంద్రం ఆబిల్లును ఎందుకు ఆలస్యం చేస్తుందని బండా ప్రకాశ్ ప్రశ్నించారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన ఈబిసి బిల్లుకు టిఆర్ఎస్ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన వెల్లడించారు.

95 శాతం కుటుంబాలకు ఇబిసి రిజర్వేషన్లు

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : పేదలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు ఆమోదం లభించడంతో వీటిపై దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎంత మందికి వర్తించనుందనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. తాజా లోక్‌సభలో ఆమోదం పొందిన ఈబిసి రిజర్వేషన్ల బిల్లు ప్రకారం 8 లక్షల రూపాయల లోపు ఆదాయం, 5 ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న వారు మాత్రమే దీనికి అర్హులు. ఈ అర్హతా ప్రమాణాల ప్రకారం ఎక్కువ మందికి ఈ రిజర్వేషన్లు వర్తించే అవకాశం ఉన్నట్లు తెలియచ్చింది. ఇటీవల జరిగిన పలు సర్వేల ప్రకారం 5 ఎకరాల లోపు భూమి ఉన్న వారు దేశా వ్యాప్తంగా 80 శాతంపైగా ఉన్నారు. 2018లో విడుదల చేసిన 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే మొత్తం రైతుల్లో 86 శాతం మందికి 5 ఎకరాల లోపు భూములే ఉన్నాయి.

చలికి వణుకుతున్న 'సంక్షేమ' విద్యార్థులు

- విద్యార్థులు గజగజ
- కటిక నేలే దిక్కు
- చాలీచాలని దుప్పట్లే గతి
- అధ్వాన్నంగా పారిశుధ్యం
- అసౌకర్యాలతో వసతి గృహాలు



హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : సంక్షేమ హాస్టళ్లలోని ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు చలికి గజగజ వణుకుతున్నారు. విద్యార్థులకు దుప్పట్లు కూడా కరువు కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు లేక నేలపైనే నిద్రిస్తూ చాలీ చాలని దుప్పట్లతో పడరాని పాట్లు పడుతున్నారు. సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అధికారులు ప్రకటిస్తున్నా పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అధికారుల ప్రకటనలు ఆచరణలో అమలు కావడంలేదు. రాష్ట్రవ్యాప్తంగా పలు సాంఘిక, గిరిజన, బిసి సంక్షేమ వసతిగృహాలు అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు చాలీచాలని బ్లాంకెట్లుతో చలికి వణుకుతున్నారు. కడుపులో కాళ్లు పెట్టుకుని పడుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా వాటిని పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, నల్లగొండ, కరీంనగర్ తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నా వాటిని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. రాష్ట్రంలోని వివిధ హాస్టళ్లకు సరిపడా దుప్పట్లు పంపిణీ చేయడంలో అధికారులు నిర్లక్ష్యం కన్పిస్తోంది. సంక్షేమ శాఖ వసతి గృహాలని చెబుతున్నా అవి కేవలం పేరుకే కన్పిస్తున్నాయి. విద్యార్థులకు అందించాల్సిన కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలోని పలు ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాల్లో విద్యార్థులకు చాపలు కూడా కరువయ్యాయి. నేలమీదనే నిద్రించాల్సిన దుస్థితి ఏర్పడింది. పూర్తి స్థాయిలో దుప్పట్లు, మ్యాట్‌లు ఇవ్వకపోవడంతో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారైంది. విద్యార్థులు పడుకునేందుకు బంకర్ బెడ్స్‌ను అధికారులు పూర్తి స్థాయిలో పంపిణీ చేయడం లేదని పలువురు చెబుతున్నారు. అరొకరకగా సరఫరాచేసి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ వసతిగృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు, మ్యాట్‌లు ఇచ్చినా సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. ఎముకలు కొరికే చలిలో సైతం విద్యార్థులు పలుచటి మ్యాట్‌లను నేలపై వేసుకుని వాటిపైనే నిద్రిస్తున్నారు. దీంతో చల్లగా ఉన్న నేల విద్యార్థులకు అనారోగ్యాన్ని కలిగిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తగినట్లుగా వసతి గృహాల గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో చలి గాలి రివ్వున విసురుతుండడంతో విద్యార్థులు చలికి చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. గత్యంతరం లేక తమకు పంపిణీ చేసిన దుప్పట్లను కిటికీలకు అడ్డంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక వసతి గృహాల్లో పారిశుధ్య పరిస్థితులు అస్థవ్యస్తంగా ఉనా న్నయి. దుర్వాసన వెదజల్లడంతో విద్యార్థులు అక్కడ ఉండలేకపోతున్నారు. ఇక గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో దుప్పట్లు లేని పరిస్థితి నెలకొంది. పలువురు విద్యార్థులు అయితే ఇంటి నుండే దుప్పట్లు తెచ్చుకుని చలి నుండి రక్షణ పొందుతున్నారు. మరోపక్క సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్లు అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు ఉన్నాయి. శాశ్వత సిబ్బందికి బదులుగా ప్రవేటు వ్యక్తులు పనులు చేస్తున్నారు. పలు ఎస్టీ, బిసి, ఎస్సీ వసతి గృహాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండగా, కనీసం మరుగుదొడ్లు సక్రమంగా లేవు. ఒక హాస్టల్‌లో విద్యార్థులందరికీ కలిపి 2 లీటర్లపాలు తీసుకుని అందులో నీళ్లు కలిపి పోస్తున్నారు. ఇక విద్యార్థులకు రెండు మాంసం ముక్కలు మాత్రమే వేస్తున్నారు. గుడ్లు అయితే వేయడం లేదు. మొత్తం విద్యార్థులకు కలిపి ఒకటిన్నర లీటర్ల పెరుగునే సరిపెడుతున్నారు. దీంతో నీళ్ల మజ్జిగ విద్యార్థులకు తప్పడం లేదు. అంతేకాకుండా కుళ్లిపోయిన టమోటాలతో కూరలు చేస్తుండడం, అన్నం బాగుండడం లేదని, ఉప్పు, కారం వేసి కూర నీళ్లలాగ చేస్తున్నారనే వాదనలు బలంగా ఉన్నాయి. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, స్నాక్స్ ఇవ్వడం లేదంటున్నారు. తాగు నీరు లేక మరుగుదొడ్డిలోకి వెళ్లి విద్యార్థులు అక్కడ పంపులో నీళ్లు తాగి కడుపునింపుకుంటున్నారు. అలాగే పలు హాస్టళ్లలో విద్యార్థులకు ఎక్కడా మెనూ అమలు చేయడం లేదు. ఒక హాస్టల్‌లో 98 మంది విద్యార్థులకు 5.5 లీటర్ల పాలను పంపిణీ చేస్తున్నారు. అరటిపండ్లు, గుడ్లు, రాగిజావ ఇవ్వడం లేదు వివిధ హాస్టళ్లలోని మరుగుదొడ్లు జామ్ అయి పనిచేయడం లేదు. తాగునీటి పరిస్థితి ఘోరంగా ఉంది. 100 మంది విద్యార్థులకు రెండు మరుగుదొడ్లు మాత్రమే గల హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థులకు సరిపడా ఉన్నా వాటికి తలుపులు ఉండడం లేదు. తలుపులు ఉంటే లోపల కుళాయి ఉండవు. స్నానా లకు నీళ్లు లేక చుట్టుపక్కల ఇళ్ల నుండి, పబ్లిక్ నల్లాల వద్ద తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు విద్యార్థుల సమస్యలపై దృష్టిసారించి వాటిని పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ఇబిసి రిజర్వేషన్ సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య



సమావేశంలో ప్రసంగిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య

చిక్కడపల్లి, జనవరి 9 ప్రభాతవార్త: ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు(ఈబీసీ) రిజర్వేషన్ నిర్ణయం సామాజిక న్యాయానికి గొడ్డలిపెట్టు అని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజాఫ్రంట్(టిపిఎఫ్)ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టిపిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నలమాస కృష్ణ, మెంచు రమేశ్, టివివి నుంచి మద్దిలేటి, చైతన్య మహిళా సంఘం నుంచి దేవేంద్ర, తెలంగా రైతాంగ సమితి ప్రధాన కార్యదర్శి సాయన్న, ప్రజా కళామండలి కార్యదర్శి జె.కోటి, రాష్ట్ర అధ్యక్షుడు జాన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడారు. సంపూర్ణ సామాజిక న్యాయం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈబీసీ) రిజర్వేషన్ నిర్ణయం రిజర్వేషన్ స్ఫూర్తికి విరుద్ధమని, మరోవైపు టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 23శాతానికి కుదించడం దారుణమన్నారు. జనాభా దామాషా ప్రకారం వాటా ఉండాలని, సామాజిక అసమానత నిర్మూలన కోసం రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, ఆ స్ఫూర్తిని దెబ్బతీయడానికి బీజెపీ, కాంగ్రెస్ అన్ని పార్లమెంటరీ పార్టీలన్నీ ప్రయత్నం చేస్తున్నాయని, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు 'మేమెంతో మాకంత వాటా' కావాలని కోరుతూ ఉద్యమాలు జరుగుతున్నాయని, ఉద్యమానికి మద్దతు ఉంటుందన్నారు. దేశంలోని దళిత, గిరిజన జనాభా నిష్పత్తి పెరిగిందని, అయినప్పటికీ కేవలం 22 శాతం మాత్రమే వారికి వాటా ఉందని, ఓబీసీలకు 27 శాతం మాత్రమే ఉందని, వాస్తవంగా జనాభా నిష్పత్తి ప్రకారం 53శాతం రిజర్వేషన్లు ఉండాలని, అదేవిధంగా ముస్లీం ఇతర మైనారిటీ వర్గాలకు కూడా అన్యాయమే జరుగుతోందని, ఈ నేపథ్యంలో దేశంలో పీడిత కులాలు సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు కొనసాగుతున్నాయన్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదంటూ సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 70 శాతం రిజర్వేషన్లు ఎందుకున్నాయని, తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా అమలు జరుగుతున్నాయన్నారు. కింది కులాలకు రిజర్వేషన్లు పెంచాలని అన్నప్పుడు సుప్రీంకోర్టు తీర్పు అడ్డువస్తోందని, కాని ఇప్పుడు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఎసీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు అన్ని రంగాల్లో కల్పించడమే సామాజిక న్యాయం అని, అగ్రకులాలలోని పేదలకు న్యాయం పేరుతో దేశంలోని సంక్లిష్టంగా ఉన్న సామాజిక వైరుధ్యాలను ఉపయోగించుకుని తిరిగి అధికారంలోకి రావాలని కేంద్రంలో అధికార పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. దేశ జనాభాలో 50 శాతం పైగా ఉన్న ఓబీసీలు కేవలం 4.53శాతం మాత్రమే ఉద్యోగాలు కలిగి ఉన్నారని, ఈ వాస్తవాన్ని గమనించి ప్రత్యేక శ్రద్ధతో సానుకూల చర్యలతో ప్రభుత్వాలు ముందుకు వెళ్లకపోతే కులవ్యవస్థను సమర్థిండచమే అవుతుందన్నారు. ఎస్సీ,ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, అగ్రకులాలలోని పేదలకు న్యాయం చేసేలా ఇతర మార్గాలను అనుసరించాలని డిమాండ్ చేశారు.

పంచాయితీ అభ్యర్థులకు బ్యాంకు ఖాతా సడలింపు

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త : గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు బ్యాంకు ఖాతాల విషయంలో ఊరటకలుగనుంది. బ్యాంకు ఖాతాలకు సంబంధించిన నిబంధనలో సడలింపునిస్తూ ఎన్నికల సంఘం నిర్ణయించింది. కొత్తగా ఖాతా అవసరం లేదని, పాత ఖాతాను ఎన్నికల ప్రచార వ్యయానికి ఉపయోగించుకునే వెసులుబాటును కల్పించింది. అయితే ఎన్నికల కోసం పాత బ్యాంకు ఖాతాలను వినియోగిస్తే భవిష్యత్‌లో మరే ఇతర లావాదేవీల కోసం ఆ ఖాతాను వినియోగించకుండా అభ్యర్థులు డిక్లరేషన్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చుల చెల్లింపుల కోసం బ్యాంకుల్లో కొత్త ఖాతాలు తెరవాలనే నిబంధన అమల్లో ఉంది. అయితే కొత్త ఖాతా తెరవాలంటే బ్యాంకుల్లో రద్దీ కారణంగా అది సాధ్యం కావడం లేదు. ఈనేపథ్యంలో బ్యాంకు పాత ఖాతాను వినియోగించుకునేలా మార్పు చేసింది. ఇప్పుడు ఎన్నికల కోసం కొత్త ఖాతాను తెరవకపోయినా పాత ఖాతా ద్వారా ప్రచార ఖర్చులను చెల్లించవచ్చు. ఎన్నికలు ముగిసిన తరువాత మరే ఇతర లావాదేవీలను ఆ ఖాతా ద్వారా నిర్వహించ కూడదు. నామినేషన్ల దాఖలు చేసేందుకు మూడు రోజుల సమయం మాత్రమే ఉండడంతో కొత్త ఖాతా కోసం అభ్యర్థులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పాత ఖాతాను ఉపయోగించుకునేలా అవకాశాన్ని కల్పించింది. కాగా ఎన్నికలు ముగిసిన తరువాత భారీ మొత్తంలో లావాదేవీలు సాగించిన అభ్యర్థులు ముందు ముందు ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉంది.

కూటమిలో నేనే నాయకుడినని చంద్రబాబు చెప్పటం సరికాదు : ఎంపీ వినోద్‌కుమార్

న్యూఢిల్లీ, జనవరి 9 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీతో ఏపి సిఎం చంద్రబాబునాయుడు జట్టు కట్టారని, కూటమి ఏర్పాటులో కలిసిన చంద్రబాబు నేనే నాయకుడిని అనడం సరికాదని టిఆర్ఎస్ ఎంపీ వినోద్‌కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తానే కూటమిని ఏర్పాటు చేశానని చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నాడని ఆయన విమర్శించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక రాష్ట్రంలో గిరిజనుల, బిసిల శాతం పెరిగిందని.. అందుకే బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు రిజర్వేషన్లు పెంచాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 % రిజర్వేషన్లు దాటుతున్నాయన్న వంక చూపెట్టారన్నారు. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్లు పెంపుమంచిదే.. కానీ హడావుడిగా తీసుకున్న నిర్ణయమని వినోద్ వ్యాఖ్యానించారు. అగ్రవర్ణాల్లోనూ రిజర్వేషన్లు ఉండటంతో అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.

అగ్రకులాలకు అడగకుండానే రిజర్వేషన్లు!

- బిసిలు చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలని ఉద్యమిస్తుంటే ఇవ్వరా?
- ప్రధాన మంత్రికి బిసి సంఘాల నేతల ప్రశ్న



బుధవారం హైదరాబాద్‌లో కోర్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆర్. కృష్ణయ్య , తదితరులు

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త: అగ్రకులాలు తమకు రిజర్వేషన్లు కావాలని ఉద్యమాలు చేయలేదని,,అడగలేదని, కానీ 10% రిజర్వేషన్లు పెట్టారనీ కానీ..బిసిలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కావాలని గత 26 ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న పటి ంచుకోవడం లేదని బిసి సంక్షేమ సంఘం కోర్ కమిటీ సమావేశమై కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ఈదేశంలో బిసిల్లో పుట్టడమే పాపమైందన్నారు. బిసిల పట్ల ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అగ్రకులాలకు ప్రభుత్వం అనుకున్న వెంటనే 24 గంటల్లో ఉభయ పార్లమెంటు సభల్లో ఏకగ్రీవంగా ఆమోదించారన్నారు. కానీ బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల విషయం, అలాగే ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రైవేట రంగంలో ఉన్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు పెట్టాలని దేశంలో ఉద్యమాలు జరుగుతున్నాయన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఇంతవరకు మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, సామాజిక, రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ రంగంలో బిసిలకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల వీరి తరుపున అసెంబ్లీ, పార్లమెంటుల్లో మాట్లాడే దిక్కులేదన్నారు. దేశజనాభాలో 56% ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో 12%మాత్రమే ప్రాతినిధ్యం ఉందని, అలాగే ప్రైవేటు రంగంలో కూడా ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు లేకపోవడంవల్ల వీరి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంద న్నారు. ఇటీవల ఒక సంస్థ జరిపిన సర్వేలో ప్రైవేటు రంగసంస్థల్లో ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిల ప్రాతినిధ్యం కేవలం 2% ఉన్నట్లు తేలిందన్నారు. 98% అగ్ర కులాలే ఉన్నాయన్నారు. ఉన్నత న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లులేకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసిల ప్రాధాన్యం కేవలం 15% దాటలేదన్నారు. దేశ జనాభాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఇంత తక్కువ ప్రాతినిధ్యం ఉండటం చూస్తుంటే ఎంత అన్యాయం జరుగుతుందో స్పష్టమవుతుందన్నారు. అందుకే ప్రైవేటు రంగంలో ఉన్నత న్యాయ స్థానాల్లో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలనే ఆలోచన కేంద్రానికి ఎందుకు రావడంలేదని కృష్ణయ్య ప్రశించారు. కానీ అగ్రకులాలకు అనుకున్నదే తడ వుగా 10% రిజ్వేషన్లు పెట్టారని మండిపడ్డారు. ఏపార్టీ బిసిలగురించి పట్టించుకోవడం లేదన్నారు.

జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శులుగా అంజనేయులు,లింగస్వామి ఎన్నిక: కాగా ఈ కోర్ కమిటీ సమావేశాల్లో జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శులుగా కల్వకుర్తి అంజనేయులు, లింగస్వామిని ఎన్నుకున్నారు. అంజనేయులు, లింగస్వామి పదేళ్లుగా బిసి ఉద్యమంలో తెలంగాణ ఉద్యమంలో క్రీయశీలక పాత్ర వహించారు.

గణతంత్ర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేయండి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించడానికి వివిధ శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జనవరి 26న ఉద యం పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్రదినోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని, గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. వేడుకలకు అవసరమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. జిహెచ్ఎంసి ద్వారా పరేడ్ గ్రౌండ్స్‌లో పారిశుధ్యం, మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని గన్‌పార్కు, క్లాక్ టవర్, ఫతేమైదాన్‌లను విద్యుద్దీకరించాలన్నారు.

రహదారులు, భవనాల శాఖ ద్వారా అవసరమైన బారి కేడింగ్, సీటింగ్, సైనేజ్‌లతో పాటు రాజ్‌భవన్, సచివా లయం, అసెంబ్లీ, హైకోర్టు, చార్మినార్‌లతో పాటు చారిత్రక ప్రాధాన్యత భవనాలను విద్యుత్ దీపాలతో అలకరించాల న్నారు. విద్యుత్‌శాఖ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, మెట్రో వాటర్ వర్క్స ద్వారా మంచినీటి సరఫరా, సమాచార శాఖ ద్వారా మీడియాకు ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్ఇడి టివిలు, కామెంటేటర్‌ల నియామకం, వేడుకల ప్రత్యక్ష ప్రసారానికి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా పరేడ్ గ్రౌండ్‌లో పుష్పాలతో అలంకరణ వినూత్నంగా ఉండాలన్నారు. వేడుకకు హాజర య్యే పాఠశాల విద్యార్థుల కోసం ఆర్‌టిసి ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలన్నారు. అమరవీరు స్మారకం వద్ద ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు నివాళులు సమర్పిం చడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిఎడి ముఖ్యకార్యదర్శి అదర్‌సిన్హా, రహదారులు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునిల్‌శర్మ, జిహెచ్ఎంసి కమిషనర్ దానకిషోర్, వింగ్ కమాండర్, కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్ ఫేర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ అంజని కుమార్, అదనపు డిజి జితేందర్, ఎం.కె.సింగ్, అబిలాష్ బెస్త్, అగ్నిమాపక శాఖ డైరక్టర్ జనరల్ గోపికృష్ణ, హైదరాబాద్ కలెక్టర్ రఘు నందన్‌రావు, ప్రోటోకాల్ డైరక్టర్ అర్విందర్‌సింగ్, టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి, సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సమా చార శాఖ చీఫ్ ఇన్‌ఫర్‌మేషన్ ఇంజనీర్ కిషోర్‌బాబు, మిల టరీ, కంటోన్మెంట్, అగ్నిమాపక, స్కాట్ అండ్ గైడ్స్ అధికా రులు పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పెడతారా?

- టి పిసిసి అధికార ప్రతినిధి నిజాముద్దీన్




మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న నిజాముద్దీన్

హైదరాబాద్, జనవరి 09, ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ క్యాబినెట్ లేకుండా ఓట్ ఆన్ అకౌండ్ బడ్జెట్ ఎలా పెడతారని టీ పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రశ్నించారు. తెలంగాణను ధనిక రాష్ట్రం అంటూనే రుణాలతో ముంచి వేశారని విమర్శించారు. బుధవారం ఆయన గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ బడ్జెట్ గురించి ఆలోచించకుండా రాజకీయాలలో బిజీగా ఉన్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే రూ. 2.50 లక్షల కోట్లు కావాలనీ, కేవలం ఒక్క రైతు బంధుకే ఈసారి రూ. 15 వేల కోట్లు అవసరం అవుతుందనీ, ఎకరాకు రూ. 10 వేలు ఇస్తానని కేసీఆర్ ప్రకటించినందుకు ఈమొత్తం బడ్జెట్ అవసరం అవుతుందని పేర్కొన్నారు. రుణమాఫీకి రూ. 24 వేల కోట్లు, పెన్షన్లకు రూ.25 వేల కోట్లు, జీతభత్యాలకు రూ. 40 వేల కోట్లు కావాలనీ, తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటికే రూ.2.20 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయనీ, వాటికి వడ్డీలు కట్టాలనీ, ఇవన్నీ ఎలా కడతారని ప్రశ్నించారు. దేశంలోనే ఎక్కువ రెవెన్యూ తెలంగాణ నుంచి వస్తుందంటున్న కేసీఆర్ అప్పులు ఏ ఇవిధంగా తీరుస్తారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఓట్ల కోసమే మోడీ రిజర్వేషన్ మంత్రం : సలీమొద్దీన్

దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుకూలంగా లేదనీ, వచ్చే ఎన్నికలలో ఓటమి బాటలో ఉండటంతో అగ్రవర్ణ పేదల రిజర్వేషన్ల అంశాన్ని ముందుకు తెచ్చిందని టీ పీసీసీ కార్యదర్శి సలీమొద్దీన్ విమర్శించారు. బుధవారం ఆయనిక్కడ విడుదల చేసిన ప్రకటనలో ఇటీవల దేశంలోని మూడు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో బీజేపీ ఓటమిపాలు కావడంతో ఓట్లు సాధించేందుకు అగ్రవర్ణ పేదల రిజర్వేషన్లు ముందుకు తీసుకొచ్చారని దానికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదని అన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో బీజేపీ ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు తీసుకున్నారనీ, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ పేరుతో నినాదాలు ఇచ్చిన బీజేపీ అనేక అంశాలతో ముస్లింలను తీవ్రంగా నష్టం చేశారని అన్నారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో వ్యతిరేకించిన బీజేపీ ట్రిబుల్ తలాక్, గోవధ, ఘర్ వాపసీ, బీఫ్ బ్యాన్ వంటి అనేక అంశాలలో ముస్లింల వ్యక్తిగత జీవన విధానంలో జోక్యం చేసుకుని ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. సమాజాన్ని విభజించి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చూస్తున్నదనీ, రాబోయే ఎన్నికలలో బీజేపీ ఓటమి ఖాయమని సలీమొద్దీన్ స్పష్టం చేశారు.

సాయికృష్ణ తల్లిదండ్రులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కు చూపుతున్న తల్లిదండ్రులు

ప్రభాతవార్త ప్రతినిధి-వరంగల్ : ఇటీవల అమెరికాలో కాల్పులకు గురైన సాయికృష్ణ తల్లిదండ్రులకు రూ.10లక్షల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్‌నుంచి బుధవారం ప్రభుత్వం మంజూరి చేశారు. పూస ఎల్లయ్య, శైలజల కుమారుడు సాయికృష్ణ గత మూడేళ్ల క్రితం అమెరికాలో చదువునిమిత్తం వెళ్లాడు. ఈ క్రమంలో సాయికృష్ణ ఇటీవల కాల్పులకు గురికావడంతో బుధవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిశారు. దీంతో కేటీఆర్ రూ.10లక్షల చెక్కును హైదరాబాద్‌లో అందించినట్లు బంధువులు తెలిపారు.

లాటరీ పేరుతో కోటికి టోకరా వేసిన నైజీరియన్లు

ప్రభాతవార్త ప్రతినిధి-వరంగల్ : కోకోకోలా లాటరీ వచ్చిందంటూ యువకులకు కోటి రూపాయల టోకరా వేసిన సంఘటన వరంగల్‌లో చోటు చేసుకుంది. వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం...శాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన సిరిపురం మహేందర్ ఏప్రిల్ 2017లో తన సెల్‌ఫోన్‌కు కోకోకోలా ఆన్‌లైన్ లాటరీ వచ్చిందని దాని విలువ రూ.4కోట్ల 45లక్షలు ఉంటుందని మీకు సంబంధించిన పూర్తి వివరాలు ఈమెయిల్‌కు పంపించమని ఎక ఎస్ఎంఎస్‌ను పంపించారు. మహేందర్ తన పూర్తి వివరాలను నిందితులు తెలిపిన మెయిల్‌కు పంపించాడు. దీంతో మహేందర్‌కు నిందులు లాటరీ వ్యవహారాలను చూసుకోవడానికి ముందుగా రిజిస్ట్రేషన్ చార్జిలు కింద రూ.1 లక్ష 80 వేలు చెల్లించాల్సి ఉంటుందని మీ లాటరీ డబ్బు త్వరలోనే వస్తుందని నమ్మించారు. దీంతో వారి బ్యాంకు ఖాతాలో మహేందర్ జమ చేశాడు. ఈ క్రమంలో మాథ్యూస్ పేరుతో పలు ఖర్చుల నిమిత్తం డబ్బులు డిపాజిట్ చేయాలని మహేందర్‌తో ఈమెయిల్‌లో సూచించడంతో 12బ్యాంకు ఖాతాల్లో రూ.10లక్షలు డిపాజిట్ చేశాడు. ఎంతకి డబ్బు రాకపోవడంతో శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన మరో వ్యక్తి కరికె భరత్‌కుమార్ 24బ్యాంకు ఖాతాల్లో రూ.71 లక్షలు డిపాజిట్ చేశాడు. ఈ రెండు ఘటనలు ఒక సైబర్ క్రైం పోలీసులు ఈ లాటరీ వ్యవహారం ఢిల్లీనుంచి జరిగినట్లు నిర్ధారించారు. కాగా డిమ్యూడియస్ ఉచేన్(నైజీరియా), హీనియా (నాగాలాండ్) వీరిద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

క్యాట్‌లో జేఎన్‌టియూ విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త : క్యాట్-2018 (కామన్ అడ్మిషన్ టెస్ట్) పరీక్షల్లో జేఎన్‌టియూ హైదరాబాద్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో 9 మంది విద్యార్థులు 90% పైగా స్కోర్ సాధించి వారి ప్రతిభను చాటుకున్నారు. బ్రాంచ్ వైజ్‌గా ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. ఇఇఇ విభాగంలో రోహన్ కులకర్ణి 98.98%, సిద్దార్ 96.92%, ఎకె. శ్రీతా 92.44% సాధించారు. అలాగే ఈసిఇ విభాగంలో సంజయ్ గంధం 98.45%, కొల్ల నిషాంత్ 93.65%, సానా ఫాతిమా 92.01%, సాయిచరణ్ 91.97% పొందారు. సిఈసి విభాగంలో జెఎస్.యువిక 98.32%, వరుణ్‌కుమార్‌రెడ్డి 97.48% సాధించారు.

చెన్నై దోపిడీ చేసిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసిన విజయవాడ రైల్వే దళం

◆ రూ. ఐదు కోట్ల విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం

సికింద్రాబాద్(మెట్టుగూడ) జనవరి 9 ప్రభాతవార్త : విజయవాడ రైల్వే రక్షణ దళం ఇద్దరు దోపిడీ దొంగలను అరెస్టు చేశారు. దొంగల నుంచి రూ. ఐదు కోట్ల విలువైన బంగారం, వెండి, నగలు, మరియు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌పిఎఫ్ అధికారుల కథనం ప్రకారం. ఒక నగల షాపును దోచుకున్న దొంగల గురించిన సమాచారం చెన్నై జాయింట్ పోలీస్ కమిషనర్ నుంచి విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఎస్. ఆర్.గాంధీకి అందింది. దీంతో ఆర్‌పిఎఫ్ అధికారులు మంగళవారం దొంగల మొబైల్ ట్రాక్ చేశారు. మూడు రైల్లలో తనిఖీ చేసి గూడురులో నేరస్తుల కదలికలపై ఆర్.పి.ఎఫ్ సిబ్బంది గమనించడం ప్రారంభించారు. దీంతో రైల్ నెం. 12651 మదురై- హజరత్ నిజాముద్దీన్ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో దొంగలు ఉన్నారని తెలుసుకున్నారు. వారు వెంటనే విజయవాడ ఆర్.పి.ఎఫ్ సిబ్బంది చెన్నై పోలీస్ విభాగం పంపిన వాట్సప్‌లో దొంగల ఫోటోలను చూసి గుర్తు పట్టారు. రైలు చెన్నైలో బయలు దేరితే విజయవాడలో ఆగుతుంది. విజయవాడలో రద్దీ ఎక్కువ కాబట్టి ఆర్.పి.ఎఫ్ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి సాధారణ దుస్తులలో తెనాలికి వెళ్లారు. అక్కడ దొంగలున్న రైలులో గాలించి సాధారణ రైలు పెట్టెలో దొంగలను గుర్తించి అరెస్టు చేశారు. దొంగల నుంచి రూ. 5 కోట్ల విలువైన 13.5 కిలోల బంగారం, 67 కిలోల వెండి, రూ.40వేల నగదును స్వాధీనం చేసుకున్నారని దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సిహెచ్. రాకేష్ పేర్కొన్నారు.

తొలి విడత పంచాయతీ నామినేషన్లకు తెర

◆ మూడోరోజు కూడా భారీ ఎత్తున నామినేషన్ల దాఖలు

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త : మొదటి విడతగా ఈ నెల 21 న జరగనున్న పంచాయితీ ఎన్నికల నామినేషన్ల ఘట్టానికి బుధవారం తెరపడింది. బుధవారం సాయంత్రం 5గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. మొదటి విడత జరిగే పంచాయితీ ఎన్నికలకు సంబంధించి 4479 సర్పంచ్‌లు, 39822 వార్డులకు సంబంధించి సోమవారం నోటిఫికేషన్ జారీచేశారు. మూడు రోజుల పాటు నామినేషన్లను స్వీకరించారు. మొత్తం 4479 గ్రామపంచాయితీలలో సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యాయి. స్వీకరించిన నామినేషన్లను గురువారం పరిశీలించనున్నారు. నామినేషన్లకు సంబంధించి ఉపసంహారణ గడువు ఈనెల 13వ తేదీ వరకు ఉంది. నామినేషన్ల ఉపసంహారణ తరువాత అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఈనెల 21న మొదటి విడతకు సంబంధించి పోలింగ్ నిర్వహించి అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. కాగా, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి మూడు రోజులలో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. సర్పంచ్‌లకు సంబంధించి మొదటి రోజు సోమవారం 3111 నామినేషన్లు దాఖలు కాగా రెండో రోజు 5413, మూడోరోజు కూడా భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇక వార్డు సభ్యులకు సంబంధించి పరిశీలిస్తే మొత్తం 39,822 వార్డులకు గాను మొదటి రోజు 3956, రెండో రోజు 16,946 నామినేషన్లు, మూడవ రోజు భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇదంతా ఒకవైపు అయితే మొదటి విడత ఎన్నికల్లో ఒకవైపు నామినేషన్ల హోరు, మరోవైపు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే వారి సంఖ్య పెరిగింది. ఆయా ప్రాంతాలలో పంచాయితీ పాలకవర్గాలకు ఏకగ్రీవం చేసుకుంటున్నారు. ఇందులో కొత్తగా ఏర్పాటు అయిన గ్రామ పంచాయితీలు ముందు వరుసలో ఉంటున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయితీలకు రూ.10లక్షల నజరానాతో పాటు అదనంగా రూ.15లక్షలు ఇస్తామని ఎంఎల్ఏలు ప్రకటించడంతో ఏకగ్రీవాలు పెరిగాయి.

రైతు సమన్వయ సమితి సభ్యులు పోటీ చేయొచ్చు: రైతు సమన్వయం సమితి సభ్యులు పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సెక్రటరీ ఎం.అశోక్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం రైతు సమన్వయ సమితి సభ్యులు పోటీ అంశంపై ఆయన క్లారిటీ ఇచ్చారు.

ఫిన్‌టెక్ రంగానికి సిఐఐ సహకారం

● మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిఐఐ, ఎపి ఫిన్‌టెక్ వ్యాలీ మధ్య ఒప్పందం



మంత్రి లోకేష్ సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

విజయవాడ, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఫిన్‌టెక్ రంగానికి ఇక నుండి సిఐఐ పూర్తి సహకారం అందించనుంది. ఈ మేరకు బుధవారం ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిఐఐ, ఏపి ఫిన్‌టెక్ వ్యాలీ మధ్య ఒప్పందం కుదిరింది. ఒప్పందంలో భాగంగా ఆర్‌బిఐ, దేశవ్యాప్తంగా వున్న వివిధ ఫైనాన్స్ వ్యవస్థలు, ఫైనాన్స్ రంగంలో వున్న కంపెనీలతో సమన్వయ వేదికను సిఐఐ ఏర్పాటు చే ఏయనుంది. మానిటరి అథారిటీ ఆఫ్ సింగపూర్, సిటీ ఆఫ్ లండన్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి సిఐఐ సహకరించనుంది. బజాజ్ ఫిన్ సర్వ్ మేనేజింగ్ డైరెక్టర్ సిఐఐ నేషనల్ కమిటీ ఆన్ ఇన్సూరెన్సు అండ్ పెన్షన్స్ చైర్మన్ సంజీవ్ బజాజ్‌తో సచివాలయంలో మంత్రి నారా లోకేష్, ఐటి అధికారులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫిన్‌టెక్ రంగం అభివృద్ధి, రాష్ట్రంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సంజీవ్ బజాజ్‌కు మంత్రి నారా లోకేష్ వివరించారు. ఇప్పటికే 25 ఫిన్‌టెక్ కంపెనీలు విశాఖలో తమ కార్యకలాపాలు ప్రారంభించడంతో విశాఖ ఫిన్‌టెక్ హబ్‌గా మారుతోందన్నారు. ఫిన్‌టెక్ కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వచ్చేలా యూఏఈ రిపాజిటరీ ఏర్పాటుచేశామన్నారు. లా ండ్ రికార్డ్స్ డిజిటలైజ్ చెయ్యడంతో పాటు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో రక్షణ కల్పిస్తున్నామన్నారు. పెట్టుబడులు ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో నెంబర్‌వన్‌గా వుందని, 24 వేల కోట్ల పెట్టుబడితో ఆంధ్రపేపర్స్ ఎక్స్‌లెన్స్ కంపెనీ, కియా ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని, ఐటి రంగంలో అదాని గ్రూప్ అతి పెద్ద పెట్టుబడి పెట్టబోతోందన్నారు. అనంతరం ఆర్‌టిజి సెంటర్‌ను సందర్శించారు. వివిధ టెక్నాలజీల అనుసంధానంతో ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామని మంత్రి బజాజ్‌కి వివరించారు. ఇక్కడి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ కార్యక్రమాలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలవరంతో సహా వివిధ కీలక ప్రాజెక్టులను ఆర్‌టిజి సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. పేపర్ లెస్ గవర్నెన్స్ అమలు చెయ్యాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని లోకేష్ తెలిపారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంతో ఇన్ని కార్యక్రమాలు అమలు చెయ్యడం నేను మొదటిసారి చూస్తున్నానని సంజీవ్ బజాజ్ తన స్పందనను తెలిపారు. రియల్‌టైం గవర్నెన్స్ అద్భుతంగా వుందని కితాబి చ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తామన్నారు.

26 నూతన ఎయిర్‌క్రాఫ్ట్ స్టాండ్స్‌కు ప్రారంభం

◆ ఎయిర్‌పోర్టు హ్యాండ్లింగ్ సామర్థ్యం 45 శాతం వృద్ధి

◆ 10 నెలల్లో 65 వేల చదరపు మీటర్ల ఆప్రాన్ ఏరియా నిర్మాణం



రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానశ్రయంలో జిఎంఆర్ సంస్థ చేసిన విస్తరణలు

హైదరాబాద్, జనవరి 9 ప్రభాతవార్త : జిఎంఆర్ నేతృత్వంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానశ్రయం ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న విస్తరణ పథకాలలో మరో మైలురాయిని సంస్థ అధిగమించింది. ఈ ఎయిర్‌పోర్టు ఇప్పుడు 26 నూతన పార్కింగ్ స్టాండ్స్‌ను పాసెంజర్ టర్మినల్ భవంతి ప్రారంభించింది. కొత్త స్టాండ్ జోడింపుతో, ఎయిర్‌పోర్టు ఇప్పుడు పార్కింగ్ స్టాండ్స్ సంఖ్య 83కు చేరింది. గతంలో ఈ సంఖ్య 57(47 రిమోట్, 10ఏరో బ్రిడ్జిలు). ఎయిర్ క్రాఫ్ట్ హ్యాండ్లింగ్ సామర్థ్యం 45 శాతం వృద్ధి చెందింది. దాదాపు 65 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంతో ఉన్నటు వంటి అప్రాన్ ఏరియా లోని ఈ పార్కింగ్ స్టాండ్స్‌ను కేవలం 10 నెలలో నిర్మించారు. ఈనూతన స్టాండ్స్ 22 షెడ్యూల్డ్ కోడ్ సి ఎయిర్ క్రాఫ్ట్‌లతో పాటు నాలుగు కోడ్ బి ఎయిర్ క్రాఫ్ట్‌లను నిర్వహించనున్నారు. వీటిలో ఏవియేషన్ మొదలు బిజినెస్ జెట్స్ వరకు ఉంటాయి. బిజినెస్ చైర్మన్ బిబిఎస్ రాజు మాట్లాడుతూ ఈ స్టాండ్స్‌ను జోడించడమనేది మా ఆస్తులను గరిష్టంగా వినియగించుకోవలనే మా వ్యూహానికి అనుగుణంగా ఉండటంతో పాటుగా ప్రయాణీకులు, ఎయిర్‌సైడ్ సామర్థ్యం వృద్ధి చేయనుందన్నారు. సిఈఓ ఎస్‌జికె కిషోర్ మాట్లాడుతూ తమ ప్రయాణికులకు అత్యుత్తమ శ్రేణి మౌలిక వసతులు, కనెక్టివిటి ఆర్‌జిఐఏ ద్వారా అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రయాణికుల సంఖ్య పరంగా ప్రతి సంవత్సరం 20శాతం వృద్ధి అంచనాలతో పాటు ఎయిర్ ట్రావెల్‌కు పెరిగిందిన డిమాండ్ కారణంగా ఎయిర్‌పోర్టు వద్ద విస్తరణ పథకాలు కూడా వేగవంతమయ్యాయి.

సర్వే సస్పెన్షన్‌పై నిర్ణయాధికారం ఎఐసిసిదే

◆ నివేదిక పంపిన టి పిసిసి క్రమశిక్షణ సంఘం

హైదరాబాద్, జనవరి 09, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణను పార్టీ టీ పీసీసీ క్రమశిక్షణ సంఘం విధించిన సస్పెన్షన్‌పై తుది నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానమే తీసుకోవాల్సి ఉందని సమాచారం. సర్వే ఏఐసిసి సభ్యుడు కావడంతో టీ పీసీసీకి ఆయనపై సస్పెన్షన్ వేటు వేసే అధికారం లేదని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇటీవల పార్లమెంటు స్థానాల సమీక్ష సమావేశాల సందర్భంగా సర్వే సత్యనారాయణ ఏఐసిసి ఇంచార్జి కార్యదర్శి, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి వీరిద్దరే కారణమంటూ వీరు పదవుల నుంచి వైదొలిగి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా కుంతియా, ఉత్తమ్ టికెట్లు అమ్ముకోవడంతోనే అధిక శాతం అసెంబ్లీ నియోజక వర్గాలలో అభ్యర్థులు ఓటమి పాలయ్యారని ఆరోపించారు. దీంతో సమీక్షా సమావేశం పెద్ద ఎత్తున రభస జరిగి పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్‌పై సర్వే దాడి చేయడం వరకూ పరిస్థితి వెళ్లింది. కిషన్ ఫిర్యాదు మేరకు సర్వేను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టీ పీసీసీ క్రమశిక్షణ సంఘం అదే రోజు ప్రకటించింది. అయితే, ఈ నిర్ణయం అమలు కాలేదు. ఆరోజు సమీక్షా సమావేశంలో జరిగిన ఘర్షణకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంత సీరియస్‌గా తీసుకోలేదు. దీంతో ఈ మొత్తం వ్యవహారాన్ని టీ పీసీసీ క్రమశిక్షణ సంఘం ఏఐసిసికి నివేదిక రూపంలో అందజేసింది. సమీక్షా సమావేశం సందర్భంగా సర్వే పార్టీ సీనియర్ నేతలపై వ్యక్తిగత దూషణలకు దిగడమే కాకుండా ప్రధాన కార్యదర్శిపై దాడికి దిగాడని నివేదికలో పేర్కొంది. అంతేకాకుండా మీడియా సమావేశం నిర్వహించి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించారనీ, ఏఐసిసి క్రమశిక్షణ సంఘానికి నివేదించింది. ఈ నివేదిక బుదవారం ఏఐసిసి క్రమశిక్షణ సంఘం చైర్మన్ మోతీలాల్ వోరా, ఏకే ఆంటోనికి చేరిందనీ, టీ పీసీసీ క్రమశిక్షణ సంఘం అందజేసిన నివేదిక ఆధారంగా మరో రెండు రోజుల్లో వారు నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

నావల్ రాడార్‌తో భారత్ నౌకాస్థావరాలపై గురి

◆చైనా రూపొందించిన అత్యాధునిక ఒటిహెచ్ రాడార్



చైనా నావల్ కారిడార్

బీజింగ్, జనవరి 9: చైనా అత్యాధునిక వ్యవస్థతో ఏర్పాటుచేసిన చిన్నసైజు నావల్‌కారిడార్ ఇపుడు భారత్‌లోని మొత్తం నావల్ వ్యవస్థనుసైతం పసిగట్టే సత్తాతో ఉంది. దేశీయంగా అభివృద్ధిచేసిన నావల్ రాడార్ వ్యవస్థ చైనా నేవీకి తమ సముద్ర జలాలు, రాన్నున ముప్పును, శత్రువుల నౌకలు, విమానాలు, క్షిపణులు వంటివాటిని సులువుగా పసపిగడు తుంది. ప్రస్తుతం సాంకేతిక వ్యవస్థకంటే అదునాతన వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. హాంకాంగ్‌కేంద్రంగా ఉన్న దక్షిణచైనా మార్నింగ్‌పోస్ట్ ఒక పతాక కథనాన్ని ప్రచురించింది. చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్ శాస్త్రవేత్త ల్యూయాంగ్టన్ మాట్లాడుతూ చైనా రాడార్ టెక్నాలజీని అప్‌గ్రేడ్‌చేయడంలో చైనా అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్, హార్బిన్‌ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలకే ఈ ఘనత దక్కుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక వ్యవస్థతో పాటు కొంత చిన్నసైజు రాడార్‌ను అభివృద్ధిచేసింది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ క్యారియర్‌సాయంతో భారత్ మొత్తం సముద్ర జలాలపై ఉన్న నిఘావ్యవస్థను సైతం పసిగట్టగలదని పేర్కొంటున్నారు. ల్యూకు దేశ అధ్యక్షుడు గ్జీజిన్‌పింగ్ దేశంలోని అత్యున్నత సైన్స్ అవార్డును ప్రధానం చేసారు. అంతేకాకుండా 1.116 మిలియన్ డాలర్ల నగదుబహుమతినిసైతం ప్రకటించారు. ల్యూతోపాటు మరో మిలిటరీ శాస్త్రవేత్త ల్వియాన్ ల్వహులకు ఈ నగదు బహుమతి లభించింది. బీజింగ్‌లో మంగళవారం గ్రేట్‌హాల్ ఆఫ్ పీపుల్స్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరిని తస్కరించారు. చైనాకు చెందిన ఆధునిక రక్షణరంగ ఇంజనీరింగ్ పరిశోధనలను, భూగర్భంలో అణుస్థావర సౌకర్యాలు కనిపెట్టినట్లు చైనా అధికార వార్తాసంస్థ గ్జిన్‌హువా ప్రకటించింది. ఇక శాస్త్రవేత్త ల్యూ పరిశోధనల్లో షిప్ ఆధారిత ఒటిహెచ్‌రాడార్‌ను కనిపెట్టారు. దీనిద్వారా చైనా నౌకాదళాలు భారత్‌లాంటి దేశాల్లో నావికాస్థావరాలనుసైతం పసిగట్టేందుకు వీలవుతుంది. ప్రస్తుత వ్యవస్థ వల్ల చైనా నావికా రాడార్‌వ్యవస్థ కేవలం 20 శాతం చైనా జలవనరులపైన మాత్రమే నిఘా అమలు చేయగలుగుతోంది. కొత్త వ్యవస్థద్వారా మొత్తం సముద్ర జలాలున్న ప్రాంతాన్ని కవర్ చేయగలుగుతామని ఆయన అన్నారు. ల్యూటీమ్‌లోని ఒక సీనియర్ సభ్యుడు మాట్లా డుతూ కొత్త వ్యవస్థ ఒక నౌకపై ఏర్పాటుచేసే ఒటిహెచ్ రాడార్ వ్యవస్థ అని చెప్పారు. నౌకపై ఉన్న ఈ రాడార్‌వల్ల సంక్లిష్ట ప్రాంతాలకు సంబంధించిన సమాచారాన్ని సైతం సేకరించగలుగుతుంది. వాటిలో దక్షిణచైనా సముద్రం, హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాల్లోని నౌకా స్థావరాలనుసైతం పసిగడుతుంది. ప్రస్తుతం ప్రపంచంలో చైనా ఒక్కటే ఈ తరహా అత్యాధునిక రాడార్‌వ్యవస్థను కలిగి ఉంది. ఇదేతరహా వ్యవస్థకు రేథియాన్ అనే అమెరికా రక్షణరంగ కాంట్రాక్టరుకు పేటెంట్‌ను 2016లోనే మంజూరు చేసింది. నౌకలపై ఏర్పాటు చేసే ఏంటెన్నాల సాయంతో వివిధ నౌకల సమాచారాన్ని పసిగట్టే వీలుంటుంది.

ఈ రాడార్‌ద్వారా రేడియో తరంగాలు గగనతలంలోనికి ట్రాన్స్‌మిటర్‌సాయంతో వెళతాయి. త్వారా నౌకల రాకపోకలు సమాచారం పసిగడుతుంది. అక్కడినుంచి విమాననౌకలకు సమాచారం అందిస్తుంది. శాటిలైట్ లేదా వాయు తరంగాల ద్వారా ఈ సమాచారాన్ని పంపిస్తుంది. చైనా మిలిటరీకి ఇపుడు 175 బిలియన్ డాలర్ల వార్షిక రక్షణరంగ బడ్జెట్ ఉంది. అమెరికా వ్యూహాత్మక వైఖరికి పోటీగా చైనా తన రక్షణ రంగశక్తిని పెంచుకుంటున్నది. తీరాల్లో తమ స్థావరాలతో పాటు శత్రుదేశాల స్థావరాలనుసైతం పసికట్టగలిగే వ్యూహాలను చైనా అమలుచేస్తోంది. ఇప్పటికే డ్రాగన్‌దేశం రెండు యుద్ధ విమానాల వాహకనౌకలు కలిగి ఉంది. మూడో నౌకను కార్యకలాపాలకు సిద్ధంచేస్తోంది.

శివార్లలో వరుస స్నాచింగ్‌లకు పాల్పడ్డ నిందితుల పట్టివేత

◆ రూ.9 లక్షల నగల స్వాధీనం

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: నగర శివార్లలోని పలు ప్రాంతాలలో పక్షం రోజుల క్రితం 15 గంటల వ్యవధిలో 11 స్నాచింగ్‌లకు పాల్పడ్డ నిందితులు ఎట్టకేలకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ నిందితుల్లో ఇద్దరు ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన వారు కాగా మరొకతను స్థానికుడు. ఈ సందర్భంగా ముగ్గురు నిం దితుల నుంచి స్నాచింగ్‌లకు పాల్పడ్డ తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నగలను స్వాధీనం చేసు కున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకునేందుకు హైద రాబాద్, రాచకొండ పోలీసులు రోజుల తరబడి శ్రమించి, 600కు పైగా సిసి కెమెరాల ఫుటేజిలను పరిశీలించి, దేశ వ్యా ప్తంగా పలు ప్రాంతాలలో గాలింపు చేబట్టి ఫలి తాలు సాధిం చారు. దీనికి సంబంధించిన వివరాలను నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ బుధవారం మీడియాకు వెల్లడిం చారు. నగర శివార్లలోని రాచకొండ పరిధిలో గత నెల 26, 27 తేదీలలో కేవలం 15 గంటల వ్యవధిలో పలుచోట్ల 11 స్నాచింగ్‌లకు పాల్పడి పోలీసులకు సవాల్ విసిరి, ఆయా ప్రాంతాలలో భయాందోళనలకు గురిచేసిన స్నాచర్లను పోలీసులు కటకటాల్లో నెట్టారు. ఈ ఘటనల్లో అనేక రకాల ఊహాగానాలు వినవచ్చినా చి వరకు ముగ్గురు నిందితులే వున్నట్లు తేలింది. ఇందులో మొదటి వాడు నోయిడాలోని గౌతంబుద్ధ్‌నగర్‌కు చెందిన మోను వాల్మీకి అలియాస్ రాహుల్ అలియాస్ గుడ్వా (30), రెండవ నేరగాడు యుపిలోని బులంద్ షహర్‌కు చెందిన చోకా (28)కాగా మూడవ వ్యక్తి వనస్థలిపురం లోని సాహెబ్‌నగర్‌కు చెందిన చింతమల్ల ప్రణీత్ చౌదరి అలియాస్ మాన్య (25). ఈ ముగ్గురు కలిసి శివార్లలో స్నాచింగ్‌లకు పాల్పడినట్లు తేలింది. ఇందులో మోను యుపిలో 40కి పైగా నేరాలు చేసి పలుమార్లు జైలుకు వెళ్లాడు. ఇతనిపై అక్కడ రౌడీషీట్ వుంది. చోకా కూడా 40కి పైగా నేరాల్లో నిందితుడు. వీరిద్దరు యుపిలో తోడు దొంగలుగా రికార్డు కెక్కారు. కాగా ప్రణీత్ చౌదరి ఐదేళ్ల క్రితం లండన్‌కు ఉన్నత చదువుల కోసం వెళ్లి అక్కడ నిబంధనలు పాటించక పోవడంతో వెనక్కి వచ్చేశాడు. అనంతరం కొంత కాలం ఢిల్లీలో వుంది నేరాల బాట పట్టాడు. అనంతరం హైదరాబాద్‌కు వచ్చి శివార్లలో పలుచోట్ల నేరాలు చేశాడు. దీని తరువాత పోలీసుల నిఘా పెరగడంతో తన సహచర నేరగాళ్లతో కలిసి నోయిడాకు పారిపోగా ఈ సమయంలోనే మోను, చోకాలతో దోస్తీ ఏర్పడింది. అనంతరం ముగ్గురు కలిసి నోయిడాతో పాటు మరికొన్ని చోట్ల నేరాలకు పాల్పడసాగాడు. నోయిడాలో తమపై పోలీసుల నిఘా పెరగడంతో మోను, చోక, ప్రణీత్ చౌదరిలో హైదరాబాద్‌కు మకాం మార్చారు. ప్రణీత్ స్వస్థలం హైదరా బాద్ కావడంతో ఇక్కడ కొంత కాలం మకాంవేసి నేరాలు చేయాలనేది ముగ్గురు పథకం పన్నారు. ఇందులో భాగంగా ముగ్గురు పక్కా వ్యూహంతో మలక్‌పేట్‌లో ద్విచక్ర వాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తి నుంచి ఒక పల్సర్‌ను అద్దెకు తీసుకుని, ఈ వాహనాన్ని వాడి నేరాలకు సిద్ధం అయ్యారు. మోను, చోకలు అద్దెకు తీసుకున్న పల్సర్‌పై ప్రయాణించి గత నెల 26, 27 తేదీల్లో రేవలం 15 గంటల వ్యవధిలో ఎల్‌బి నగర్ డివిజన్ పరిధిలో 11 స్నాచింగ్‌లకు పాల్పడి సంచలనం రేపారు. అనం తరం అద్దె వాహనాన్ని భవానినగర్‌లలో పడవేసి ఉడాయిం చారు. కాగా స్నాచింగ్‌ల సమమంలో వీరిద్దరు సమీపంలోని ఒక లాడ్జిలో వుండేలా ప్రణీత్ ఏర్పాటు చేశాడు. తాను గతంలో ఈ ప్రాంతంలో నేరాలు చేసి వుండడం, తన ఫోటోలు పోలీసుల వద్ద వుండడంతో స్నాచింగ్‌లలో తాను పాల్గొంటే సిసి టివి ఫుటేజిలలో చిక్కే ప్రమాదం వుందన్న భావనతో ప్రణీత్ నేరాలకు దూరంగా వుండి కేవలం తన సహచరులకు ఆశ్రయం ఇచ్చాడు. స్నాచింగ్‌లకు పాల్పడిన తరువాత రెండు రోజులు ఇక్కడే మకాం వేసి అనంతరం కొన్ని రోజులు నోయిడాకు వెళ్లిన మోను, చోకాలు మళ్లీ హైదరాబాద్‌కు వచ్చి కోఠిలోని ఓ లాడ్జిలో మకాం వేయగా దీనిపై సమాచారం అందుకున్న హైదరాబాద్, రాచకొండ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. వీరితో పాటు ప్రణీత్ కూడా దొరికిపోయాడు. వీరి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను తొమ్మిది లక్షల రూపాయల విలువ చేసే నగలను, ఓ పదునైన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

సినీ పక్కీని తలపించే విధంగా నిందితుల కోసం వేట

కాగా ఈ కేసులో నిందితుల అరెస్టు కోసం హైదరాబాద్, రాచకొండ పోలీసులు సిని పక్కీని తలపించే విధంగా వేట సాగించా రు. రెండు కమిషనరేట్లతో పాటు సైబరాబాద్ నుంచి కూడా మొత్తం 120 ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. ఈ బృందా లు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో గాలింపు జరిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లోని 600 సిసి కెమెరా లలోని సిసి టివి ఫుటేజిలను పరిశీలించి నిందితుల ఫోటోలను స్పష్టంగా వచ్చేలా చేశారు. అనంతరం రైల్వే స్టేషన్లు, విమానాశ్ర యాలలో గల సిసి టివిలలో సిసి టివి ఫుటేజిలతో పోల్చి చూశారు.

ఉత్తరాఖండ్ రైతులకు వడ్డీలేని రుణాలు

◆ సిఎం త్రివేంద్రసింగ్ రావత్

డెహ్రాడూన్(ఉత్తరాఖండ్),జనవరి 9: ఉత్తరాఖండ్‌లో రైతులు సత్వరమే వడ్డీలేని పంటరుణాలను పొందగలుగుతారని సీఎం త్రివేంద్రసింగ్ రావట్ వెల్లడించారు. బిజెపి రైతులకోసం ఎంతో కొంత చేయాలన్న కాంక్షతో ఉందని, కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీలపై మాట్లాడుతోందని, కేవలం రాజకీయ లబ్ధికోసమే రుణమాఫీని తెరపైకి తెస్తోందని ఆరోపించారు. పంజాబ్, హర్యానాల్లో రైతురుణమాఫీలు కేవలం పంటరుణాలకు మాత్రమే పరిమితం అయ్యాయని, అవికూడా 2008కి ముందు తీసుకున్న రుణాలకు మాత్రమే వర్తింపచేసారన్నారు. ఇప్పటికే తమ రాష్ట్రంలో రెండుశాతం వడ్డీకి రైతులకు రుణాలిస్తున్నామని, సత్వరమే వడ్డీలేని రుణాలను అందిస్తామని అన్నారు. దీనివల్లవారి ఉత్పత్తిని పెంచుకోగలుగుతారని, వారి ఆర్థికవ్యవస్థను మెరుగుపరుచుకోగలుగుతారని రావత్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతురుణమాఫీ కేవలం కంటితుడుపు చర్యలు మాత్రమేనని, అదే తమవరకూ చూస్తే తాము ఏదైతే చెప్పామో వాటిని అమలుచేసి చూపిస్తున్నామని రావత్ వెల్లడించారు. రైతుజీవితాల్లో అసలైన మార్పులు తెచ్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాకుండా రాజకీయ లబ్ధికోసం లాలీపాప్‌లాంటి వరాలు ఇవ్వడంలేదని రావత్ విమర్శించారు.

సిసిఎస్ పనితీరును సమీక్షించిన సిటీ కొత్వాల్



సిసిఎస్ పనితీరుపై జరిగిన సమావేశంలో పాల్గొన్న పోలీసు కమిషనర్ అంజనీ కుమార్

హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త: నగర నేర పరిశోధనా విభాగం (సిసిఎస్) పనితీరును కమిషనర్ అంజనీ కుమార్ బుధవార ం సమీక్షించారు. బషీర్‌బాగ్‌లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) షిఖా గోయల్, సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతితో పాటు అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. సిసిఎస్ లో పెండింగ్‌లో వున్న కేసులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీ లించారు. వైట్ కాలర్ నేరాలపై పరిశోధన ఎలా సాగుతుందనే దానిపై నా ఆయన ఆరా తీశారు. సిసిఎస్‌లో నమోదవుతున్న కేసు ల్లో నిందితులకు శిక్షలు పడుతున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. నిందితులకు శిక్షల శాతం పెంచాలని, ఇదే సమయంలో కఠిన శిక్షలు పడేలా చేయాలని ఆయన సూచించారు. నిం దితుల నుంచి చోరీలకు సం బంధించిన సొత్తును తిరిగిరాబట్టడం కూడా పెంచాలని, దీనివల్ల బాధితులకు న్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు.

టిపిసిసి కిసాన్ సెల్ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్‌గా అన్వేష్ రెడ్డిని ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ నియమించారు. ఈమేరకు బుధవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు చైర్మన్‌గా ఉన్న కోదండరెడ్డి ఏఐసిసి కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్‌గా నియమితుల య్యారు. అన్వేష్‌రెడ్డి గతంలో కిసాన్ కాంగ్రెస్ ఉపా ధ్యక్షులుగా పనిచేశారు.

ఓటరు నమోదు గడవక ముందే ఎన్నికలు సబబు కాదు

హైదరాబాద్, జనవరి 09, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఓటరు నమోదుకు ఈనెల 25 వరకు అవకాశం ఇచ్చిన ఎన్నికల కమిషన్ ఎన్నికలను ఆ తరువాత తేదీలో జరపడం ఎంతవరకు సమంజసమని టీ పీసీసీ అధికార ప్రతినిధి జి.నిరంజన్ ప్రశ్నించారు. ఓటరు నమోదు గడువులోగానే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈమేరకు బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ఇంత తక్కువ సమయంలో వారం వారం పార్టీలతో సమీక్షలు నిర్వహించి నివేదికలు ఇవ్వగలుగుతారా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం 100 శాతం ఓటరు నమోదు పూర్తి చేసినట్లు చెబుతున్నారనీ, గతంలో 30 లక్షల ఓటర్లను తొలగించిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు వారిని కూడా అప్‌లోడ్ చేశామని చెబుతున్నదాంట్లో ఎంత నిజముందో వారికే తెలియాలని వ్యాఖ్యానించారు. బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంలో రాజకీయ పార్టీలకు ఫిబ్రవరి 1 వరకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరిగిన పొరపాట్లు తిరిగి పునరావృతం కాకుండా ఎన్నికల కమిషన్ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

మోడీ నియంత విధానాలను దేశవ్యాప్తంగా ఎండగడతాం

ఏఐసిసి అధికార ప్రతినిధి దాసోజు

హైదరాబాద్ : ప్రధాని మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను దేశ వ్యాప్తంగా ఎండగడతామని ఏఐసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ అన్నారు. వచ్చే ఎన్నికలలో ఎన్డీయే ప్రభుత్వ అవినీతి ప్రధాన అస్త్రంగా ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. ఈమేరకు బుధవారం ఆయన ఢిల్లీలో ఏఐసిసి సమాచార విభాగం ఇంచార్జి రణదీప్ సింగ్ సుర్జీవాలాతో భేటీ అయ్యారు. తనకు ఏఐసిసి అధికార ప్రతినిధిగా అవకాశం కలి ్పంచినందుకు ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ, సుర్జీవాలాకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మీడియా, కమ్యూనికేషన్ల అంశాలపై సుర్జీవాలాతో దాసోజు సుదీర్ఘంగా చర్చించారు.

ఈసారి ఐపిఎల్ మజా రెట్టింపు



మరో 73రోజుల్లో సీజన్ ఆరంభమయ్యే అవకాశం

న్యూఢిల్లీ: క్రికెట్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు ఐపిఎల్ మళ్లీ వచ్చేస్తోంది. దాదాపు 60రోజుల పాటు ఉత్కంఠ మ్యాచ్‌లతో వీక్షకుల్ని మునివేళ్లపై నిలబెడుతూ...హిట్టర్ల సిక్సర్లు, బౌలర్ల సంబరాలతో దేశంలోని స్టేడియాలు హోరెత్తిపోనున్నాయి. మార్చి 23న ప్రారంభంకానున్న ఈ మెగా టోర్నీ మే నెల రెండో వారంలో ముగిసేఅవకాశం ఉంది. ఈ మేరకు ప్రస్తుతం బిసిసిఐ షెడ్యూల్‌ని రూపొందిస్తుండగా...డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ సొంతమైదానం చెపాక్‌లోకి ఈటోర్నీలో తొలి మ్యాచ్ జరగనుంది. గత ఏడాది ఏప్రిల్ 7న ప్రారం భమైన ఈ ఐపిఎల్ సీజన్...ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రెండువారాలు ముందే ఆరంభం కానుంది. మే30నుంచి ఇంగ్లాండ్‌వేదికగా వన్డే ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో... ఆ టోర్నీకి కనీసం 15రోజుల ముందే ఐపిఎల్ 2019 సీజన్ ముగియాల్సి ఉంది. ఈ మేరకు లోధా కమిటీ బిసిసిఐకి గతంలోనేషరతు విధించింది.దీంతో...ఫ్రాంచైజీల అభిప్రాయాలని సేకరించనున్న బిసిసిఐ... త్వరలోనే పూర్తిస్థాయిలో షెడ్యూల్‌ను ప్రకటించనుంది.

ఐపిఎల్‌లో ఉన్న జట్లు....

చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌తా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, కింగ్స్ ఎలెవన్ పంజాబ్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ (డిల్లీ డేర్‌డెవిల్స్ పేరు మారు ్చకుంది).

పవర్ హిట్టర్లను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు....

ఇటీవల జైపూరు వేదికగా జరిగిన ఐపిఎల్ 2019 సీజన్ ఆటగాళ్ల వేలంలో కొన్ని ఫ్రాంచైజీలు పవర్ హిట్టర్లని ప్రత్యేకంగా కొనుగోలు చేశాయి. దీంతో... .వారు ఏ మేరకు టోర్నీలో సత్తా చాటుతారో...? అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీనికితోడు...గత ఏడాది బాల్ టాంపరింగ్ కారణంగా నిషేధానికి గురైన డేవిడ్ వార్నర్ (సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్), స్టీవ్ స్మిత్ (రాజస్థాన్) మళ్లీ ఈ ఏడాది టోర్నీలోకి పునరాగమనం చేయనున్నారు. వేలంలో హిట్టర్లని కొనుగోలు చేసిన జట్లని ఒక సారి పరిశీలిస్తే.... సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ న్యూజిలాండ్ విధ్వంసక ఓపెనర్ మార్టిన్ గప్తిల్ (రూ.కోటి)ను కొనుగోలు చేసింది. శిఖర్ ధావన్ స్థానంలో అతను ఆడే అవకాశం ఉంది. ఇక బెంగ ళూరు ఫ్రాంచైజీ... విండీస్ హిట్టర్ హిట్‌మెయిర్ (రూ.4.2కోట్లు)ను కొనుగోలు చేసింది. ఇటీవల భారత్‌పై హెట్‌మెయిర్ విధ్వంసక ఇన్నింగ్స్‌లతో వెలుగులోకి వచ్చాడు. ముంబయి ఇండియన్స్.... వెటరన్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ (రూ.కోటి)ని చేజిక్కించుకుంది. అతను రాణించడంపై అను మానాలు నెలకొన్నా...ప్రపంచకప్ నేపథ్యంలో... ఈ సీనియర్ హిట్టర్ చెలరేగే అవకాశమూ లేకపోలేదు. ఇక ఢిల్లీ క్యాపిటల్ ఫ్రాంచైజీ....హైదరాబాద్ నుంచి శిఖర్ ధావన్‌ని బదిలీపై తీసుకుంది. దీంతో...ఈ గబ్బర్ సొంత నగరం జట్టు కోసం చెలరేగుతాడో...? చూడాలి. కోల్‌కతా నైట్‌రైడర్స్...2016 టీ20 ప్రపంచకప్ 6, 6, 6, 6 హీరో కార్లోస్ బ్రాత్‌వైట్ (రూ.5.2కోట్లు)ని తీసుకుంది.

కొంపముంచిన వాట్సాప్ గేమ్



సిడ్నీ: వార్చెస్టర్‌షేర్‌కి చెందిన అలెక్స్ హెప్‌బర్న్ అనే ఆస్ట్రేలియా యువ క్రికెటర్ నిద్రపోతున్న అమ్మాయిని అత్యాచారం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తన స్నేహితుడి జో క్లార్క్‌తో కలిసి నిద్రపోతున్న అమ్మాయికి దాడికి పాల్పడ్డారని కోర్టులో కేఉ నమోదైంది. అలెక్స్ హెప్‌బర్న్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోని వార్చస్టర్ షైర్ కౌంటీ క్లబ్‌కు ఆడుతున్నాడు. అయితే తనపై వచ్చిన ఆరోపణలను అలెక్స్ హెప్‌బర్న్ తిరస్కరించడం విశేషం. బాధితురాలిని క్లార్క్ గదిలోకి తీసుకు వచ్చాడని... ఆమె నిద్రించిన తర్వాత హెప్‌బర్న్ అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు కోర్టులో వెల్లడించింది. అయితే ఓ వాట్సాప్ గ్రూప్ గేమ్ కారణంగానే ఈ ఘటన జరిగిందని ఈ కేసును వాదిస్తున్న మిరండా మూరే వెల్లడించారు. తాను జో క్లార్క్ గదికి వెళ్లిన వేళ ఈ ఘటన జరిగిందని, ఇద్దరూ తనపై అత్యాచారం చేశారని బాధితురాలు వాపోయింది. కాగా, ఈ వాట్స్ యాప్ ఆట నిబంధనల ప్రకారం, గ్రూప్‌లోని వ్యక్తులు ఎంతమంది అమ్మాయిలతో సెక్స్‌లో పాల్గొన్నారో... గ్రూప్‌లో పోస్ట్ చేయాలి. కొంత సమయం తర్వాత ఎక్కువ సార్లు సెక్స్‌లో పాల్గొంటే ఈ గేమ్ విజేతలు. ఈ గేమ్‌లో గెలవాలన్న ఆలోచనతో హిప్ బర్న్ ఈపని చేశాడని మూరే తెలిపారు. తదుపరి విచారణ కోసం ఈ వాట్సాప్ గ్రూప్‌కి సంబంధించిన వివరాలను కూడా కోర్టుకు సమర్పించామని ఆమె అన్నారు. ఈవిషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హెప్‌బర్ ్న వాదన మాత్రం మరోలా ఉంది. తాను ఆ అమ్మాయి అంగీకారంతోనే సెక్స్‌లో పాల్గొనా ్నని అన్నాడు. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది. తదుపరి విచారణ తర్వాత కోర్టు ఈకేసుపై తీర్పు వెల్లడించనుంది.

బుల్లి బుమ్రా బౌలింగ్

నెట్టింట్లో వీడియో వైరల్



న్యూఢిల్లీ: పేసర్లలో బుమ్రా బౌలింగ్ శైలి వేరుగా ఉంటుంది. తన బౌలింగ్ స్టైల్‌తో బ్యాట్స్‌మెన్‌ను బురిడీ కొట్టిస్తాడు. ఒక్కోసారి అతను వేసు బంతి బ్యాట్స్‌మెన్ ఊహకు కూడా అందదు. ఇటీవల ఆసీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 21 వికెట్లు పడగొట్టిన బుమ్రా ఆస్ట్రేలియాలో సైతం అభిమానులను సంపాదించుకున్నాడు. బుమ్రా బౌలింగ్‌ను స్ఫూర్తిగా తీసుకున్నాడో ఆసీస్ చిన్నారి. అతడి స్టైల్‌లోనే బౌలింగ్ వేసే ఆకట్టుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.ఈ వీడియోను ఆసీస్‌కు చెందిన ఓ నెటిజన్ ట్విట్టర్‌లో పంచుకున్నాడు. ఈ ట్వీట్‌కు బుమ్రా, ప్రముఖ కామెంటేటర్ హర్షాభోగ్లేను కూడా జతచేశాడు. దీంతో ఈ వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. ఈ ట్వీట్‌పై బుమ్రా, హర్షా ఇద్దరూ స్పందించారు. ఈ కిడ్ చాలా క్యూట్‌గా ఉన్నాడు. అతనికి నా అభినందనలు తెలపండని బుమ్రా ట్వీట్ చేయగా, అద్భుతం అంటూ హర్షా భోగ్లే ట్వీటారు. దీంతో పాటు ఐసిసి కూడా ఫన్నీ ట్వీట్ చేసింది. 2034లో టీమిండియా- ఆసీస్‌ల మధ్య జరగబోయే సిరీస్ రసవ త్తరంగా సాగుతుందేమో అంటూ ఈ చిన్నారి వీడియోను పంచుకుంటూ ట్వీట్ చేసింది. దీంతోపాటు ఈ వీడియోపై నెటిజన్లు కూడా కామెంట్ల వర్షం కురిపిస్తు న్నారు. ఇప్పటి ఆసీస్ బౌలర్లు ఈ చిన్నారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, స్టంప్స్ అంత ఎత్తుకూడా లేదు. కానీ బుమ్రాను అను సరిస్తున్నాడని, మరో కొద్ది రోజుల్లో జరగ బోయే వన్డేల్లో ఈ చిన్నారిని ఆసీస్ తమ జట్టులో చేర్చుకోవాలంటూ కామెంట్లు పెడుతున్నారు.

టేబుల్ టెన్నిస్‌పై రాజ్యవర్ధన్ ఛాలెంజ్

కోహ్లీ, సైనా, దీపికా పదుకొణెలకు సవాల్...



న్యూఢిల్లీ: 'ఖేలో ఇండియా' ప్రచారంలో భాగంగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ మరో కొత్త ఛాలెంజ్‌కు శ్రీకారం చుట్టారు. దీనికి 'యాష్ ఫైవ్‌మినిటౌర్' అని నామకరణం కూడా చేశారు. ఇందుకు సంబందించిన మంత్రి వీడియో ఒకటి పోస్ట్ చేశారు. ఈ వీడియోలో ఆయన రెండు చేతులతోనూ టేబుల్ టెన్నిస్ ఆడుతూ కనిపించారు. ఈ ఛాలెంజ్ ప్రాముఖ్యాన్ని చెబుతూ టీమిండియా సారథి విరాట్ కోహ్లీ, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణెలను ట్యాగ్ చేశారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఖేలో ఇండియాలో భాగంగా పుణెలో క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా క్రీడల ప్రాముఖ్యం గురించి చెబుతూ ఈ వీడియోను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఆటల పట్ల మనకు చిన్నతనంలోనే అభిరుచి ఏర్పడి ఉంటుంది. హోమ్‌వర్క్ చేసుకోకుండా చిన్నప్పుడు మనం ఆడుకుంటూ ఉంటే అమ్మ మనల్ని వారించేది. వచ్చి హోమ్‌వర్క్ చేసుకోవాలని హెచ్చరించేది. అప్పుడు మనం ఇంకో ఐదు నిమిషాలే అని అనే ఉంటాం. ఇలాంటి అనుభవాలు దాదాపుగా అందరికీ ఎదురయ్యే ఉంటాయి. ఇప్పుడు కూడా ప్రతి ఒక్కరూ ఐదు నిమిషాల పాటు క్రీడల గురించి ఆలోచించండి. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా మీకు కూడా ఇలాంటి అనుభవాలు ఉంటే పంచుకోండని తెలిపారు.

ధోనీని అనుకరించిన మాక్స్‌వెల్ పశ్చాత్తాపం



సిడ్నీ: భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ముందు మహేంద్రసింగ్ ధోనీని ఆస్ట్రేలియా హిట్టర్ మ్యాక్స్‌వెల్ సరదాగా కవ్వించే ప్రయత్నం చేశాడు. సిడ్నీ వేదికగా శనివారం ఉదయం 7.50గం.ల నుంచి తొలి వన్డే ప్రారంభం కానుండగా....వన్డే సిరీస్‌కు ఎంపికైన ధోని బుదవారమే అక్కడకి చేరుకున్నాడు. అయితే...గత పర్యటనలో జరిగిన ఓ వన్డే మ్యాచ్‌లో ధోని క్యాచ్‌ని మాక్స్‌వెల్ జార విడచగా....ఆ తర్వాత బంతికి హెలికాప్టర్ షాట్ ఆడిన ధోని ఏకంగా 115 మీటర్ల సిక్స్‌ని బాదేశాడు. తొలి వన్డేకి ముందు సరదాగా ఆ విషయాన్ని ప్రస్తావించిన మాక్స్‌వెల్...ధోని తరహాలో హెలికాప్టర్ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. ఆ తర్వాత మాట్లాడుతూ భారత్ దిగ్గజ క్రికెటర్ ధోని క్యాచ్‌ని ఆ మ్యాచ్‌లో జారవిడిచాను. ఆ తర్వాత బంతినే ధోని స్టాండ్స్‌లోకి తరలించేశాడు. జేమ్స్ ఫాల్కనర్ బౌలింగ్‌లో అనుకుంటా...ఆ సిక్స్ 115 మీటర్ల దూరం వెళ్లిందని మాక్స్‌వెల్ పశ్చాత్తాపంతో గుర్తు చేసుకున్నాడు. భారత్‌తో టెస్టు సిరీస్‌కి ముందు టీ20 సిరీస్‌లో విఫలమైన మాక్స్‌వెల్...ప్రపంచకప్‌కి ముందు ఫామ్ అందుకోవాలని ఆశిస్తున్నాడు. ఈ క్రమంలో భారత్‌తో వన్డే సిరీస్‌లో చెలరేగాలని ఈ హిట్టర్ ఉవ్విళ్లూరుతున్నాడు. మరోవైపు ధోని పరిస్థితి కూడా అలానే ఉంది. గత ఏడాదికాలంగా పేలవ ఫామ్‌తో నిరాశపరుస్తున్న ధోని...ఇటీవల టీ20 జట్టులోనూ చోటు కోల్పోయిన విషయం తెలిసిందే.

అగ్రస్థానంలో బుమ్రా, కోహ్లీ

దుబాయి: ఐసిసి వన్డే ర్యాంకుల్లో టీమిండియా సారథి విరాట్ కోహ్లీ, పేసర్ జస్ప్రీత్ బుమ్రా తమ విభాగాల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. జట్టు ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో భారత్ వరుసగా ఎనిమిది మ్యాచ్‌లు గెలిస్తే 125 పాయింట్లతో ఇంగ్లాండ్‌కు చేరువలో నిలుస్తుంది. ప్రస్తుతం అగ్రస్థానంలో ఉన ్న ఇంగ్లాండ్ ఖాతాలో 126రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆసీస్ 2-1తో టెస్టు సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా ఆ జట్టుతో మూడు వన్డేలు, న్యూజిలాండ్‌లో ఐదు వన్డేలు ఆడనుంది. వరుసగా అన్ని మ్యాచ్‌లు గెలిస్తే 125పాయింట్లు లభిస్తాయి. మరోవైపు నాలుగో స్థానంలోని దక్షిణాఫ్రికాను దాటేయాలంటే మాత్రం పాక్ 5-0తో సిరీస్ గెలవాల్సిందే. బ్యాటింగ్ జాబితాలో కోహ్లీ, రోహిత్ శర్మ తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో ఉండగా కులదీప్ యాదవ్ మూడో ర్యాంకులో నిలిచాడు. శ్రీలంకపై 3-0తో అద్భుత విజయం సాధించిన న్యూజిలాండ్ ఆటగాళ్ల ర్యాంకులు మారాయి. పరుగుల వరద పారిస్తోన్న రాస్ టేలర్ మూడు, మార్టిన్ గప్తిల్ 14 స్థానాల్లో ఉన్నారు. కేన్ విలియమ్సన్ 11వ ర్యాంకుకు చేరుకున్నాడు.



రంజీ క్రికెట్‌లో వింత ఘటన

35/3 నుంచి 35 పరుగులకే ఆలౌట్....



న్యూఢిల్లీ: 35పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత ఒక్క పరుగు కూడా జోడించకుండా ఆలౌటైంది. ఈ వింత ఘటన ఆంధ్ర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో చోటు చేసుకుంది. 23 బంతుల వ్యవధిలో ఒక్క పరుగు కూడా చేయకుండా మధ్యప్రదేశ్ జట్టు ఆరు వికెట్లు కోలో ్పయింది. మరో బ్యాట్స్‌మెన్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. క్రికెట్‌లో ఇలాంటి వింత ఘటనలు అత్యంత అరుదుగా కనిపిస్తుంటాయి. ఇండోర్ వేదికగా జరుగుతున్న రంజీ మ్యాచ్‌లో 343 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మధ్యప్రదేశ్....కేవలం 35 పరుగులకే ఆలౌటైంది. దీంతో ఆంధ్రప్రదేశ్ 307 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

ఏడుగురు బ్యాట్స్‌మెన్ డకౌట్...

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆంధ్రప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులు చేయగా...మధ్యప్రదేశ్ 91 పరుగులు మాత్రమే చేసింది. అనంతరం రెండో ఇని ్నంగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ 301 పరుగులు చేయగా, మధ్య ప్రదేశ్ 35 పరుగులు చేసి దారుణంగా ఓటమిపాలైంది. రెండో ఇని ్నంగ్స్‌లో మధ్యప్రదేశ్ జట్టులోని చివరి ఏడుగురు బ్యాట్స్‌మెన్ డకౌటయ్యారు. ఈమ్యాచ్‌లో మొత్తం ఎనిమిది మంది డకౌట్లు అయ్యారు. మధ్యప్రదేశ్ తరుపున ఆర్యమన్ బిర్లా (12), యశ్‌దూబె (16) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. ఆంధ్రప్రదేశ్ బౌలర్లలో 18 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. మరో బౌలర్ విజయ్‌కుమార్ 17 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరుపున ఆరు వికెట్లు తీసిన గిరినాథ్ రెడ్డికి రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ వేసే అవకాశం రాలేదు. అయితే, రంజీ క్రికెట్‌లో ఇదే అత ్యల్పస్కోరు కాదు. 2010-11 రంజీ సీజన్‌లో రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 21పరుగులకే ఆలౌటైంది.

వన్డేల కోసం సిడ్నీ చేరుకున్న ధోనీ, రోహిత్...



సిడ్నీ: ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత జట్టు అగ్రశ్రేణి ఆటగాళ్లు మహేంద్రసింగ్ ధోని, రోహిత్ శర్మ బుధవారం సిడ్నీకి చేరుకున్నారు. శనివారం ఉదయం 7.50గం.లకు సిడ్నీ వేదికగానే తొలి వన్డే ప్రారంభంకానుండగా...వన్డే సిరీస్‌కి ఎంపికైన ధోని, కేదార్ జాదవ్, దినేశ్ కార్తీక్, చాహల్ తదితరులు భారత్ నుంచి బయిల్దేరి బుధవారం అక్కడికి చేరుకున్నారు. వీరితో పాటు ఇటీవల తన భార్య రితికకు పాప పుట్టడంతో చివరి టెస్టు నుంచి తప్పుకుని స్వదేశానికి వచ్చేసిన రోహిత్ శర్మ కూడా వెళ్లాడు. ఆఖరి టెస్టు మ్యాచ్ ఆడిన భారత టెస్టు జట్టు ప్రస్తుతం సిడ్నీలోనే ఉన్న విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో తలపడే భారత జట్టులో బుధవారం మేనేజ్‌మెంట్ ఒక మార్పు చేసింది. నాలుగు టెస్టుల సిరీస్‌తో అలసిపోయిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకి విశ్రాంతినిచ్చి అతని స్థానంలో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కి అవకాశం కల్పించింది. ఈ మార్పు మినహా...గతంలో సెలెక్టర్లు ప్రకటించిన జట్టు అలానే ఉంది.


భారత వన్డే జట్టు: విరాట్ కోహ్లీ (కెప్టెన్), రోహిత్ శర్మ(వైస్ కెప్టెన్), కెఎల్ రాహుల్, శిఖర్ ధావన్, అంబటి రాయుడు, దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్, మహేంద్రసింగ్ ధోని (వికెట్ కీపర్), హార్ధిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, చాహల్, రవీంద్ర జడేజా, భువనేశ్వర్ కుమార్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్

పాండ్యా మూల్యం చెల్లించుకోక తప్పదా...?

చర్యలకు సిద్ధమైన బిసిసిఐ...

న్యూఢిల్లీ: కాఫీ విత్ కరణ్ షోలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు క్రికెటర్ హార్ధిక్ పాండ్యా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనిపిస్తోంది. అమ్మాయిలతో తిరగడాలు, డేటింగ్‌లంటూ కరణ్ అడిగిన ప్రశ్నలకు ఏమీ దాచుకోకుండా సమాధానం ఇచ్చిన హార్ధిక్... తర్వాత తనేం మాట్లాడాడో తెలుసుకుని ట్విట్టర్ ద్వారా సారీ చెప్పాడు. మరో క్రికెటర్ కెఎల్ రాహుల్ ఆచితూచి బదులిచ్చినప్పటికీ పాండ్యా మాత్రం నోటికి ఏదొస్తే అది మాట్లాడాడు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలలో ఎవరు బెటర్ అనే ప్రశ్నకు కోహ్లీనే బెటరంటూ పాండ్యా బదులిచ్చాడు. రాహుల్ కూడా కోహ్లీకే ఓటేశాడు. సచిన్ కంటే విరాట్ మెరుగైన క్రికెటరని వీరిద్దరూ చేసిన వ్యాఖ్యలపై క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. భారత్ క్రికెట్‌కు గుర్తింపు తీసుకొచ్చిన సచిన్ కంటే కోహ్లీ ఉత్తమం అనడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాఫీ విత్ కరణ్ షోలో ఓ క్రికెటర్‌గా పాండ్యా తన స్థాయికి తగ్గట్లు మాట్లాడకపోవడం పట్ల బిసిసిఐ గుర్రుగా ఉంది. ఇప్పటికీ పాండ్యా సారి చెప్పినప్పటికీ....అది సరిపోదని భావిస్తోన్న బోర్డు...కఠిన చర్యలు తీసుకునే దిశగా అడుగులేస్తోంది. పాండ్యాతో పాటు రాహుల్‌కు కమిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

రిషబ్‌పంత్‌పై ఆస్ట్రేలియా కెప్టెన్ భార్య ఫన్నీ కామెంట్లు



న్యూఢిల్లీ: టీం ఇండియా క్రికెటర్, వికెట్ కీపర్ రిషబ్‌పంత్‌పై ఆస్ట్రేలియా కెప్టెన్ టిమ్ పైన్ భార్య బోనీ మరోసారి ఫన్నీ కామెంట్స్ చేశారు. పంత్ తమ పిల్లలను చూసుకోవాలని, తమ ఇంట్లో ప్యాకింగ్ చేయని వస్తువులు ఉన్నాయని కెప్టెన్ భార్య అన్నారు. తాను బిజీగా ఉన్నానని తమపిల్లలను ఆడిస్తే తమ ఇంట్లో ప్యాకింగ్ చేయని వస్తువులను సర్ధుకుంటానని టీమ్ పైన్ భార్య బోనీ సరదాగా వ్యాఖ్యానించారు. ఇన్‌స్ట్రాగ్రామ్‌లో ఓ వీడియోను కూడా బోనీ పోస్టు చేసింది. ఇటీవల పంత్ తమ పిల్లలను ఎత్తుకొని ఉన్న ఫోటోను బెస్ట్ బేబీ సిస్టర్ అంటూ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మొర్రిసన్ అధికారిక నివాసంలో ఈ ఫోటోను తీశారు. భారత్-ఆస్ట్రేలియా జట్టు సభ్యులు ఇక్కడే కొత్త సంవత్సర వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా టిమ్-భోనీ దంప తుల పిల్లల్ని రిషబ్ పంత్ ఎత్తుకుని ముద్దు చేశాడు. వారిని కాసేపు ఆడించాడు. టీమ్ పిల్ల ల్ని రిషబ్ ఎత్తుకుని ఆడించడంలో ఎటువంటి విశేషం లేకున్నా....మూడో టెస్టు తర్వాత ఇలా జరగడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

కోహ్లీసేనను ఆకాశానికెత్తేసిన పాక్ క్రికెట్ దిగ్గజాలు...



లాహోర్: ఆస్ట్రేలియా గడ్డ మీద తొలి టెస్టు సిరీస్ గెలిచిన టీమిండియాపై దాయాది పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. నాలుగు టెస్టుల బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఆసీస్‌లో సిరీస్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా విరాట్ కోహ్లీసేన రికార్డు సృష్టించింది.

ఈ ఘనతపై భారత మాజీలతో పాటు పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, బౌలింగ దిగ్గజం వసీం అక్రమ్, మోయిన్ ఖాన్‌తో పాటు పలువురు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పాక్ క్రికెట్ జట్టుకు సాధ్యంకాని ఘనతను మరో ఆసియా దేశం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియా గడ్డపై ఇలాంటి అద్భుత ప్రదర్శన చేసినందుకుగాను విరాట్ కోహ్లీని ప్రశంసిస్తున్నా, భారత్‌లోని దేశవాళీ క్రికెట్ పటిష్ట విధానం వల్లే ఈ విజయం సాధ్యమైందని స్వింగ్ సుల్తాన్ వసీమ్ అక్రమ్ అన్నాడు. మాజీ క్రికెటర్, పాక్ ప్రధాని మాట్లాడుతూ...ఆస్ట్రేలియాలో తొలి టెస్టు సిరీస్ నెగ్గిన ఆసియా జట్టు భారత్‌కు అభినందనలు. భారత జట్టు, విరాట్ కోహ్లీలు అద్భుతం చేశారని ప్రశంసించారు. ఆస్ట్రేలియా గడ్డమీద ఆస్ట్రేలియాను ఓడించడం చాలా కష్టమని, అయినా టెస్టు సిరీస్ నెగ్గిన భారత్‌ను అభినందించాల్సిందే. పుజారా, పంత్, కోహ్లీ, బౌలర్ల అత్యుత్తమ ప్రదర్శనతో భారత్ విజయం సాదించిందని పాక్ మాజీ కెప్టెన్ మొయిన్‌ఖాన్ అన్నాడు. కాగా, భారత క్రికెట్ జట్టు చారిత్రక టెస్టు సిరీస్ విజయం నేపథ్యంలో పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ క్రీడలపై బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పాకిస్తాన్ బోర్డు (పిసిబి) ఛైర్మన్ ఇసాన్ మణి అధ్యక్షతన కీలక అధికారులు సమావేశమై పలు అంశాలపై చర్చించనున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.